
ఈనాడు
చిత్తూరు
ఆదివారం 7 జనవరి 2018 16 పేజీలు



బసిని కొండపై.. అనకొండలు

- 20 ఏళ్లుగా పక్కా ప్రణాళికతో ఆక్రమణ
- రెవెన్యూ సహకారంతో డీకేటీ భూములకు పట్టాలు
- అధికార, విపక్ష నేతల మధ్య లావాదేవీలు
- పదెకరాల స్థలం.. ప్రైవేటువ్యక్తుల పరం

ఈనాడు-తిరుపతి

ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా నిలవాల్సిన ప్రజాప్రతినిధులు, అధికారులు కుమ్మక్కయ్యారు. నిబంధనల తోసిరాజని విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేశారు. తమ చేతికి మట్టి అంటకుండా.. నేతలే వెనకుండి ఈ మొత్తం వ్యవహారం నడిపించారు. రెండు దశాబ్దాల కాలంగా పక్కా ప్రణాళిక ప్రకారం సాగిన ఈ భూదందాలో అనేక మంది చేతులు మారుతూ చివరకు ఆ సర్కారు స్థలం ప్రైవేటు వ్యక్తుల పరమైంది. 20 ఏళ్లుగా ఉన్న భూమి ఉన్నట్లుగానే ఉంది. కాని కాగితాల్లో పేర్లు మారినప్పుడల్లా అధికారులకు కాసులు రాలాయి. నేతలకు రాజకీయ ప్రయోజనాలు దక్కాయి. తుదకు ప్రభుత్వ స్థలం.. ప్రైవేటు పరమైంది. మదనపల్లె శివారు బసినికొండ ప్రాంతంలో మాజీ సైనికుల పేరుతో మంజూరైన భూముల వ్యవహారమిది..

చేతులు మారుతూ.. మారుతూ!

దేశ సేవ చేశారన్న ఉద్దేశంతో ప్రభుత్వం కొంత స్థలాన్ని మాజీ సైనికులకు కేటాయిస్తే.. దాన్ని నిబంధనలకు విరుద్ధంగా నాయకులు కొనడం, అమ్ముకోవడం ఈ వ్యవహారంలో కీలకాంశం. అమ్మిన, కొన్న ప్రతి సందర్భంలోనూ రూ.కోట్లు చేతులు మారాయి. ఆయా కాలాల్లో నాయకులకు రాజకీయ ప్రయోజనాలు, పదవులు దక్కాయి. 20 ఏళ్ల పరిణామాలను పరిశీలిస్తే.. మాజీ సైనికులకు భూమి కేటాయించడం, భవిష్యత్తులో అమ్ముకునే వెసులుబాటు కలిగేలా జీవోకు అనుగుణంగా పట్టాల్లో తేదీలు మార్చడం, సైనికులు అమ్ముకోవడం, ప్రజాప్రతినిధి కొనడం, మళ్లీ అమ్మడం, చివరకు తమకు కావాల్సిన వారికి దక్కడం.. అంతా ముందస్తు ఒప్పందం ప్రకారం జరిగిందని అర్థమవుతోంది.

ఎన్ని ఎత్తుగడలో..?

1993లో మాజీ సైనికులకు ఇచ్చిన

... మిగతా 7లో



ఎన్ని విధాలుగా ఉల్లంఘించారంటే..?

నిబంధన 1 మాజీ సైనికులు ప్రభుత్వం నుంచి స్థలాలు పొందాలంటే.. వారు ఉద్యోగ విరమణ చేసిన ఏడాదిలోపే దరఖాస్తు చేసుకోవాలి. అర్జీ సైనిక సంక్షేమ సంఘం ద్వారా కలెక్టర్ పరిశీలనకు వెళ్తుంది. రెవెన్యూ సిబ్బంది పరిశీలించి, అర్హులో కాదో తేల్చుతారు. దీన్ని కలెక్టర్‌కు నివేదించాలి. తర్వాత అసైన్‌మెంట్ కమిటీ అంగీకరించాలి.


ఉల్లంఘన మదనపల్లె పట్టణానికి సమీపంలోని బసినికొండ గ్రామ రెవెన్యూ సర్వే నెంబరు 1/1 లో మొత్తం 77.40 ఎకరాల భూమి ఉంది. ఇందులోంచి 'మాజీ సైనికుల కోటా' కింద రామ్మోహన్‌రెడ్డికి 4.94 ఎకరాలు, టి.వెంకట్‌రెడ్డికి 4.98 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ 1993 ఏప్రిల్‌లో అప్పటి తహసీల్దారు పట్టాలు జారీ చేశారు. మాజీ సైనికుడికి పట్టాలు మంజూరు చేయాలంటే.. జిల్లా సైనిక సంక్షేమ విభాగం నుంచి దరఖాస్తు చేయాలి. దీన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి అనుమతించాలి. అప్పుడే రెవెన్యూ అధికారులు పట్టాలు మంజూరు చేస్తారు. ఇక్కడ ఈ నిబంధన పాటించలేదు. అలాగే, సైనికుడిగా పదవి విరమణ చేసిన ఏడాదిలోపే ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలి. లేదంటే ఓ సాధారణ పేద కుటుంబానికి ఇంటి స్థలం ఇచ్చేందుకు పాటించే నిబంధనలే... వారికీ వర్తిస్తాయి. పట్టాలు పొందిన రామ్మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి ఇద్దరూ సైనికులుగా ఉద్యోగ విరమణ చేసిన కొన్నేళ్ల తర్వాత పట్టాలు పొందారు.

నిబంధన 2 పట్టాలు జారీ చేశాక అందులో మార్పులు చేసే అధికారం తహసీల్దారుకు ఉండదు. ఉత్తర్వులు సవరించే అవకాశమూ లేదు.

ఉల్లంఘన 1993 నవంబర్‌లో నాటి రాష్ట్ర ప్రభుత్వం మాజీ సైనికులకు భూకేటాయింపులపై అప్పటి వరకు ఉన్న నిబంధనల్లో కొన్ని మార్పులు చేస్తూ ఉత్తర్వులిచ్చింది. ప్రభుత్వం నుంచి స్థలాలు పొందిన మాజీ సైనికులు పదేళ్ల తర్వాత వాటిని విక్రయించుకోవచ్చన్నది నాటి సవరణల సారాంశం. ఈ వెసులుబాటే అక్రమార్కులకు వరంగా మారింది. రామ్మోహన్‌రెడ్డికి, వెంకట్‌రెడ్డికి పట్టాలిచ్చింది 1993 ఏప్రిల్‌లో అయితే, అమ్ముకునే వెసులుబాటు కల్పించిన జీవో జారీ అయింది నవంబర్‌లో! అంటే ఈ ఉత్తర్వులు వారికి వర్తించవన్నది నిర్వివాదాంశం. కాని నాటి తహసీల్దారు పట్టా కాగితంలోనే మార్పులు చేస్తూ పదేళ్ల తర్వాత అమ్ముకోవచ్చంటూ సంతకం చేశారు.

నిబంధన 3 ఓ సర్వే నెంబరులో భూమిని సబ్ డివిజన్ చేసే అధికారం తహసీల్దారుకు లేదు. మాజీ సైనికులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలంటే.. నగర పాలక, పురపాలక సంస్థలకు 5 కిలోమీటర్ల దూరంలోనే ఇవ్వాలి. ఆ పరిధిలోపు ఇవ్వకూడదు.

ఉల్లంఘన బసినికొండ సర్వే నెంబరు 1లోని భూమిని ఇష్టానుసారంగా సబ్‌డివిజన్ చేసి, కేటాయించారు. ఒక సర్వే నెంబరును సబ్ డివిజన్ చేసినప్పుడు ఆయా సర్వే నెంబర్లను /1, /2, /3.. అని పేర్కొనాలి. ఇక్కడ మాత్రం తమకు తోచిన నెంబర్లు వేశారు. 5 కి.మీల పరిధి నిబంధనను ఉల్లంఘించారు. బసినికొండ గ్రామం మదనపల్లెకు కిలోమీటర్ దూరంలోనే ఉంది.



నేడు పాఠశాలలకు పనిదినమే!

డీఈవో స్పష్టీకరణ

చిత్తూరు (విద్య), న్యూస్‌టుడే : జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు ఆదివారం పనిచేస్తాయని డీఈవో పాండురంగస్వామి తెలిపారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా వ్యాప్తంగా 5కే రన్ జరగనుంది. ఈ నేపథ్యంలో పాఠశాలలు పనిచేయాలని డీఈవో శనివారం ఉత్తర్వులు జారీచేశారు. సెలవు రోజు అయినప్పటికీ.. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నీ పని చేయాలని స్పష్టంచేశారు. 5కే రన్ పూర్తైన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని పేర్కొన్నారు.

సందేహాలు.. వాట్సాప్‌లో చక్కర్లు

ఆదివారం సెలవు దినమా? పనిదినమా..? అంటూ ఉపాధ్యాయులు సభ్యులుగా ఉన్న పలు వాట్సాప్ గ్రూపుల్లో

... మిగతా 7లో





(Dwaraka) https://t.me/telugudailynews

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

రేణిగుంట, న్యూస్‌టుడే: ఎర్రచందనం దుంగలతో పాటు రెండు కార్లు ఐదు మంది నిందుతులను అదుపులోకి తీసుకున్నారు. రేణిగుంట ఎస్సై కథనం..నాయుడు పేట-పూతలపట్టు ప్రధాన రహదారి మరమ్మతుకు గురయిన ప్రాంతంలో ఎర్రచందనం దుంగలు తరలిస్తుండగా సిబ్బందితో దాడిచేసి రెండు కార్లు, ఎర్రచందనం దుంగలతో పాటు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో తిరుపతికి చెందిన షేక్ నయమూలా (25), మహ్మద్‌ఆలీ (25), సతీష్ (25) కేరళకు చెందిన చరణ్‌కుమార్ (26), చంద్రశేఖర్ (26)లను అరెస్టు చేశారు.

కావలెను
చెన్నైలోని ప్రింట్ కంపెనీలో పనిచేయుటకు Coreldraw/ Photo shop / Illustrator నందు 2-3 సంవత్సరములు అనుభవంగల అభ్యర్థులు కావలెను.
90430 47717

సప్తగిరి గ్రామీణ బ్యాంకు
(ఇండియన్ బ్యాంకుచే ప్రాయోజితం, ప్రధాన కార్యాలయం : చిత్తూరు)
రీజినల్ ఆఫీస్ : 5-102/1, ఆర్‌సి రోడ్, ధనలక్ష్మి నగర్, తిరుపతి
ఫోన్ : 0877-2240773,8886644018

అమ్మకము ప్రకటన

అనుబంధం : 11

[illegible] 2002లోని [illegible] 2002 [illegible]

1. [illegible] : శ్రీ ఇ.ఎస్.సుధీర్ నాయుడు, తండ్రి : శ్రీనివాసులు నాయుడు, జి.గొల్లపల్లి గ్రామం & పోస్ట్, తవనంపల్లి మండలం, చిత్తూరు జిల్లా, ఆం.ప్ర-517129
2. [illegible] : శ్రీ ఇ.గిరిధర్ నాయుడు, తండ్రి : శ్రీనివాసులు నాయుడు, జి.గొల్లపల్లి గ్రామం & పోస్ట్, తవనంపల్లి మండలం, చిత్తూరు జిల్లా, ఆం.ప్ర-517129
3. [illegible] : శ్రీ ఇ.శ్రీనివాసులు నాయుడు, తండ్రి : వెంకటస్వామి నాయుడు, జి.గొల్లపల్లి గ్రామం & పోస్ట్, తవనంపల్లి మండలం, చిత్తూరు జిల్లా, ఆం.ప్ర-517129

విషయం : సప్తగిరి గ్రామీణబ్యాంకు, గాజులపల్లి శాఖలో [illegible] శ్రీ ఇ.ఎస్.సుధీర్ నాయుడు యొక్క లోన్ ఖాతా నెం.21658617 విషయం-గురించి

[illegible] తేది.28.08.2017 నాటికి రూ.1,65,205/- [illegible] తేది.04.07.2017 [illegible] తేది.04.07.2017 [illegible]

[illegible] తేది.15.09.2017న [illegible]

తేది.02.01.2018 నాటికి మొత్తం బకాయి రూ.1,98,530/- [illegible] తేది.03.01.2018 నుండి [illegible]

[illegible] 1) [illegible] 2) [illegible] 3) [illegible]

[illegible] తేది.16.01.2018 నుండి [illegible] సప్తగిరి గ్రామీణ బ్యాంక్ [illegible] సప్తగిరి గ్రామీణ బ్యాంక్, గాజులపల్లి [illegible]

[illegible] తేది.15.02.2018, [illegible] 4.00 గం.లోగా [illegible] సప్తగిరి గ్రామీణ బ్యాంక్, ధనలక్ష్మి నగర్, [illegible] తిరుపతి [illegible]

[illegible] తేది.09.02.2018, [illegible] 10.00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల మధ్య [illegible]

[illegible] (EMD) [illegible] DD/BPO/RTGS/NEFT/ [illegible] IFSC [illegible]

క్ర.సం	[illegible] బ్యాంక్ ఖాతా నెం.	IFSCCode
1	50009029279	IDIB0SGB001

[illegible] 25% [illegible] DD/BPO/RTGS/NEFT/ [illegible]

[illegible] 15 [illegible] 25% [illegible]

[illegible]

[illegible]

[illegible]	[illegible]		
[illegible]	చిత్తూరు జిల్లా, తవనంపల్లి మండలం, [illegible] గ్రామంలోని [illegible] సర్వే నెం.299/8లోని 0.50 ఎకరాలు, సర్వే నెం.299/9లోని 0.75 ఎకరాలు, సర్వే నెం.314/2ఎలోని 0.95 1/2 ఎకరాలు మరియు [illegible] గ్రామంలోని సర్వే నెం.7/4బిలోని 0.40 ఎకరాలు. మొత్తం విస్తీర్ణం : 2.60 1/2 ఎకరాలు		
[illegible] ధర	రూ.19.00 లక్షలు	ధరావతు	రూ.1.90 లక్షలు
[illegible]	16-02-2018, ఉ॥ 11.00 గం.లకు, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, గాజులపల్లి శాఖ, చిత్తూరు జిల్లా, ఆం.ప్ర		
[illegible] : లేవు			
బిడ్ / [illegible] తేది మరియు సమయం : తేది.15-02-2018, సా॥ 4.00 గం.లోపు			

ప్రదేశం : తిరుపతి
తేది : 07-01-2018

సం/-అధీకృత అధికారి
సప్తగిరి గ్రామీణ బ్యాంక్.

గిరిజన విద్యార్థులకు విదేశీ విద్య

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే : అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా గిరిజన విద్యార్థుల విదేశీ విద్యకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేయనున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ గిరిజన సంక్షేమ శాఖాధికారి కె.శ్రీనివాసరావు తెలిపారు. ఒక్కొక్కరికీ రూ.10 లక్షలు మంజూరు చేయనున్నారు. ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, ప్యూర్ సైన్స్, అగ్రికల్చర్ సైన్స్, హ్యూమానిటీస్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్, పీహెచ్‌డీ కోర్సులకు అవకాశముంది. పీజీ కోర్సులకు డిగ్రీ ఉత్తీర్ణత, పీహెచ్‌డీ కోర్సులకు సంబంధిత పీజీ కోర్సుల్లో ఉత్తీర్ణులై ఉండాలి. 35 ఏళ్లలో లోపు వయస్సు గలవారై, కుటుంబ వార్షికాదాయం రూ.6 లక్షలు మించని వారు అర్హులు. విద్యార్హత మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. ఆసక్తి గల వారు www.e-pass.apcfss వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, వివరాలను 08572-241056 నెంబరులో గానీ, dtwo.ctr@gmail.com లో గానీ తెలుసుకోవచ్చని శ్రీనివాసరావు సూచించారు.

పట్టు పరిశ్రమ శాఖ జేడీ బాధ్యతల స్వీకరణ



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పట్టు పరిశ్రమల శాఖ జేడీ అరుణకుమారి

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : జిల్లా పట్టు పరిశ్రమ శాఖ సంయుక్త సంచాలకులిగా అరుణ కుమారి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె అనంతపురం జిల్లా పట్టు పరిశ్రమ శాఖ జేడీగా పని చేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. గత ఏడాది జేడీ పనిచేస్తున్న సుమన పదవీ విరమణ చేయడంతో అప్పటి నుంచి ఇన్‌ఛార్జి జేడీగా మదనపల్లె ఏడీ దేవకుమార్ వ్యవహరించారు. నూతన జేడీ అరుణకుమారి మాట్లాడుతూ పట్టు సాగు లాభాల పంటని, ఏ పంటలో పొందలేనంత ఆదాయం ఈ పంట ద్వారా సమకూరుతుందన్నారు. ఇటీవల పట్టుగూళ్ల ధరలు బాగుండడంతో రైతులు అధిక ఆదాయాన్ని పొందుతున్నారని చెప్పారు. కుప్పం, పలమనేరు ప్రాంతాల్లో పట్టు సాగు విస్తారంగా ఉందని.. మిగిలిన ప్రాంతాలకు విస్తరింపజేయడం తన లక్ష్యమని వెల్లడించారు. అరుణకుమారికి ఆ శాఖ ఏడీలు బేగం, పద్మమ్మ, సాంకేతిక అధికారి వసంతరాయులు పుష్పగుచ్ఛాలు అందచేసి అభినందించారు.

నెల్లూరులో జనవరి 21న బలిజ వధూవరుల వివాహ పరిచయ వేదిక

బలిజ కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడుపెళ్లిపందిరి.నెట్ నెల్లూరులో జనవరి 21న పరిచయవేదిక నిర్వహిస్తుంది.

వేదిక : డి.ఎస్.ఆర్. కళ్యాణ మండపం, డోర్ నెం. 23-1219, శోధననగర్, ఆర్.టి.సి.బస్టాండ్ దగ్గర, నెల్లూరు.

ప్రత్యేకతలివి.....

- వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.
- వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును.
- ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.
- ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును.
- పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.
- రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-.
- ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 11-01-2018.

మరిన్ని వివరాలకు సంప్రదించండి :

ఈనాడు ఆఫీస్, 24-384ఎ, 2వ అంతస్తు, పి.ఎస్.ఆర్.ఎన్‌క్లేవ్, సరస్వతినగర్, నెల్లూరు. ఫోన్స్ : 8897511778, 9704671294, అనంతపురం : 8008551134, కర్నూలు : 8008551140, తిరుపతి : 9121178837, కడప : 8008551141, ఒంగోలు : 9121178831.

రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ID Proof (Aadhar / Passport / Driving Licence / Voter ID) & Photo వెంట తీసుకురాగలరు లేదా మా WhatsApp Number : 8008550212 కు పంపగలరు. రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupelli-pandiri.net

గణనాథుడి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, న్యూస్‌టుడే: స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని శనివారం రాత్రి ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి శంకరనారాయణ, కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ మర్యాదల ప్రకారం సూపరింటెండెంట్ స్వాములు, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయం ప్రకారం న్యాయమూర్తి, కుటుంబ సభ్యులకు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు సూపరింటెండెంట్ అందించారు. మూషికమండపంలో వేదపండితులు వారిని ఆశీర్వదించారు. ప్రాంగణంలోని వీరాంజనేయస్వామి, నవగ్రహాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. వీరి వెంట ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయుడు, తహసీల్దార్ ప్రసాద్‌బాబు, కాణిపాకం ఎస్సై నరేష్‌బాబు, చిత్తూరు న్యాయస్థాన సిబ్బంది ఉన్నారు.



స్వామివారిని దర్శించుకు వస్తున్న ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శంకరనారాయణ, కుటుంబ సభ్యులు

జూలో అడవిదున్న పిల్ల మృతి

జీవకోన(తిరుపతి), న్యూస్‌టుడే: తిరుపతి శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శనశాలలో శనివారం సంవత్సరం వయసున్న అడవిదున్న పిల్ల మృతి చెందింది. ఈ సందర్భంగా జూ క్యూరేటర్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ శనివారం ఉదయం ఆహారం పెట్టడానికి అనిమల్ కీపర్ అడవి దున్న మోటులోకి వెళ్లడంతో దున్న పిల్ల మృతిచెంది ఉండడాన్ని గుర్తించి వెంటనే తమ దృష్టికి తీసుకువచ్చాడని చెప్పారు. మోటు వద్దకు చేరుకుని మృతకళేబరాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీవేంకటేశ్వర పశువైద్యశాలకు తీసుకుపోయామని తెలిపారు. పాముకాటు కారణంగా మృతి చెందినట్లు పోస్టుమార్టంలో తేలిందని వివరించారు. తక్షణ చర్యల్లో భాగంగా మోటులోకి పాములు ప్రవేశించకుండా చర్యలు చేపట్టినట్లు చెప్పారు.

రైతుల నుంచి డబ్బులు తీసుకుంటే క్రిమినల్ కేసులు

- రాష్ట్ర ఉద్యాన శాఖ కమిషనర్ చిరంజీవిచౌదరి
- బిందుసేద్యం పరికరాల సరఫరాదార్లకు హెచ్చరిక






సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉద్యాన శాఖ కమిషనర్ చిరంజీవిచౌదరి.. హాజరైన డ్రిప్ కంపెనీల జిల్లా సమన్వయకర్తలు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : సూక్ష్మసేద్యం పరికరాల సరఫరా, అమర్చడంలో రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తే ఆయా కంపెనీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు కేటాయింపులు రద్దు చేస్తామని రాష్ట్ర ఉద్యాన శాఖ కమిషనర్ చిరంజీవిచౌదరి హెచ్చరించారు. శనివారం ఉదయం స్థానిక ఉద్యాన శాఖ కార్యాలయంలో డ్రిప్ కంపెనీల జిల్లా సమన్వయకర్తలతో ఆయన భేటీ అయ్యారు. సూక్ష్మసేద్యం పద్ధతులపై విస్తృతంగా రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని, సాగులో బిందు, తుంపర్ల సేద్యం సాంకేతిక విధానాలతో రైతాంగానికి లబ్ధి చేకూర్చాలని చెప్పారు. "జిల్లాలో ఈ ఏడాది 35 వేల హెక్టార్లలో సూక్ష్మసేద్యం విస్తరణ లక్ష్యం కాగా ఇప్పటికే 52 వేల హెక్టార్లలో రైతులు దరఖాస్తు చేసుకున్నారు. కేవలం 12 వేల హెక్టార్లకు మాత్రమే పరికరాలు అమర్చారు. ఆయా కంపెనీల క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది దరఖాస్తుదారుల పొలాలకు వెళ్లి, వెంటనే పరికరాలు అమర్చాలి. ఇందుకోసం డబ్బులు డిమాండు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామ"ని చిరంజీవి హెచ్చరించారు. దరఖాస్తుదారులకు నిర్దేశిత గడువులోగా పరికరాలు అమర్చాలని చెప్పారు. పరికరాల సరఫరా ఏజెన్సీ (డీలర్లు)లు సకాలంలో పరికరాలు సరఫరా చేయలేదన్నారు. మూడు నాలుగు కంపెనీలకు ఒకే డీలరు చొప్పున ఉన్నారని, ఇకపై ఒక కంపెనీకి ఒక డీలరు చొప్పున ఉండేవిధంగా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆయన సూచించారు. జిల్లాలో 30 డ్రిప్ కంపెనీలున్నాయని, కొన్ని కంపెనీలు 250-300 హెక్టార్లకే పరిమితమవుతున్నాయని, ఇక ప్రతి కంపెనీ కనిష్ఠంగా 500 హెక్టార్లు పూర్తి చేయాలన్నారు. సూక్ష్మనీటిసాగు పథకం పథక సంచాలకులు విద్యాశంకర్, ఏపీడీలు కిరణ్, మురళీమోహన్‌రెడ్డి, డ్రిప్ కంపెనీల జిల్లా సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శుభస్వీకరణ



కీ.శే. డా॥ కంటిపూడి చిరంజీవి గారు
తురకపల్లి, కార్వేటినగరం (మండలం)

మా అత్యంత
కీ.శే. డా॥ కంటిపూడి చిరంజీవి గారు
28.12.2017వ తేదీన స్వర్గస్థులైనారు. వారి శుభస్వీకరణ 7.01.2018వ తేదీ ఆదివారం ఉ॥ 10.00 గం.లకు కార్వేటినగరం (మం), తురకపల్లి గ్రామంలోని మా స్వగృహము నందు జరుగునని తెలియచేయుచున్నాము.
శోకతప్త హృదయులు...
భార్య : విజయ కంటిపూడి
కుమార్తె : అతిథి కంటిపూడి
కుమారుడు : అఖిల్ కంటిపూడి
మరియు బంధుమిత్రులు
గమనిక : సమయాభావం వలన వేరుగా ఆహ్వానించలేకపోతున్నాము. పత్రికా ముఖంగా తెలియచేయుచున్నాము.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews


ననియాల వద్ద హెలిపాడ్ నిర్మాణం సందర్భంగా పోలీసుల తనిఖీలు


ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జేసీ-2 చంద్రమౌళి తదితరులు


రేణిగుంట విమానాశ్రమంలో ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న జిల్లా పాలనాధికారులు


సీఎం పర్యటన నిమిత్తం చిన్నపాండూరు వద్ద ఏర్పాటు చేస్తున్న సభావేదిక

ననియాల వద్ద యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు

- 9న ముఖ్యమంత్రి పర్యటన
- జేసీ-2 చంద్రమౌళి పర్యవేక్షణ

రామకుప్పం, న్యూస్‌టుడే: రామకుప్పం మండలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం (9న) పర్యటించనున్న నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నారు. ననియాల గ్రామం వద్ద జరిగే 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. ఏనుగుల శిక్షణ కేంద్రం సమీపంలో అటవీశాఖ తరపున ఎకో టూరిజం ప్రాజెక్టు పనులను ప్రారంభించారు. ననియాల- గొల్లపల్లె రోడ్డు అభివృద్ధి పనులు చేస్తున్నారు. హెలిపాడ్ నిర్మాణం జరుగుతోంది. పోలీస్‌శాఖ ద్వారా బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలను చేస్తున్నారు. జన్మభూమి సభా ప్రాంగణం, వేదిక నిర్మాణం పనులు జరుగుతున్నాయి. శనివారం జిల్లా సంయుక్త పాలనాధికారి (జేసీ- 2) చంద్రమౌళి ననియాల వద్ద ఏర్పాట్లు, అభివృద్ధి పనులను పరిశీలించారు. స్థానిక అధికారులతోపాటు ఎస్సైలు భాస్కర్, బీవీ శివకుమార్, ఎస్బీ, ఇంటెలిజెన్స్ హెడ్‌కానిస్టేబుళ్లు డి.జి.రామమూర్తి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు ఘన స్వాగతం

రేణిగుంట, న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లాలో జన్మభూమి కార్యక్రమానికి హాజరయ్యేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక విమానంలో శనివారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లాపాలనాధికారి ప్రద్యుమ్న స్వాగతం పలికారు. విమనాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో ఆయన నెల్లూరులో జరిగే జన్మభూమి కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. పాలనాధికారి వెంట తిరుపతి ఉపపాలనాధికారి నిషాంత్‌కుమార్, శిక్షణ పాలనాధికారి కీర్తిలు ఉన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లలో అధికార యంత్రాంగం

చిన్నపాండూరు (వరదయ్యపాళెం) న్యూస్‌టుడే: మండలంలోని చిన్నపాండూరు పంచాయతీ వీకేఆర్‌పైకాలనీ వద్ద అపోలో పరిశ్రమకు భూమి పూజకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రానున్న నేపథ్యంలో ఏర్పాట్ల పనుల్లో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ముఖ్యమంత్రి పాల్గొనున్న భూమిపూజ స్థలం, ఆయన ప్రసంగించేందుకు వీలుగా సభావేదికను, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు కుర్చొనేందుకు వీలుగా సభాప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. హెలిప్యాడ్ ఏర్పాటుకు నేలను చదును చేసి, అనువుగా తీర్చిదిద్దుతున్నారు. తాత్కాలిక మరుగుదొడ్లు, ముఖ్యమంత్రి విశ్రాంతి తీసుకోవడానికి విశ్రాంతిగదులు, భోజనాలకు వేర్వేరుగా ప్రత్యేక ప్రాంగణాలను ఏర్పాటు చేస్తున్నారు. అపోలో ప్రతినిధులతో పాటు, పరిశ్రమ శాఖాధికారులు, ఏపీఐఐసీ, ఆర్‌అండ్‌బీ, విద్యుత్‌శాఖ అధికారులు తమ తమ పనల్లో నిమగ్నమయ్యారు. శనివారం సాయంత్రం ఉపపాలనాధికారి నిశాంత్‌కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

చంద్రగిరిలో దొంగల హల్‌చల్

మూడు దుకాణాల్లో చోరీ

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరి పట్టణంలో మరోమారు దొంగలు విజృంభించారు. పక్క..పక్కనే ఉన్న మూడు దుకాణాల్లోకి చొరబడ్డారు. రెండు దుకాణాల్లో అందినంత వరకు దోచుకెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... చంద్రగిరి పాతపేట బజారువీధిలో శ్రీఆదిత్యాట్రేడర్స్, శ్రీవేంకటేశ్వర ఎంటర్ ప్రైజర్స్, శ్రీపద్మావతి ట్రేడర్స్ దుకాణాలు ఉన్నాయి. శుక్రవారం రాత్రి ఆయా నిర్వాహకులు యథావిధిగా దుకాణాలకు తాళాలు వేసుకుని వెళ్లారు. అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దుకాణాలపైభాగాన సిమెంటు రేకులను తొలగించి లోనికి చొరబడ్డారు ఈ నేపథ్యంలో ఆదిత్య ట్రేడర్స్‌లో దుకాణంలో రూ.12 వేలు నగదుతో పాటు రూ.40 వేలు విలువైన 10 చరవాణులు, ల్యాప్‌టాప్, టీవీ, రీఛార్జ్ కార్డులు దోచుకెళ్లారు. శ్రీపద్మావతి ట్రేడర్స్‌లో రూ.24 వేలు నగదు చోరీ చేశారు. శ్రీవేంకటేశ్వర ఎంటర్‌ప్రైజర్స్‌లో నగదు లభ్యం కాకపోవడంతో దుండగులు వెనుదిరిగారు. శనివారం ఉదయం పోలీసులు చోరీలు జరిగిన దుకాణాలను పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

గాడితప్పిన ప్రభుత్వ పాలన!

ఫిబ్రవరి 17, 18, 19 తేదీల్లో జిల్లా మహాసభలు ● సీపీఐ రాష్ట్ర నాయకులు హరినాథరెడ్డి

చిత్తూరు (సంతపేట), న్యూస్‌టుడే : రాష్ట్రంలో ప్రభుత్వ పాలన గాడితప్పిందని సీపీఐ రాష్ట్ర నాయకులు హరినాథరెడ్డి ఆరోపించారు. శనివారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు లేకపోవడంతో పనులన్నీ అటకెక్కాయని ఎద్దేవాచేశారు. జన్మభూమి సభలు తెదేపా నాయకుల ప్రచార ఆర్భాటానికే తప్ప... సమస్యలకు పరిష్కారం చూపడం లేదన్నారు. గత జన్మభూమిలో ఫిర్యాదులే ఇంకా పరిష్కారానికి నోచుకోలేదని, మళ్లీ వెల్లువలా వస్తున్న ఫిర్యాదులు ఎప్పటికి పరిష్కారం అవుతాయో అర్థం కావడం లేదన్నారు. రాష్ట్రాన్ని అక్షరాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతానని ముఖ్యమంత్రి చెప్పిన మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారని ఆరోపించారు. ముందుగా ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించి, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీచేసి ముఖ్యమంత్రి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. పేదరిక నిర్మూలనలో ప్రభుత్వం విఫలమైందని, అందుకే నిరక్షరాస్యత పెరుగుతోందన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన నిధుల్ని దారి మళ్లించడం కారణంగా ఆ వర్గాల అభివృద్ధి కుంటుపడుతోందని దుయ్యబట్టారు. అక్షరాంధ్రప్రదేశ్ ప్రకటనపై ముఖ్యమంత్రి శ్వేతపత్రం విడుదల చేయగలరా..? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఇసుక మాఫియా చెలరేగుతోందని, వీరి ఆగడాలకు ఎవరూ అడ్డుకట్ట వేయలేకపోవడం శోచనీయమన్నారు. ప్రత్యేక హోదా సాధనపై కేంద్రంతో పోరాడేందుకు అఖిలపక్షం సిద్ధంగా ఉందన్నారు. కానీ ఇప్పటివరకు సమావేశాన్ని నిర్వహించలేదని విమర్శించారు. సీపీఐ జిల్లా మహాసభల్ని ఫిబ్రవరి 17, 18, 19 తేదీల్లో చిత్తూరు నగరంలో నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రామానాయుడు మాట్లాడుతూ ఈ మహాసభల్లో జిల్లా సమగ్రాభివృద్ధికి సంబంధించి వ్యవసాయ, పారిశ్రామిక, విద్య రంగాల ప్రగతిపై తీర్మానాలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి నాగరాజన్ పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో సీపీఐ నాయకులు

11న ఉద్యోగ మేళా

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీ ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఆ సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఆర్.లోకనాథం ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరం, ఎయిర్ బైపాస్ మార్గం, న్యూబాలాజీ కాలనీ, యూత్ హాస్టల్ సమీపంలోని ఎస్.డి.హెచ్.ఆర్ డిగ్రీ కళాశాలలో ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ మేళాలో అపోలో సంస్థ ప్రతినిధులు హాజరైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యనభ్యసించిన (పురుషులు), డి ఫార్మసీ, బిఫార్మసీ, ఎంఫార్మసీ పూర్తి చేసిన (పురుషులు, స్త్రీలు) వారిని అర్హులుగా పేర్కొన్నారు. తగిన ధ్రువపత్రాలతో జిల్లాలోని అర్హులైన వారు మేళాకు హాజరు కావాలని, ఇతర వివరాలకు 9505601887, 9676165850 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

సిఫార్సులు లేకుంటే ఏ పనీ జరగడం లేదు..

❖ జన్మభూమి కమిటీల తీరుపై వెల్లువెత్తిన నిరసన ❖ జగన్‌కు గోడు వెళ్లబోసుకున్న బాధితులు

కల్లూరు, న్యూస్‌టుడే : తనకు మైనారిటీ కార్పొరేషన్ ద్వారా బ్యాంకు రుణం మంజూరైందని, కానీ జన్మభూమి కమిటీ సభ్యులు సిఫార్సు చేయకపోవడంతో బ్యాంకు అధికారులు రుణం ఇవ్వలేదని పుంగనూరుకు చెందిన రషీదాబేగం అనే మహిళ వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తెచ్చి ఆవేదన వ్యక్తం చేసింది. శనివారం కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో ఏర్పాటుచేసిన మైనారిటీల ఆత్మీయ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించాలని మైకు ఇవ్వడంతో రషీదాబేగం తాను బ్యాంకు రుణం కోసం ఎదుర్కొన్న ఇబ్బంది గురించి వివరించింది. స్పందించిన జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు రుణం కావాలన్నా, ఇల్లు కావాలన్నా జన్మభూమి కమిటీ సిఫారసులకు ముడిపెట్టడం అన్యాయమని, కేవలం లంచాలు తీసుకునేందుకే ఈ విధానం అమలు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు పాలన అంతా లంచాలమయం అయిందని విమర్శించారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేకంగా కార్యదర్శులను నియమించి ఇల్లు, బ్యాంకు రుణాలు అసలైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటానన్నారు. తరువాత సదుంకు చెందిన నజ్మా అనే విద్యార్థిని మాట్లాడుతూ తాను ఫార్మసీ చదివానని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉద్యోగం దొరక్క ఇబ్బంది పడుతున్నానని ఆవేదన వెలిబుచ్చింది. వెంటనే జగన్ ఆమెకు సమాధానమిస్తూ .. అందుకే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే ఉద్యోగావకాశాలు ఉంటాయని ఎప్పటినుంచో చెబుతున్నానని అన్నారు. ఆదాయ పన్ను, జీఎస్టీ తదితర పన్నులు కట్టాల్సిన అవసరం ఉండదన్నారు. రాష్ట్రం విడిపోయిన తరువాత ప్రస్తుతం లక్షా 40వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. అనంతరం పుంగనూరుకు చెందిన అబ్దుల్ అనే వ్యక్తి మాట్లాడుతూ తనకు దివంగత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో గుండెకు శస్త్రచికిత్స జరిగిందని, మళ్లీ రెండోదఫా గుండెనొప్పి రాగా ఆసుపత్రికి వెళితే శస్త్రచికిత్సం చేసేది లేదని వైద్యులు తిరస్కరించారని వాపోయారు. గతంలో ఆర్టీసీబస్సు ప్రమాదంలో ఒక ప్రయాణికుడు మృతి చెందాడని.. ఈ ప్రమాదానికి బస్సుడ్రైవరుతోపాటు తనను కూడా బాధ్యున్ని చేసి కండక్టరు ఉద్యోగం నుంచి తనను తొలగించారని కల్లూరుకు చెందిన ఎస్.షబ్బీర్ ఆవేదన వ్యక్తం చేశారు. కల్లూరుకు చెందిన గఫార్ అనే ఆటోడ్రైవరు సమావేశంలో మాట్లాడుతూ తనకు రేషన్‌కార్డు లేదని ఎన్నిమార్లు అర్జీలు ఇచ్చినా ప్రయోజనం లేదన్నారు. మీరు ముఖ్యమంత్రి అయిన తరువాతనే తాను రేషన్‌కార్డు తీసుకుంటానని జగన్మోహన్‌రెడ్డితో అన్నారు. మరో మహిళ మాట్లాడుతూ తాము అగ్రిగోల్డ్‌లో డబ్బులు జమ చేసి మోసపోయామని చెప్పగా రాష్ట్రం యావత్తు అగ్రిగోల్డ్ ద్వారా రూ.11వేల కోట్ల సొమ్ము బాధితులకు రావాల్సి ఉందని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదుకుంటామని జగన్ హామీ ఇచ్చారు.


జగన్మోహన్‌రెడ్డికి తన బాధల చెప్పుకొంటున్న సదుంకు చెందిన ఫార్మసీ విద్యార్థిని నజ్మా

వ్యవసాయ దినాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఏరువాక కేంద్రం సమన్వయకర్త రాజశేఖర్‌నాయుడు



చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : జన్మభూమి-మాఊరులో భాగంగా సోమవారం నిర్వహించే 'వ్యవసాయం-రైతు సంక్షేమం' సభల్లో రైతులు పాల్గొనాలని ఏరువాక కేంద్రం, కలికిరి కృష్ణవిజ్ఞాన కేంద్రం సమన్వయకర్త రాజశేఖర్‌నాయుడు తెలిపారు. వ్యవసాయంపై ప్రత్యేకంగా నిర్వహించే కార్యక్రమంలో 40 మంది వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొంటారన్నారు. కొత్త వంగడాలు, యజమాన్య పద్ధతులు, సస్యరక్షణ పద్ధతులపై అవగాహన కల్పిస్తారని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణ, రాయితీ పథకాలు తదితర అంశాలపై సలహాలు, సూచనలు తెలియచేస్తారని చెప్పారు. రైతులందరూ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

తిరుపతి



కలెక్టర్‌కు అభినందన

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: దేశంలో అత్యుత్తమ కలెక్టర్‌గా గుర్తింపు పొందిన ప్రద్యుమ్నను శనివారం తెదేపా నాయకులు ఘనంగా సత్కరించారు. నగరంలో శనివారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన్ని ఎమ్మెల్యే సుగుణమ్మ ఆధ్వర్యంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం గజమాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ హరికిరణ్, నాయకులు దంపూరి భాస్కర్‌యాదవ్, మస్తాం శ్రీనివాసులు, పెరుమాళ్ మధు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆలోచనలతో రండి.. ఆవిష్కర్తలుగా మారండి

❖ యువతకు మహిళా వర్సిటీ టీబీఐ సెంటర్ సహకారం ❖ అవగాహన కార్యక్రమంలో వక్తల పిలుపు

మహిళా విశ్వవిద్యాలయం(తిరుపతి), న్యూస్‌టుడే: ఆలోచనలతో రండి.. నూతన ఆవిష్కరణలకు రూపకర్తలుగా మారండని వెల్లూరు విట్ టీబీఐ జనరల్ మేనేజర్ డాక్టర్ ఎ.బాలచంద్రన్ పిలుపునిచ్చారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో నూతనంగా ఏర్పాటైన టెక్నాలజీ బిజినెస్ ఇంకుబేటర్(టీబీఐ)పై శనివారం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ యువతలో ఎన్నో ఆలోచనలు ఉంటాయని వాటికి కార్యరూపం ఇవ్వడం తెలియక ఎందరో తమ ఆలోచనలను మరచి పోతుంటారన్నారు. విట్‌లో కూడా ఇలాంటి సెంటర్ ఉందని చెప్పారు. వేలాది మంది యువత తమ ఆలోచనలకు కార్యరూపం ఇవ్వడంలో సెంటర్ సహకరిస్తోందని తెలిపారు. దేశ భవిష్యత్తు నేటితరం యువతపై ఆధారపడి ఉందని, తమ మదిలో మెదిలో సరికొత్త ఆలోచనలను ఆవిష్కరణలుగా మార్చుకోవాలని సూచించారు. అనంతరం వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల సంచాలకులు ఆచార్య రామకృష్ణారావు మాట్లాడుతూ మహిళా వర్సిటీలో టీబీఐ ఏర్పాటవ్వడం ఇక్కడి విద్యార్థినులకు వరమని చెప్పారు. సమయం చాలా ముఖ్యమని, దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగం కోసం వెతకడం కంటే నూతన ఆలోచనలతో సరికొత్త వ్యాపారాన్ని స్థాపించాలని చెప్పారు. తమ ఆలోచనలను బిజినెస్‌గా మార్చుకునేలా టీబీఐ సహకారం అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీబీఐ సీఈవో మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ వర్సిటీలోని ఇంజినీరింగ్, సైన్స్ విభాగాల విద్యార్థినులు సెంటర్‌ను ఉపయోగించుకోవచ్చన్నారు. ఎవరికైనా నూతన ఆలోచనలు ఉంటే సెంటర్‌కు ఈ మెయిల్ ద్వారా తెలపాలని, వాటికి పూర్తి రూపాన్ని తీసుకురావడానికి సహకరిస్తామన్నారు. టీబీఐ కో-ఆర్డినేటర్ ఆచార్య ఎ.జ్యోతి మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు సెంటర్‌పై తమ అభిప్రాయాలను తెలిపారు.


పాల్గొన్న అతిథులు

ఎస్వీయూ క్యాంపస్ స్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు


ప్రసంగిస్తున్న శశిధర్‌రెడ్డి

తిరుపతి (ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ అనుబంధ పాఠశాల అయిన క్యాంపస్ స్కూల్‌లో న్యాయ సేవాధికార సంఘం ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మొదటి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.శశిధర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడుతుందన్నారు. హక్కులు-విధులు నాణేనికి ఉండే బొమ్మా బొరుసులాంటివని, నైతిక విలువలు పెంపొందించుకోవాలని, తల్లిదండ్రుల పట్ల విధేయత, ఉపాధ్యాయులు, పెద్దల పట్ల గౌరవం కలిగి ఉండాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వెంకటేశ్వరరాజు మాట్లాడుతూ ఆర్టికల్ 21ప్రకారం 14సంవత్సరాల లోపు పిల్లలు అందరూ పాఠశాలలో ఉచిత నిర్బంధ విద్యను పొందాలన్నారు. కార్యక్రమంలో సోమేశ్వరరావు, సుజాత, శ్రీదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: TIRUPATI
O.S.No. 291 of 2015
Between: K.Srinivasulu. S/o. K.Venkatadasu ..Plaintiff
And: P.Siva Kumar and Others .. Defendants
Summons to Defendants No.4 to No.7
To: 1) Smt. P.Kondamma, W/o. Late P.Siva Kumar (D4)
2) P.Nagaraja, S/o. Late P.Siva Kumar (D5)
3) P.Suresh, S/o. Late P.Siva Kumar (D6)
4) Indraja, Daughter of Late P.Siva Kumar (D7)
All are residents of D.No.18-8-67, 1st Floor, Madhura Nagar, Tirupati, Chittoor District.
Please take Summons in the Suit filed by the Plaintiff against Defendants No.4 to No.7 of you and others praying the Hon'ble Court to declare his title over the Suit schedule properties and consequentially grant of permanent injunction against the defendants No.1 to No7. From trespassing into or in any way interfering with the plaintiffs peaceful possession and enjoyment of the suit schedule properties and for costs of the suit. The said suit is posted to 22.01.2018 for your appearance before the above said Hon'ble Court at 10.30 a.m. either in person or through an advocate and raise your objections if any, failing which the suit will be decided in your absence as exparte.
HEARING DATE : 22-01-2018
N.MANOHAR, M.A., B.L. Advocate, Tirupati.

కారంచేడు మృతవీరులకు నివాళి


నివాళులు అర్పిస్తున్న చింతామోహన్

తిరుపతి(రెవెన్యూ), న్యూస్‌టుడే: రాజ్యాధికారం సాధించడం ద్వారానే కారంచేడు మృతవీరులకు మనమైన నివాళులు అర్పించినట్లవుతుందని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ అన్నారు. శనివారం ఆయన కారంచేడులోని మృతవీరుల స్తూపాల వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కారంచేడు సంఘటన అత్యంత అమానవీయమని అన్నారు. బాధితుల పక్షాన తన ఎంపీ పదవిని సైతం వదులుకున్నానని చెప్పుకొచ్చారు. 60 సంవత్సరాల కాలంలో దళితులు, గిరిజనులు, ఓబీసీలు మరింత వెనుకబాటు తనానికి గురయ్యారన్నారు. 2019 ఎన్నికల్లో ముఖ్యమంత్రి స్థానం ఓబీసీ, కాపులకే ఇవ్వాలని కోరారు.


ముగ్గుల పోటీలో పాల్గొన్న గ్రామీణ మహిళలు

పల్లెలకు పూర్వవైభవం

మహిళా విశ్వవిద్యాలయం(తిరుపతి), న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తలపెట్టిన జన్మభూమి మాఊరు కార్యక్రమంతో పల్లెలకు పూర్వవైభవం వస్తుందని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వి.దుర్గాభవాని పేర్కొన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం చంద్రగిరి మండలంలోని దోర్నకంబాల, ఎ.రంగంపేట, పాతశానంభట్ల, గంగుడుపల్లిలో వర్సిటీ అధికారులు, విద్యార్థినులు పర్యటించారు. ఈ సందర్భంగా మహిళలకు రంగవల్లులు, వంటల పోటీలు నిర్వహించారు. వంటలపోటీ కార్యక్రమానికి న్యాయనిర్ణేతగా విచ్చేసిన వీసీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని చెప్పారు. వారు అభివృద్ధి సాధించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమని తెలిపారు. గ్రామీణ స్థాయిలో మహిళల్లో ప్రతిభాపాటవాలు మెండుగా ఉంటాయని వాటిని వెలికి తీయాలని చెప్పారు. అనంతరం విజేతలను ప్రకటించారు. తర్వాత విద్యార్థినులు ఆయా పంచాయతీల్లో పర్యటించి రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో వర్సిటీ జన్మభూమి కో-ఆర్డినేటర్ ఆచార్య మురగయ్య, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఆచార్య సువర్ణలతాదేవి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రమ్యకుబేర్, డాక్టర్ జి.శిరీష, సునీతబాయ్, జయమాధురి, ఇందిరాప్రియదర్శిని, నీరజ, ముత్తులక్ష్మి తదితరులు, విద్యార్థినులు పాల్గొన్నారు.


వంటల పోటీల విజేతలను ప్రకటిస్తున్న వీసీ ఆచార్య దుర్గాభవాని

పారిశ్రామిక వేత్తలుగా రాణించాలి

మహిళా విశ్వవిద్యాలయం(తిరుపతి), న్యూస్‌టుడే: యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదిగినప్పుడే దేశం పారిశ్రామిక రంగంలో మరింత అభివృద్ధి సాధిస్తుందని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వి.దుర్గాభవాని పేర్కొన్నారు. వర్సిటీ సెంటర్ ఫర్ ఇన్నోవేటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో పారిశ్రామిక వేత్తలు, మహిళా పారిశ్రామిక వేత్తల అభివృద్ధి అనే అంశంపై నిర్వహిస్తున్న కార్యక్రమం శనివారం వర్సిటీ సావేరి సమావేశ మందిరంలో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వీసీ మాట్లాడుతూ చదువుతోపాటు వ్యాపార రంగంలో మెలకువలు నేర్చుకోవాలన్నారు. అనంతరం ఇన్నోవేటివ్ సొసైటీ సంచాలకులు ఆచార్య కాత్యాయిని మాట్లాడుతూ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి 27 మంది, ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి 26మంది పేర్లు నమోదు చేసుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో సీరియల్ ఎంటర్‌ప్రెన్యూర్ రవి సి రెడ్డి, డీఏసీసీఐ అధ్యక్షులు డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో ప్రసంగిస్తున్న వీసీ ఆచార్య దుర్గాభవాని

బ్రోచర్ ఆవిష్కరణ

మహిళా విశ్వవిద్యాలయం (తిరుపతి), న్యూస్‌టుడే: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంటర్నల్ క్వాలిటీ అసూరెన్స్ సెల్ (ఐక్యాక్) ఆధ్వర్యంలో వచ్చేనెలలో జరగనున్న సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను వర్సిటీ ఉపకులపతి ఆచార్య వి.దుర్గాభవాని రెక్టార్ ఆచార్య ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య మమతతో కలిసి శనివారం వీసీ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్వాలిటీ అసూరెన్స్ అండ్ క్వాలిటీ ఎన్హాన్స్‌మెంట్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్ అనే అంశంపై ఫిబ్రవరి 15, 16 తేదీలలో వర్సిటీలో జాతీయ స్థాయి సదస్సు జరగనుందని తెలిపారు. సదస్సు విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఐక్యాక్ డైరెక్టర్ ఆచార్య ఎ.జ్యోతి, సభ్యులు పాల్గొన్నారు.



ఇండియన్ బ్యాంకు
ఆఫీసు భవనము లీజు కొరకు టెండర్లకు ఆహ్వానము
తేది: 08.01.2018 నుండి 23.01.2018
రూ.250/-
23.01.2018
జోనల్ కార్యాలయము, ఇండియన్ బ్యాంక్, ప్రెమిసెస్ విభాగము నెం.25, కెనాల్ స్ట్రీట్, కె.టి.రోడ్, తిరుపతి-517501 ఫోన్:0877-2500042
www.indianbank.in

ఈనాడు దినపత్రిక కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8008535328 80082 34889
ఈనాడు 8008224529 8008535330
1800-425-8888
ఈనాడు టోల్ ఫ్రీ కు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతిరోజు ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

(Dwaraka) https://t.me/telugudailynews

WANTED
Receptionists, Incharges, Computer Operators, PRO's
TIRUPATI
9515521277

☛ పిరికివారై మీరు సాధించేదేమీ లేదు. వెనకడుగు వేసి, ఆపదలు సంభవించ కుండా అడ్డుకోలేరు.

– స్వామి వివేకానంద

తిరుపతి

కావలెను
హెవీ లైసెన్స్ కలిగిన డ్రైవర్లు, అటెండర్లు మరియు కాలేజ్ క్యాంటీన్ నడుపుటకు ఆసక్తిగల క్యాంటీన్ కాంట్రాక్టర్లు కావలెను.
వెంటనే సంప్రదించండి. ప్రిన్సిపాల్
అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్సెస్
వెంకటాపురం (VI), కరకంబాడి రోడ్, తిరుపతి-517520
ఫోన్: 0877-2285608
సెల్: 81798 41451

తేపాక్షి కాటన్ & సిల్క్ ఫ్యాబ్
సింధూర కల్యాణ మండపము
సంక్రాంతి శుభాకాంక్షలతో
12-01-2018 వరకు మాత్రమే
చేనేత చీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ ప్రదర్శన మరియు అమ్మకము
Organised by:
Lepakshi Handicrafts Emporium, Tirumala & Tirupati
A. P. Handicrafts Devp. Corp. Ltd., (A State Govt. Undertaking)
Tel: 0877 - 2277246 / 2280408 / 2222465

ప్రగతి పథంలో తిరుపతి

➠ జన్మభూమి- మా ఊరుతో ప్రజల వద్దకే పరిష్కారాలు ➠ జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి నగరం దినాదినాభివృద్ధి చెందుతూ ప్రగతి పథంలో పయనిస్తోందని.. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తున్నట్లు జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న అన్నారు. తిరుపతి నగరపాలిక పరిధిలోని కొర్లగుంట మారుతీ నగర్‌లో శనివారం నిర్వహించిన జన్మభూమి- మా ఊరు సభలో ఆయన పాల్గొన్నారు. నగరపాలిక పరిధిలోని భవానీనగర్, వేశాలమ్మ గుడి, బైరాగిపట్టెడ, కొర్లగుంట మారుతీనగర్, తుంబువానిగుంట నగరపాలిక పాఠశాలల్లో జన్మభూమి సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రద్యుమ్న మాట్లాడుతూ తిరుపతి నగరం స్మార్ట్‌సిటీగా ఎంపికైందని, నగర ప్రజలకు అనేక రకాల ఆధునిక సేవలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీలో ఇప్పటికే తొమ్మిదో స్థానంలో ఉన్న తిరుపతి నగరాన్ని ప్రస్తుతం జరుగుతున్న పోటీల్లో మొదటి స్థానంలో నిలిపేందుకు నగర ప్రజలు చేయూతనివ్వాలని కోరారు. నగరపాలిక కమిషనర్ హరికిరణ్ మాట్లాడుతూ తిరుపతి నగరం మూడేళ్ల కాలంలో ఊహించని అభివృద్ధి చెందిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తూ నగరంలో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ జన్మభూమి సభల ద్వారా ఇప్పటి వరకూ వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించమన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు తెలుసుకుని వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు జన్మభూమి సభలు ఉపకరిస్తాయని వివరించారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులు, పింఛన్లను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. జన్మభూమిలో భాగంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు.



జన్మభూమి- మా ఊరు సభలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రద్యుమ్న. చిత్రంలో ఎమ్మెల్యే సుగుణమ్మ, నగరపాలిక కమిషనర్ హరికిరణ్ తదితరులు

కొర్లగుంట డివైడర్ సమస్యకు పరిష్కారం

తిరుమల బైపాస్ మార్గంలోని కొర్లగుంట డివైడర్‌ను తొలగించాలని పలు సంఘాల నాయకులు జన్మభూమి సభల్లో జిల్లా పాలనాధికారిని, నగరపాలిక కమిషనర్‌ని, ఎమ్మెల్యేని కోరారు. ఈ సమస్యపై వివరాలు ఆరా తీసిన జిల్లా పాలనాధికారి పరిష్కరించేందుకు ట్రాఫిక్ నియంత్రణ కమిటీ తగిన చర్యలు తీసుకుంటున్నదని వివరించారు.

సర్వేపల్లె రాధాకృష్ణ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ తగినన్ని గదులు లేకపోవడంపై తల్లిదండ్రులు నగరపాలిక కమిషనర్‌కు తెలిపారు.

నేడు జన్మభూమి సభలు జరగనున్న ప్రాంతాలు

తిరుపతి నగరపాలిక పరిధిలోని నవోదయ కాలనీ, చంద్రశేఖర్‌రెడ్డి కాలనీ కూడలిలో, యాదవకాలనీలోని అన్నమయ్య టవర్స్, పెద్దకాపు వీధిలోని నగరపాలిక ప్రాథమిక పాఠశాల, రాజన్నపార్కు సమీపంలోని మున్సిపల్ పార్కు వద్ద, క్రాంతి నగర్‌లోని మండల పరిషత్ పాఠశాల అవరణలో జన్మభూమి సభలు నిర్వహించనున్నట్లు నగరపాలిక కమిషనర్ హరికిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

WALK IN INTERVIEW
ప్రముఖ MNC కంపెనీలో పనిచేయుటకు యువతీ, యువకులు కావలెను.
కేవలం లగ్జరీ ఆఫీస్‌నందు పనిచేయుటకు మాత్రమే. నో ఫీల్డ్ వర్క్.
Job Profile:
Tele Callers, Sales Executives, Data Boys.
Qualification: 10th to 12th & Any Degree.
Salary: 7,000 to 15,000.
Interview Date: 07.01.18 to 08.01.18. Timings: 11 AM- 5 PM
Reliance Securities Pvt. Ltd.
Address: 23-8-69/11, R.C.Road, Beside Harsha Hotel, Tirupati. Cell: 9154835811, 7985983424, 8498946680.

సరికొత్త కలెక్షన్లతో ఈ సంక్రాంతిని మరింత ఆనందంగా జరుపుకోండి
మయూరి వస్త్ర నిలయం A/c
11-1-312, గాంధీ రోడ్డు, తిరుపతి
ఫోన్: 0877-2224606
లేడీస్ & కిడ్స్ వేర్
Flat Discount 20% to 25%
ఈ అవకాశం 07.01.2018 నుండి 14.01.2018 వరకు మాత్రమే

సంక్రాంతి ఫెస్టివ్ కలెక్షన్స్
పసుపర్తి సిల్క్స్ & ఫ్యాషన్స్
7-01-18 నుండి
243, గాంధీరోడ్డు, తిరుపతి.
గోల్డ్ కాయిన్
ప్రతి ₹ 1000 కొనుగోలుపై కూపన్ మరియు స్పాట్ గిఫ్ట్
సంక్రాంతి 3 బంపర్ డ్రాలు ముగ్గురికి సింగపూర్ ట్రిప్
1+1 1+2 1+3

KRB KOMMU RAKESH BUILDERS Pvt. Ltd.
www.kommurakeshbuilders.com
Cont: 9848295333, 9908042389
పద్మావతి వేంకటేశ్వర ఆనంద నిలయం
AVAILABLE FLATS
East: 2nd, 3rd, 4th, 5th Floors : 2600sft.
West: 1st, 3rd, 5th Floors : 2188sft.
Ready to Occupy
3 BHK Flats Available
Hurry up ..!
పద్మావతి శ్రీనివాస ఆనంద నిలయం
AVAILABLE FLATS
A-Block: East : 603 - 1095 Sft., 604-1095 sft.
B-Block: West: 603 - 1152 Sft., 604-1206 sft.
5th Floor East : 504 -1095 Sft., 502-1120 sft.
Ready to Occupy
2 BHK Flats Available

విద్యార్థుల రక్తదానం

తిరుపతి (పశువైద్య విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: తిరుపతిలోని పశువైద్య కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకం ద్వారా నిర్వహించిన రక్తదాన శిబిరంలో 72 యూనిట్ల రక్తాని దానం చేశారు. పశువైద్య కళాశాల జాతీయ సేవా పథకం అధికారులు శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయ విద్యార్థి వ్యవహారాల అధికారి డాక్టర్ సర్జన్‌రావు ప్రారంభించారు. తిరుపతిలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వైద్యులు హరిత ఆసుపత్రి రక్తనిధి సిబ్బందితో కలిసి విద్యార్థుల నుంచి రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా సర్జన్‌రావు మాట్లాడుతూ రక్తదానంతో కలిగే ప్రయోజనాలను, ఇతరుల జీవితాలను కాపాడే అవకాశాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ నళినికుమారి, ఎన్ఎస్ఎస్ అధికారిణి డాక్టర్ సుజాత, విశ్వవిద్యాలయ వైద్యాధికారి ద్వారకనాథ్ తదితరులు పాల్గొన్నారు.



శిబిరం దృశ్యం

జన్మదిన శుభాకాంక్షలు
మాటలో తేనె, చూపులో కరుణ.
మనసులో మమత, ఇవే మీకు సహజ ఆభరణాలు.
ఆత్మీయ పలకరింపులకు మీకు సాటెవ్వరూ లేరు.
నేడు పుట్టిన రోజు జరుపుకుంటున్న
శ్రీమతి ముద్దు ప్రసన్న గారికి
ఈ శ్రేయోభిలాషులు జన్మదిన శుభాకాంక్షలు.
కుటుంబ సభ్యుల అండదండలతో, మా అందరి అభిమానాలతో మరెంతో ఉన్నత స్థాయికి ఎదగాలని,
నిండు నూరేళ్ళ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా కోరుకుంటూ...
శ్రీమతి ముద్దు ప్రసన్న
D/o స్వర్గీయ ముద్దు రామ రెడ్డి Ex. MLA
LAKME SALON
AIR Bypass Road, Tirupati
మిత్రబృందం, తిరుపతి

(Dwaraka) https://t.me/telugudailynews




సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉద్యాన శాఖ కమిషనర్ చిరంజీవిచౌదరి.. ప్రాసెసింగ్ రకం టమోటా సాగుపై చిరంజీవిచౌదరితో ఒప్పందం చేసుకున్న కగోమ సంస్థ ప్రతినిధి సంజిత్

టమోటాను లాభసాటి పంటగా మారుస్తాం

- జపాన్ సంస్థ సహకారంతో వాణిజ్యపరంగా వృద్ధికి చర్యలు
- రాష్ట్ర ఉద్యాన శాఖ కమిషనర్ చిరంజీవిచౌదరి

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : రైతులకు టమోటా సాగును లాభసాటి పంటగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉద్యాన శాఖ కమిషనర్ చిరంజీవిచౌదరి పేర్కొన్నారు. శనివారం స్థానికంగా ఓ ఫంక్షన్ హాల్‌లో టమోటా రైతులు, ప్రాసెసింగ్ పరిశ్రమ యజమానులతో సమావేశం జరిగింది. జిల్లాలో ప్రాసెసింగ్‌కు ఉపయుక్తమైన టమోటా రకం సాగును ప్రోత్సహించేందుకు జపాన్ దేశానికి చెందిన కగోమ సంస్థ ముందుకొచ్చింది. ప్రయోగాత్మకంగా ఒప్పంద పద్ధతిలో సాగు చేపట్టేందుకు కగోమ సంస్థ ప్రతినిధి సంజిత్ కమిషనర్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా చిరంజీవిచౌదరి మాట్లాడుతూ "రాష్ట్రంలోనే చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో టమోటా విస్తారంగా సాగవుతుంది. ఈ జిల్లాలో సుమారు 25 వేల హెక్టార్లలో సాగులో ఉంది. అధిక ఉత్పత్తి వచ్చినప్పుడు ధరలు అమాంతంగా పడిపోతున్నాయి. ఇలా పంట ఒకేసారి కాకుండా.. విడతలుగా సాగు చేస్తే రైతులకు లాభదాయకం. టేబుల్ రకాలే కాకుండా ప్రాసెసింగ్ రకాల సాగు చేస్తే బాగుటుంది. ప్రాసెసింగ్ రకాల సాగును ప్రోత్సహించేందుకు కగోమ సంస్థ దక్షిణ భారతదేశంలోనే చిత్తూరు జిల్లాను ఎంపిక చేసుకుంది. తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు సాధించడం ఈ సంస్థ ముఖ్య ఉద్దేశం. తొలుత రామసముద్రం మండలంలో ప్రయోగాత్మకంగా మూడు ఎకరాల్లో ఈ రకం టమోటా సాగుకు చర్యలు చేపట్టాం. పురుగు మందులు, రసాయన ఎరువుల వాడకంలో కచ్చితత్వాన్ని పాటించాలి. విత్తు నుంచి సాగు, మార్కెటింగ్ వరకు సంస్థ ప్రోత్సాహం ఉంటుంది. టమోటా ఉత్పత్తులను వాణిజ్యపరంగానూ అభివృద్ధి చేస్తామ"ని వివరించారు. కగోమ సంస్థ ప్రస్తుతం నాసిక్‌లో టమోటా ప్రాసెసింగ్ పరిశ్రమను ఏర్పాటు చేస్తుందని, భవిష్యత్‌లో ఇక్కడా పరిశ్రమను నెలకొల్పేందుకు సన్నాహాలు చేస్తున్నారని చెప్పారు.

...అందుకే ఇక్కడికి వచ్చాం

- కగోమ సంస్థ ప్రతినిధి సంజిత్

దేశంలో కూరగాయల సాగుకు అపారమైన అవకాశాలున్నందున ఇక్కడకు వచ్చామని కగోమ సంస్థ ప్రతినిధి సంజిత్ తెలిపారు. 'చిత్తూరు జిల్లాలో టమోటా విస్తరించి ఉంది. ప్రాసెసింగ్ టమోటా సాగును పెంచి, రైతులకు చేయూతనిచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ రకం టమోటా హెక్టారుకు వంద టన్నుల దిగుబడులు వస్తుందతి. ఒకే కోతలో వంద శాతం ఉత్పత్తిని సాధించవచ్చు. పెట్టుబడి తక్కువే. రైతులకు మేలు చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నామ'ని ఆయన వివరించారు. అంతకుముందు ప్రాసెసింగ్ టమోట రకాలు, సాగు పద్ధతులు, ప్రాసెసింగ్ విధానాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియజేశారు. అనంతరం రిలయన్స్ ఫౌండేషన్ ద్వారా వ్యవసాయంలో సాంకేతిక పద్ధతులు, తెగుళ్ల నివారణ అంశాలపై రైతుల చరవాణిలకు సంక్షిప్త సందేశాలను అందించే సాంకేతిక విధానాన్ని కమిషనర్ చిరంజీవి ప్రారంభించారు. రైతు నాయకులు, రైతులు ఆయన్ను సత్కరించారు. సూక్ష్మనీటి సాగు పథకం పథక సంచాలకులు విద్యాశంకర్, ఉద్యాన శాఖ ఏడీ సుబాని, ఏపీఎంఐపీ ఏపీడీలు కిరణ్, మురళీకృష్ణారెడ్డి, రైతు నాయకులు బాలకృష్ణారెడ్డి, జయచంద్రచౌదరి, విజయచంద్రనాయుడు, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి యాకూబ్, ఉద్యాన అధికారులు, టమోటా రైతులు, ప్రాసెసింగ్ పరిశ్రమల యజమానులు తదితరులు పాల్గొన్నారు.




తిరుపతి కళాంజలి షోరూంలో లక్కీడ్రా తీస్తున్న వీసీ దుర్గాభవాని.. విజేత వి.సాయిసహస్ర

కళాంజలి బంగారు నెక్లెస్ విజేత సాయిసహస్ర

తిరుపతి(ఎస్‌బీఐకాలనీ), న్యూస్‌టుడే: భారతీయ మహిళల సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా.. నిత్యం నూతన ఒరవడులతో మగువల అందాన్ని రెట్టింపుచేసే వస్త్రాలను అందించే కళాంజలి.. నాణ్యతతోపాటు, తక్కువ ధరలకే వస్త్రాలను అందించడం అభినందనీయమని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య దుర్గాభవానీ అన్నారు. తిరుపతి- రేణిగుంట రోడ్డులోని కళాంజలి షోరూమ్‌లో 'మా బంగారు కళాంజలి మహోత్సవం' లక్కీడ్రాను శనివారం ఆమె తీశారు. కళాంజలిలో డిసెంబర్ 16వ తేదీ నుంచి జనవరి 14వ తేదీ వరకు బంగారు మహోత్సవం ఆఫర్‌ను అందిస్తోంది. ప్రతి రూ.2వేల కొనుగోలుపై ఒక కూపన్ అందించి.. వారం.. వారం లక్కీడ్రాను తీస్తారు. గత నెల 30వ తేదీ నుంచి జనవరి 5వ తేదీ వరకు కళాంజలిలో వస్త్రాలను కొనుగోలు చేసిన వినియోగదారులకు సంబంధించిన లక్కీడ్రాను వీసీ తీశారు. విజయవాడ కళాంజలి షోరూమ్‌లో గత 31వ తేదీన వస్త్రాలను కొనుగోలు చేసిన వి.సాయిసహస్ర కూపన్ నెం.00300 విజేతగా నిలిచి రూ.3.60 లక్షల విలువైన బంగారు నెక్లెస్‌ను గెలుచుకుంది. విజేతకు వీసీ స్వయంగా ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో 'ఈనాడు' తిరుపతి యూనిట్ ఇన్‌ఛార్జి టి.శ్రీనివాసులు, మార్గదర్శి తిరుపతి మేనేజర్ సి.కేశవులు నాయుడు, మయూరి మేనేజర్ రమేష్, ప్రియాఫుడ్స్ మేనేజర్ గిరిధర్, కళాంజలి అధికార ప్రతినిధులు పి.శేఖర్, కె.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన శిక్షణ ఐఏఎస్‌లు

చార్వాకానిపల్లె(పెనుమూరు), న్యూస్‌టుడే: మండలంలోని చార్వాకానిపల్లె పంచాయతీ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను శిక్షణ ఐఏఎస్ బృందం శనివారం పరిశీలించింది. వీరు దిల్లీలో శిక్షణ తీసుకుంటున్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సుమారు 15 మంది సభ్యులు బృందం పంచాయతీలో సీఎస్అగ్రహారానికి వచ్చింది. రైతులు వాటర్‌షెడ్ పథకం కింద నిర్మించుకున్న ఊట కుంటలను యువ ఐఏఎస్‌లు చూశారు. వాటిని ఎలా నిర్మించారని సంబంధింత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కుంటల్లోని నీటితో రైతులు పండించిన పంటలను పరిశీలించారు. అభివృద్ధి పనులు బాగున్నాయని కితాబిచ్చారు. రైతులతో సమావేశమై పంటలకు మందులను పిచికారి చేసే యంత్రాలను పరిశీలించి ఎలా వినియోగిస్తారో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాటర్‌షెడ్ సహాయ సంచాలకురాలు దీక్షకుమారి, పీవోలు సునీల్, మోక్షీశ్వరి, సాంకేతిక సహాయకులు అశోక్, తులసి, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.



చార్వాకానిపల్లె పంచాయతీలో పంటలను పరిశీలిస్తున్న శిక్షణ ఐఏఎస్‌లు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'నువ్విలా'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)
- ★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ. 7:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 01:30, సా. 06:30, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)
- ★ డా.ఈటీవి (ఉ. 09:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
- ★ అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పేదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిబాజ్‌పాయ్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు : హరనాథ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, ఉ.9.30: గోరు ముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, ఉ.11.30, సా.4.30: షాహీ దక్కని - పత్రానీ మచ్చి & దివానీ షోర్బా, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - టమాటో అటుకులు, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.3.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - వంకాయ బజ్జీ, రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ౦, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360 ౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మరియమ్మ **పేజియమ్మన్ కాళి అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360౦, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360౦, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ **ముక్కైశివాలయం, పాలక్కాడ్, కేరళ,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360౦, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 07-01-2018

ఉదయం: 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కి సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

ఉదయం: 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

ఉదయం: 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందోబ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

ఉదయం: 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఎటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: జులాయి.

ఉదయం: 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జి, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 ఫిదా మీ ఫేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్, 10–30 సినిమా: మురారి.

ఉదయం: 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్క్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, మధ్యాహ్నం: 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, సాయంత్రం: 05-06 సల్లీ, 06-56 వార్ డాగ్స్, **రాత్రి:** 08-59 ట్రిబుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 స్పూక్స్: ది గ్రేటర్ గుడ్.

ఉదయం: 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర : ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హజల్, 11-08 ప్రెడేటర్.

ఉదయం: 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంబో: ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

(Dwaraka) https://t.me/telugudailynews

పరిశోధనలకు కేంద్రంగా తిరుపతి

❍ తొలిసారి సైన్స్‌పై అంతర్జాతీయ సదస్సు ❍ ఐజర్, ఐఐటీల నేతృత్వంలో మూడురోజుల కార్యక్రమం





సదస్సులో మాట్లాడుతున్న ఆస్ట్రేలియన్ నేషనల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అనటోలి కెఫెట్, పాల్గొన్న ఐజర్ డైరెక్టర్ గణేష్, ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ, స్వదేశీ, విదేశీ శాస్త్రవేత్తలు

మంగళం(తిరుపతి), న్యూస్‌టుడే: ఐఐటీ, ఐజర్‌ల నేతృత్వంలో, రాబోయే రోజుల్లో తిరుపతి పరిశోధనలకు కేంద్రంగా మారుతుందని తిరుపతి ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ అన్నారు. తిరుపతి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(ఐజర్)లో శనివారం అంతర్జాతీయ స్థాయిలో ఇండియన్ సొసైటీ ఆఫ్ అటామిక్ అండ్ మాలెక్యులర్ ఫిజిక్స్(ఐఎస్ఏఎమ్‌పి) 7వ టాపికల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి కేంద్రంగా ఒకేసారి ఐజర్, ఐఐటీలు ఏర్పడ్డాయని తెలిపారు. మూడున్నరేళ్ల కాలంలో ఇంజినీరింగ్, సైన్స్‌ల్లో విస్తృత స్థాయిలో పరిశోధనలు జరిపేందుకు కార్యాచరణ ప్రారంభమైందని వెల్లడించారు. . ఈ నేపథ్యంలోనే అంతర్జాతీయస్థాయి సదస్సును అనతి కాలంలోనే తిరుపతి వేదికగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే సదస్సుకు దేశ, విదేశాల నుంచి వచ్చిన శాస్త్రవేత్తల ఆలోచనలను, పరిశోధనల ఫలితాలను పరస్పరం పంచుకుని అటామిక్, మాలెక్యులర్ ఫిజిక్స్‌లో జరిపే పరిశోధనల్లో ఉన్నతిని సాధిస్తామని తెలిపారు. అంతర్జాతీయ వేదికగా మారిన తిరుపతిని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఇది ఒకమంచి పరిణామమని ఐజర్ డైరెక్టర్ కె.ఎన్.గణేష్ అన్నారు. 150 మంది ఇతర దేశాల, రాష్ట్రాల ప్రతినిధులు, శాస్త్రవేత్తలు పాల్గొన్న సదస్సు మంచి ఫలితాలకు వేదికవుతుందని వివరించారు. ఐజర్ సీనియర్ ప్రొఫెసర్ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ రెండో రోజైన ఆదివారం తిరుపతి ఐఐటీ వేదికగా ఇంజినీరింగ్, సైన్స్‌లో పరిశోధనలపై చర్చ, మూడో రోజు పరిశోధనల ఫలితాలపై పేపర్ ప్రెజెంటేషన్ జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా తొలిరోజు థియరీ అనలిస్ట్ ఆస్ట్రేలియా నేషనల్ యూనివర్సిటీ ప్రొఫెసర్, శాస్త్రవేత్త అనటోలి కెఫెట్ వివిధ అంశాలపై సుదీర్ఘ ప్రసంగం చేశారు. ముంబయికి చెందిన టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చి ప్రొఫెసర్ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో ప్రాక్టికల్ సైన్స్ అనే అంశంపై పరిశోధనల పత్రాలను విశదీకరించారు. కార్యక్రమంలో ఐజర్ కళాశాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ చమన్, ఐఐటీ, ఐజర్ అధ్యాపకులు పాల్గొన్నారు.



గాంధీ శిల్ప బజార్‌లోని స్టాల్

మరిన్ని చిత్రాలు www.eenadu.netలో చూడండి



రిబ్బన్ కత్తిరించి స్టాల్స్‌ను ప్రారంభిస్తున్న ప్రత్యేకాధికారి జయరాజ్

చేతివృత్తి కళాకారులకు ప్రోత్సాహమిద్దాం

❖ శిల్పారామం రాష్ట్ర ప్రత్యేకాధికారి జయరాజ్
❖ గాంధీ శిల్ప బజార్ ప్రారంభం

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: చేతివృత్తి కళాకారులు తయారు చేసిన వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా వారిని ప్రోత్సహించాలని రాష్ట్ర శిల్పారామం ప్రత్యేక అధికారి జయరాజ్ పిలుపునిచ్చారు. శనివారం తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో ఏర్పాటు చేసిన గాంధీ శిల్ప బజార్ మేళాను ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హస్తకళలను ఆదరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. దేశ వ్యాప్తంగా గాంధీ శిల్ప బజారు పేరుతో మేళాలు నిర్వహించి దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారిని ఒకే వేదికపై తీసుకొస్తున్నట్లు తెలిపారు. శిల్పారామంలోని మేళా పది రోజుల పాటు జరుగుతుందని వివరించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వంద మంది కళాకారులు తరలివచ్చి తమ వస్తువులను ప్రదర్శన నిర్వహించడంతోపాటు, విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్ర జౌళి మంత్రిత్వశాఖ ఏడీ శ్రీనాథ్, శిల్పారామం లైజనింగ్ అధికారి శివరామకృష్ణ, పరిపాలనాధికారి కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీగౌరీప్రియ నాట్యాలయం కళాకారుల నృత్య ప్రదర్శన

బసినికొండపై.. అనకొండలు!

(మొదటి పేజీ తరువాయి) భూమిని మదనపల్లెకు చెందిన నాటి నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధి, ఆయన భార్య పేరుతో కొనుగోలు చేశారు. ఈ లావాదేవీ సాఫీగా సాగిందా.. బెదిరించి, మభ్యపెట్టి కొన్నారా అన్న అనుమనాలు మిగిలాయి. ఈ లావాదేవీపై ఒకేరోజు ఒకే రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ జరిగింది. ప్రజాప్రతినిధి కొనుగోలు చేసిన దస్తావేజులో చేతి రాతతో ఉంటే.. ఆయన భార్య పేరుతో ఉన్న దస్తావేజులో టైపింగ్‌తో ఉంది. తర్వాత ఈ భూమిని నగరి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఓ విపక్ష పార్టీ ప్రజాప్రతినిధి రక్త సంబంధీకుడికి విక్రయించారు.

● ప్రస్తుతం మాజీ ప్రజాప్రతినిధిగా ఉన్న నాయకుడు.. తాను అధికారంలో ఉన్న సమయంలో ఈ భూమిని సైనికుల నుంచి తన అధీనంలోకి తెచ్చుకున్నారు. అదెలాగంటే.. తన తండ్రి పేరిట 5.37 ఎకరాల భూమికి పట్టాలు సృష్టించారు. తల్లి పేరిట సుమారు 2 ఎకరాలు తీసుకున్నారు. సోదరుని పేరుతో మరో 10 ఎకరాల ప్రభుత్వ భూమికి పట్టా తీసుకున్నారు. (నాటి) ప్రజాప్రతినిధి సోదరుడు ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్. ఆ నేతల తల్లిదండ్రులిద్దరూ ఇంత అప్పనంగా ప్రభుత్వ భూములు పొందేందుకు ఏ కోశాన అర్హులు కాదు. అయినా వారికి సర్కారు స్థలాలు దాఖలు పడ్డాయి. ఇంకా కొసమెరుపు ఏమిటంటే.. అదే బసినికొండ ప్రాంతంలో అదే నాయకుడి భార్య పేరుతోనూ డీకేటీ పట్టాలు తీసుకున్నారు. ఇవన్నీ నేరుగా తమ వశం చేసుకోవడానికి నిబంధనలు అడ్డువస్తాయి కాబట్టి.. తొలుత మాజీ సైనికులకు కేటాయించి.. కాలక్రమంలో తమ వశం చేసుకున్నారు. కొంత భాగం తమ అధీనంలో ఉంచుకొని.. ఆశించిన ధర వచ్చాక కొంత స్థలాన్ని అమ్ముకున్నారు. ప్రస్తుతం కొన్నవారికి ఈ చిక్కుముడులు తెలుసో తెలియదో.. మనకు తెలియదు. కాని ఎకరం రూ.కోటి విలువజేసే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయి.

ఇదో ఎత్తుగడ..

అక్రమాన్ని సక్రమం చేసుకునేందుకు అక్రమార్కులు వేసిన ఎత్తుగడలు అధికారులనే విస్మయ పరుస్తున్నాయి. ప్రభుత్వం నుంచి డీకేటీ పట్టా తీసుకున్న తర్వాత ప్రజాప్రతినిధి భార్య సహకార సంఘంలో పాడి ఆవులు కొనుగోలు చేసేందుకు, ఇతర అవసరాల నిమిత్తం రుణం తీసుకున్నారు. సకాలంలో రుణం చెల్లించకపోవడంతో భూమిని వేలం వేయాలని బ్యాంకు అధికారులు నిర్ణయించారు. వేలంలో రుణగ్రస్థురాలి తల్లి పాల్గొని.. తన సొంతం చేసుకుంది. ఆ తర్వాత తిరిగి ఆ భూమిని తన కూతురు పేరుతోనే రిజిస్ట్రేషన్ చేయించింది. అంటే ప్రభుత్వ భూమిని ప్రైవేటు భూమిగా మార్చేందుకు వేసిన ఎత్తుగడగా అర్థమవుతుంది.

రిజిస్ట్రేషన్ల నిలిపివేత :

- రఫీఖ్ అహ్మద్ (ఇన్‌ఛార్జి తహసీల్దారు, మదనపల్లె)

నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ, డీకేటీ భూములను అనర్హులకు కేటాయించారనే సమాచారం మా దృష్టికి వచ్చింది. వెంటనే ఆయా సర్వే నెంబర్లను నిషేధిత జాబితాలో చేర్చాం. ఇప్పుడు ఈ సర్వే నెంబరులో ఎలాంటి క్రయవిక్రయాలు జరిపినా రిజిస్ట్రేషన్లు చేయకూడదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. వాస్తవానికి మాజీ సైనికులు తాము పదవీ విరమణ చేసిన ఏడాదిలోగా భూముల కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఇక్కడ మాత్రం పదవీ విరమణ చేసిన చాలా ఏళ్ల తర్వాత వీరికి పట్టాలు ఇచ్చినట్లుగా తేలింది. వీరికి అమ్ముకునే హక్కు లేకపోయినా.. అమ్ముకున్నారు. చాలామంది చేతులు మారింది. దీనిపై విచారణ జరిపి కలెక్టర్‌కు నివేదిస్తాం.

నేడు పాఠశాలలకు పనిదినమే!

(మొదటి పేజీ తరువాయి) శనివారం సందేశాలు హోరెత్తాయి. 'జన్మభూమి- మా ఊరులో భాగంగా గ్రామసభలు జరిగే ప్రాంతాల పరిధిలోని పాఠశాలలు పనిచేస్తాయి. మిగిలిన పాఠశాలలకు సెలవ'ంటూ కొందరు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. జిల్లాలో ప్రతి ఉపాధ్యాయ సంఘానికి వాట్సాప్‌లో అనేక గ్రూపులు ఉన్నాయి. ఇదే సందేశం పలు గ్రూపుల్లో చక్కర్లు కొట్టింది. సాయంత్రం వరకు దీనిపై సందిగ్ధత కొనసాగింది. కొందరు ఎంఈవోలు ఆదివారం సెలవంటూ డీఈవోను సంప్రదించకుండానే ప్రకటించేశారు. ఆ తర్వాత డీఈవో ఆదేశాల నేపథ్యంలో పాఠశాలలు పని చేస్తాయని సవరణ ప్రకటనలు చేశారు. జన్మభూమి జరుగుతున్న ప్రాంతాల్లోనే పాఠశాలలు పని చేస్తాయంటూ రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన ప్రకటనను కొన్ని సంఘాలు డీఈవో వద్ద ప్రస్తావించాయి. అయినప్పటికీ.. ఆదివారం పాఠశాలలకు పని దినమేనని డీఈవో స్పష్టమైన ఆదేశాలిచ్చారు. దీంతో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు యథావిధిగా పనిచేయనున్నాయి.



(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

మీట నొక్కు.. చీర పట్టు





● అంతర్జాలంలో కలంకారీ

● కళాకారుల ఉత్పత్తులకు డిమాండ్

కాలం మారింది. సాంకేతికత మరింత అందుబాటులోకి వచ్చేసింది. ఓ మోస్తరుగా చదువుకున్న ప్రతి ఒక్కరూ.. విరివిగా అంతర్జాలాన్ని విని యోగిస్తున్నారు. ఇది వరకు రోజుల్లో మంచి వస్త్రాలు కొనుగోలు చేయాలంటే పెద్ద పెద్ద మాల్స్‌కు వెళ్లడం.. వందల్లో చూడటం.. అందులో తమ ఆర్థిక పరిస్థితి దృష్టిలో ఉంచుకుని ఎంపిక చేసుకోవడం తెలిసిందే. ఇప్పుడా పరిస్థితి లేదు. అంతర్జాల విక్రయాలతో.. అన్నీ ఇంటి గుమ్మం వద్దకు వచ్చేస్తున్నాయి. ఒకప్పుడు కలంకారీ వస్త్రాలు కొనుగోలు చేయాలంటే.. పెద్ద పెద్ద మాల్స్‌కు వెళ్లాల్సిందే. ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయింది. ఇంటి నుంచే నచ్చిన కలంకారీ వస్త్రాలను ఎంపిక చేయడం.. రోజుల్లోనే సొంతం చేసుకోగల్గుతున్నారు. ఇలా.. అంతర్జాల విక్రయాలతో 'శ్రీకాళహస్తి కలంకారీ' తనకంటూ ప్రత్యేక గుర్తింపును పొందుతోంది. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి



దేవతా చిత్రాలతో విక్రయాలకు సిద్ధమైన చీరలు

కలంకారీ కళలకు కాణాచిగా శ్రీకాళహస్తి ఘనఖ్యాతిని సంతరించుకుంది. ఈ వస్త్రాలంటే అందరికి ఇష్టమే. వాటి ధరలు ఆకాశంలో ఉంటాయని, సామాన్యులు దాన్ని కొనుగోలు చేయలేరన్నది ఒకప్పటి మాట. ఇది వరకు వాల్ పెయింటింగ్స్‌లో శ్రీకాళహస్తి కలంకారీ వస్త్రాలు ఎంతో ప్రాచుర్యం పొందాయి. మారుతున్న కాలం.. నాగరికత.. సాంకేతిక పురోభివృద్ధి నేపథ్యంతో.. కలంకారీ ఉత్పత్తులకు ఎక్కడలేని డిమాండ్ పెరుగుతోంది. పేద, ధనిక అన్న వ్యత్యాసం లేకుండా అందరూ ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం స్మార్ట్, ఆన్‌డ్రాయిడ్ ఫోన్ల వాడకం ఎక్కువైంది. దీంతో పాటు డేటా వినియోగం మరింత సౌలభ్యంగా మారడంతో ఆన్‌లైన్ విక్రయాలకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు.


ఆదరణ ఇలా..

చిన్నపాటి వస్తువుల నుంచి పెద్ద పెద్ద టీవీలు, ఇతరత్రా వస్తువులన్నీ ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. కలంకారీ చీరలు, డ్రెస్ మెటీరియల్స్‌తో పాటు వాల్ పెయింటింగ్ ఇలా కలంకారీ వస్త్రోత్పత్తులను కొనుగోలు చేయాలంటే అంతర్జాలంలో ఎన్నో వెబ్‌సైట్లు అందుబాటులో ఉన్నాయి. మచ్చుకు.. kalamkarivillage.com, shpoclues.com, ebay.in, indianroots.com, amazon.in, mislyque.in తదితర సైట్ల నుంచి కలంకారీ వస్త్రాలు ఎంపిక చేసుకుని.. నచ్చినవి వెంటనే కొనుగోలు చేసేయవచ్చు. సాధారణంగా ఆయా దుకాణాలు, కలంకారీ కేంద్రాలకు వెళ్లి కొనుగోలు చేయాలంటే కష్టతరమైన పని. అందుకని కావాల్సిన డిజైన్లను ఆన్‌లైన్ ద్వారా ఎంపిక చేసుకోవడం వాటిని సొంతం చేసుకోవడం సులభతరంగా మారడంతో ఈ తరహా వ్యాపారానికి డిమాండ్ ఎక్కువగా పెరుగుతోంది.

ఉత్పత్తులకు మంచి డిమాండ్



శ్రీకాళహస్తి పట్టణ వ్యాప్తంగా 500 కుటుంబాలకు పైగా కలంకారీ కళను జీవనంగా చేసుకుని కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఇది వరకు కలంకారీ కళాకారులు తాము తయారు చేసిన వస్త్రోత్పత్తులను లేపాక్షి, హస్తకళా కేంద్రాలకు వెళ్లడం, అక్కడ ప్రదర్శన శాలలు ఏర్పాటు చేసినప్పుడు మాత్రమే అమ్ముకుంటూ వచ్చారు. ప్రస్తుతం ఆన్‌లైన్ మార్కెటింగ్ విధానం అందుబాటులోకి రావడంతో కలంకారీ కళాకారులు తయారు చేసే వస్త్రాలను ఆన్‌లైన్లో ఉంచడం ద్వారా మార్కెటింగ్ వసతి మరింత సులభతరంగా మారుతోంది. నచ్చిన డిజైన్లలను పెద్ద పెద్ద వస్త్రదుకాణదారులు కొనుగోలు చేయడం, వాళ్ల దుకాణాలకు సంబంధించి ఆన్‌లైన్ ద్వారా ఈ డిజైన్లను ఉంచి.. విక్రయాలు జరుపుతున్నారు. అద్దకం, యంత్రాలతో తయారు చేసే కలంకారీ వస్త్రాలు ఉన్నా.. హస్తకళతో వేసే శ్రీకాళహస్తి కలంకారీకి ప్రత్యేక గుర్తింపు ఉండటం గమనార్హం. ప్రధానంగా ప్రస్తుతం ఇక్కడి కళాకారులు చీరలు, డ్రెస్ మెటీరియల్స్ తయారీలో తమదైన రీతిలో ఉపాధితో పాటు, ఖ్యాతిని పొందగల్గుతున్నారు. ప్రస్తుతం అంతర్జాలంలోనూ.. 'శ్రీకాళహస్తి కలంకారీ'కి ప్రత్యేక గుర్తింపు సంతరించుకోవడం విశేషం.



నచ్చింది.. నచ్చిన ధరకే..

నచ్చిన వస్త్రాలు.. నచ్చిన ధరకు తీసుకునే అవకాశం ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా ఉండటంతో ఎక్కువ మంది దీని ద్వారానే కొనుగోలు చేస్తున్నారు. తాజాగా.. శ్రీకాళహస్తి కలంకారీ వస్త్రాలు సైతం. అంతర్జాల మార్కెట్‌లో అందుబాటులోనికి రావడంతో ఇంట్లో నుంచే ఇష్టమైన వస్త్రాలను ఎంపిక చేసుకుంటున్నారు. ప్రస్తుతం చీరలు, ఇతరత్రా వస్త్రాలపై కలంకారీతో వేసే డిజైన్లను బట్టి ధరల నిర్ణయం జరుగుతుంది. ఎక్కువ డిజైన్ ఉంటే.. ధర కూడా ఎక్కువగానే ఉంటుంది. చిన్నపాటి డిజైన్ అయితే.. ధర తక్కువే మరి. ప్రస్తుతం ఆన్‌లైన్ మార్కెట్‌లో.. రూ.1500 నుంచి రూ.30 వేల వరకు చీరలు అందుబాటులో ఉన్నాయి. ఇలా నచ్చిన చీరను.. తమకు అనుకూలమైన ధరలకు ఎంపిక చేసుకోవడం.. వస్తువు మనకు చేరిన తరువాత డబ్బు చెల్లించే వెసులుబాటు ఉండటం. ఒక వేళ మనం తీసుకున్న చీరలు బాగలేదంటే వారం రోజుల్లోపు తిరిగి పంపితే సంబంధిత ఆన్‌లైన్ దుకాణదారులు తీసుకునే అవకాశం ఉండటంతో ఎక్కువ మంది ఆన్‌లైన్ విక్రయాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇది వరకు రోజుల్లో. కలంకారీ వస్త్రాలను ఉత్పత్తి ఎంత కష్టమో.. తయారైన వస్త్రాల మార్కెటింగ్ అంతే కష్టంగా ఉండేది. ప్రస్తుతం ఆన్‌లైన్ మార్కెట్ అందుబాటులోనికి వచ్చాక.. ఈ వస్త్రాల తయారీతో ఉపాధి పొందే కుటుంబాలకు కొంత మేర మార్కెటింగ్ సమస్యలు తప్పాయి. ప్రధానంగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, కోలకత్తా, ముంబయి, దిల్లీ తదితర ప్రధాన ప్రాంతాల్లోని పెద్ద దుకాణదారులు ఇక్కడి కలంకారీ వస్త్రాల తయారీదారులతో ప్రత్యక్షంగా పరిచయాలు పెంచుకోవడం, పూర్తయిన ఉత్పత్తులను వాళ్ల ఆయా దుకాణాలను తెప్పించుకోగల్గుతున్నారు. ఇక కలంకారీ కళాకారులు మార్కెటింగ్ విషయమై పెద్ద ఇబ్బందులు పడాల్సిన పనిలేకుండా పోయింది. తద్వారా మార్కెటింగ్ కోసం సమయం వృథా చేసుకోక మరిన్ని ఉత్పత్తులతో ఆదాయాన్ని పెంచుకోగల్గుతున్నారు. దుకాణాల ద్వారా వ్యాపారమైతే.. కొంత పరిధికి మాత్రమే ఉండేదని, ప్రస్తుతం ఆన్‌లైన్ వ్యాపారం అందుబాటులోకి వచ్చాక ప్రపంచ వ్యాప్తంగా.. 'శ్రీకాళహస్తి కలంకారీ' అందుబాటులోనికి రావడం పట్ల పలువురు కళాకారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పథకాల ప్రగతి.. ప్రచార రీతి

● సామాజిక మాధ్యమాల్లోకి శాఖాధిపతులు

● ఫేస్‌బుక్, ట్విట్టర్లలో ఖాతాలు ప్రారంభం







సామాజిక మాధ్యమం.. నేటి పరిస్థితుల్లో సమాచారాన్ని అత్యంత వేగంగా వ్యాప్తి చేస్తున్న సాధనం. సమస్యలను వెలుగులోకి తీసుకురావాలన్నా.. సంఘటనలను ప్రపంచం ముందుకు ఉంచాలన్నా యువత ప్రస్తుతం ఇదే సాధనాన్ని ఉపయోగిస్తోంది. దేశ ప్రధాని మొదలు.. ఇతర రాజకీయ ప్రముఖులు.. ముఖ్యమంత్రులు.. సినీ ప్రముఖుల వరకు అందరూ సామాజిక మాధ్యమాల్లో పాల్గొంటూ వారి అభిప్రాయాలను పంచుకుంటున్నారు. ఎక్కడో ఒకచోట జరిగే సంఘటనలపై ఓ ప్రముఖుడైనా.. లేదా సామాన్యుడైన ఈ మాధ్యమం ద్వారా స్పందిస్తున్నారు. తాజాగా జిల్లాలోని ప్రభుత్వ శాఖలు సామాజిక మాధ్యమాల బాట పడుతున్నాయి. జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న చొరవతో వివిధ శాఖల ఉన్నతాధికారులు ఆయన బాటను అనుసరిస్తున్నారు.

- న్యూస్‌టుడే, చిత్తూరు(జిల్లా సచివాలయం)

● ప్రభుత్వ పథకాల ప్రగతిని పంచుకుంటున్న వైనం

జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న స్ఫూర్తిదాయక సేవలను బెటర్ ఇండియా అనే సంస్థ గుర్తించింది. దేశ వ్యాప్తంగా తమ వినూత్న ఆలోచనలతో ప్రజలకు పారదర్శకమైన.. సమర్థవంతమైన పాలన అందిస్తున్న ఐఏఎస్ అధికారులను గుర్తించి.. వారు సాధించిన విజయాలతో సహా మొదటి 10 పేర్లతో కూడిన జాబితాను ప్రకటించింది. ఇందులో జిల్లా పాలనాధికారి ఉన్నారు. ఆయన పేరు ఈ జాబితాలోకి రావడానికి కారణం సామాజిక మాధ్యమమే. జిల్లాలో ఆయన చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, వాటి ఫలితాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలును ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటున్నారు. వీటిని సేకరించిన బెటర్ ఇండియా సంస్థ ఆయన్ను మొదటి 10 మంది స్ఫూర్తిదాయక ఐఏఎస్‌లలో ఒకరిగా ఎంపిక చేసింది. తాజాగా సంఘటనతో ప్రభుత్వ శాఖల్లో అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన విజయాలను సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని శాఖాధికారులకు కలెక్టర్ సూచించారు. రానున్న రోజుల్లో సామాజిక మాధ్యమాలు ఎంతో ప్రభావవంతంగా మారుతాయని.. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రగతిని పంచుకోవడానికి వేదికలుగా మార్చుకోవాలన్నారు. దీంతో జిల్లా అధికారుల్లో ఒక్కసారిగా కదలిక వచ్చింది. రెండు వారాల్లో 15 మందికిపైగా ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖల పేరుతో ఖాతాలను ప్రారంభించారు. ఇప్పటికే శాఖల వారీగా వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారాన్ని చేరవేసుకుంటున్నారు. తాజాగా ట్విట్టర్, ఫేస్‌బుక్‌లలో తమ శాఖల పేరుతో ఖాతాలను తెరిచి రోజు వారి కార్యక్రమాల వివరాలను అందులో పొందుపరుస్తున్నారు. జిల్లా సంయుక్త పాలనాధికారి, జేసీ-2, సీపీవో, డీఎస్‌వో, డీఆర్‌డీఏ, డీపీవో, డీఈవో, ఏపీఐఐసీ, ఆర్‌అండ్‌బీ, జీఎం పరిశ్రమల శాఖ, పశుసంవర్ధక శాఖ జేడీ, డీఎఫ్‌వో, డీఎం అండ్ హెచ్‌వో, డీసీవో, సమాచార శాఖలోని ఉద్యోగులు ట్విట్టర్, ఫేస్‌బుక్ ఖాతాలు ప్రారంభించారు. ఇందులో కొందరు మాత్రమే క్రియాశీలకంగా ఉంటున్నారు. రోజు వారి చేపడుతున్న కార్యక్రమాలు, క్షేత్రపర్యటనలను ఎప్పటికప్పుడు పంచుకుంటున్నారు. చాలా మంది ఖాతాలను ప్రారంభించినా.. తరువాత పట్టించుకోవడం లేదు.



సామాజిక మాధ్యమం ట్విట్టర్‌లో జిల్లా కలెక్టరు, జేసీ ఖాతాలు



జిల్లా కలెక్టరు, చిత్తూరు ఫేస్‌బుక్ పేజీ

జిల్లా పాలనాధికారి ట్విట్టర్ ఖాతాను ఇప్పటి వరకు 300పైగా ఫాలో అవుతున్నారు. ఫేస్‌బుక్‌లో జిల్లా కలెక్టరు, చిత్తూరు పేజీని 16వేల మంది అనుసరిస్తున్నారు. ఈ పేజీలో జిల్లాలో రోజు వారి జరిగే అధికారిక కార్యక్రమాలను నమోదు చేస్తున్నారు. ట్విట్టర్, ఫేస్‌బుక్ పేజీల ద్వారా శాఖల పనితీరును కొందరు అభినందిస్తుంటే.. మరికొందరు సూచనలు చేస్తున్నారు. సమస్యలను ఆయా శాఖలకు ట్యాగ్ చేస్తున్నారు. భవిషత్తులో అన్ని శాఖలు సామాజిక మాధ్యమాలను సమర్థంగా వినియోగించుకోగలిగే ప్రజలకు సమాచారాన్ని సకాలంలో అందివ్వడంతో పాటు.. వారికి ఎం కావాలో.. ఏ రీతిలో కావాలో.. తెలుసుకొని మరింతంగా సేవలు అందించే అవకాశం ఉంది.



అభినందనలు.. సూచనలు

క్రికెట్ చాణుక్యతేజం

● మూడుసార్లు జాతీయస్థాయిలో ప్రతిభ

● కెప్టెన్, వికెట్ కీపర్‌గా రాణిస్తున్న చాణుక్యతేజ



పట్టుదలతో పాటు లక్ష్యాన్ని చేరుకోవాలనే తపన ఉండే తప్పక రాణిస్తారు. అన్న ఆశయం నెరవేర్చాలనే లక్ష్యంతో ఉన్నత స్థాయికి ఎదగాలనే కోరికతో అతిచిన్న వయసులోనే క్రికెట్‌లో ప్రతిభ చూపుతున్నాడు.. తిరుపతికి చెందిన పందొమ్మిదేళ్ల కుర్రోడు.. తాళ్లపాక చాణుక్యతేజ. జాతీయస్థాయిలో మూడుసార్లు కెప్టెన్‌గా, వికెట్ కీపర్‌గా రాణించాడు. అండర్ 19 విభాగంలో జాతీయస్థాయికి మూడోసారి వైస్ కెప్టెన్‌గా ఎంపికై ఔరా అనిపించాడు. త్వరలో ఇంగ్లాడ్‌లో జరిగే క్రికెట్ పోటీల్లో భారత దేశం తరఫున ఆడే జట్టులో స్థానం సాధించాడు.

- న్యూస్‌టుడే, తిరుపతి(విద్య)

తిరుపతికి చెందిన తాళ్లపాక సురేష్‌ది సామాన్య కుటుంబం. ఉన్నత విద్య చదివి ప్రభుత్వ విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఆయన భార్య కుసుమకుమారి గృహిణి. వీరికి ఇద్దరు సంతానం. మొదటి వాడు దినేష్ ఉత్తమ క్రికెటర్. తిరుపతిలోనే మురగన్ వద్ద శిక్షణకు చేర్చగా.. బౌలర్‌గా రాణించేవాడు. అన్నతో పాటు ప్రతిరోజూ మైదానానికి వెళ్లే చాణుక్యతేజ ఆటపై ఆసక్తి పెంచుకుని శిక్షణకు చేరుతానని తల్లిదండ్రులకు చెప్పడంతో అందుకు అంగీకరించి... మురగన్ వద్ద శిక్షణకు చేర్చారు. అన్నదమ్ములిద్దరూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభను చాటుతూ వచ్చారు. అనుకోని సంఘటతో అన్న దినేష్ ఆటకు దూరమయ్యాడని తెలుసుకుని.. ఆయన కన్న కలలను నెరవేర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. పట్టుదలతో ప్రతిభ చాటుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ, మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డి నుంచి అభినందనలు అందుకున్నాడు. డిసెంబరులో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ స్టేడియంలో జరిగిన అండర్ 19 విభాగంలో జాతీయస్థాయికి మూడోసారి వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. త్వరలో ఇంగ్లాడ్‌లో జరిగే క్రికెట్ పోటీలకు భారతదేశం తరఫున పాల్గొనే జట్టులో స్థానం పొందాడు. మూడో తరగతి చదువుతున్న సమయంలో శిక్షణ ప్రారంభించిన చాణుక్యతేజ.. ప్రస్తుతం ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. క్రికెట్ ఒక్కటే కాదు... గ్రాఫిక్స్ డిజైన్స్‌లోనూ పట్టుసాధించాడు.

సాధించిన అవార్డులు

ఎక్కడ క్రికెట్ జరిగినా కెప్టెన్, వికెట్ కీపర్‌గా రాణిస్తున్నాడు. 2012, 2014, 2015, 2016, 2017 సంవత్సరాల్లో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మధ్యప్రదేశ్, న్యూదిల్లీ, ఉత్తరప్రదేశ్‌లో ఆడి రికార్డులు సాధించాడు. అండర్- 14 విభాగంలో 58, 59 నేషనల్ స్కూల్స్ గేమ్స్ వారు కశ్మీర్, న్యూదిల్లీలో నిర్వహించిన పోటీల్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. న్యూదిల్లీలో జరిగిన మ్యాచ్‌లో సచ్చిన్ కుమారుడితో కలిసి క్రికెట్ ఆడి ఆస్ట్రేలియాలో జరిగే అంతర్జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడు. అక్కడ వాతావరణం అనుకూలించని కారణంగా అప్పట్లో మ్యాచ్ రద్దు అయ్యింది. అప్పట్లో ఆ మ్యాచ్‌లో పాల్గొనిఉంటే అంతర్జాతీయస్థాయిలో పాల్గొనే అవకాశం దక్కి ఉండేది. అండర్ 9, 14, 16, 19లో రెండుసార్లు జాతీయస్థాయికి కెప్టెన్‌గా వ్యవహరించాడు.



సాధించిన జ్ఞాపికలతో చాణుక్యతేజ

అంతర్జాతీయస్థాయిలో రాణిస్తా: - చాణుక్యతేజ

మా నాన్న కష్టపడి చదివించడంతోపాటు.. క్రికెట్‌లో శిక్షణ ఇప్పించారు. వెన్నుతట్టి పోత్సహిస్తున్నారు. తల్లిదండ్రులకు పేరు తెచ్చేందుకు, మా అన్న ఆశయం నెరవేర్చేందుకు అంతర్జాతీయ స్థాయిలో క్రికెటర్‌గా గుర్తింపు పొందుతా. మా గురువు మురగన్ విలువైన సూచనలు, సలహాలు అందిస్తూ ప్రోత్సహిస్తున్నారు. తప్పకుండా అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతా.




రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి అభినందనలు అందుకుంటూ.. (దాచిన చిత్రం)




వెదురుతో చేసిన బొమ్మలు



పేపరుతో నెమలి



సీతాకోకచిలుక



నెక్లెస్

బోధన... కళారాధన

● కాగితం ముక్కలతో కళాఖండాలు ● ఉపాధ్యాయుని విశేషకృషి

పలమనేరు, న్యూస్‌టుడే

రోజూ ఒకే విధమైన బోధన చేయడం విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుడికీ విసుగనిపించింది. కొత్తరకంగా బోధించాలనుకున్నారు. వెంటనే చేతిలోని కొన్ని కాగితాలను తీసుకుని రకరకాల బొమ్మలుగా తయారు చేసి విద్యార్థులను ఆకట్టుకున్నారు. అలా మొదలైన వ్యాసంగం... ఇప్పుడు కాగితం ముక్కలతో కళాఖండాల రూపకల్పనకు దారితీసింది. ఇప్పుడిప్పుడే దేశంలో ప్రాచుర్యం పొందుతున్న 'పేపర్ కట్టింగ్ ఆర్ట్'ను అందిపుచ్చుకుని విద్యార్థులకు పాఠాలను బోధిస్తున్నారతను. తనకు తానుగా నేర్చుకుని ఈ బొమ్మలను తయారు చేస్తున్నారు.

పేరు: గజేంద్రన్. **ఊరు:** పలమనేరు.
ఉద్యోగం: ప్రభుత్వ ఉపాధ్యాయుడు (చిన్నమనాయనిపల్లె) **అవార్డు:** 2004లో జిల్లా సాంఘిక శాస్త్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రభుత్వ గుర్తింపు. ★ 1991-92లో ఏపీపీఈపీలో రిసోర్సుపర్సన్ ★ 1998 - 2002 వరకు ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, పప్పెట్రీలో ఉపాధ్యాయులకు శిక్షణ రిసోర్సు పర్సన్.



పేపరుమహిళ

నిమిషాల్లో బొమ్మ సిద్ధం

బొమ్మను చూసిన నిమిషాల్లో పేపరులో కత్తిరించి ఆయన చూపించగలరు. తాజ్‌మహల్, నెమలి, నెక్లెస్, సీతాకోకచిలుక వంటి బొమ్మలను, వాటి మీద డిజైన్లను అత్యంత జాగ్రత్తగా పేపరును కత్తిరించి రూపొందిస్తారు. సన్నటి దారాలను సైతం పేపరు మీద చూపించడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. ఫ్రీహ్యాండ్ కట్టింగ్, మాస్కుల తయారీ, ఫింగర్, హాండ్ పప్పెట్స్ తయారీ, ఆర్ట్, పెయింటింగ్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, బాంబూవర్క్, ఆర్గానిక్ క్రాఫ్ట్ వర్క్, చెక్క బొమ్మల తయారీలో కూడా ఆయనకు ప్రవేశం ఉంది.

విద్యార్థులకు నేర్పడమే లక్ష్యం



ఈ కళను నేనుగా ఇష్టపడి నేర్చుకున్నాను. రాబోయే కాలంలో పిల్లలకు కూడా దీనిని నేర్పించాలనుకుంటున్నాను. ఇలా కాగితం కట్టింగ్ చేయడం వలన ఏకాగ్రత లభిస్తుంది. పిల్లలకు శిక్షణ ఇస్తే మరింత గొప్ప చిత్రాలను చేయగలరు. ప్రస్తుతం పాఠశాలలో పిల్లలకు కొన్ని రకాల కట్టింగులను నేర్పిస్తున్నాను. పేపరు కట్టింగుల ద్వారా చేసిన బొమ్మలతోనే వారికి ప్రస్తుతం పాఠ్యాంశాల బోధన చేస్తున్నాను.

- గజేంద్ర, ప్రభుత్వ ఉపాధ్యాయుడు

(Dwaraka) https://t.me/telugudailynews

హాయ్! బుజ్జీ!!

బింబాలా బిజ్జీ అండమాన్‌లో సాహసాలు 4



బాబోయ్... బాంబ్ సైక్లోన్!



అమెరికాని బాంబ్ సైక్లోన్ భయపెట్టేస్తోంది. అట్లాంటిక్ సముద్రం నుంచి తీరం వైపు దూసుకొస్తున్న ఈ తుపాను బీభత్సానికి భారీగా మంచుకురుస్తోంది. ఇళ్లు... రోడ్లు... చెట్లు ఇలా ఎక్కడ చూసినా మంచే కనిపిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచుతో మంచు మేటలు పేరుకుపోయాయి. మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు కొనసాగడంతో చుక్క నీరు కనిపించడం లేదు. ఎక్కడికక్కడ మంచు కొండలే. చలి తీవ్రతకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారీ హిమపాతం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

◆ మంచు తుపాన్ అంటే ఏంటసలు?

తుపాన్ అంటే తెలుసుగా... సముద్రంలో ఉన్నట్టుండి అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. అంటే అక్కడ గాలి పీడనం తక్కువగా ఉంటుందన్నమాట. దీంతో చుట్టూ ఉన్న గాలి ఆ ప్రాంతంలోకి వేగంగా చొరబడి సుడులు తిరుగుతుంది. ఆ వేగంగా తిరిగే సుడుల్నే తుపాను అంటారు. ఈ తుపాను నీటి మీద నుంచి నేలమీదకు ఎక్కడాన్నే 'తుపాను తీరం దాటడం' అంటారు. ఆ సమయంలో వేగంగా వీచే చల్లగాలుల వల్ల వర్షం కురుస్తుంది. ఇదంతా మనకు తెలిసిందే. అయితే అమెరికాలో ఇప్పుడు చలికాలం. సాధారణంగానే మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రత ఉంటుంది. అలాంటప్పుడు ఈ తుపాను ప్రభావం వల్ల పై నుంచి వర్షం కురిస్తే చినుకులు గాల్లోనే మంచుగా మారతాయి. ఇదే మంచు తుపాన్.

◆ 'బాంబ్ సైక్లోన్' అంటే?

ఉన్నట్టుండి వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ఒక్కసారిగా వచ్చే పెను తుపాన్లనే 'బాంబ్ సైక్లోన్లు' అంటారు.

◆ దీని వేగాన్ని ఎలా లెక్కిస్తారు?

గాలిలో ఉండే పీడనాన్ని మిల్లీబార్లలో కొలుస్తారు. ఒక ప్రాంతంలో ఉండే గాలి పీడనం గంటకు ఒక మిల్లీబార్‌కి పడిపోతే తుపాన్ నేత్రం ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో పుట్టే తుపాన్లను బాంబ్ సైక్లోన్లు అంటుంటారు. దీని ప్రభావం వల్ల ఏర్పడే గాలుల వేగం దాదాపుగా గంటకు 130 కిలోమీటర్లు ఉంటుంది.

◆ బాంబ్ అనే పదం ఎందుకు వచ్చింది?

1980ల నుంచి ఈ పదం ఎక్కువగా వాడుకలో ఉంది. బాంబ్ అంటే పేలుతుందని కాదు. అంతటి శక్తిమంతమైన తుపాన్ అన్నమాట.

◆ ఏ కాలంలో ఎక్కువగా వస్తుంటాయి?

అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాల్లో... శీతకాలం సమయంలో ఈ తుపాన్లు ఎక్కువగా పుడుతుంటాయి. చాలా అరుదుగా వేసవి కాలంలోనూ వస్తాయి.

ఆణిముత్యం

ఉన్నత లక్ష్యాల్ని సాధించే క్రమంలో తాత్కాలిక ఆనందాల్ని దూరం చేసుకోవాల్సిందే

– సిసిరో

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

3	6		7		1		5	
	7	4						9
		8						
	5		4	3		1		
			2	7	8			
		9		6	5		4	
						5		
8						9	3	
	1		9		3		6	4

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Wednesday - వెన్స్‌డే
Campaign - కేంపైన్

ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా ఉంటాయేం?

ఎందుకు ఏమిటి ఎలా

ప్రశ్న: ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా, వెనుక చక్రాలు పెద్దగా ఎందుకుంటాయి?

- పి.గోవిందరెడ్డి, ఇంటర్, బద్వేల్, కడపజిల్లా



జవాబు: పొలాల్లో ఉండే నేల అంతా సమానంగా, ధృఢంగా ఉండదు. కాబట్టి ఏ వాహనాన్ని నడిపే డ్రైవర్ అయినా అక్కడ ఎక్కువ చోదక శక్తిని(స్టీరింగ్ ఎఫర్ట్)ని పెట్టాల్సి ఉంటుంది.

ట్రాక్టర్ల ముందుండే చక్రాలు వాహనం స్థిరంగా ఉండడానికి, సులభంగా నడపడానికి మాత్రమే అలా అమర్చి ఉంటాయి. అంతే కాకుండా వాటి అమరిక డ్రైవర్ పొలాన్నంతా క్షుణ్ణంగా చూడటానికి వీలుగా ఉంటుంది. కానీ వెనుక ఉండే చక్రాలు పొలం యొక్క నేలను గట్టిగా పట్టి ఉంచేటట్లుగా ఉండాలి. అందుకే దాని వెనక చక్రాల ఉపరితల వైశాల్యం ఎక్కువగా ఉండి వాటి కదలికల వల్ల ఏర్పడే గాలి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. దీంతో టైర్లకు, నేలకు మధ్య కావలసినంత స్పర్శా వైశాల్యం(కాంటాక్ట్ ఏరియా), ఘర్షణ ఏర్పడతాయి. బురద పొలాల్లో చోదకశక్తిని ఎక్కువ చేయడానికి ఇవి ఎంతో అవసరం.

ట్రాక్టరు వెనుక చక్రాలు కూడా తక్కువ వ్యాసం, తక్కువ ఉపరితల వైశాల్యం (వెడల్పు)తో ఉంటే దాని బరువు వల్ల అది బురద పొలాల్లో దిగబడి, ఇరుక్కుపోతుంది. అందుకే ఈ ఏర్పాటు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్


జవాబు: సుడోకు

3	6	2	7	9	1	4	5	8
5	7	4	6	8	2	3	1	9
1	9	8	3	5	4	2	7	6
6	5	7	4	3	9	1	8	2
4	3	1	2	7	8	6	9	5
2	8	9	1	6	5	7	4	3
9	4	3	8	1	6	5	2	7
8	2	6	5	4	7	9	3	1
7	1	5	9	2	3	8	6	4

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501 512
email:
hb.eenadu@gmail.com

చూడండి చెయ్యండి

పక్షుల్ని చూడడం అంటే మనకు బోలెడు ఇష్టం...
వాటికి గింజలేస్తూ ఆడుకోవడమంటే ఇంకానూ...
అవి మన పెరట్లోకే వచ్చి సందడి చేయాలంటే?
మనం బర్డ్ ఫీడర్ చేసి పెట్టేస్తే సరి...
ఎలాగో చూసేసి చటుక్కున చేసేద్దాం!



చేసేద్దాం.. బర్డ్ ఫీడర్!



కావాల్సిన వస్తువులు: 1.ఖాళీ ప్లాస్టిక్ బాటిల్ 2.కత్తెర 3.దారం 4.రంగులు 5. జిగురు 6.గింజలు



1. ముందుగా ఖాళీ బాటిల్‌ని చిత్రంలో చూపించినట్లుగా కత్తిరించుకోవాలి. తర్వాత వాటికి కావల్సిన రంగులు అద్దుకుని సిద్ధం చేసుకోవాలి.



2. బాటిల్ పైభాగాన్ని పై కప్పుగా, కింద భాగాన్ని మట్టుగా పెట్టుకునేలా తయారు చేసుకోవాలి. బాటిల్ మూత భాగానికి రంధ్రం చేసి దారాన్నో, తీగనో బయటకి వేలాడదీసేందుకు వీలుగా ఏర్పాటు చేసుకోవాలి.



3. చివరిగా ఆ రెండు భాగాల్ని అతికించి జిగురు ఆరిపోయాక అందులో గింజలు వేసి బాల్కనీలోనో, చెట్టు కొమ్మకో వేలాడదీసి కాసిన్ని గింజలేస్తే సరి. ఇలాంటిదే ఇంకోదాంట్లో నీళ్లు పోసి పక్కనే ఉంచితే చిన్న చిన్న పక్షులు మన ఇంటి దగ్గర సందడి చేయాల్సిందే మరి.

THE EENADU WAY CLASSIFIEDS

(Dwaraka) https://t.me/telugudailynews

AGRIBUSINESS

MUSHROOMS

ఫ్రెష్ పుట్టగొడుగుల డీలర్‌షిప్. మష్రూమ్స్ పెంపకం ద్వారా రోజూ ఇంట్లో పనిచేస్తూ 10 వేలు ఆపై ఆదాయం. శిక్షణ ఇచ్చి మష్రూమ్స్ కొంటాం. విత్తనాలు లభించును. ✆ 9966158007.

AUTOMOTIVE

శివా కార్ లింక్స్: మావద్ద అన్నిరకాల కార్లు కొ & అ. ఇన్నోవా, ఆల్టో 5 to 11, బీట్, స్కోడ, పోలో మొ॥ కార్లు అ॥ కలవు. పార్కింగ్ సేల్ & ఫైనాన్స్ కలదు. TPT. ✆ 95539 74444.

MURALI CARS. Swift- 10, 11, Swift Dizir- 09, 10, 12, Vista- 10, 11, Innova- 06, 09, Tavera- 06, 07, Maruthi 800 అన్నిరకాల కార్లు అమ్మబడును & కొనబడును. ✆ 98492 44563.

VEHICLES FOR SALE

Sale-A Brand New-2016 Model Eicher Body Type Bag Cement Vehicles- Reg. In Andhra Pradesh. Ct: 9912395688

TATA MARCOPOLO 42 Seaters School Buses 2010- 6,25,000/-. 2012- 8,75,000/-. 2013- 9,75,000/-. 2014- 11,00,000/-, 2015- Eicher Skyline 12,50,000/-. 75% Finance. ✆ 95333 31111.

1) Tata Indica CR4eV2 Good Condition, 2014 Model, White Colour, 2) Eicher Jumbo 20.16, Good & Excellent Condition are for Sale. Interest Person Can Send their Offer to prabirbanik@sugunafoods.co.in Ph: 7680901127, 040-30923000

DUSTER-13, PAJERO-09, Safari- 10, Innova- 06, 07, 12, Verna- 10, Skoda- 05, 07, Swift- 09, Dzire- 08, 09, Scorpio- 09, Ritz- 11. For Any Luxury Cars @ S.S.Balaji, CTR. ✆ 98491 82444, 08572- 226449.

2009 MODEL Tata Safari, White Colour with Full Service History. Doctor Vehicle Sale (Single Owner). ✆ 98490 46681.

55 సీటర్ నర్సింగ్ స్కూల్ బస్సు 2004 అమ్మబడును. ✆ 9885132577

ప్రకాశం జిల్లాలోని ఒక ప్రముఖ స్కూలు నందు 2014 మోడల్ రన్నింగ్ కండీషన్ గల 36 సీట్ల టాటా మార్కోపోలో స్కూలు బస్సు అమ్మబడును. Cont: 9642164119, 9666042243.

BUSINESS SERVICES

"Pioneers" ఫైనాన్షియల్ సర్వీసెస్ యొక్క నూతన బ్రాంచ్ కొరకు Working Partners కావలెను. Q: 10+2, Investment అవసరం లేదు. ✆ 8297851663.

WANTED DEALERS / AGENTS

Wanted Dealers for Automobile Equipment (for Mileage) Neoplatron India Pvt. Ltd. Contact Ph: 7337441146.

Wanted Distributors For New Andhra Coffee Industrial Leading in Hyderabad Since-25 Years ✆ 9394957575/ 9394930008

Wanted Distributors. ప్రముఖ కూల్‌డ్రింక్స్ పంపిణీ చేయుటకు పట్టణముల వారీగా/ ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 8125787353, 9849777717.

BUSINESS OFFER

Work With Global Garner App In Your Home Town & Earn Monthly Income. Contact: 9100050814

Wanted Finance for well Established Organization in Hyderabad for Monthly Interest Basis ✆ 9581435689/ 9441395689.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేస్తూ రోజూ మంచి ఆదాయం. అచ్చు, మైనము మేమే ఇస్తాము. No Charges. 09791195576, 097908 52975.

శ్రీవారి క్యాండిల్స్: మైనపు వత్తులు తయారుచేసి రోజుకు 1,000/- దాకా సంపాదించుకోవచ్చు. అచ్చు, మైనము మేమే ఇచ్చెదము. క్యాండిల్స్ మేమే కొంటాము. TPT. ✆ 83743 75503, 97005 78299.

మంచి ఆదాయం సంపాదించండి. కాగితం ప్లేట్లు/ కప్పులు తయారీ ద్వారా తిరిగి కొనుగోలు. ముడి పదార్థం ఉచితం. కొత్త సంవత్సరం డిస్కౌంట్ అందుబాటులో ఉంది. వాసు ఎంటర్‌ప్రైజెస్. ✆ 8587844784, 9899108864.

గ్యాస్‌సేఫ్టీ డివైజ్‌ను ప్రమోట్ చేయుటకు ఏరియావైజ్ ఫ్రాంచైజీస్ కావలెను. (MLM లీడర్స్ ప్రాధాన్యత, గ్యాస్ ప్రమాదాలను అరికడ్తూ 20% వరకు గ్యాస్ ఆదా, చేస్తుంది. ✆ 9493470293

Sri క్యాండిల్స్ : మైనపు ఒత్తులు మీ ద్వారా తయారు చేయించి By Back తీసుకోబడును. రోజుకి 3,000/- సంపాదించుకునే అవకాశం. సంప్ర ✆ 98404 19685, 80561 01021.

సోయా మిల్క్, పన్నీర్ తయారీ ట్రైనింగ్ ఇవ్వబడును మరియు మిషనరీస్ సప్లై చేయబడును. సంప్ర: 73968 71871, 93947 71871. Web: www.hindustansoya.org

కార్తికేయ ఏజెన్సీస్, ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. RJY., ✆ 94918 55236, 94914 57236.

సొంతంగా ఫైర్ & సేఫ్టీ ఇన్‌స్టిట్యూట్ పెట్టాలనుకునేవారికి మంచి అవకాశం తక్కువ ధరకే ఫ్రాంచైజీ లైసెన్స్, సపోర్ట్ ఇవ్వబడును. ✆ 9666696796 / 9666696085.

Are You Looking for Investors to Develop your Business we will do Agents also Contact Call: 8838928406

S.V. క్యాండిల్స్ తిరుపతి మైనపువత్తులు తయారుచేసి రోజుకి రూ. 1,500 సంపాదించవచ్చు. మావద్ద ముడిసరుకులు హోల్‌సేల్ ధరలకు అమ్మబడును. ✆ 82975 50869.

BUILDING & CONSTRUCTION

సివిల్ మెటీరియల్ కాంట్రాక్టర్, ఇండివిడ్యువల్, డూప్లెక్స్ హౌసెస్, కమర్షియల్ బిల్డింగ్స్, మెటీరియల్‌తో వాస్తు ప్రకారం నిర్మించి ఇవ్వబడును. ఉదయగిరి బిల్డర్స్ & ప్లానర్స్, TPT. ✆ 94938 59332.

EDUCATION

MEMORY TRAINING to Score More Marks in Maths, Physics, Chemistry, Botany, Zoology. Challa Latha, Memory Trainer, TPT. ✆ 78930 68754.

అందరికి ఉచితముగా బైబిలు ట్రైనింగ్ ఇవ్వబడును. స్త్రీలకు, పురుషులకు, దంపతులకు. ఉచితముగా సంప్రదించండి. ✆ 98481 20346.

HOME TUITIONS

VI to X (All Sub), Inter (MPC), Engg (M1, M2), DSC & Jobs (Arthametic) Reasoning, Pure Maths Home Tuition. Time: 5 AM to 5.30 PM/ 9 to 10 PM. ✆ 83175 41400

DISTANCE EDUCATION

BNYS, BPT, B.Sc, MLT, DMLT, all Para Medical Cources and all Degrees & P.G 100% pass ✆ 89773 59598.

FINANCIAL SERVICES

FINANCIAL PLANNER

CIBIL Issue Clearance Is Possible Contact: FCS, 8977800014, 040-40020011. www.fortune-creditservices.com

HOME NEEDS

BALLARSHA WOOD TEAK, Venga, Sal + 900/ Cft. Doors, Windows, Shutters Rs.200/- to 2,000/- Sft. Srihari @ Co. Timbers ✆ 92469 98595.

INDUSTRY

MACHINERY FOR SALE

BEML-D-355 Dozer Fitter with Automatic Ripper Excellent Condition for Lease/ Sale Contact: 9908691735/ 8309724104.

PERSONAL CLASSIFIEDS

MISSING

కనబడుట లేదు



8801701717, 9949164358
9866060459

PEOPLE CARE

OLD AGE HOME

సత్యనారాయణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవచేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96035 47766, 96035 87766.

విజయ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99121 73322, 99124 53322.

భవాని ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99120 68855, 99121 08855.

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

REAL ESTATE

తిరుపతి మరియు పరిసరప్రాంతాలలో తుడా అప్రూవల్ కలిగిన Plots, Flats, Lands అమ్మదలచినవారు, కొనదలచినవారు సంప్రదించండి. ✆ 98495 95987.

విశాఖపట్నంలో ఇండ్లు / స్థలాలు / Flats కొనాలన్నా / అమ్మాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా / తీసుకోవాలన్నా కన్‌స్ట్రక్షన్ & ఇంటీరియర్ వర్క్స్ కొరకు సంప్ర. @ Sunil ✆ 7993034455.

FLAT FOR SALE

3 BEDROOM Flats for Sale. Ready to Occupy. Kothapalem Layout, Tiruchanur Road, Tirupati. ✆ 85559 75805, 94411 63784.

తిరుపతి JKS అపార్ట్‌మెంట్ DBR హాస్పిటల్ ఎదురుగా, కొర్లగుంట, మారుతినగర్, శ్రీనివాసం వెనుక S/N ఫేస్ 1134 Sq.feet 2 BHK ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 94902 71391.

తిరుపతి, ప్రకాశంరోడ్డు, బలిజవీధిలో 2 BHK 935 Sq.feet E/W ఫేస్ కలిగిన Flats & రైల్వేకాలని మాతృశ్రీ స్కూల్ ప్రక్కన 2 BHK- 1035 Sq.feet E/N ఫేస్ గల Flats అమ్మబడును. (అండర్ కన్‌స్ట్రక్షన్) ✆ 73374 02957.

తిరుపతి పద్మావతిపురం నందు 3 BHK, 1st Floor, ఉత్తరం ముఖం గల Flat అమ్మకానికి కలదు. ✆ 94928 60633.

తిరుపతి విద్యానగర్ భారత్ పెట్రోల్ బంకు ఎదురుగా 3rd Floor తూర్పుముఖం కల 2 BHK 1,425 Sft. Flat అమ్మకానికి కలదు. ✆ 94928 60633.

HOUSE FOR SALE

Tirupathi Sarojini Layout Nr. Nehru Municipaliti School Indp House 78 Ankanas 60' x47' E/F 5-5-316 for Sale ✆ 9866124780

రేణిగుంట వసుంధరనగర్‌నందు మంచి నాణ్యతతో నిర్మించిన Duplex Houses M.N. Sri Padmavathi Gardens నందు ఓనర్ భాగములైన 11 అమ్మబడును. ప్రతి హౌస్‌కి Site Approval + Construction Approval కలిగి బ్యాంక్ లోన్ కూడా వచ్చును. 100% వాస్తు. ప్రతి ఇంటికి కాంపౌండ్‌వాల్‌తో సహా 3 BHK + 2 హాల్స్, 1 కిచెన్ + 1 పూజ, 1 Sitout మరియు కారు పార్కింగ్ కలదు. ✆ 70130 34621, 0877- 2230844.

తిరుపతి మధురానగర్‌లో 7 హిల్స్ స్కూల్ దగ్గరలో 50 అంకణాలు గల 3 ఫ్లోర్స్ 6 పోర్షన్‌లు గల ఇల్లు అమ్మబడును. ✆ 94932 75531, 96526 58531.

తిరుపతి, గ్రాండ్ వర్ల్డ్ హోటల్ సమీపాన S.L.V.నగర్, 2వ స్ట్రీట్, పడమర ముఖం 25 feet సిమెంట్ రోడ్డునందు 22.5 x 40 = 25 అం॥ల సింగిల్ బెడ్‌రూం ఇల్లు అమ్మబడును. ✆ 80741 21101, 98850 90577.

తిరుపతి అశోక్‌నగర్‌నందు 52 అంకణాలు గల దక్షిణముఖం ఇల్లు అమ్మబడును. D.No.18-2-123, Opp. అశోక్ అపార్ట్‌మెంట్ ✆ 93947 50101, 96662 58482.

LAND FOR SALE

Prime Land at Tirupathi Fast developing area 7.56 Ac. Situated at Ramapur in the Proximity of Tirupathi Town Abelting Ramachandra Puram to Pudi Road 10KM from Tirupathi Chandragiri bypass Road, Suitable for IT Companies/ Schools/ Colleges/ Residential Complexes and other large commercial establishments. Contact: 9494014162/ 9494004384

చిత్తూరు– వేలూరు నేషనల్ హైవే (NH4) ప్రక్కన, కలెక్టరు ఆఫీసు- CMC హాస్పిటల్ మధ్యలో నాలుగు వైపుల రోడ్డు సౌకర్యం గల 280' x 220' కమర్షియల్ ల్యాండ్ & బిల్డింగ్ మరియు హౌస్ ప్లాట్లు అమ్మబడును. ✆ 89857 04049, 93979 48839.

తిరుపతి నుండి 7 Km అన్ని కార్ల షోరూంల దగ్గర & NH.18Aకు 295 మీటర్ల దూరంలో 1 ఎకరం (రెసిడెన్షియల్ & కమర్షియల్) చుట్టూ 33 అ॥ రోడ్‌తో అమ్మకం. 95739 97225, 85000 59810.

తిరుపతి రూరల్, కుంట్రపాకం గ్రామం నందు (తిరుపతి బస్టాండ్ 5 కి.మీ. దూరంలో) రోడ్డుప్రక్కనే 3 ఎ. 4 సెంట్లు వ్యవసాయభూమి అమ్మకమునకు కలదు. ఎకరా 1 కోటి ✆ 99890 42233.

చిత్తూరు జిల్లా పాటూరు మార్గంలో ఇరువారంపల్లి శేషమ్మచెరువు సమీపంలో 10 ఎకరాలు మామిడితోపు నీటిసౌకర్యాలతో అమ్మబడును. ✆ 94410 96272, 94407 03168.

PLOT FOR SALE

శంషాబాద్, షాద్‌నగర్, కొత్తూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో Open Lands, Plots అమ్మబడును/ కొనబడును. ✆ 9848589182/ 9392303122

MK GARDENS: ఏర్పేడు IIT, IISER, IT HUB లకు అతి చేరువలో హైవే మెయిన్ రోడ్డు వెంచర్‌లో స్పాట్ రిజిస్ట్రేషన్‌కు ప్లాట్లు కలవు. RKN Homes & Developers. ✆ 88015 01376, 90006 37999.

తిరుపతి ఏర్పేడు IT HUB కి ఎదురుగా హైవేకి ఆనుకొని పూర్తిగా అభివృద్ధి పరిచిన DTCP అప్రూవ్డ్ ప్లాట్లు తక్కువ ధరకే. ✆ 98480 24768.

తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి గుడికి సమీపంలో (పూడి రోడ్డు) వేగంగా అభివృద్ధి చెందిన ఏరియాలో దొర బిల్డర్స్ వెంచర్ నందు తుడా అప్రూవల్ 3 ప్లాట్లు సేల్స్‌కు కలవు. ✆ 99631 10765.

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

తిరుపతి ఓల్డ్ తిరుచానూరు రోడ్డు KVP రెసిడెన్సి ప్రక్కన 3461 Sq.feet గల కమర్షియల్ ప్లాటు అమ్మబడును. ✆ 98663 71888.

చిత్తూరునగరం, అప్రూవ్డ్ & నాన్ అప్రూవ్డ్ ప్లాట్లు మరియు 1 ఎకరం నుండి 10 ఎకరముల వరకు బస్టాండ్‌కి 2 కి.మీ. లోపల అమ్మకమునకు కలదు. ✆ 90302 47061.

నేషనల్ హైవేకి ఆనుకొని ఏర్పేడు- వెంకటగిరి రోడ్డులో 4 కి.మీ.లో అప్రూవ్డ్ ప్లాట్స్ అమరావతి టౌన్‌షిప్‌లో కేవలం చ.గజము 7,250/- మాత్రమే. ✆ 77022 89800.

ఏర్పేడు IISER ఇన్‌స్టిట్యూట్ ఆనుకొని జంగాలపల్లిలో హరికుసుమ గార్డెన్ డీలక్స్ నందు కేవలం 16,000/- లకే డైరెక్ట్. ✆ 99662 62221.

తిరుపతికి 6 K.M. దూరంలో వకుళమాత గుడి సమీపాన బెంగుళూరు హైవేకి దగ్గరలో తుడా ఫైనల్ అప్రూవ్డ్ ప్లాట్స్ కలవు. అంకణం: 20,000/-. ✆ 94943 92069.

తిరుపతిలో ఎం.ఆర్.పల్లిలో శ్రీనగర్ కాలనీలో 63 అంకణాల ప్లాట్ నెం. 5 అమ్మబడును. ఫర్ డిటెయిల్స్ కాంటాక్ట్: 9700091919.

స్మార్ట్ సిటీ తిరుపతి. రేణిగుంట to చిత్తూరు బైపాస్‌కు ప్రక్కన ఇల్లు కట్టుటకు అన్ని సౌకర్యాలు కలిగిన తుడా అప్రూవల్ ప్లాట్లు కలవు. ✆ 79974 61827.

తిరుపతి, తిరుచానూరుకి తూర్పుగా 200 అ॥ హైవేకి దగ్గరగా ఫోర్డ్ షోరూం వెనుకవైపున తుడా అప్రూవల్ లేఅవుట్‌లో 50 అం॥ నార్త్‌ఫేస్ ప్లాటు అమ్మబడును. ✆ 098850 13456.

గిరింపేట, పగడమానువీధి ప్రక్కన, కెప్టెన్ వీధిలో 20 x 30 (600 చ.అ.ల) ప్లాట్లు మరియు 20 x 40 (800 చ.అ.ల) తూర్పుముఖం ప్లాటు అమ్మకమునకు కలదు. ✆ 91217 33622.

చిత్తూరు, రామ్‌నగర్‌కాలని, విస్‌డమ్ స్కూల్ సమీపాన 30 x 40 (1200 చ.అ.)లు తూర్పుముఖం ప్లాటు అమ్మకమునకు కలదు. ✆ 63000 31172.

చంద్రగిరి విజయనగర్‌కాలని బైపాస్‌రోడ్డు పంజాబి హోటల్ దగ్గర 30 x 50 పడమర ముఖం అప్రూవల్ ప్లాటు అమ్మబడును. సంప్ర॥ ✆ 98663 63819.

తిరుపతి AIRPORT కు సమీపంలో మొబైల్ అండ్ ఎలక్ట్రానిక్ హబ్‌కు చేరువలో హైవేకి దగ్గరలో TUDA Approved Plots అమ్మబడును. ✆ 91337 37755.

ప్లాట్ అమ్మబడును

తిరుపతి పట్టణంలో
పాడిపేట అంజనాద్రినగర్
వెంచర్‌లోని
West Facing
TUDA Approved
ప్లాట్ (50 Ankanams)
అమ్మబడును.
Con: 09739720807

LEASE / RENT

GROUND FLOOR 3,000 Sq.ft. 2,000 Sq.ft. 1st Floor 5,000 Sq.ft. 4,000 Sq.ft. at Renigunta Road, Tirupati for Showroom Office, Godown. ✆ 73308 26308.

తిరుపతి గ్రూప్‌థియేటర్ (ప్రతాప్ థియేటర్) ఎదురుగా గ్రౌండ్ ఫ్లోర్ 2400 Sq.ft. మరియు 2, 3 ఫ్లోర్స్ ఒక్కోటి 2500 Sq.ft. లిఫ్ట్ మరియు పార్కింగ్, నీటివసతి కలదు. కమర్షియల్, ఆఫీస్, బ్యాంక్స్, హోటల్, హాస్టల్స్‌కి లీజ్, రెంట్ పద్ధతి & బాడుగకు ఇవ్వబడును. ✆ 97048 23366, 98481 75025.

TOLET: GODOWN Lease or Rent for Commercial Purpose 3,000 Sq.ft. Add: 2-1479, Over Bridge Down, Chittoor. Cell: 94405 23731.

LEASE / SALE

SALE/LEASE

తిరుపతి, బైరాగిపట్టెడలో
పద్మావతి పార్క్ ఎదురుగా ఉన్న
దంతవైద్యశాల అమ్మబడును/
లీజుకు ఇవ్వబడును.
94408 07787
85004 89419

TOLET

GODOWN/ FACTORY Sheds 10,000 Sft. + 6,000 Sft. available for rent. Near Srinivasamangapuram. Cont: 99490 93939.

3 BEDROOM Flat at Ramakrishna Delux Apartment, Opp. SVIMS Hospital, Reservoir Road, Tirupati. ✆ 96181 26012.

GROUND FLOOR 1,000 Sq.ft. for Hospital, 545 Reddy & Reddy Colony, Aravind Dental Hospital Building. ✆ 96188 82714.

TIRUPATI P.K.LAYOUT, 1st Floor & 2nd Floor. Each Floor 700 Sqt. Water facility. Rent for Offices. Cont: 91773 03076.

తిరుపతి ఆర్.సి.రోడ్ దగ్గర గోపాలరాజుకాలనీలో గ్రౌండ్ ఫ్లోర్ 2 BHK, 1st & 2nd ఫ్లోర్స్‌లో 1 BHK అద్దెకు కలవు. 24 గం॥ నీటివసతి సౌకర్యం. LIC రోడ్‌లో సెకండ్ ఫ్లోర్ కమర్షియల్ షాప్ అద్దెకు కలదు. ✆ 97034 76777, 98854 67000.

తిరుపతి ఎయిర్ బైపాస్‌రోడ్‌లో అన్ని వసతులతో కూడిన బ్యూటీపార్లర్ మరియు ఓల్డ్ మెటర్నిటీ హాస్పిటల్ కెనరా బ్యాంకు దగ్గర బార్బర్ షాపు అద్దెకు కలదు. ✆ 97034 76777, 98854 67000.

తిరుపతి BLR హైవే దగ్గర ఉప్పరపల్లె వద్ద 2,200 Sft. గోడౌన్, 900 Sft పార్కింగ్ కలిగి ఏజెన్సీలకు, డిస్ట్రిబ్యూటర్లకు, స్టాకిస్టులకు అనువుగా బాడుగకు కలదు. సంప్ర॥ ✆ 98666 67507.

తిరుపతి బైరాగిపట్టెడ పార్క్ దగ్గర నూతన కమర్షియల్ భవనము 60 అ॥ రోడ్డుకు 3rd ఫ్లోర్, ఆఫీసులకు, కాలేజీలు, బిజినెస్ స్టాల్స్‌కు అద్దెకు కలదు. ✆ 98493 19246.

తిరుపతిలో 3 బెడ్‌రూం పోర్షన్ గెస్ట్‌లైన్ డేస్ హోటల్ ఎదురుగా, బ్యాంక్ ఎంప్లాయీస్ కాలనీలో గేటెడ్ కమ్యూనిటి, అత్యాధునిక వసతులతో, కార్ పార్కింగ్, కప్ బోర్డ్స్, హాట్ వాటర్, 24 గంటలు మంచినీటి వసతితో రెంటుకు ఇవ్వబడును. ✆ 98482 26551.

తిరుపతి బస్టాండ్‌కు చేరువలో హీరో షోరూంకు ఎదురుగా తిరుపతి టెంపుల్‌టౌన్ గేటెడ్ కమ్యూనిటీనందు ట్రిబుల్ బెడ్‌రూం హౌస్‌ని అద్దెకు ఇవ్వబడును. ✆ 91337 37755.

INDEPENDENT HOUSE / VILLA

House For Rent (Individual) 2 Bedrooms No Car Parking, Nethaji road (Karnal Veedi)# 62 & 63, Tirupathi. ✆ 99634 77405, 99634 77406.

JOBS

WANTED TEACHERS to teach Pre Primary, Science & Social Studies for Higher Classes in a reputed School of Renigunta. ✆ 93471 25288.

WANTED MATHEMATICS Teacher for PCR E.M. High School, P.K.Layout, Tirupati. ✆ 98498 78202.

Mars Pharma Pvt Ltd - area Sales Managers with relevant experience for H.Q Tirupati send Resume to email Id hr@marspharma.com

Need M/F with Eng Fluency to Meet Schools to Promote Spoken English Program Salary: 20,000/- PM. ✆ 8919641609

WANTED FOR Day/ Night Shift Jobs @ Tiruchanur Road, Padmavathipuram, Tirupati. Good Fluency in English & Computer Skills. 2 Yrs. exp. must. Sal: 8,000 - 10,000. Work Time: 5.30 P.M.- 3 A.M. ✆ 94932 03605.

WANTED DRIVER for Innova Car. Salary 10,000 for month. Tirupati. Cont: 99490 93939.

WANTED TEACHERS 1st to 5th Class English Medium and Lady Computer Operator and Clerk. ✆ 72072 71111, 97018 93939.

WANTED CANDIDATES for Genpact, HCL, Mindtech, HGS on Saturday for investment Banking, Accounts, Non Voice JObs. Any Degree. Sal: 14- 17K PM. ✆ 70956 34472, 83670 31161.

OCEAN SURGICALS Medical Equipments Sales & Services. Sales Executives. Technician, Helpers Wanted. ✆ 98499 83781.

WANTED BOYS for Medical Shop in Tirumala. Q: Minimum 6 Months ex. Starting Salary: 7,500 + Food. Cont: 0877-2252333, 91824 23272.

వృద్ధాశ్రంలో మంచానవున్న వృద్ధులకు సేవ చేయుటకు ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీతం: 8 to 10 వేలు. ✆ 94936 36855, 89779 27555.

WANTED TYPIST for Notary in Tirupati Court Campus. Only Physical Enquiry. No Phone. Enquiry Cont: C.V.Chalapathi Royal ✆ 89195 58271.

తిరుపతి కపిలతీర్థం సర్కిల్ వద్ద ప్రముఖ లాడ్జికి పనిచేయుటకు అనుభవంగల రూం బాయ్స్, బెల్ బాయ్స్, స్వీపర్స్ వెంటనే కావలెను. (మంచి జీతం) ✆ 94947 98787, 94940 72608.

తిరుపతిలోని ప్రముఖ ISO సర్టిఫైడ్ వివాహ సంస్థ నందు పనిచేయుటకు లేడీ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి. ✆ 0877-2245461, 98666 98833.

తిరుపతిలో లారీ నడుపుటకు డ్రైవర్లకు జీతము నెలకు 20,000/-, క్లీనర్లకు 6,000/-, సూపర్‌వైజర్లకు 6,000/-. సంప్రదించండి. ✆ 94917 77169.

(Dwaraka) https://t.me/telugudailynews

రూ.60 లక్షలు స్వాహా

లబోదిబోమంటున్న ఎస్‌హెచ్‌జీ సభ్యులు

మదనపల్లె (పట్టణం),న్యూస్‌టుడే : ప్రభుత్వ సహకారంతో నడుస్తున్న స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు డబ్బు పొదుపు చేసుకున్నారు. కొన్ని సంవత్సరాలు ఆర్థిక లావాదేవీలు సజావుగా సాగాయి. అయితే స్థానిక ఆర్పీ వందలమంది మహిళలను మోసం చేసి లక్షల రూపాయలు స్వాహా చేయడంతో పాటు ఊరు విడిచి పరారైన సంఘటన మదనపల్లెలో చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న బాధిత మహిళలు శనివారం ఆర్పీ ఇంటి వద్దకు వచ్చి లబోదిబోమంటున్నారు. సంవత్సరాల తరబడి కష్టపడి పొదుపు చేసుకున్న డబ్బు, బ్యాంకు రుణం కింద మంజూరు చేసిన డబ్బు పోగొట్టుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లెలో ఆర్పీగా పనిచేస్తున్న మహిళ ఆధ్వర్యంలో 30 స్వయం సహాయ సంఘాలకు సంబంధించి పొదుపు చేయడం, రుణాలు ఇప్పించడం, బ్యాంకు ఇచ్చిన రుణాలను వసూలు చేసి తిరిగి బ్యాంకులో చెల్లించడం తదితర కార్యకలాపాలు జరుగుతున్నాయి. 30 గ్రూపులకు చెందిన మహిళలు ఈమెపై నమ్మకం ఉంచి డబ్బులు ప్రతినెల ఇచ్చేవారు. సభ్యులకు సంబంధించిన పాసుపుస్తకాలు కూడా ఆర్పీ వద్దనే ఉన్నాయి. దీంతో సభ్యులకు లెక్కలు తెలిసేవి కావు. గత వారం రోజులుగా ఆర్పీ కనిపించకపోవడంతో మహిళలు పలుచోట్ల విచారణ చేశారు. ఆచూకీ లభించకపోవడంతో శనివారం వందలమంది మహిళలు నీరుగట్టువారిపల్లెలోని ఆర్పీ ఇంటివద్దకు వచ్చి నిరసన తెలిపారు. ఆర్పీ వద్ద తమ పాసు పుస్తకాలు ఉన్నాయని, సుమారు రూ.60 లక్షల వరకు డబ్బులు స్వాహా చేసినట్లు ప్రాథమిక అంచనా వేశారు. పురపాలక సంఘం అధికారులు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులు దీనిపై విచారణ చేయించి న్యాయం చేయాలని వారు కోరారు.



నీరుగట్టువారిపల్లెలో ఆర్పీ ఇంటి వద్ద గుమిగూడిన ఎస్‌హెచ్‌జీ సభ్యులు

నీరుగట్టువారిపల్లె లో ఆర్పీ ఒకరు ఎస్‌హెచ్‌జీ గ్రూపు సభ్యుల డబ్బులు స్వాహా చేసి పరారైనట్లు తన దృష్టికి వచ్చిందని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పీఆర్పీ అబ్బాస్‌అలీ విలేకర్లకు తెలిపారు. ఈ సంఘటనపై శాఖాపరమైన విచారణ చేయడానికి ఉన్నతాధికారుల నుంచి అనుమతి తీసుకోనున్నట్లు చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని వివరించారు.

తల్లి హత్యకేసులో కుమారుడి అరెస్టు

వి.కోట, న్యూస్‌టుడే: వ్యసనాలకు అలవాటుపడి తాగడానికి డబ్బు ఇవ్వలేదని కన్న తల్లినే హత్య చేసిన కేసులో కుమారుడిని శనివారం అరెస్టు చేసినట్లు పలమనేరు డీఎస్పీ చౌడేశ్వరి తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆమె తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని శివునికుప్పం గ్రామానికి చెందిన రామకృష్ణప్ప, బెల్లమ్మలకు ముగ్గురు సంతానం. ఇటీవల రామకృష్ణప్ప తన పొలాన్ని రూ.50 వేలకు ఇతరులకు కౌలుకి ఇచ్చారు. ఈ మొత్తంలో చిన్నకుమారుడు సురేష్‌కు రూ.40 వేలు ఇచ్చారు. మిగిలిన మొత్తాన్ని తమ వద్దనే ఉంచుకున్నారు. ఇంట్లో రామకృష్ణప్ప లేని సమయంలో ఈ నెల ఒకటిన పెద్ద కుమారుడు సుబ్రహ్మణ్యం ఆ డబ్బు తనకు ఇవ్వాలని తల్లి బెల్లమ్మను ఒత్తిడి చేశాడు. ఆమె నిరాకరించడంతో ఆగ్రహించిన సుబ్రహ్మణ్యం దుప్పటితో గొంతు నులిమి హత్య చేసినట్లు చౌడేశ్వరి తెలిపారు. నిందితుడిని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద అరెస్టు చేసి న్యాయస్థానానికి తరలించినట్లు ఆమె తెలిపారు. సమావేశంలో కుప్పం సీఐ రాజశేఖర్, ఎస్సై రవిప్రకాష్‌రెడ్డి సిబ్బంది కూడా పాల్గొన్నారు.



సుబ్రహ్మణ్యం

మిన్నంటిన రోదన.. అంతులేని ఆవేదన

ముగ్గురి మృతితో గ్రామంలో విషాదం

ఐరాల, న్యూస్‌టుడే: చిత్తూరు-నాయుడుపేట ప్రధాన రహదారి మామండూరు సమీపంలో శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఐరాల మండలంలోని ఇరువారంపల్లె దళితవాడకు చెందిన ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే. ఈ క్రమంలో ఒక్కసారిగా గ్రామానికి చెందిన ముగ్గురు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడటంతో విషాదఛాయలు అలుముకొన్నాయి.



నివాళులర్పిస్తున్న పూతలపట్టు ఎమ్మెల్యే సునీల్‌కుమార్

మెతుకు ముట్టలేదు... : ఈ నేపథ్యంలో గ్రామంలో దాదాపు ఏ ఇంటిలోనూ పొయ్యి వెలగలేదు. గ్రామస్థులు మెతుకు ముట్టలేదు. శుక్రవారం రాత్రి విషయం తెలిసినప్పటి నుంచి జనాలు కంటిమీద కునుకు లేకుండా గడిపారు. ఇరువారంపల్లె దళితవాడకు చెందిన ఎం.గిరి(30), ఐ.వినోద్(28), సైనికుడు ఐ.రవి(29) మంచి స్నేహితులు. మృత్యువులోనూ వీరి స్నేహబంధం కొనసాగిందని పలువురు కన్నీటి పర్యంతమయ్యారు.

భారమైన గుండెలు..: శనివారం మధ్యాహ్నం 2 గంటలకు వీరి మృతదేహాలు గ్రామానికి చేరుకున్నాయి. ఒక్కసారిగా బంధువులు, గ్రామస్థుల రోదనలు మిన్నంటాయి. సైనికుడు రవి మృతదేహాన్ని భారత సైనిక అధికారులు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ముగ్గురి మృతదేహాలకు బంధువుల అశ్రునయనాల నడుమ అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు.

నాయకుల పరామర్శ...: శనివారం సాయంత్రం పలువురు తెదేపా, వైకాపా నాయకులు మృతదేహాలకు నివాళులర్పించారు. ఎమ్మెల్సీ పోతుల సునీత, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ సునీల్, నియోజకవర్గ తెదేపా బాధ్యురాలు లలితకుమారి, తెదేపా మండల అధ్యక్షుడు వడ్లపాటి గిరిధర్‌బాబు, జడ్పీటీసీ సభ్యురాలు ముల్లగూరి లత, ఎంపీపీ శాంతమ్మ, జిల్లా తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి హరిబాబునాయుడు, వైకాపా మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు.

JOBS

వందలూర్, చెన్నై వద్ద ఫ్యాక్టరీలో ఫ్యామిలీగల వాచ్‌మెన్ కావలెను. అర్హత: 8 నుండి 10, నివాస వసతి ఉచితం. సంప్రదించండి: 9884045079.

శ్రీవెంకటశివ ఫుట్‌వేర్ షాప్‌నందు పనిచేయుటకు సేల్స్‌గర్ల్స్ కావలెను. అర్హత: ఇంగ్లీష్ చదవడం, వ్రాయడం. తీర్థకట్టవీధి, తిరుపతి. ✆ 98480 37385, 86889 92019.

శ్రీసాయిరూప ఫైనాన్షియర్స్‌నందు పనిచేయుటకు అనుభవం కలిగిన టూవీలర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (Male/ Female) కావలెను. Salary is based on experience. రేణిగుంట రోడ్డు, Opp. మానస హోటల్, తిరుపతి. ✆ 90005 05065, 98664 91239.

గాయత్రి హాస్పిటల్‌నందు పనిచేయుటకు Male Receptionist, ANM, GNM Sisters కావలెను. Qua: Degree. ✆ 0877- 2228082.

పనివారు కావలెను. హైదరాబాద్‌లో ఉండి ఇంటి, వంట పని వృద్ధుల సేవ పిల్లల పోషణకు స్త్రీలు కావలెను. ✆ 8019222989/ 040-48555762/ 763

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

నర్సులు కావలెను. హైద్రాబాదుకు దగ్గర్లోని అందమైన వృద్ధాశ్రమానికి ANM (8వేలు), GNM (10 వేలు), BSC (13 వేలు) కావలెను. వసతి, భోజనం ఉచితం రిటైర్డ్ నర్సులు కూడా సంప్ర: ✆ 9010922214.

తిరుపతి కె.టి.రోడ్డునందు ప్రముఖ A/c Showroom నందు పనిచేయుటకు A/c మెకానిక్ & హెల్పర్స్ కావలెను. భోజనం & వసతి కలదు. ✆ 77999 90861/ 69, 97011 66606.

తిరుపతిలో ప్రముఖ జ్యువెలరీ షాపులో పనిచేయుటకు B.Sc. (Chemical) BIS హాల్‌మార్క్ చేయుటకు అనుభవం గలవారు కావలెను. ✆ 99899 45655, 99497 45675.

తిరుపతి మెడికల్‌షాపులో పనిచేయుటకు అనుభవం కలిగిన అబ్బాయి కావలెను. అనుభవంకు తగ్గ జీతం ఇవ్వబడును. వెంటనే సంప్రదించండి. ✆ 99081 62031.

Wanted T.S.I for Nandana Foods (Spices) minimum Experience required in This field. ✆ 94926 62624, nandanafoodsmanagement @gmail.com

జిల్లాఅంతటా చిత్తూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట, కడప, ప్రొద్దుటూరు, రాజంపేట నందు రూమ్, మంచి ఆదాయంకు సంప్రదించగలరు. తిరుపతినందు జాబ్- భో॥, రూం, జీ॥, కమీషన్ కలదు. ✆ 91218 26715.

తిరుపతి పరిసరాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ M/F, హౌస్ కీపింగ్, లేడీ నర్సు కావలెను. సంప్రదించండి. ✆ 91005 18607, 97012 67206.

ANM, TRAINED నర్సులు కావలెను. మంచి జీతము, వసతి కలదు. సంప్ర॥ పూజ హాస్పిటల్, డి.ఆర్.మహల్ రోడ్, తిరుపతి. ✆ 0877- 2222077, 89857 50868.

హిందూస్థాన్ కంపెనీనందు హోమ్ టు హోమ్ మార్కెటింగ్ చేయుటకు లేడీ ప్రమోటర్స్ కావలెను. సంప్రదించండి ✆ 90321 42262, 83285 79610.

సమతా హిందీ ప్రచారవిభాగ్‌కు జిల్లాలోని అన్ని ప్రాంతాలలో DHOగా చేయుటకు ఇంటర్ ఆపైన అభ్యర్థులు 73826 44910కు SMS/ samatahindi.web-plus.net ఆన్‌లైన్‌లో అప్లై చేయగలరు. జీ: 9 వేలు+.

Hyd కోఠిలో లేడీస్ హాస్టల్‌కై లేడీవార్డెన్, లేడీకుక్, వాచ్‌మెన్ ఫ్యామిలి కావాలి. ఏజ్: 35సం॥లోపు. భోజనం + వసతి సౌకర్యం. ఆసక్తిగలవారు మాత్రమే సంప్ర: ✆ 7893218380

చిత్తూరుజిల్లానందు మండలాల వారీగా ఆధార్ & పాన్‌కార్డ్ వర్క్ చేయుటకు ప్రతి మండలానికి 4 ఫీల్డ్ స్టాఫ్ యువతీ/ యువకులు కావలెను. ✆ 98496 71299.

చిత్తూరుటౌన్‌లో Call Centerలో పనిచేయుటకు అమ్మాయిలు కావలెను. Q: Inter. Salary: 7,000/-. 20 కి.మీ.లోని వారికి మాత్రమే. ✆ 85208 91943.

తిరుపతిలోని ప్రముఖ వ్యాపార సంస్థయందు ఉద్యోగములు కలవు. 1) ఎలక్ట్రీషియన్ (ఎలక్ట్రికల్‌లో డిప్లొమా/ ఐటిఐ). 2) వర్క్ సూపర్‌వైజర్స్ 10th/ Inter. 3) ఆఫీస్ బాయ్స్ 10th Pass/ Fail. ఆసక్తికలవారు మీ పూర్తి బయోడేటాను ఫోన్ నెంబరు తప్పనిసరిగా వ్రాసి పోస్టు బాక్స్ నెం.126, ఎస్.వి.యూనివర్సిటీ పోస్ట్ ఆఫీస్, తిరుపతి అడ్రస్‌కు పంపగలరు.

RAKSHANN BUILDERS India (P) Ltd. తిరుపతి అన్నమయ్య సర్కిల్, IDBI Bank U/S నందు పనిచేయుటకు మేనేజర్స్ & స్టాఫ్ కావలెను. ✆ 96524 23275, 99595 01910.

తిరుపతిలో రిటైర్డ్ ఆఫీసర్ వద్ద పర్సనల్ కేర్‌టేకర్‌గా ఇంటివద్దనే ఉండి పనిచేయుటకు చదువుకున్న స్త్రీ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 98490 46681, 99490 46681.

SLN DEVELOPERS తిరుపతిలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. జీతం: 7K to 30K. సంప్ర॥ 91338 16661, 97008 52145.

NEED LADY ASSISTANT. American Dental, Near Reliance Mart, TPT. 9.30 AM - 1.30 PM. 4.30- 8.00 PM. Sal: 5,000/-. ✆ 77023 55717.

తిరుపతిలో ప్రముఖ E.M. స్కూల్‌నందు ఇంగ్లీష్, మ్యాథ్స్ చెప్పుటకు H.M./ Teacher (Fluency English must) కావలెను. ✆ 99027 07687, 98490 46681.

తిరుపతిలో ప్రముఖ మొబైల్ ఫోన్ డిస్ట్రిబ్యూటర్ ఆఫీస్‌నందు పనిచేయుటకు Male Executives కావలెను. Starting Salary 9,000 (+). Cell: 90300 90380.

తిరుపతిలో ప్రముఖ హాస్పిటల్‌నందు పనిచేయుటకు PRO కావలెను. గుడ్ కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ నాలెడ్జ్. సంప్ర॥ ✆ 91608 81608.

తిరుపతిలో Acting లేదా Permanent డ్రైవరుకు Light/ Badge/ Transport లైసెన్స్ కలిగినవారు కావలెను. ✆ 81436 28118.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

MARKETING / SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకొండి. Ph: 9701763388

TOURS & TRAVELS

చార్‌ధామ్ యాత్ర (1) 5.5.18 (2) 18.5.18 కేదార్‌నాథ్, బద్రీనాథ్, గంగోత్రి, యమునోత్రి, ఢిల్లీ సిటీ టూరు - 16 రో॥ 1 కి 18,995. అమర్‌నాథ్ యాత్ర 3.7.18 17 రో॥ 1కి 20,495. ✆ 98111 96863/ 64

1/2 & 20/2 గంగా సాగర్ + కామాఖ్యా 6/2 & 6/3 కాశి 2/3 & 30/3 రామేశ్వరం 19/2 & 10/4 పంచ ద్వారా॥ 20/2 & 6/3 దివ్యదేశ॥ 5/2 & 13/3 కేరళ+శబరి 26/4 & 10/5 చార్‌ధాం. 19/2 రాజస్థాన్. సాయిచరణ్. ✆ 93983 36779.

గోవా, కర్ణాటక 20 క్షేత్రాలు జనవరి 19న, శిరిడి+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రముల యాత్ర జనవరి 29న, శివరాత్రికి రామేశ్వరం 30 క్షే॥ ఫిబ్రవరి 7న. ✆ 98662 46466.

COLOUR CLASSIFIEDS

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

B-Marts, Schools, Collegess 160 పైగా Softwares గల కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ఆసక్తి గల వారు సంప్ర: 9494093932, 9121091270.

BUSINESS OFFER

గొప్ప బిజినెస్ ఆఫర్: చాయ్ బాబు చాయ్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ & టీస్టాల్స్ కొరకు సంప్ర॥ ✆ 93935 25252, 99855 55532, 70137 14142, 90141 42345.

FOR SALE

రెస్టారెంట్‌కు సంబంధించి అన్నిరకాల ఫర్నిచర్స్, కిచెన్‌వేర్స్, టేబుల్స్, ఛైర్స్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి ✆ 99660 68915.

BUILDING & CONSTRUCTION

WATER PROOFING

WATER PROOFING స్లాబ్ లీకేజ్, బాత్‌రూమ్ లీకేజ్, గోడల లీకేజ్, క్రాక్‌లు వచ్చిన గోడల నుంచి నీరు కారిన, స్లాబ్ పగుళ్లు వచ్చిన జర్మని కెమికల్స్‌తో Perfect గా చేయబడును. ✆ 90008 49068, 94940 70510.

REAL ESTATE

FLAT FOR SALE

2BHK Flats 1730 Sft East/ West Facing Ready to Occupy Wood Side Apartments Near Mesanical Grounds chittoor ✆ 9160703046/ 8056392215

తిరుపతి, మంగళం రోడ్డు, M.V.V. శ్రీపాద రెసిడెన్సీలో ఫ్లాట్ నెం. 207, పక్కా వాస్తు కల్గిన 837 చ.అ. కార్‌పార్కింగ్, ఇంటీరియర్‌తో కలిపి అమ్మబడును. ✆ 98480 86008.

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

రూ.15 లక్షలకే 1BHK, 18 లక్షలకే 2BHK ఫ్లాట్స్ రాజధాని అమరావతిలో 50 వేలు చెల్లించి ఫ్లాట్ బుక్ చేసుకోండి. ఈ ఆఫర్ జనవరి 15 వరకే. ✆ 89787 77223, 89788 80223.

LAND FOR SALE

తిరుపతి బస్టాండ్‌కు 9 కిలోమీటర్ల దూరంలో రామచంద్రాపురం మండలం, నెన్నూరు గ్రామం వద్ద 2.52 ఎకరముల వ్యవసాయభూమి అమ్మబడును. ✆ 77319 91312.

TOLET

2/ 3 BHK Decent House with Lift & All Modern Facilities, Near Sri Hospital, Subbareddy Nagar, Akkarampalli, TPT. (Veg. Only) ✆ 94413 22161.

HEALTH CARE PAGE 13

JOBS

ప్రముఖ DTH (డిష్) కంపెనీ కొరకు టెక్నీషియన్స్ కావలెను. Fresh/ Exp. Hydలో పని చేయుటకు, ఫ్రీ వసతి సదుపాయం. జీతం: 7K-15K ✆ 9640877778

కో-ఆపరేటివ్ సొసైటీ నందు ఉద్యోగ అవకాశాలు కలవు. అ: 10-మాస్టర్ డిగ్రీ. Techno Finit Solutions, లక్ష్మీపురం, గుంటూరు. ✆ 90303 15618, 90303 15620.

తిరుపతిలో ప్రముఖ Software కంపెనీలో పనిచేయుటకు Qua: Degree చేసిన M & F కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన వారు కావలెను. ✆ 97011 03850.

Wanted Sales Executives for Aayu Copper Bottles. Exp in Home Appliances. CV to krishna_machiraju@yahoo.co.in ✆ 8096688198

తిరుపతిలో పనిచేయుటకు డాక్టర్ గారికి డ్రైవర్ కావలెను. Unmarried. Salary: 11,000/-. ✆ 83746 06869.

చిత్తూరు, ఇరువారం చెక్‌పోస్ట్‌వద్ద గల Hitech Motors ఐషర్ షోరూమ్‌నందు పనిచేయుటకు టెక్నికల్ సూపర్‌వైజర్-1, ఆఫీస్ అటెండర్-2 కావలెను. ✆ 98662 27989.



Contact:
తిరుపతి: 91771 11035 80087 09799 80085 97619
చిత్తూరు: 80087 09804
మదనపల్లి: 80080 01768



పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సభ్యులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న

పరిశ్రమల స్థాపనకు 150 మంది ఔత్సాహికుల గుర్తింపు

జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న వెల్లడి

తిరుపతి(రెవెన్యూ), న్యూస్‌టుడే: జిల్లాలో మూడు సంవత్సరాల కాలంలో ఏర్పాటైన పరిశ్రమలలో 56 వేల మందికి ఉపాధి కల్పించినట్లు జిల్లా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న వెల్లడించారు. పరిశ్రమల స్థాపన- మౌలిక వసతుల కల్పనపై జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీతో శనివారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యం మేరకు పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. గత డిసెంబర్ మాసంలో నియోజకవర్గాల వారీగా నిర్వహించిన పరిశ్రమల అవగాహనా సదస్సులతో పరిశ్రమల స్థాపనకు 150 మంది ఔత్సాహికులను గుర్తించినట్లు తెలిపారు. ఇది పెద్ద మైలురాయిగా ఆయన అభివర్ణించారు. ఔత్సాహికులతో మరోమారు సమావేశం నిర్వహించి ప్రణాళిక సిద్ధం చేయాలని డీఐసీ జీఎం కుమార్ రెడ్డిని ఆదేశించారు. పరిశ్రమలకు భూమి అప్పగింతలో ఆలస్యం చేయరాదని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ రామ్‌కు సూచించారు. పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి మొదటి ప్రాధాన్యతగా అనుమతులు ఇవ్వాలన్నారు. ఇందులో ఆలస్యం లేకుండా చూడాలని, సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కేవలం ఒక వారం రోజులు అవగాహనా సదస్సులు నిర్వహించినందున 150 మంది పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చారన్నారు. ఇదే స్ఫూర్తితో అధికారులు పనిచేసి మరింత మంది ఔత్సాహికులను గుర్తించాలని కోరారు. తాటిపర్తి వద్ద యాసినో వారికి 60 ఎకరాలను అప్పగించే కార్యక్రమాన్ని వెంటనే పూర్తిచేయాలని సబ్‌కలెక్టర్ నిశాంత్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ కీర్తిలకు సూచించారు. నిర్మాణ దశలో ఉన్న 33 పరిశ్రమల ప్రస్తుత పరిస్థితిని పరిశ్రమల శాఖ అనిల్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో కమిషనర్ హరికిరణ్, డీఆర్‌డీఏ పీడీ రవిప్రకాష్‌రెడ్డి, తుడా కార్యదర్శి మాధవీలత, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఉప రాష్ట్రపతి కుమార్తె దీపా వెంకట్‌కు జ్ఞాపికను అందజేస్తున్న వశిష్ట కేంద్రీయ విద్యాలయం ఛైర్మన్ సుబ్రహ్మణ్యం

కష్టపడి కాకుండా.. ఇష్టపడి చదవండి

ఉప రాష్ట్రపతి కుమార్తె దీపా వెంకట్

మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే : కష్టపడి కాకుండా..ఇష్టపడి చదివితే విద్యార్థులకు మంచి గుర్తింపు వస్తుందని ఉప రాష్ట్రపతి కుమార్తె దీపావెంకట్ అన్నారు. శనివారం మదనపల్లె గ్రామీణ మండలం బసినికొండ పంచాయతీలో ఉన్న వశిష్ట కేంద్రీయ విద్యాలయం 37వ వార్షికోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచి విద్యార్థులు గొప్ప లక్ష్యాన్ని ఏర్పర్చుకుని, దాన్ని సాధించేందుకు పట్టుదలతో చదవాలని కోరారు. వశిష్ట విద్యాలయం అంటే క్రమశిక్షణకు మారుపేరని, ఎంతో మంది విద్యార్థులు ఇక్కడ చదివి ఉన్నత పదవులు అలంకరించారన్నారు. గొప్పగా ఎదిగిన వారిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని చదువులో రాణించాలన్నారు. విద్యార్థులు చదువే లోకం కాకుండా.. విభిన్న రంగాల్లో రాణించాలని సూచించారు. అనంతరం చదువులో రాణించిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో భాజపా జాతీయ నాయకులు నరసింహారెడ్డి, పాఠశాల ఛైర్మన్ సుబ్రహ్మణ్యం, వైస్ ఛైర్మన్ కాంతరాజ్‌శెట్టి, మేనేజింగ్ ట్రస్టీ శ్రీనివాసులు, ప్రిన్సిపల్ నీనానాయర్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

EENADU THE ఈ WAY CLASSIFIEDS

HEALTH CARE ఆరోగ్యమే మహాభాగ్యం

ఫిరోజ్ డెంటల్
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, జర్నలిస్టులకు
EHS,WJHS
హెల్త్‌కార్డు ద్వారా ఉచిత దంత వైద్యం
9704582322, 6644464

శ్రీ రమాదేవి హాస్పిటల్ తిరుపతి
రైల్వే ఉద్యోగులకు
APSRTC ఉద్యోగులు
ESI,ECHS ఉద్యోగులకు నగదు రహిత వైద్యం
EHS పథకం ద్వారా
98496 77970

సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
● 7 సూపర్ స్పెషాలిటీ వైద్య విభాగాలు
● 9 స్పెషాలిటీ వైద్య విభాగాలు
● 24 గంటలు అన్ని మెడికల్ & సర్జికల్ ఎమర్జెన్సీ వైద్యసేవలు
తుడా రోడ్డు, తిరుపతి.
ఫోన్: 0877 -2243222, 2227722.
అపాయింట్‌మెంట్ కొరకు సెల్: 8886696040

మోడల్ డయాగ్నోస్టిక్ సెంటర్: అత్యాధునిక ల్యాబొరేటరీలో అన్ని రకములైన రక్త పరీక్షలు మరియు హార్మోన్ల పరీక్షలు, డిజిటల్ ఎక్స్‌రే, ఇ.సి.జి., పి.యఫ్.టి., స్కానింగ్, వీడియో ఎండోస్కోపి, డయాబెటిక్ ఫుట్ పరీక్షలు కలవు. D.No. 10-25-S3-129, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 96661 38962.

డా॥ పి.కృష్ణప్రశాంతి, M.D., సీనియర్ ఫిజీషియన్. షుగర్, థైరాయిడ్, బి.పి., గుండె, ఊపిరితిత్తులు, నరములు, కీళ్ళు, లివరు, కాళ్లవాపులు, మొ॥ వ్యాధులకు చికిత్స చేయబడును. హర్షిత హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 0877- 2251116, 2255357, 98491 84990.

ఆదివారం 7-1-18 డా॥ ఇందుమతి (చర్మవ్యాధి నిపుణులు) గారిచే జుట్టు రాలడం, కాలిన గాయాలకు మచ్చలు, మంగు, తామరలాంటి వ్యాధులకు చూడబడును. వివరాలకు JNN ఛారిటబుల్ హాస్పిటల్, కడప రోడ్డు, పీలేరు. ✆ 72888 14440/ 41.

ఆదివారం 7-1-18 డా॥ కీర్తిన్మయిగారిచే కడుపులో మంట, ఆకలి మందగించడం, కాళ్ళనరాల వాపులు, మూత్రంలో మంట, ఇతర స్త్రీ సంబంధిత వ్యాధులు చూడబడును. JNN హాస్పిటల్, కడప రోడ్డు, పీలేరు. ✆ 72888 14440/ 41.

MCR & MCP ఫుట్‌వేర్ డయాబెటిస్ మరియు ఆర్థోపెడిక్ ఫుట్‌వేర్ కొరకు తిరుపతినందు మొట్టమొదటి ప్రత్యేకమైన షాపు బాలాజీ హెల్త్‌కేర్, ఆర్.ఎస్.మాడ స్ట్రీట్ (రాములవారి తేరు వీధి) తిరుపతి. ✆ 98855 20223.

CARDIOLOGY

వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్
ప్రముఖ గుండె వైద్య నిపుణులు
డా॥ సి.వెంకటరమణ
డా॥ ఆర్.నిరుపమ
24 గంటలు ఎమర్జెన్సీ, ICU
APSPDCL ప్రభుత్వ ఉద్యోగులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు

CHEST PHYISICIAN

డా॥ ఎస్.సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశవ్యాధుల నిపుణులు, వీడియోబ్రాంకోస్కోపి, Sleep Study (గురకవ్యాధి), RICU 24 గంటలు అత్యవసర కేసులు చూడబడును. రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. S.V. కంప్యూటరైజ్డ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 0877- 2254208, Cell: 94414 86168.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D. (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, #18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), K.T.రోడ్డు, తిరుపతి. ✆ 0877 2223070, 80999 37397.

డా॥ ఎస్.సూర్యప్రకాష్ DNB, DTCD, FCCP
సూర్య మల్టీస్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్
10-13-516, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 0877-2280567

COUNSELING

పరీక్షల భయం, ఇతర భయాలు, ప్రతికూల ఆలోచన, ఒత్తిడి, కుంగుబాటు, కుటుంబ & విద్యా సమస్యలకు కౌన్సిలింగ్. చల్లా లత, సైకాలజిస్ట్, TPT. ✆ 78930 68754.

DENTAL

SUN DENTAL CLINIC
Amaravathi Nagar M.R.Palli, TIRUPATI
8142678360
9248868530

ENT

డా॥ కలికిరి అశోక్‌రెడ్డి, M.S. (ENT): చెవి, ముక్కు, గొంతు వైద్యనిపుణులు. శ్రీ సురక్ష హాస్పిటల్, 490 'ఎ', రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. సంప్ర: ✆ 91602 38669.

శ్రీ సిద్ధార్థ
డా॥ కె.ప్రతాప్ M.S. ENT
డా॥ పి.ప్రతిభ BDS
7995930299

EYE

సప్తగిరి ఐ కేర్ సెంటర్, 746-F, తిరుమల బైపాస్ రోడ్, తిరుపతి. డా॥ పి.ఎ.ఎస్.చలపతిరెడ్డి, M.S. (Opth), కంటి వైద్య నిపుణులచే కంటిపరీక్షల ఆపరేషన్లు మరియు జర్మన్ టెక్నాలజీతో పవర్ అద్దాలు వాడుచున్నవారికి లాసిక్ లేజర్ చికిత్స చేయబడును. వీరు Madurai, Banglore, Chennai, ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి, హైదరాబాద్‌లలో ప్రత్యేక శిక్షణ పొందినారు. గవర్నమెంటు ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సం॥ ✆ 98490 12366, 0877-2280488. సం॥ వేళలు: సా॥ 3 to 9 P.M.

సింధూరి ఐకేర్: సింధూరి హాస్పిటల్ రోడ్డు, వైకుంఠపురం ఆర్చి దగ్గర, ముత్యాలరెడ్డిపల్లి, డా॥ ఆర్.ఆర్.రెడ్డి, MBBS, DOMS, CDiab కంటి పరీక్షలు, ఆపరేషన్లు మరియు పవర్ అద్దాలు వాడుచున్నవారికి లాసిక్ లేజర్ చికిత్స చేయబడును. వీరు ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి, సరోజినిదేవి కంటి ఆసుపత్రి, హైదరాబాద్‌లో ప్రత్యేక శిక్షణ పొందినారు. సంప్ర॥ ✆ 98490 99750, 0877- 2240824. Time: ఉ॥ 9 గం. నుండి రా. 9 గం. వరకు.

డా॥ ప్రసన్నకుమార్‌రెడ్డి, M.S. వెన్నెల సూపర్ స్పెషాలిటీ కంటి & దంత వైద్యశాల, ప్రభుత్వ ఉద్యోగులకు రీ ఇంబర్స్‌మెంట్ సౌకర్యము. అన్ని ఇన్సూరెన్స్ గలవారికి క్యాష్‌లెస్ సౌకర్యం కలదు. 502B, 1st Floor, Opp. SBI, భవానినగర్, తిరుపతి. ✆ 0877 2228266.

గోపిమాధవి హాస్పిటల్ (Eye & Maternity) 20 Bedded Shifted to 4th Street, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. డా॥ పి.గోపి (M.S) FIAS, Phaco, Laser Operations, డా॥ ఎల్.మాధవి, M.D. (OBG), గర్భిణీ & స్త్రీల వైద్యనిపుణులు, అడ్వాన్స్‌డ్ ల్యాపరోస్కోపి, హిస్ట్రో స్కోపి, Cashless Insurance ✆ 0877 2255660, 81065 85397.

GASTRO ENTEROLOGY

డా॥ గోపీక్రిష్ణారెడ్డి దండోలు M.S., P.D.C.C. (Surgical Gastroenterology) అల్సర్, జాండిస్, రక్తవాంతులు, దీర్ఘకాలిక విరోచనాలు, రక్త విరోచనాలు చూడబడును. డా॥ ఎన్.టి.ఆర్. వైద్యసేవ సౌకర్యం కలదు. సం॥ డి.బి.ఆర్. & ఎస్.కె. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, డి.బి.ఆర్. హాస్పిటల్ రోడ్డు, టి.ఎం.సి., కొర్లగుంట, తిరుపతి. ✆ 0877 2222443, 2223512, Video Gastroscopy, Colonoscopy, Laproscopic, Appendisectomy, Cholorecystectomy etc.

డా॥ S. అన్వర్‌బాషా, MBBS, DNB (Gen Surg.) ఎండోస్కోపిస్ట్, ల్యాపరోస్కోపిక్ & జనరల్ సర్జన్, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ (Ex. SVIMS), ల్యాపరోస్కోపి ద్వారా అపెండిక్స్, గాల్‌బ్లాడర్ స్టోన్స్, గర్భసంచి ఆపరేషన్లు, వీడియో - ఎండోస్కోపి ద్వారా అల్సర్, అసిడిటి, గ్యాస్ ట్రబుల్, అజీర్ణము, గుండెల్లో మంట, తగ్గని కడుపునొప్పులకు పరీక్షలు/ చికిత్స, హెర్నియా, థైరాయిడ్, రొమ్ము ట్యూమర్లు, క్యాన్సర్, పైల్స్, పిస్టులా, పిజర్స్, హైడ్రోసిల్‌కు ఆపరేషన్లు, జాండిస్, లివర్ జబ్బులు, డయాబెటిక్ ఫుట్‌కేర్, M.M. Hospital, యశోదనగర్, Opp. ఆంధ్రా బ్యాంక్, కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 2255226, 85000 51279.

డా॥ ఎస్.హరినాథరెడ్డి, M.S., జనరల్ & ల్యాపరోస్కోపిక్ సర్జన్, ఎండోస్కోపిస్ట్. అన్నిరకాల కడుపునొప్పులు, అపెండిక్స్, పిత్తాశయంలో రాళ్ళకు, హెర్నియా గర్భాశయ & అండాశయ సమస్యలకు ల్యాపరోస్కోపిక్ ఆపరేషన్లు చేయబడును. రొమ్ము గడ్డలకు, థైరాయిడ్ గడ్డలకు పైల్స్ (మొలలు), పిస్టులా, ఫిజర్స్, వరిబీజం (హెర్నియా), హైడ్రోసిల్‌లు, వారికోస్, వీన్స్ డయాబెటిక్ ఫుట్‌లకు ఆపరేషన్లు చేయబడును. హర్షిత హాస్పిటల్, 10-25-03-109, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 0877-2251116, 2255357, 98491 84990.

డా॥ సి.సతీష్‌చంద్రా, M.D., D.M. శ్రీకృష్ణా సూపర్ స్పెషాలిటీ, టి.నగర్, తిరుపతి. ఎండోస్కోపి, హైపటైటిస్-బి, సి, లివర్, కామెర్లు, కడుపునొప్పులు, కలనోస్కోపి, గ్యాస్ట్రిక్ సమస్యలు చూడబడును. ✆ 73963 84618.

డా॥ రమేష్, M.S. (Gen Surgery) శస్త్రచికిత్స వైద్యనిపుణులు. ల్యాపరోస్కోపిక్ సర్జన్, అపెండిసైటిస్, పిత్తాశయంలో రాళ్ల, జీర్ణకోశ వ్యాధులు, థైరాయిడ్ గడ్డలు, రొమ్ములో గడ్డలు, హైడ్రోసిల్, హెర్నియా, మొలలు, ఫిస్టులా, నరములు ఉబ్బుట, కాలేయ సంబంధిత సమస్యలు 24 గం. ఎమర్జెన్సీ సదుపాయం. K.R. హాస్పిటల్, ఓల్డ్ మెటర్నిటీ హాస్పిటల్ రోడ్, తిరుపతి. ✆ 0877- 2231999.

GOVERNMENT HEALTH SCHEME

E.H.S. హెల్త్‌కార్డు ద్వారా ఉచిత దంత వైద్యం
JP డెంటల్ హాస్పిటల్
ఫోన్: 0877-2252526, 95027 36361
TTD ఉద్యోగులకు, ఫీజు రీయింబర్స్‌మెంట్ కలదు

GYNOCOLOGY

డా॥ ఐ.ఇందిర, M.D., D.G.O. స్త్రీల వైద్య నిపుణులు: సాధారణ కాన్పులు, గర్భిణీ స్త్రీల సమస్యలు, పిల్లలు లేనివారికి ప్రత్యేక చికిత్స. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, #18-1-50, రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన, K.T.రోడ్డు, తిరుపతి. ✆ 0877 2223070, 93936 23070.

డా॥ బి.చైతన్య, M.S. (OBG) స్త్రీల వైద్యనిపుణులు. సాధారణ కాన్పులు, గర్భిణీ స్త్రీల సమస్యలు, గర్భకోశ వ్యాధులు, పిల్లలు లేనివారికి చికిత్స. 24 గం. ఎమర్జన్సీ సదుపాయం. K.R. హాస్పిటల్, ఓల్డ్ మెటర్నిటీ హాస్పిటల్ రోడ్, తిరుపతి. ✆ 0877- 2231999.

Laproscopic Centre & High risk Pregnancy clinic, Infertility Clinic
డా॥ కె.రామచంద్ర MD(AIIMS),OBG Sr. Consultant
డా॥ బి.మనోహరి MBBS, DA Director
డా॥ కె.చేతన MBBS, M.S(OBG)
& సర్జికల్ నర్సింగ్ హోమ్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2220244, 2220410
7799012150

HOMEOPATHY

50% Discount on Consultation
Dr.INDU'S HOMEOPATHY
Opp.Yamaha Showroom, Air Bypass Road, Tirupati
94914 57407, 0877-6562233

NEPHROLOGY

డా॥ ఎస్.పావని, M.D., D.M. శ్రీకృష్ణా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, టి.నగర్, తిరుపతి. డయాలసిస్, ICU, ఎమర్జెన్సీ, B.P. వాపులు, కిడ్నీ సమస్యలకు చూడబడును. సం॥ 73963 84618.

NEURO

Dr. T.M.NAGESH, M.D. D.M. (Neuro) 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యు., పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సం॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ క్లినిక్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్, తిరుపతి. ✆ 0877 2230331, 2231599.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్
24 గం॥ స్ట్రోక్ కేర్ సెంటర్
పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై సంప్రదించండి.
డా॥ రవిశేఖర్‌రెడ్డి
576, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
✆ 0877-2226668, 9394831151

సుధాకర్ న్యూరో క్యూర్
డా॥ ఎం.సుధాకర్ రావు

PAEDIATRIC

డా॥ కె.జయశంకర్, M.D., (Paed) (పీడియాట్రిక్), PGIMER, Chandigarh ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు. జయశంకర్స్ చిల్డ్రన్స్ హాస్పిటల్, అశోక్‌నగర్, తిరుపతి. ✆ 0877- 2229766.

SKIN

ఇందు స్కిన్ & లేజర్ క్లినిక్: డా॥ జె.ఇందుమతిగారిచే అన్నిరకముల చర్మవ్యాధులకు, గోరు, కేశ సంబంధిత సమస్యలకు చికిత్స. ఓల్డ్ మెటర్నిటీ హాస్పిటల్ రోడ్డు, TPT. ✆ 0877- 2220143.

డా॥ నీలిమ పార్లపల్లి M.D. (Derma) FDS (Mumbai), Ex. Asst. Prof. NMC (Nellore), RIMS (Kadapa), డెర్మటాలజిస్ట్ & కాస్మటాలజిస్ట్. ఈస్టటిక్స్ క్లీనిక్ - స్కిన్ హెయిర్ Laser, Un Wanted Hair, Tatto & Scars, K.K.లేఅవుట్, తిరుపతి. ✆ 0877 2220928.

హెచ్.ఐ.వి./ ఎయిడ్స్, చర్మ, సుఖ వైద్య నిపుణులు. Dr. M.శ్రీనివాసరావు, MBBS, D.V. శ్రీసాయి హాస్పిటల్, ఎస్.వి.నగర్, వెస్ట్ చర్చి దగ్గర, Opp. వెస్ట్ రైల్వేస్టేషన్, తిరుపతి. ✆ 0877- 2243016, 6451389.

THYROID

Ria Lab
SNESI DIABETES & HORMONE CENTRE
Thyroid Test - 180/-
Cholesterols - 180/-
HbA1C - 250/-
Kidney Test - 300/-
ఫోన్: 0877-2286521

80087 09799
80085 97619
9177111035
80087 09804
8008001768



భారత విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే నియమితులయ్యారు. 2018 జనవరి 28 న పదవీ విరమణ పొందనున్న ఎస్. జై శంకర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపడతారు. 2017 లో భారత్-చైనా నడుమ డోక్లామ్‌లో 73 రోజులపాటు చోటు చేసుకున్న సైనిక ప్రతిష్టంభనను చర్చల ద్వారా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన విజయ్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు.

ప్రతిభ

పౌరసత్వం పొందిన తొలి రోబో..?

కరెంట్ అఫైర్స్

1. 2018 జనవరి 1 న ఏ రెండు దేశాలు ఆయా దేశాల్లోని అణుకేంద్రాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకున్నాయి? (ఈ రెండు దేశాల్లోని అణుకేంద్రాలపై పరస్పర దాడుల నిషేధ ఒప్పందం 1988 డిసెంబరు 31 న జరగ్గా, 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఏడాదీ జనవరి 1 న అణుకేంద్రాలు, సంబంధిత అంశాల సమాచారాన్ని మార్చుకుంటారు.)
ఎ) ఉత్తర కొరియా - దక్షిణ కొరియా
బి) ఇజ్రాయెల్ - పాలస్తీనా
సి) ఇరాన్ - ఇరాక్ డి) భారత్ - పాకిస్థాన్

2. దేశ ప్రజలకు ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 'అణ్వాయుధాలు ప్రయోగించే మీట ఎల్లప్పుడూ నా టేబుల్ పైనే ఉంటుంది' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎవరు?
ఎ) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
బి) ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్
సి) ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహనీ
డి) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జేఇన్

3. భారత్, మొజాంబిక్‌లలో లభ్యమయ్యే బొగ్గు నుంచి మిథనాల్ తయారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనానికి కేంద్ర ఉక్కుశాఖ ఎవరి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది? (ఇది 60 రోజుల్లోపు నివేదిక అందించాల్సి ఉంటుంది).
ఎ) నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్
బి) విశాఖ ఉక్కు సీఎండీ పి. మధుసూధన్
సి) పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్
డి) రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ

4. ప్రకృతి సేద్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2017 డిసెంబరు 31 నుంచి తొమ్మిది రోజులపాటు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.)
ఎ) రాజేంద్రసింగ్ బి) సుభాష్ పాలేకర్
సి) బిందేశ్వర్ పాఠక్ డి) ఎం.ఎస్. స్వామినాథన్


5. 29 వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని 2018 జనవరి 1 న విజయవాడ స్వరాజ్య మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరితో కలసి ప్రారంభించారు? (మాతృభాషను కాపాడుకునేందుకు 2018 ని 'తెలుగు భాష పరిరక్షణ' సంవత్సరంగా ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.)
ఎ) నరేంద్ర మోదీ బి) ఎం. వెంకయ్యనాయుడు
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) సుష్మా స్వరాజ్

6. ప్రతిష్ఠాత్మక దేశవాళీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీని 2018 జనవరి 1 న ఏ జట్టు నెగ్గింది? (ఇండోర్‌లో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు రంజీ ఛాంపియన్ దిల్లీపై ఘనవిజయం సాధించింది. ఈ జట్టు ఈ ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ జట్టు కెప్టెన్‌గా ఫైజ్ ఫజల్ వ్యవహరించాడు.)
ఎ) బరోడా బి) బెంగాల్ సి) ఝార్ఖండ్ డి) విదర్భ



జైరాం ఠాకూర్ హిమాచల్‌ప్రదేశ్ 14 వ ముఖ్యమంత్రిగా 2017 డిసెంబరు 27 న ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని ప్రసిద్ధ రిడ్జి మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తొలుత ముఖ్యమంత్రితో, ఆ తర్వాత 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

7. 78 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను (నుమాయిష్ - 2018) 2018 జనవరి 1 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎవరు ప్రారంభించారు?
ఎ) తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ
బి) తెలంగాణ ఆర్థికమంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
సి) తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
డి) పై ముగ్గురూ



8. ఏ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలోని మట్లి అనే గ్రామంలో ఐటీబీపీ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలసి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ 2017 డిసెంబరు 31 న నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు? (చైనాకు సరిహద్దున ఉన్న నెలాంగ్ లోయలో 11,700 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంటాయి. ఇక్కడ పర్యటించిన తొలి హోంమంత్రిగా రాజ్‌నాథ్ వార్తల్లో నిలిచారు)
ఎ) జమ్మూ కశ్మీర్ బి) హిమాచల్ ప్రదేశ్
సి) సిక్కిం డి) ఉత్తరాఖండ్

9. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా ఎం. మాలకొండయ్య మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏ రోజున బాధ్యతలు తీసుకున్నారు? (ఎన్. సాంబశివ రావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.)
ఎ) 2017 డిసెంబరు 30 బి) 2017 డిసెంబరు 31
సి) 2018 జనవరి 1 డి) 2018 జనవరి 2

10. ఆకర్షణీయ నగరాల కార్యక్రమం కింద 60 నగరాలకు విడుదల చేసిన రూ. 9,860 కోట్లలో ఎంత శాతం మేర మాత్రమే ఖర్చయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది?
ఎ) 7% బి) 17% సి) 27% డి) 37%

11. ఇటీవల ఏ ఐఐటీలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్ 2017 లో ప్రపంచంలోనే మొదటి పౌరసత్వం పొందిన రోబో 'సోఫియా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది? (సోఫియా తొలిసారిగా మన దేశానికి వచ్చింది. అత్యాధునిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సును ఉపయోగించి హాంకాంగ్‌లోని హన్సన్ రోబోటిక్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేసిన సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం ప్రసాదించింది).
ఎ) ఐఐటీ మద్రాస్ బి) ఐఐటీ ఖరగ్‌పూర్
సి) ఐఐటీ బాంబే డి) ఐఐటీ కాన్పూర్

12. తెలంగాణలో 2016 లో పోలిస్తే 2017 లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి వెల్లడించారు?
ఎ) 10.93% బి) 12.93%
సి) 14.93% డి) 16.93%

13. అధికార పత్రాలను సభలో ప్రవేశపెట్టేటప్పుడు 'అర్థిస్తున్నా' (ఐ బెగ్) అనే పదాన్ని వాడొద్దంటూ ఇటీవల ఎవరు కేంద్ర మంత్రులకు సూచించారు?
ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
బి) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్
సి) రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు
డి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

14. దివ్యాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 వేల ప్రోత్సాహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతకు పెంచింది?
ఎ) రూ. 75 వేలు బి) రూ. లక్ష
సి) రూ. 1.5 లక్షలు డి) రూ. 2 లక్షలు

15. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి 2 న ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఛైర్మన్‌తో పాటు అయిదుగురు సభ్యులుగా నియమితులయ్యారు)
ఎ) బోయిళ్ల విద్యాసాగర్ బి) చిలకమర్రి నర్సింహ
సి) ఎర్రోళ్ల శ్రీనివాస్ డి) సుంకపాక దేవయ్య

16. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇస్కా) తిరిగి వాటిని 2018 మార్చిలో ఏ నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది?
ఎ) ఇంఫాల్ బి) ఇటానగర్
సి) కోహిమా డి) గువహటి

17. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? (విప్లవాత్మక పరిజ్ఞానాలను అందుబాటులోకి తేవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ సంస్థ పరిశోధనలు చేస్తుంటుంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రాజెక్ట్ లూన్, ప్రాజెక్ట్ మకాని, ప్రాజెక్ట్ వింగ్, ప్రాజెక్ట్ ఫాగ్ హార్న్ పేరిట పలు పరిశోధనలు చేపట్టింది.)
ఎ) ముంబయి బి) బెంగళూరు
సి) విశాఖపట్నం డి) హైదరాబాద్

18. 2016 తో పోలిస్తే 2017 లో ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు 2017 వార్షిక నేరగణాంక నివేదిక వెల్లడించింది?
ఎ) 12.73% బి) 16.73%
సి) 20.73% డి) 24.73%

19. 2017 డిసెంబరు 25 న దేశంలోనే తొలి ఏసీ సబర్బన్ రైలును ఏ నగరంలోని బొరివిలి - చర్చిగేట్ స్టేషన్ల మధ్య ప్రారంభించారు?
ఎ) దిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) ముంబయి

20. 15 ఏళ్ల తర్వాత రాజ్యసభలో ఏ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలు అడిగే అవకాశం దక్కింది? (చివరిసారి 2002 లో జరిగిన 197 వ సమావేశంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలను సభలో ప్రస్తావించే అవకాశం దక్కింది. అప్పట్లో ప్రశ్నలు వేసిన 20 మందిలో 10 మంది హాజరుకాకపోవడంతో అది సాధ్యమైంది. కానీ తాజాగా సభలో కొందరు సభ్యులు హాజరు కాకపోయినా వారి స్థానంలో మరికొందరికి అవకాశం కల్పించి మొత్తం 18 మందితో మాట్లాడించారు.)
ఎ) 2018 జనవరి 1 బి) 2018 జనవరి 2
సి) 2018 జనవరి 3 డి) 2018 జనవరి 4

జవాబులు

1–డి	6–డి	11–సి	16–ఎ
2–బి	7–డి	12–బి	17–సి
3–ఎ	8–డి	13–సి	18–డి
4–బి	9–బి	14–బి	19–డి
5–బి	10–ఎ	15–సి	20–బి



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్

- తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని 2017 డిసెంబరు 31 అర్ధరాత్రి 12 : 01 గంటలకు ప్రారంభించారు.
- 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగావాట్లు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 14,913 యూనిట్లు.
- వ్యవసాయానికి 24 గంటల సరఫరా చేయడంతోపాటు రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో విద్యుత్ సంస్థలు రూ. 12,316 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్ఠం చేశాయి. 514 కొత్త సబ్‌స్టేషన్లు, 1724 కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 19,514 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించాయి.
- ఆర్థిక ప్రగతికి సూచికగా పేర్కొనే తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించింది. తెలంగాణ ఏర్పడే నాటికి తలసరి విద్యుత్ వినియోగం 1200 యూనిట్లు. నేడు 1505 కు పెరిగింది.
- తెలంగాణ విద్యుత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు.

అయిదో విడత 'జన్మభూమి - మా ఊరు'

- 5 వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో 2018 జనవరి 2 న ప్రారంభించారు. జనవరి 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుంది.
- జన్మభూమి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా రోజుకో అంశం చొప్పున 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- మొదటి రోజు సంక్షేమం - సంతృప్తి, రెండో రోజు ఆరోగ్యం - ఆనందం, మూడో రోజు స్వచ్ఛాంధ్ర ప్రదేశ్, నాలుగో రోజు విద్య - వికాసం, అయిదో రోజు మౌలిక సదుపాయాలు, ఆరో రోజు సహజ వనరులు - అభివృద్ధి, ఏడో రోజు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఎనిమిదో రోజు సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం, తొమ్మిదో రోజు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ - పేదరికంపై గెలుపు అనే అంశాల పేరిట 'జన్మభూమి - మా ఊరు'ను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమం చివరి రోజు జనవరి 11 న 'ఆనంద లహరి'ని నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడాది ఉగాది నుంచి పెళ్లికానుక పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్టీలకు రూ. 50 వేలు, ఎస్సీలకు రూ. 40 వేలు, బీసీలకు రూ. 30 వేలు చొప్పున పెళ్లి సమయంలో వారి ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2018 లో రాష్ట్రంలో లక్ష పెళ్లిళ్లకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రూ. 1617 కోట్లతో ఉపకార వేతనాలు అందిస్తున్నామని, కొత్తగా 1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, 19 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని సీఎం తన ప్రసంగంలో వెల్లడించారు.
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల వర్చువల్ తరగతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

(Dwaraka) https://t.me/telugudailynews

Ajay Viswanaduni

Q: Sir, we are chatting in English as per our knowledge. But while talking to others (Directly) in English, the flow is missing. So how to resolve this one?

A: What is important is practice. The more you speak in English wrongly or rightly, without any fear of making mistakes, your English will improve. Don't be afraid of making mistakes; through mistakes we learn. Avoid fear. Whenever you have an opportunity, speak only in English. Language is mostly a matter of practice. Secondly, listen to English news telecasts every day. Read the newspaper every day. This will help you a lot.

Sanyasirao

Q: Sir, I want to know about tenses. How can we find out whether it is a present, past or future?

A: Am, is, are, verbs like go (with I, we, you and they) and goes (with he, she and it), do, does, have, has, verbs beginning with have / has are all present tense forms.

Was / were, verbs like went, sang, liked, did, had, verbs beginning with had are all past tense forms.

All verbs beginning with shall / will are future tense forms.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

SPOKEN ENGLISH ఆంగ్లభాషణ 973

'Leaps and bounds' means...?



P.V. Madhu

Q: Dear Educator, please clarify the following doubts of English grammar.

i) Does communication mean good speaking skills ONLY? or ALSO includes good skills of reading, writing, expressing, listening, smiling, friendly & encouraging nodding?

A: Communication skills mean, not only good speaking skills, but also communicating your ideas in writing too, and sometimes by signs and gestures. It also includes listening skills.

Q: i) Leaps and bounds ii) Far and wide - వీటికి అర్థం ఏమిటి?

A: i) Make progress very quickly

ii) Over a large area. Eg: His name spread far and wide.

K. Eswaraiah, Guntakal

Q: Sir, please translate the following sentences into Telugu.

1. What is the aim of the land for run.
2. Then what should be the choice for India.
3. I am going fight to the last.
4. I will stick that last.
5. Get tuffs get going.
6. Hard to be parted form.
7. The law is what matters.
8. Father figure. 9. Hands in gloves
10. Get yourself tested
11. He can't see wood for the trees.
12. He took me off to the school.

A: 1) దీని సందర్భం తెలిస్తే తప్ప అర్థం తెలియదు.

2) అప్పుడు భారత్ దేన్ని ఎంచుకోవాలి?

3) చివరిదాకా పోరాడతాను.

4) దాన్ని నేను చివర అంటిస్తాను.

5) ఇది 'Get tough, get going' = 'నిక్కచ్చిగా ఉండి పని కానివ్వు', కానీ సందర్భం తెలిస్తే తప్ప దీని అర్థం సరిగా చెప్పలేం.

6) విడిపోవడం కష్టంగా ఉంటుంది.

7) చట్టం ముఖ్యం. 8) తండ్రిలాంటి వాడు

9) ఒకరితో ఒకరు చేతులు కలపడం, మంచి/ చెడు చేసేందుకు

10) పరీక్ష చేయించుకో

11) చిన్నచిన్న విషయాలను మాత్రమే అర్థం చేసుకుని, పెద్ద విషయాలు పట్టించుకోకపోవడం

12) నన్నతడు బడికి తీసుకెళ్లాడు.

Q: Sir, please translate the following into English.

1. ఈ సిమెంటులో జీవం ఉంది.
2. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.
3. ప్రకృతి వ్యవసాయం (సుభాష్ పాలేకర్ అనే శాస్త్రవేత్త దీని గురించి ప్రచారం చేస్తుంటారు)
4. ఒక్కడే, మంజునాథుడొక్కడే.
5. కల్లంలో కన్నీటి వాన. 6. వాస్తవంలోకి వెలుగు కల.
7. కత్తులు దూసిన పుంజులు 8. రాజకీయ క్రినీడలు.
9. నాన్నకు ప్రేమతో 10. చెమటలు పట్టించాడు.
11. నేను వాళ్లతో అగ్రిమెంట్ రాయించుకున్నాను.
12. నౌకను నావికా దళాధికారి జల ప్రవేశం చేయించారు.

A: 1) This cement has life in it.

2) A woman's education lights up the world.

3) Agriculture without the use of fertilizers / Organic agriculture.

4) There is only one god, that is Manjunath.

5) Rain of tears in the agricultural field.

6) I don't understand the meaning of it. Perhaps the translation is, 'The dream of light in reality'.

7) No correct translation for it.

8) Political shadows

9) To dad with love

10) He made me sweat with fear

11) I had them write the agreement.

12) The navy chief launched the ship.

G. Nageswara Rao

Q: Most of the times while listening English news/ conversation on radio, I have observed, 'I would say' or 'I would recommend' what is the meaning of 'I would' in the context?

A: 1) Here, 'would' means wish. I would say = I wish to say.

Q: a) Minister said last year he would construct a club in the town, but not yet constructed.

b) Minister said last year he will construct a club in the town, but not yet constructed.

- Which sentence is correct?


A: Yes, if the work is not completed till now, we can use will, but would is always better. 'I will say' refers to the future = I am going to say in future.

Syed Azeez

Q: Sir, please explain correct usage of this words: Could, would, has, had, been, might, should, have.

A: 'Could' expresses ability to do something in the past. Eg: I could understand what he said yesterday = I was able to understand what he said yesterday. However, 'could' means to be able to do something in the past, but did not do it.

'Would' is often used as the past tense of will. Eg: He says he will do it (Present tense). He said he would do it (in the past). Would has other meanings too. 'Would' sometimes means 'wish'. Eg: I would (wish) rather go than stay here. 'Would' also means preference. It has other meanings too.



'Has' means to own / possess something, and 'has' is always used with he, she and it, whereas 'have' is used with I, we, you, and they. Eg: a) He/ she has a lot of property. Eg: b) The car (it) has four wheels. 'Had' is the past form of have/ has. They had a lot of property (in the past). He had a car (in the past).

'Been' is not used independently. It is used as, have been, has been, and had been. I/ we/ you/ they have been, and he/ she/ it has been means that I/ we/ you/ they have been, and he/she/it has been at some place or in some position starting from sometime in the past and are there till now or even now.

'Should' = must. He should do it = He must do it (duty / compulsion / necessity).

Srinu Saibaba

Q: Sir, please let me know the meaning of the following words.

i) Somebody else ii) Someone else

iii) In some way or the other

iv) In spite of (eg: In spite of initiate stringent action on corruption somebody else are catching somewhere else).

A: i) Somebody else = ii) someone else = some other person. Eg: He did not do it, but somebody else/ someone else did it.

iii) In some way or the other = in any way.

iv) In spite of = despite. (though / but).

Eg: In spite of his wealth, he does not spend much = He is rich, <u>but</u> he does not spend much.

★ Though very strict action is taken, some people continue to be corrupt.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, please let me know whether the following sentence is correct or not.

He saw a young lady of <u>no more</u> than 17.

A: The sentence is correct, though he saw a young lady of not more than 17 is better. However, till the age of 18, girls are called girls and not ladies.



Writer - M. Suresan

VOCABULARY



1. Passionate = Showing or caused by strong feelings (భావోద్వేగంతో ఉన్న).

Eg: The speaker made a passionate request to the listeners not to yield to corruption.

★ Passionate X Apathetic / indifferent (శ్రద్ధ లేని/ అనాసక్తిగా ఉన్న).

Eg: Some leaders are apathetic/indifferent to people's welfare.

2. Sumptuous = Expensive and of high quality (చాలా ఖరీదైన/ ఉత్తమ శ్రేణికి చెందిన)

Eg: They served us a sumptuous meal.

★ Sumptuous X Economical (పొదుపైన).

Eg: In spite of their wealth, they are very economical.

3. Scandal = An immoral action causing public anger (ప్రజలకు కోపం కలిగించే అవినీతికరమైన పని).

Eg: Most of our ministers are involved in scandals.

★ Scandal X honour (గౌరవం)

4. Degraded = Show disrespect to someone (ఎవరినైనా కించపరిచే).

Eg: Because of his corrupt practices he has been degraded from his respectable position.

★ Degraded X Elevate / promote (ఎత్తయిన స్థానంలో ఉంచు/ ఉన్నతీకరించు).

Eg: Because of his honesty he has been elevated to a higher position.

5. Antidote = A medicine which acts against poison (విషానికి విరుగుడు).

Eg: This will act as an antidote to the poison she has taken.

★ Antidote X venom / poison. (విషం)

Eg: He has taken poison to commit suicide.


మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...
స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.
Email your questions to:
pratibhadesk@eenadu.net

(Dwaraka) https://t.me/telugudailynews

కొత్త కార్డులకు.. చంద్రన్న సంక్రాంతి కానుకలు

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే : జన్మభూమిలో పంపిణీ చేస్తున్న కొత్త రేషన్ కార్డులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందచేయనున్నామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చాముండేశ్వరి తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. జన్మభూమి సందర్భంగా ప్రభుత్వం జిల్లాకు 16,646 కార్డులు మంజూరు చేసింది. ఈ లెక్కన 11,06,423 కార్డులకు కానుకలు పంపిణీ చేస్తామని, కొత్త కార్డుదారులకు ఈ-పోస్ ద్వారానే అందచేయాలని చౌక ధరల దుకాణాల డీలర్లకు సూచించారు. ఇప్పటి వరకు 6.34లక్షల కార్డులకు కానుకలు పంపిణీ జరిగిందని, ఈనెల 15వ తేదీ వరకు కానుకలు అందచేయాలని చెప్పారు.

విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి



సమావేశంలో మాట్లాడుతున్న మంచు మోహన్‌బాబు

శ్రీవిద్యానికేతన్ ప్రాంగణం (చంద్రగిరి), న్యూస్‌టుడే: విద్యార్థులు విద్య, క్రీడలను రెండు కళ్లుగా భావించాలి. విద్యతోపాటు క్రీడల్లో రాణించిన ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రత్యేక కార్యదళం ఐజీ డాక్టర్ కాంతారావు అన్నారు. శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థల్లోని శ్రీవిద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం 25వ జాతీయ క్రీడాదినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన తాండవకేళి నృత్య ప్రదర్శన అద్భుతంగా ఉందని ప్రశంసించారు. క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలతోపాటు జ్ఞాపికలు అందించారు. అనంతరం విద్యాసంస్థల అధినేత మంచు మోహన్ బాబు మాట్లాడుతూ క్రమశిక్షణే మొదటి పాఠంగా విద్యార్థులందరూ విద్య, క్రీడల్లో రాణిస్తున్నారన్నారు. దేవాలయంలాంటి విద్యాసంస్థలో అడుగు పెట్టిన ప్రతివిద్యార్థి మంచి ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారన్నారు. విద్యతో పాటు క్రీడల్లో ప్రావీణ్యం పొందినవారికి మంచి భవిష్యత్తు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయని వివరించారు. అంతకుముందు క్రీడ, పాఠశాల పతాకాలను 'విష్కరించారు. గగనతలంలోకి బెలూన్లు విడిచిపెట్టారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రత్యేక అధికారి తుమ్మల గోపాలరావు, డైరెక్టర్ భగవానులు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీసీ కృష్ణమాచారి, సీఏవో తులసినాయుడు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు జ్ఞాపికలు అందిస్తున్న ప్రత్యేక కార్యదళం ఐజీ కాంతారావు

కుట్టీ DSC పుంగనూరు
TET - 2 వ బ్యాచ్ అడ్మిషన్లు జరుగుచున్నవి
TET Online Exams Available

కుట్టీ DSC చిత్తూరు
TET 4 వ బ్యాచ్
97035 18444

COACHING FOR ASST. PROFESSORS PAPER-I
JAGANS
MR Palli, Tirupati
Cell: 9246922282, Ph: 08772260632

కుట్టీ-TET/DSC
Online Exam System
94933 64324, 98492 71668

Jagan Telugu Pandit Training College
Nandyal, Kurnool (Dist.)
Cell: 89783 73410, 94400 13841

నారాయణ TET+DSC
7329044803, 7097084505

TET I+SGT
శ్రీవిద్య SGT 9912377296

పుత్తూరు అక్షర
TET + DSC
Contact: 77997 23321, 91824 85864

టీచర్స్ DSC
SGT-SA(ALL SUB.)
TET కొత్త బ్యాచ్ ప్రారంభం
9515996197, 9515994713, 9515990692













(Dwaraka) https://t.me/telugudailynews

చంద్రగిరి

(Dwaraka) https://t.me/telugudailynews

అమ్మవారి సేవలో ఈనాడు

తిరుచానూరు,ఉదయం:4.00-4.30: సుప్రభాతం;4.30-5.00: ధనుర్మాసం గంట;5.00-6.00: ధనుర్మాస దర్శనం;6.00-7.00: సహస్రనామార్చన, నిత్యార్చన;7.00-8.00: మొదటి గంట, నైవేద్యం;10.30-6.00: సర్వదర్శనం;10.30-12.00: కల్యాణోత్సవం;5.00-6.00: ఊంజల్‌సేవ;6.00-7.00: రాత్రిగంట, నైవేద్యం;7.00-8.45: సర్వదర్శనం;9.00: ఏకాంతసేవ. **-న్యూస్‌టుడే, తిరుచానూరు**

నేడు జన్మభూమి-మాఊరు

కూపుచంద్రపేట, (తిరుపతి గ్రామీణ), న్యూస్‌టుడే: తిరుపతి గ్రామీణ మండలంలోని పలు పంచాయతీల్లో ఆదివారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని తిరుపతి గ్రామీణ మండల పరిషత్తు అభివృద్ధి అధికారి వి.రవికుమార్‌నాయుడు పేర్కొన్నారు. మండలంలోని మల్లంగుంటలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 8గంటలకు, వేదాంతపురం గ్రామంలోని రచ్చబండ వద్ద 11గంటలకు, రామానుజపల్లిలో మండల పరిషత్తు పాఠశాల ఆవరణంలో మధ్యాహ్నం 2గంటలకు, గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా పంచాయతీల్లోని ప్రజలు జన్మభూమి మా ఊరు గ్రామసభలకు హాజరై, తమ సమస్యలను వినతుల రూపంలో అందించవచ్చని కోరారు.



చంద్రగిరి: లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందిస్తున్న ఎంపీ శివప్రసాద్



భాకరాపేట: జన్మభూమి గ్రామ సభలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం



పీవీపురం గ్రామసభలో మాట్లాడుతున్న చంద్రగిరి నియోజకవర్గ ప్రత్యేకాధికారి కనకనరసారెడ్డి

అమరావతి నిర్మాణం చంద్రన్నకే సాధ్యం

కందులవారిపల్లి (చంద్రగిరి), న్యూస్‌టుడే: చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజధాని అమరావతి నిర్మిస్తున్నారని ఎంపీ శివప్రసాద్ అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని కందులవారిపల్లి, శేషాపురం, బి.కొంగరవారిపల్లి, చిన్నరామాపురం పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నారావారిపల్లిలో నిర్మితమవుతున్న 30 పడకల ఆసుపత్రిని సంక్రాంతి పర్వదినాల్లో ముఖ్యమంత్రి ప్రారంభిస్తారన్నారు. ఎంపీ నిధుల ద్వారా ఆసుపత్రికి అత్యాధునిక అంబులెన్స్ అందిస్తామన్నారు. అనంతరం తుడా ఛైర్మన్ నరసింహయాదవ్ మాట్లాడుతూ జన్మభూమిరుణం తీర్చుకునే అవకాశాన్ని ముఖ్యమంత్రి కల్పించారన్నారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అర్హులైన వారికి బియ్యంకార్డులు, మహిళాసంఘాలకు రుణాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పాశం చంద్రకుమార్‌నాయుడు, ఎంపీటీసీ సభ్యులు హేమాద్రినాయుడు, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిగంశెట్టి సుబ్బరామయ్య, ఎంపీడీవో వెంకటనారాయణ, తహసీల్దారు వెంకట్రాయులు, మండలశాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

భాకరాపేటలో...

నెల్లుట్లవారిపల్లి (భాకరాపేట), న్యూస్‌టుడే: ప్రజాసమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి-మాఊరు కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఎం.ఆర్.భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం నెల్లుట్లవారిపల్లిలో సర్పంచి రెడ్డెమ్మ, చట్టేవారిపాలెంలో సర్పంచి ఉష అధ్యక్షతన జన్మభూమి - మాఊరు నిర్వహించారు. లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, వ్యవసాయ పనిముట్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి జ్యోతిరాములు, జడ్పీటీసీ సభ్యురాలు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



పాకాల: గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దారు బాబూరాజేంద్రప్రసాద్

రామచంద్రాపురంలో...

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చంద్రగిరి నియోజకవర్గ జన్మభూమి-మాఊరు కార్యక్రమ ప్రత్యేకాధికారి కనక నరసారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పీవీపురం, మిట్టకండ్రిగ, కొత్తకండ్రిగ పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు నిర్వహించారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విద్యావికాసంపై పలు అంశాల్లో ప్రతిభను కనబరిచారు. ప్రజలు తమ సమస్యలను జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకొచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. అక్కడ నిర్వహిస్తున్న రైతు శిబిరాన్ని చూసి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు రుణమాఫీ హామీ ధ్రువీకరణ పత్రాలు, ఉపకార వేతనాలు, చంద్రన్న బీమా, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బిందుమాధవి, జడ్పీటీసీ సభ్యురాలు గౌరి, సర్పంచి హైమావతి, మండల ప్రత్యేకాధికారి భాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటేశులు, తహసీల్దార్ లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పాకాలలో...

పాకాల, న్యూస్‌టుడే: మండలంలోని గానుగపెంట, మద్దినాయునిపల్లి, ఓబులశెట్టివారిపల్లి, చిన్నగోర్పాడు గ్రామ పంచాయతీల్లో శనివారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ప్రజల నుంచి మొత్తం 278 అర్జీలు రాగా అందులో 125 దరఖాస్తులు పక్కా ఇళ్ల మంజూరు కోసం ఉన్నట్లు ఎంపీడీవో కృష్ణకిశోర్ తెలిపారు. రుణాలు, పింఛన్ల కోసం 63, రేషన్‌కార్డులు, ఇంటి పట్టాలు, ఇతర రెవెన్యూ సమస్యల పరిష్కారం కోరుతూ 52 దరఖాస్తులున్నట్లు తహసీల్దారు బాబూరాజేంద్రప్రసాద్ వివరించారు. ఇతర సమస్యలపై 38 మంది అర్జీలు సమర్పించారు. కార్యక్రమంలో తుడా అధ్యక్షుడు నరసింహయాదవ్, జడ్పీటీసీ సభ్యుడు సురేష్‌కుమార్, ఎంపీపీ చాముండేశ్వరి, ఎంపీటీసీ సభ్యులు నాని, సర్పంచి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ఓబులశెట్టివారిపల్లిలో గందరగోళం...

మండలంలోని ఓబులశెట్టివారిపల్లి జన్మభూమి-మాఊరు గ్రామ సభలో ఓ దశలో గందరగోళం చోటు చేసుకుంది. తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు జన్నె ఆనంద్, సర్పంచి లక్ష్మీసుధ మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు రంగప్రవేశం చేసి గొడవను సద్దుమణిగేలా చేయాల్సి వచ్చింది. సభకు హాజరైన ఇతర నాయకులు సర్ది చెప్పి కార్యక్రమాన్ని అయిందనిపించాల్సిన పరిస్థితి తలెత్తింది. చివరకు ఇద్దరు పాకాల పోలీసుల వద్దకు వెళ్లి ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు.

తిరుపతి గ్రామీణంలో...

చిగురువాడ (తిరుపతి (గ్రామీణ), న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరుతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని తిరుపతి గ్రామీణ మండలం జడ్పీటీసీ సభ్యురాలు సుభాషిణి అన్నారు. తిరుపతి గ్రామీణ మండలం దుర్గసముద్రం, కూపుచంద్రపేట, చిగురువాడలో శనివారం జన్మభూమి మా ఊరు గ్రామసభలు జరిగాయి. ఎంపీడీవో వి.రవికుమార్‌నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని, వీటిని అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో దుర్గసముద్రం సర్పంచి చిన్న, కేసీపేట సర్పంచి వనజ, చిగురువాడ సర్పంచి మునిరాజమ్మ, ఎంపీటీసీ సభ్యులు మునిశేఖర్, వార్తాల రాధ, తహసీల్దార్ పి.రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, అధికారులు



వంటల పోటీల విజేతలను ప్రకటిస్తున్న వీసీ ఆచార్య దుర్గాభవాని

పల్లెలకు పూర్వవైభవం

మహిళా విశ్వవిద్యాలయం(తిరుపతి), న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తలపెట్టిన జన్మభూమి మాఊరు కార్యక్రమంతో పల్లెలకు పూర్వవైభవం వస్తుందని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వి.దుర్గాభవాని పేర్కొన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం చంద్రగిరి మండలంలోని డోర్నకంబాల, ఎ.రంగంపేట, పాతశానంభట్ల, గంగుడపల్లిలో వర్సిటీ అధికారులు, విద్యార్థినులు పర్యటించారు. ఈ సందర్భంగా మహిళలకు రంగవల్లులు, వంటల పోటీలు నిర్వహించారు. వంటలపోటీ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతగా విచ్చేసిన వీసీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని చెప్పారు. వారు అభివృద్ధి సాధించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమని తెలిపారు. గ్రామీణ స్థాయిలో మహిళల్లో ప్రతిభాపాటవాలు మెండుగా ఉంటాయని వాటిని వెలికి తీయాలని చెప్పారు. అనంతరం విజేతలను ప్రకటించారు.



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న గ్రామీణ మహిళలు

తర్వాత విద్యార్థినులు ఆయా పంచాయితీల్లో పర్యటించి రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో వర్సిటీ జన్మభూమి కో-ఆర్డినేటర్ ఆచార్య మురగయ్య, ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ ఆచార్య సువర్ణలతాదేవి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రమ్యకుబేర్, డాక్టర్ జి.శిరీష, సునీతబాయ్, జయమాధురి, ఇందిరాప్రియదర్శిని, నీరజ, ముత్తులక్ష్మి తదితరులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎస్వీయూ క్యాంపస్ స్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు

తిరుపతి (ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ అనుబంధ పాఠశాల అయిన క్యాంపస్ స్కూల్‌లో న్యాయ సేవాధికార సంఘం ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మొదటి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.శశిధర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడుతుందన్నారు. హక్కులు-విధులు నాణేనికి ఉండే బొమ్మా బొరుసులాంటివని, నైతిక విలువలు పెంపొందించుకోవాలని, తల్లిదండ్రుల పట్ల విధేయత, ఉపాధ్యాయులు, పెద్దల పట్ల గౌరవం కలిగి ఉండాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వెంకటేశ్వరరాజు మాట్లాడుతూ ఆర్టికల్ 21ప్రకారం 14సంవత్సరాల లోపు పిల్లలు అందరూ పాఠశాలలో ఉచిత నిర్బంధ విద్యను పొందాలన్నారు. కార్యక్రమంలో సోమేశ్వరరావు, సుజాత, శ్రీదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆలోచనలతో రండి.. ఆవిష్కర్తలుగా మారండి

❖ యువతకు మహిళా వర్సిటీ టీబీఐ సెంటర్ సహకారం ❖ అవగాహన కార్యక్రమంలో వక్తల పిలుపు

మహిళా విశ్వవిద్యాలయం(తిరుపతి), న్యూస్‌టుడే: ఆలోచనలతో రండి.. నూతన ఆవిష్కరణలకు రూపకర్తలుగా మారండని వెల్లూరు విట్ టీబీఐ జనరల్ మేనేజర్ డాక్టర్ ఎ.బాలచంద్రన్ పిలుపునిచ్చారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో నూతనంగా ఏర్పాటైన టెక్నాలజీ బిజినెస్ ఇంకుబేటర్(టీబీఐ)పై శనివారం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ యువతలో ఎన్నో ఆలోచనలు ఉంటాయని వాటికి కార్యరూపం ఇవ్వడం తెలియక ఎందరో తమ ఆలోచనలను మరచి పోతుంటారన్నారు. విట్‌లో కూడా ఇలాంటి సెంటర్ ఉందని చెప్పారు. వేలాది మంది యువత తమ ఆలోచనలకు కార్యరూపం ఇవ్వడంలో సెంటర్ సహకరిస్తోందని తెలిపారు. దేశ భవిష్యత్తు నేటి తరం యువతపై ఆధారపడి ఉందని, తమ మదిలో మెదిలో సరికొత్త ఆలోచనలను ఆవిష్కరణలుగా మార్చుకోవాలని సూచించారు. అనంతరం వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల సంచాలకులు ఆచార్య రామకృష్ణారావు మాట్లాడుతూ మహిళా వర్సిటీలో టీబీఐ ఏర్పాటవ్వడం ఇక్కడి విద్యార్థినులకు వరమని చెప్పారు. సమయం చాలా ముఖ్యమని, దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగం కోసం వెతకడం కంటే నూతన ఆలోచనలతో సరికొత్త వ్యాపారాన్ని స్థాపించాలని చెప్పారు. తమ ఆలోచనలను బిజినెస్‌గా మార్చుకునేలా టీబీఐ సహకారం అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీబీఐ సీఈవో మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ వర్సిటీలోని ఇంజినీరింగ్, సైన్స్ విభాగాల విద్యార్థినులు సెంటర్‌ను ఉపయోగించుకోవచ్చన్నారు. ఎవర్కైనా నూతన ఆలోచనలు ఉంటే సెంటర్‌కు ఈ మెయిల్ ద్వారా తెలపాలని, వాటికి పూర్తి రూపాన్ని తీసుకురావడానికి సహకరిస్తామన్నారు. టీబీఐ కో-ఆర్డినేటర్ ఆచార్య ఎ.జ్యోతి మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు సెంటర్‌పై తమ అభిప్రాయాలను తెలిపారు.



కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

చంద్రగిరి

‘ప్రతిపక్ష పాత్రనూ... పోషించడం లేదు’

పాకాల, న్యూస్‌టుడే: ‘కనీసం ప్రతిపక్షపాత్రను కూడా సరిగా పోషించలేని జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతాను’ అంటే జనం హర్షించబోరని జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి, తుడా అధ్యక్షుడు నరసింహయాదవ్ అన్నారు. శనివారం పాకాల మండలం చిన్న గోర్పాడులో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన పార్టీ నేతలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. వైకాపా అధ్యక్షుడు జగన్ పాదయాత్ర, ఆయన ఇస్తున్న హామీలపై స్పందించారు. అవినీతి, అక్రమాలకు పాల్పడి జైలు శిక్ష అనుభవించిన వ్యక్తి ప్రజాసంక్షేమం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు వెంకటేశ్‌బాబు, జెడ్పీటీసీ సభ్యుడు సురేష్‌కుమార్, ఎంపీపీ చాముండేశ్వరి, నాయకులు నాగరాజనాయుడు, విశ్వనాథ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందిస్తున్న దాత డాక్టర్ వేణుగోపాల్

శతాబ్ది ఉత్సవాలకు రూ.లక్ష విరాళం


పాకాల, న్యూస్‌టుడే: పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలకు మధురై మీనాక్షి ఆసుపత్రి వైద్యనిపుణులు వేణుగోపాల్ రూ. లక్ష విరాళం అందించారు. శనివారం ఉత్సవ కమిటీని కలిసి ఈ మొత్తాన్ని వారికి అందించారు. పాకాల న్యూకాలనీకి చెందిన తన తండ్రి లక్ష్మీనారాయణ చౌదరి జ్ఞాపకార్థం ఈ విరాళాన్ని అందిస్తున్నానని దాత తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మునస్వామి, కార్యదర్శి రాజేంద్రనాయుడు, కోశాధికారి దరియాచంద్, ప్రతినిధి పరంధామనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉత్సవ కమిటీ సమావేశం

పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవ కమిటీ సమావేశాన్ని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ తెలియజేసింది. పూర్వ విద్యార్థులందరూ సమావేశానికి హాజరై ఉత్సవాల నిర్వహణలో తమ సలహాలు, సూచనలందివ్వాలని కమిటీ కోరింది.

బాధితులకు న్యాయం చేయాలి

మంగళం(తిరుపతి), న్యూస్‌టుడే: శెట్టిపల్లె రైతుల నుంచి కొనుగోలు చేసిన భూముల్లో ఇళ్లస్థలాలను కొన్న బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం న్యాయం చేయాలని ఇళ్లస్థలాల పరిరక్షణ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. తిరుపతి అర్బన్ మండలం శెట్టిపల్లె పంచాయతీ మంగళంలో శనివారం ఇళ్లస్థలాల పరిరక్షణ కమిటీ నాయకులు కరపత్రాలను విడుదల చేశారు. రాష్ట్రముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడు, మంత్రులు, ప్రజాప్రతినిధులు వివిధ సందర్భాల్లో ఇచ్చిన హామీలకు సంబంధించి పత్రికల్లో వచ్చిన కథనాలనే కరపత్రాలుగా ముద్రించి ప్రదర్శించారు. ఇళ్లస్థలాలు కొనుగోలు చేసిన పేద, మధ్యతరగతి ప్రజలు కంటిమీద కునుకు లేకుండా బతుకుతున్నారని వాపోయారు. తమ వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ పత్రాల ఆధారంగా, హక్కుదారులుగా గుర్తించి తక్షణం ఇళ్లు నిర్మించుకోవడానికి అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ నాయకులు గుణశేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, బత్తలగోపి, ఎన్.డి.శ్రీనివాసులు, జి.కృష్ణ, కుప్పయ్య, నాథముని, సురేష్, హరి తదితరులు పాల్గొన్నారు.



తిరుపతి

ప్రతాప్ -	ఒక్కక్షణం
జయశ్యామ్-	2 కంట్రీస్
విఖ్యాత్-	ఇన్సిడెన్స్(తె)
బిగ్‌సినిమా-	ప్రాజెక్టు జెడ్
వేల్‌రామ్స్-	హలో
జగత్- -	ఎమ్‌సీఏ
శ్రీనివాస-	గరుడవేగ
కృష్ణతేజ-	మరణశాసనం
సంధ్య -	ఎమ్‌సీఏ
సీవీఎస్-	సప్తగిరి ఎల్‌ఎల్‌బీ
మినీప్రతాప్-	ఇన్సిడెన్స్(తె)
శ్రీనివాసతేజ-	అమేజాన్ అడ్వెంచర్
పీజీఆర్-	హలో
తేజ -	సారథి
ఐ.ఎస్.మహల్-	నెక్ట్స్ నువ్వే
పళణి-	వేళక్కారన్, సక్కా పోదు పోదు రాజా
సీఎస్ సినిమాస్(దేవేంద్ర)-	జ్యూమాంజి

జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు నాగరత్నమ్మ తెలిపారు. తమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులు ఎం.సాత్విక, జి.నాగసుధ నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ‘వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్‌ను సున్నా శాతానికి తీసుకురావచ్చు’ అనే ప్రయోగాన్ని ప్రదర్శించారు. దీన్ని హైదరాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారన్నారు. విద్యార్థుల గైడ్ అయిన ఉపాధ్యాయురాలు కిరణ్మయిని, విద్యార్థులను ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయురాలు అభినందించారు.



జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు



కాలమానపట్టికను ఆవిష్కరిస్తున్న పూతలపట్టు ఎమ్మెల్యే సునీల్

కాలమానపట్టికల పంపిణీ

పాకాల, న్యూస్‌టుడే: బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) కాలమాన పట్టికను పూతలపట్టు శాసనసభ్యుడు సునీల్ శనివారం ఆవిష్కరించారు. స్థానిక భారతం మిట్టలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాశాఖాధికారి బాబ్జీతో కలిసి కాలమానపట్టికలను పంచిపెట్టారు. కార్యక్రమంలో బీటీఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గుండ్లపల్లి ఆంజనేయులు, నాయకులు విజయమోహన్, ఆదికేశవులు, జయబాల, బాలకృష్ణ, తులసీరాం, రామచంద్ర, గోపి పాల్గొన్నారు.

పారిశ్రామిక వేత్తలుగా రాణించాలి

మహిళా విశ్వవిద్యాలయం(తిరుపతి), న్యూస్‌టుడే: యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదిగినప్పుడే దేశం పారిశ్రామిక రంగంలో మరింత అభివృద్ధి సాధిస్తుందని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వి.దుర్గాభవాని పేర్కొన్నారు. వర్సిటీ సెంటర్ ఫర్ ఇన్నోవేటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో పారిశ్రామిక వేత్తలు, మహిళా పారిశ్రామిక వేత్తల అభివృద్ధి అనే అంశంపై నిర్వహిస్తున్న కార్యక్రమం శనివారం వర్సిటీ సావేరి సమావేశ మందిరంలో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వీసీ మాట్లాడుతూ చదువుతోపాటు వ్యాపార రంగంలో మెలకువలు నేర్చుకోవాలన్నారు. అనంతరం ఇన్నోవేటివ్ సొసైటీ సంచాలకులు ఆచార్య కాత్యాయిని మాట్లాడుతూ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి 27మంది, ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి 26 మంది పేర్లు నమోదు చేసుకున్నారని చెప్పారు.

ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

దేవరకొండ (భాకరాపేట), న్యూస్‌టుడే: ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పీలేరు సీనియర్ సివిల్ జడ్జి శ్రీలక్ష్మీ అన్నారు. శనివారం చిన్నగొట్టిగల్లు మండలం, దేవరకొండలోని గొల్లపల్లిలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూతగాదాలు, ప్రామిసరీ నోట్లు వంటివి లోక్ అదాలత్‌లతో పరిష్కరించుకోవాలన్నారు. సంఘ వ్యతిరేక శక్తులతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోపి, వీఆర్వో సిద్ధయ్య, సర్పంచి ఈశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు దేవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరణ

మహిళా విశ్వవిద్యాలయం (తిరుపతి), న్యూస్‌టుడే: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంటర్నల్ క్వాలిటీ అసూరెన్స్ సెల్ (ఐక్వాక్) ఆధ్వర్యంలో వచ్చేనెలలో జరగనున్న సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను వర్సిటీ ఉపకులపతి ఆచార్య వి.దుర్గాభవాని రెక్టార్ ఆచార్య ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య మమతతో కలిసి శనివారం వీసీ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ‘క్వాలిటీ అసూరెన్స్ అండ్ క్వాలిటీ ఎన్‌హాన్స్‌మెంట్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్’ అనే అంశంపై ఫిబ్రవరి 15, 16 తేదీలలో వర్సిటీలో జాతీయ స్థాయి సదస్సు జరగనుందని తెలిపారు. సదస్సు విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఐక్వాక్ డైరెక్టర్ ఆచార్య ఎ.జ్యోతి, సభ్యులు పాల్గొన్నారు.

పంటసంజీవని గుంత నిర్మాణ పనులు ప్రారంభం



పంటసంజీవని నీటిగుంత పనులు ప్రారంభిస్తున్న తుడా ఛైర్మన్ నరసింహయాదవ్

బందార్లపల్లి(చంద్రగిరి), న్యూస్‌టుడే: చంద్రగిరి మండలం బందార్లపల్లి సమీపంలో శనివారం పంటసంజీవని నీటిగుంత నిర్మాణ పనులను తుడా ఛైర్మన్ నరసింహయాదవ్, ఉపాధిహామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగంశెట్టి సుబ్బరామయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుచూపుతో ప్రతి వర్షపుబొట్టును ఒడిసి పట్టేందుకు ఉపాధిహామీ పథకంలో పంట సంజీవని గుంతలు నిర్మిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ సంధ్యారాణి, పంచాయతీరాజ్ కార్యదర్శి ప్రదీప్, ఏపీవో జాహ్నవి, ఉపాధిహామీ సిబ్బంది మధు, గోపి, నాగేంద్ర, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ముగ్గుల పోటీలు

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరిలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో శనివారం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రంగోళి పోటీలు నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పలువురు మహిళలు హాజరై కళాశాల ఆవరణలో పోటాపోటీగా రంగవల్లులు తీర్చిదిద్దారు. మహిళలు వివిధ రంగులతో తీర్చిదిద్దిన ముగ్గులను ఐసీడీఎస్ సీడీపీవో వాసంతి పరిశీలించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచిన ముగ్గులను ఎంపిక చేశారు. ఈనెల 10న చంద్రగిరిలో నిర్వహించనున్న గ్రామసభల్లో ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని ఆమె తెలిపారు.

చంద్రగిరికే తలమానికం నారావారిపల్లి


నారావారిపల్లి(చంద్రగిరి), న్యూస్‌టుడే: నారావారిపల్లిలో కార్పొరేట్ వైద్యశాలకు మించి నిర్మిస్తున్న 30 పడకల ఆసుపత్రి చంద్రగిరి నియోజకవర్గానికే తలమానికంగా నిలుస్తుందని తుడా ఛైర్మన్ నరసింహయాదవ్ అన్నారు. చంద్రగిరి మండలం నారావారిపల్లిని శనివారం ఆయన సందర్శించారు. గ్రామంలో నిర్మిస్తున్న 30 పడకల ఆసుపత్రి, తితిదే అదనపు పెళ్లిమండపం, తితిదే విశ్రాంతి భవంతిని సందర్శించారు. తమ వంతుగా తుడా నిధులతో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. అనంతరం ఆయన గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పాశం చంద్రకుమార్‌నాయుడు, తుడా డైరెక్టర్ బాలకృష్ణమూర్తి, ఉపాధిహామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగంశెట్టి సుబ్బరామయ్య, ఏపీడీ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



ఈనాడు దినపత్రిక కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8008535328 80082 34889
ఈనాడు 8008224529 8008535330
1800-425-8888 ఉచితంగా

(Dwaraka) https://t.me/telugudailynews

మంచిమాట



వేయి ఓటములనైనా ఓర్చుకొని, పట్టువదల కుండా ప్రయత్నించినప్పుడే సద్గుణాలను, శీల సంపత్తిని సమకూర్చుకోగలం.

- స్వామి వివేకానంద

చిత్తూరు

నేడు జన్మభూమి గ్రామసభలిక్కడే!

నంగమంగళం(గుడిపాల), న్యూస్‌టుడే: మండలంలోని నంగమంగళం, గట్రాళ్ళమిట్ట, బొమ్మసముద్రం మూడు గ్రామాల్లో ఆదివారం జన్మభూమి గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీవో మల్లికార్జున తెలిపారు.

రైతు సంక్షేమాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

గువ్వకల్లు (చిత్తూరు గ్రామీణ), న్యూస్‌టుడే : రైతన్న బాగుంటే దేశం సుభిక్షంగా ఉంటుందనే లక్ష్యంతోనే ప్రభుత్వం రైతాంగానికి పెద్దపీట వేస్తోందని శాసనసభ్యురాలు సత్యప్రభ అన్నారు. శనివారం ఉదయం గువ్వకల్లు, మధ్యాహ్నం పెరుమాళ్లకండ్రిగ గ్రామపంచాయతీల్లో జన్మభూమి-మా ఊరు గ్రామసభలు జరిగాయి. ఆమె మాట్లాడుతూ రైతు ఆర్థికాభివృద్ధికే భూసారపరీక్షలు, సేంద్రియ సాగు, చంద్రన్న వ్యవసాయ క్షేత్రాలు, రాయితీపై యంత్రీకరణ ఉపకరణాలు, బిందు, తుంపర్ల సేద్యాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. రైతు సంక్షేమ పథకాల్ని, అధికారులు సూచనల్ని సద్వినియోగం చేసుకొని, నాణ్యమైన పంట ఉత్పత్తుల్ని, సాగు విస్తీర్ణాన్ని పెంచాలన్నారు. తెదేపా హయంలోనే పల్లె, నగరాల అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని, పాలనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ సునీత మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న చంద్రన్న బీమా, ఎన్టీఆర్ వైద్య ఆరోగ్యం సేవలు, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లు నిరుపేద కుటుంబాలకు వరమన్నారు. చంద్రన్న కానుకలు, నూతన రేషన్‌కార్డులు లబ్ధిదారులకు అందించి, వినతుల్ని స్వీకరించారు. సర్పంచులు స్వరూప, తులసీపతినాయుడు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసన్, తహసీల్దారు చంద్రశేఖర్, ఎస్సై రాంలక్ష్మిరెడ్డి, బీఎన్‌ఆర్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వినాయక్, తెదేపా నాయకులు జయచంద్రనాయుడు, మోహన్‌రాజ్, శశికర్‌బాబు, కుమార్, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యప్రభ, పక్కన ఎంపీపీ సునీత, ప్రత్యేకాధికారి జగదీశ్వర్‌రెడ్డి తదితరులు.. ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజలు, అధికారులు



చదరంగం పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

చదరంగంతో మేధస్సు వృద్ధి

చిత్తూరు (క్రీడలు), న్యూస్‌టుడే : చదరంగంలో సాధన చేయడం వల్ల మేధస్సు వృద్ధి చెందుతుందని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి, విశ్రాంత తహసీల్దారు శివకుమార్ అన్నారు. చిత్తూరు చెస్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎన్‌జీవో భవనంలో నిర్వహించిన చిత్తూరు నగర స్థాయి చదరంగం పోటీలను ఆయన పరిశీలించారు. చదరంగంలో సాధన చేయడం వల్ల పిల్లల్లో ఏకాగ్రత స్థాయి పెరుగుతుందని, తద్వారా కార్యసాధనకు అవసరమైన లక్షణాలు వారిలో వృద్ధి చెందుతాయన్నారు. ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కృష్ణమనాయుడు మాట్లాడుతూ చదరంగం ఆటకు మన దేశంలో విశేష ఆదరణ ఉందన్నారు. పిల్లలు చదరంగంలో నైపుణ్యం పెంచుకునేందుకు నిరంతర సాధన చేయాలన్నారు. పిల్లల్లో నైపుణ్యం పెంపొందించేందుకు చదరంగం పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. తదుపరి పోటీలను ఆదివారం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో శ్రీ దుర్గాంబ దేవస్థానం ఛైర్మన్ విశ్వనాథ్, నిర్వాహకులు ప్రసాద్, ఎన్జీవో సంఘం నాయకులు రాఘవులు, విజయకుమార్ పాల్గొన్నారు.

కందస్వామి కుటుంబానికి సంతాపం



కందస్వామినాయుడు పార్థివదేహానికి నివాళి అర్పిస్తున్న గీర్వాణి

చిత్తూరు (గ్రామీణ), న్యూస్‌టుడే : మండలం పచ్చనపల్లె గ్రామపంచాయతీ 33. వెంకటాపురంలో శనివారం మాజీ మండల రైతు అధ్యక్షుడు, తెదేపా పార్టీ సీనియర్ నాయకులు కందస్వామినాయుడు అనారోగ్యంతో మృతి చెందారు. జిల్లాపరిషత్తు అధ్యక్షురాలు గీర్వాణి, ఎమ్మెల్యే సత్యప్రభ, ఎంపీపీ సునీతలు ఉదయం కందస్వామినాయుడు స్వగృహానికి వెళ్లి, పార్థివదేహానికి పూలమాల సమర్పించి, నివాళి అర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు అండగా ఉంటామని చెప్పి, ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వారి వెంట తెదేపా మండల నాయకులు మోహన్‌రాజ్, శశికర్‌బాబు, మంజూస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ విలీనం చేస్తామన్న హామీ హర్షనీయం

చిత్తూరు (గ్రామీణ), న్యూస్‌టుడే : వైకాపా అధినేత జగన్ అధికారంలోనికి రాగానే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీ ఇవ్వడం హర్షనీయమని చిత్తూరు ఒకటో డిపో వైఎస్ఆర్ ఏపీఎస్ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ ఓ ప్రకటనలో పేర్కొంది. వైఎస్ఆర్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు ప్రసాద్, కార్యదర్శి బీఎల్. రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎంఎంఎస్. రెడ్డిలు శనివారం ఇక్కడ మాట్లాడుతూ ఆర్టీసీ పురోభివృద్ధికి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడమే సుగమమైన మార్గమన్నారు. తొలి నుంచి కార్మికులు విలీనంపై డిమాండ్ చేస్తున్నా.. ఆ దిశగా ఏ ఒక్క ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ సంస్థ మనుగడకు, కార్మికుల సంక్షేమాన్ని దృష్టా వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి విలీనం చేస్తామని హామీ ఇవ్వడం ప్రతిఒక్కరికి భరోసా కల్పించినట్లైందని వారు వివరించారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరులో భాగంగా స్థానిక 31వ డివిజన్ పరిధిలోని రామ్‌నగర్‌కాలనీలో శనివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. 150 మంది మహిళలు పాల్గొని వివిధ రకాల ముగ్గులను తీర్చిదిద్దారు. సంక్రాంతికి ముగ్గులను వేసిన ముగ్గురికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల్ని స్థానిక తెదేపా కార్పొరేటర్ కోలా కిరణ్‌కుమార్ అందజేశారు. కార్యక్రమంలో మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



రామ్‌నగర్‌కాలనీలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించిన దృశ్యం

ప్రభుత్వ పథకాలపై అవగాహన అవసరం

● ఎమ్మెల్యే సత్యప్రభ

పానాటూరు(గుడిపాల), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన కల్గి ఉండాలని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పానాటూరు, గొల్లమడుగు, మండిక్రిష్ణాపురంలో జరిగిన గ్రామసభల్లో పాల్గొన్నారు. పథకాలపై ప్రజలు అవగాహన కల్గి ఉంటే ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొనేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. గ్రామాల్లోని అసంఘటిత కార్మికులు రూ.15 చెల్లించి చంద్రన్న బీమా పొందడం వల్ల గరిష్ఠంగా వారి కుటుంబానికి రూ.5లక్షల వరకూ బీమా పొందవచ్చని సూచించారు. ప్రతి కుటుంబం మరుగుదొడ్లను నిర్మించుకొని అనారోగ్యానికి దూరంగా ఉండాలని కోరారు. ఆర్డీవో కోదండరామిరెడ్డి, ప్రత్యేక అధికారి సాయినాథ్, ఎంపీడీవో మల్లికార్జున, తహసీల్దార్ బెన్నిరాజ్, మండల తెదేపా అధ్యక్షుడు కమలేష్‌బాబు, ఉపాధ్యక్షుడు హరిప్రసాద్, సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, మండల వ్యవసాయాధికారి హిమబిందు, ఎంఈవో రామానాయక్, ఏఈలు భవానిప్రసాద్, పవన్ కుమార్, మహేష్‌బాబు, సర్పంచులు పల్లవి, వరదరాజులరెడ్డి, మాలతి తదితరులు పాల్గొన్నారు.



గొల్లమడుగులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యప్రభ

నగర అభివృద్ధికి చర్యలు వేగవంతం

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: నగర అభివృద్ధికి అవసరమైన చర్యలు వేగవంతం చేసినట్లు ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ, మేయర్ హేమలత అన్నారు. నగరరంలోని వినాయకపురం, మిట్టూరు, ఏఆర్ టాప్‌లైన్, శంకరయ్యగుంట, బాలాజీనగర్, శవరణపురంలో శనివారం జరిగిన జన్మభూమి-మాఊరు సభల్లో వారు పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్యే, మేయర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం చిత్తూరు నగర అభివృద్ధి దశాబ్దాలుగా కుంటుపడిందని.. ప్రస్తుతం నగర అభివృద్ధిపై దృష్టి సారించినట్లు చెప్పారు. రోడ్ల విస్తరణ, కమ్యూనిటీ భవనాలు, మరుగుదొడ్ల నిర్మాణం, మురుగునీటి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణంతో నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. అమృత్ నిధులతో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పారిశుద్ధ్యంలోనూ నగరాన్ని మందంజలో నిలిపినట్లు తెలిపారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి నగరాన్ని బహిరంగ మల, మూత్ర విసర్జిత రహిత ప్రాంతంగా ఎంపికయ్యేలా చేశామన్నారు. అర్హులైన పేదలకు పక్కాగృహాలను మంజూరు చేసి నిలువ నీడ కల్పించినట్లు తెలిపారు. ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ ద్వారా వితంతు, వృద్ధులు, వికలాంగుల్ని ఆర్థికంగా ఆదుకుంటున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. రేషన్‌కార్డుదారులకు నిత్యావసర వస్తువుల్ని పంపిణీ చేశారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం, ఉప మేయర్ సుబ్రహ్మణ్యం, టౌన్ బ్యాంకు, మార్కెట్ కమిటీ ఛైర్మన్లు షణ్ముగం, మోహన్, రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ డైరెక్టర్ వైవీ రాజేశ్వరి, తెదేపా నాయకులు ప్రవీణ్, కార్పొరేటర్లు వసంత్‌కుమార్, కృపానందం తదితరులు పాల్గొన్నారు.



వినాయకపురంలో జరిగిన సభలో కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం



జన్మభూమి సభలో ప్రసంగిస్తున్న మేయర్ హేమలత

గురునెత్తం దారి సమస్య కొలిక్కి!

నంగమంగళం(గుడిపాల), న్యూస్‌టుడే: మండలంలోని నంగమంగళం పంచాయతీ గురునెత్తం గ్రామస్థులు కొంతకాలంగా దారి వసతిలేక అవస్థలు పడుతున్నారు. రైల్వే అధికారులు గ్రామానికి వెళుతున్న రోడ్డుకు ఉన్న గేటును తొలగించడం, ప్రస్తుతం వెళుతున్న దారిని అదనపు ప్లాట్‌ఫాంను ఏర్పాటు చేయడానికి ఎత్తు పెంచడంతో గ్రామస్థులకు దారి వసతి లేక తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం ఆర్డీవో కోదండరామిరెడ్డి రైల్వే అధికారులు, గ్రామస్థులతో సమావేశమయ్యారు. గ్రామస్థులకు ఎలాంటి దారి ఇబ్బంది కల్గకుండా మొదట రోడ్డును ఏర్పాటు చేసిన అనంతరం ప్లాట్ ఫారం పనులు చేపట్టాలని రైల్వే ఇంజినీర్లను ఆదేశించారు. బ్రిడ్జి కింద నీరు నిలుస్తుండడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అక్కడ పైపులను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బెన్నిరాజ్, ఆర్.ఐ శశికళ, సర్పంచి ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.



రైల్వే అధికారులు, గ్రామస్థులతో మాట్లాడుతున్న ఆర్డీవో కోదండరామిరెడ్డి

(Dwaraka) https://t.me/telugudailynews

చిత్తూరు

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికి శ్రమించిన మీ కుటుంబసభ్యులు / ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుకే
వివరాలకు సంప్రదించండి
8008709804, 9177111035

గంగాధరనెల్లూరు వేపంజేరిలో ఈనాడు

ఉదయం: 5.00: తిరుప్పావైపాశురం, 5.30: పుష్కరిణి తీర్థసేవ, 5.45: నైవేద్యం, 6.00: తోమాలసేవ, 6.30: ఆరాధన, 7.00: సర్వదర్శనం, 8.00: అభిషేకం, 8.30: ఆంజనేయస్వామికి ప్రత్యేకాభిషేకం, 11.00: నైవేద్యం, 11.10: ప్రత్యేకకల్యాణోత్సవం, 11.30: సర్వదర్శనం, సాయంత్రం: 5.00: నైవేద్యం, రాత్రి: సైన్య ఆరాధన, 8.30: ఊంజల్‌సేవ, 9.00: పవళింపుసేవ

- న్యూస్‌టుడే, గంగాధరనెల్లూరు.

WANTED
WANTED for RECEPTIONIST
Qua: Any Degree
Salary: Attractive Salary
CCA
(Reg by Govt. of India)
Chittoor College of Airport & Hotel Management
#2-1490, Officers Lane, Chittoor.
Ph: 08572 - 229488, 9398303143, 9059072111



ప్రత్యేక అధికారికి వినతి పత్రాన్ని అందజేస్తున్న విద్యార్థులు



ఓడీఎఫ్‌పై మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

మండికృష్ణాపురానికి బస్సు సౌకర్యం కల్పించాలి

మండికృష్ణాపురం(గుడిపాల), న్యూస్‌టుడే: మండలంలోని మండికృష్ణాపురం నుంచి చిత్తూరు పట్టణానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని శనివారం ఆ గ్రామంలో జరిగిన గ్రామసభలో స్థానిక బొమ్మసముద్రం జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రత్యేక అధికారి సాయినాథ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఉదయం మండికృష్ణాపురం నుంచి 8.30కు సాయంత్రం 4.45 గంటలకు చిత్తూరు నుంచి ఆ గ్రామానికి వచ్చే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రంలో కోరారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సత్యప్రభ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అనంతరం చిత్తూరు-వేలూరు జాతీయ రహదారిలో గ్రామాలను ఓడీఎఫ్‌గా చేసేందుకు మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శరశ్చంద్రప్రసాద్, జన్మభూమి కోఆర్డినేటర్ అనిల్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగాం అధికారి రెడ్డెప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు సాంకేతికతపై ముగ్గుల పోటీ

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: గంగాధర నెల్లూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు, డ్వాక్రా మహిళలకు ఆదివారం సాంకేతికతపై ముగ్గుల పోటీ నిర్వహించనున్నట్లు సీడీపీవో పద్మసునంద తెలిపారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉదయం 7నుంచి మధ్యాహ్నం 12గంటలకు నిర్వహించనున్న ఈ పోటీల్లో ప్రాజెక్టు పరిధిలోని పెనుమూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు పాల్గొనవచ్చని వివరించారు.

భక్తిశ్రద్ధలతో తైలాభిషేకం

మహదేవమంగళం (గంగాధర నెల్లూరు), న్యూస్‌టుడే: మండలంలోని మహదేవమంగళంలో వెలసిన శనేశ్వరస్వామి ఆలయంలో శనివారం తైలాభిషేక మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు చేసి మంచినూనె దీపాలతో ఆలయప్రదక్షణ చేశారు. అగ్నిహోమంలో పలురకాల పూజాద్రవ్యాలను స్వామివారికి సమర్పిస్తూ, రాహుకాలంలో తైలాభిషేకసేవలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు, ఉభయదారులు కలసి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

రాయితీతో స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టాలు

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిన్న, సన్నకారు రైతులకు రాయితీతో స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టాలు ఇవ్వనున్నట్లు మండల వ్యవసాయాధికారి బిందుప్రియ, ఉద్యాన శాఖ ఎంపీఈవో హసీనా తెలిపారు. రాయితీపోగా రూ.870కి స్ప్రేయర్, రూ.1,250కి టార్పాలిన్ పట్టా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రైతులు వారి పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, జాతీయబ్యాంకులో వ్యక్తిగత ఖాతా పుస్తకం తీసుకొని ఆత్మ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

పల్లెకు పండుగ కళొచ్చింది!

నేడు కోణంగిపల్లెలో పశువుల పరస

కోణంగిపల్లె(వెదురుకుప్పం), న్యూస్‌టుడే: ధనుర్మాసం ప్రారంభం నుంచే గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి శోభ కన్పిస్తోంది. నెల రోజుల పాటు పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఆదివారం మండల పరిధి పచ్చికాపల్లం పంచాయతీ కోణంగిపల్లెలో పశువుల పరస నిర్వహించడానికి గ్రామస్థులు ఏర్పాట్లు పూర్తిచేశారు. సాధారణంగా సంక్రాంతి పండుగలో మూడో రోజు నుంచి పశువుల పండుగను నిర్వహించడం ఆనవాయితీ. మండల ప్రజలు ఉత్సాహంగా ముందస్తుగానే పరుసల ఏర్పాటు చేస్తున్నారు. కోణంగిపల్లెను గ్రామ యువత రంగుకాగితాలతో, మామిడి ఆకుల తోరణాలతో ముస్తాబు చేసింది. గ్రామ పెద్దల సూచనల మేరకు పశువులు పరుగెత్తడానికి, పశువులను నిలువరించేందుకు ప్రయత్నించే యువత, సాహసికులు కిందపడినా దెబ్బలు తగలకుండా ఉండేందుకు సిమెంటు రోడ్లపై మట్టిని వేసి చదును చేశారు. యువత మాట్లాడుతూ పల్లె సంప్రదాయాలను గౌరవించి జరుపుకునే పండుగకు వచ్చే అతిథులకు గ్రామంలో తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



జన్మదిన కేకును కోస్తున్న మేయర్ హేమలత, చిత్రంలో కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం

ఘనంగా మేయర్ జన్మదిన వేడుకలు

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: నగర మేయర్ కఠారి హేమలత జన్మదిన వేడుకల్ని స్థానిక నగరపాలక కార్యాలయంలో శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కేకు కోసి ఉద్యోగులకు పంపిణీ చేశారు. నగరపాలక కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం మేయర్‌కు మొక్కను బహుమతిగా అందించారు. ఉప మేయర్ సుబ్రహ్మణ్యం, కార్పొరేటర్లు కంద, కిరణ్‌కుమార్, టీపీవో నాగేంద్ర, తెదేపా నాయకులు ప్రవీణ్, యువరాజులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఢీ కొని వ్యక్తికి గాయాలు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: బెంగళూరు, చెన్నై జాతీయరహదారిలోని కేజీ సత్రం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు తగిలాయి. చిత్తూరు అంబేద్కనగర్‌కు చెందిన జీవనేశ్వరన్(55) ద్విచక్రవాహనంపై బంగారుపాళ్యం నుంచి చిత్తూరు వైపు వెళుతుండగా బెంగళూరు నుంచి నెల్లూరుకు వెళుతున్న నెల్లూరుకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీ కొంది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనదారునికి తీవ్రగాయాలు తగిలాయి. క్షతగాత్రుడికి చిత్తూరు ఆస్పత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించారు. ఆ తర్వాత వేలూరు సీఎంసీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఎస్సై నెట్టి కంఠయ్య కేసుదర్యాప్తు చేస్తున్నారు .

IN THE COURT OF DISTRICT JUDGE, CHITTOOR
Adoption O.P.No. 324 of 2017
Between: 1. The Project Director of Dist. Women & Child Development Agency, rep. by its Authorized Signatory at 2nd Floor, Ambedkar Bhavan, New Collectrate, Chittoor.
2. Mr. Luca Conti, Son of Conti Maurizio, Christian, Male, aged about 36 years, Occ: Freelance Architect and High School Teacher, located at Piacenza, Italy, R/o Via Gianlisi 20, 29122 (PC) Italy rep. by its Authorized Signatory ACDPO, ICDS Project Thamballapalli, Chittoor District A.P.
3. Mrs. Elisa Marani, W/o. Conti Luca, Christian, Female, aged about 41, Employee (Bank Back officer) Located at Banca di Piacenza, Italy R/o. Via Gianlisi 20, 29122 (PC) Italy rep. by its Authorized Signatory ACDPO, ICDS Project Thamballapalli, Chittoor District A.P. **..Petitioners**
AND: NIL **..Respondents**
Madam /Sir,
Please take Notice that the Petitioner No.1 filed the above O.P. for the purpose of adoption of the minor child by name Baby Aliya (Date of Birth 21-01-2014) in favour of the Petitioners 2 and 3 and the said O.P. is posted to 19-01-2018, if anybody having any objection Please be present on 19-01-2018 before the Hon'ble District Court Chittoor at about 10-30 A.M. either in person or through an Advocate and to raise any objections otherwise the matter will be decided as per law.
Hearing Date: 19-01-2018
Sd/- M.S.VENKATESULU
Advocate for Petitioners, Chittoor.

TET - I & TET - II
అవనిగడ్డ ప్యాకల్టీలచే SGT, All SA, PANDITS లకు FRESH బ్యాచ్ (D&E)
ఉదయము, సాయంత్రము క్లాసులు జరుపబడును
అవనిగడ్డ విక్టరీ DSC అకాడమి - చిత్తూరు
అలంకారు హోటల్ దగ్గర, మిట్టూరు
7207777828, 9502489993

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

చిత్తూరు (సంతపేట), న్యూస్‌టుడే : లయన్స్ క్లబ్ ఆఫ్ చిత్తూరు గోల్డ్- శారదా దంత వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరానికి స్పందన లభించింది. స్థానిక లక్ష్మీనగర్‌కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం జరిగిన శిబిరంలో విద్యార్థులకు దంత పరీక్షల్ని నిర్వహించారు. అనంతరం వారికి టూత్ పేస్టులు, ఔషధాల్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చిత్తూరు గోల్డ్ అధ్యక్షుడు చిట్టిబాబు, మధుబాబు, సుదర్శన్, డాక్టర్ సునీల్, డాక్టర్ హరిత, డాక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




దంత పరీక్షల్ని నిర్వహిస్తున్న దృశ్యం

కరూర్‌వైశ్యాబ్యాంక్, చిత్తూరు శాఖ
బంగారునగల వేలం ప్రకటన
[illegible] 22-01-2018 (సోమవారం) [illegible] 3.00 గం.లకు [illegible] రూ.10,000/- [illegible]

ఖాతా నెంబరు	పేరు మరియు చిరునామా	బంగారు నగలు గ్రా.
1401-917 63516	[illegible]	60.300
1401-917 64018	[illegible] నెం.302, 3rd ఫ్లోర్ [illegible]	24.00
1401-917 64541	[illegible] 6-706, [illegible]	79.00
1401-930 4664	[illegible] 15-2060, [illegible]	76.00
1401-930 4650	[illegible] 15-2060, [illegible]	57.500
1401-930 5514	[illegible] 6-29 [illegible]	31.600
1401-917 62644	[illegible] 6-706, [illegible]	46.00
1401-917 63472	[illegible] 28-520, [illegible]	39.00

సం./- బ్రాంచ్ మేనేజరు, కరూర్ వైశ్యాబ్యాంకు, చిత్తూరు శాఖ. ఫోన్: 232683



చిత్తూరు

రాఘవా: ఒక్క క్షణం
విజయలక్ష్మీ: అమెజాన్ ఆడ్వెంచర్ (ఇ)
గురునాథ: హలో
ఎం.ఎస్.ఆర్: ఎంసీఏ
చాణక్య: మాతంగి
దేవి: ఇన్సిడియస్ (ఇ)
ఆనందా: వెలైకారన్ (త)
వెంకటేశ్వర: కల్వడియ పుజుతుగల్ (త)

అమరదీప్తి ఫౌండేషన్ సేవలు ప్రసంశనీయం

శ్రీరంగరాజపురం, న్యూస్‌టుడే: అమరదీప్ ఫౌండేషన్ సేవలు ప్రసంశనీయమని మండల విద్యాశాఖాధికారి అరుణాచలంరెడ్డి అన్నారు. శనివారం ఎస్ఆర్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బెంగళూరుకి చెందిన అమరదీప్ ఫౌండేషన్ అధినేతలు అమరనాథచౌదరి, దీప్తి దంపతులు రూ.70 వేలు విలువ చేసే కుర్చీలు, ఆటవస్తువులు, పది ఫ్యాన్‌లు, మైక్‌సెట్ అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈవో. . ధనవంతులు కావడం గొప్పతనమే అయినప్పటికీ.. సమాజం హితం కోసం ఆ ధనాన్ని వెచ్చించిన వారు మరింత గొప్పవారన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొజ్జయ్య మాట్లాడుతూ దాతల్లాగా విద్యార్థులు గొప్పవారై సమాజానికి సేవచేయాలని విద్యార్థులకు కోరారు. ఈ సాయం పాఠశాలకు రావడానికి కారకులైన పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు రమణబాబు, దాతలు అమరనాథచౌదరి, దీప్తి దంపతులను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు.

ఈనాడు దినపత్రిక కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8008535328 80082 34889
ఈనాడు 8008224529 8008535330
1800-425-8888 ఉచితంగా

(Dwaraka) https://t.me/telugudailynews

గంగాధర నెల్లూరు



నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యుత్తు ఒప్పంద కార్మికులు

ఒప్పంద కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కార్వేటినగరం, న్యూస్‌టుడే: దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలంటూ విద్యుత్తు ఒప్పంద కార్మికులు స్థానిక విద్యుత్తు సబ్ డివిజన్ కార్యాలయం ఎదుట శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు ఒప్పంద కార్మికుల ఐక్యవేదిక అధ్యక్షుడు మురళి మాట్లాడుతూ విద్యుత్తు ఒప్పంద కార్మికులను వెంటనే క్రమబద్ధీకరించాలని, సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. ఒప్పంద కార్మికులు ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.20లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, అనుభవాన్ని, వయసును పరిగణనలోకి తీసుకుని విద్యుత్తు సంస్థలో దశల వారీగా రెగ్యులరైజ్ చేయాలని కోరారు. విద్యుత్తు సంస్థలో తాత్కాలిక ఉద్యోగుల నియామకం ఆలోచనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్తు ఒప్పంద కార్మికుల ఐక్య వేదిక నాయకులు లోకేష్, కుమార్, వినోద్, బాను, గోపి, శివ, వాసు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ నూతన కార్యవర్గం



హేమాద్రి



మునీర్‌బాషా

పెనుమూరు, న్యూస్‌టుడే: మండల కామన్ పింఛను పథకం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. ఇందులో మండల శాఖ అధ్యక్షుడిగా ఎన్. హేమాద్రి, ప్రధాన కార్యదర్శిగా ఎస్. మునీర్‌బాషా, కోశాధికారిగా కె. పవిత్ర, గౌరవాధ్యక్షుడిగా డానియేలు, ఉపాధ్యక్షులుగా ప్రమీలకుమారి, రెడ్డెమ్మ, విజయకుమారి, అమరావతి, సుజాత, సహాయ కార్యదర్శులుగా భారతి, శాంతకుమారి, వినాయకం, గౌరి, అరుణ ఎన్నికయ్యారు. సంఘం నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులకు పాత పింఛను విధానాన్నే అమలు చేయాలని డిమాండు చేశారు. ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచించి న్యాయం చేయాలని కోరారు. లేకుంటే ఆందోళన చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకుడు జార్జి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే ప్రభుత్వం

బొమ్మాయిపల్లె(వెదురుకుప్పం), న్యూస్‌టుడే: ప్రజల సమస్యలను వారు ఉన్న చోటనే పరిష్కరించడానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమమే జన్మభూమి-మాఊరు గ్రామసభలని జిల్లా పరిషత్ అధ్యక్షురాలు గీర్వాణి అన్నారు. జన్మభూమి-మాఊరులో భాగంగా శనివారం మండల పరిధి బొమ్మాయిపల్లె, తిరుమలయ్యపల్లె పంచాయతీల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. స్థానిక సర్పంచులు భారతి, ఢిల్లెమ్మల అధ్యక్షతన జరిగిన గ్రామసభల్లో గీర్వాణి పాల్గొన్నారు. దేవళంపేట, బొమ్మాయిపల్లె, తిరుమలయ్యపల్లె పంచాయతీ రెడ్డేపల్లె గ్రామాల్లో సిమెంటు రోడ్లను ప్రారంభించారు. అంతకు ముందు గ్రామసభల్లో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. నియోజకవర్గ తెదేపా బాధ్యుడు హరికృష్ణ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ప్రభుత్వ లబ్ధిని చేకూర్చడానికి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. తిరుమలయ్యపల్లెలో జరిగిన గ్రామసభలో ప్రముఖ వ్యాపారవేత్త, సీనియర్ నాయకుడు రావిళ్ల లోకనాథనాయుడు మాట్లాడుతూ అధికారులు పల్లెబాట పట్టారని, ఇంటి ముంగిళ్లకు వచ్చిన వారి చేత సమస్యలు, అభివృద్ధి పనులు చేయించుకోవడం ప్రజల బాధ్యత అని అన్నారు. లబ్ధిదారులకు ఉపకారవేతన మంజూరు పత్రాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. జన్మభూమి గ్రామసభలకు హాజరైన గీర్వాణి, చంద్రప్రకాష్ దంపతులను పలువురు సన్మానించారు. ఎంపీపీ పురుషోత్తం, మండల ప్రత్యేకాధికారి శంకరయ్య, మండలాభివృద్ధి అధికారి ఆదెం రాజశేఖరరెడ్డి, తహసీల్దారు భారతి, మండల తెదేపా అధ్యక్షుడు నాగరాజారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మోహన్‌మురళి, నాయకులు వాసు, లోకనాథరెడ్డి, గుత్తా వెంకట్రామనాయుడు, నాగరాజారెడ్డి, లోకేష్‌రెడ్డి, రామయ్య తదితరులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.



రెడ్డేపల్లెలో సీసీ రోడ్డును ప్రారంభించిన గీర్వాణి

గజరాజుల దాడి

టేకుమంద (బంగారుపాళ్యం), న్యూస్‌టుడే: మండలంలోని టేకుమందలో గజరాజులు శుక్రవారం రాత్రి వరి పంటపై దాడులు చేశాయి. టమోట పంటను నాశనం చేశాయని రైతు షణ్ముగం వాపోయారు. తమిళనాడు అటవీ ప్రాంతానికి చెందిన అయిదు ఏనుగులు పంటలపై దాడులు చేస్తున్నాయని చెప్పారు. తనకు నష్టపరిహారం అందించాలని అధికారులను కోరారు.

ప్రతి ఒక్కరూ యూనిఫాం ధరించని పోలీసులే

వెంగరాజుకుప్పం(పాలసముద్రం), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో నేరాలను తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ యూనిఫాం ధరించని పోలీసులుగా వ్యవహరించినప్పుడే సాధ్యపడుతుందని స్థానిక ఎస్‌ఐ జయప్ప పేర్కొన్నారు. శనివారం మండలంలోని వెంగళరాజుకుప్పం పంచాయతీలో జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నేరాల శాతం తగ్గించేందుకు గ్రామాల్లో చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జన్మభూమి కార్యక్రమంలో ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగా కూడా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు మాలతి మాట్లాడుతూ చంద్రబాబు నేతృత్వంలోని తెదేపా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తోందన్నారు. నిరుపేద కుటుంబాలన్నీ పండుగ జరుపుకోవాలనే ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందిస్తున్న సంక్రాంతి కానుకలో సరకులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతన రేషన్‌కార్డులు, సంక్రాతి సరకులు అందించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి చంద్రశేఖరరెడ్డి, ఎంపీపీ మీనా, తహసీల్దారు మోహనవళ్లి, ఎంపీడీవో రుక్మిణమ్మ, సర్పంచ్ రంగయ్య, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ జయప్ప



పరికరాలను ఎంఈవోకు అందిస్తున్న దాతలు అమరనాథచౌదరి, దీప్తి

అమరదీప్తి ఫౌండేషన్ సేవలు ప్రసంశనీయం

శ్రీరంగరాజపురం, న్యూస్‌టుడే: అమరదీప్ ఫౌండేషన్ సేవలు ప్రసంశనీయమని మండల విద్యాశాఖాధికారి అరుణాచలంరెడ్డి అన్నారు. శనివారం ఎస్‌ఆర్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బెంగళూరుకి చెందిన అమరదీప్ ఫౌండేషన్ అధినేతలు అమరనాథచౌదరి, దీప్తి దంపతులు రూ.70 వేలు విలువ చేసే కుర్చీలు, ఆటవస్తువులు, పది ఫ్యాన్‌లు, మైక్‌సెట్ అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈవో.. ధనవంతులు కావడం గొప్పతనమే అయినప్పటికీ.. సమాజం హితం కోసం ఆ ధనాన్ని వెచ్చించిన వారు మరింత గొప్పవారన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొజ్జయ్య మాట్లాడుతూ దాతల్లాగా విద్యార్థులు గొప్పవారై సమాజానికి సేవచేయాలని విద్యార్థులకు కోరారు. ఈ సాయం పాఠశాలకు రావడానికి కారకులైన పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు రమణబాబు, దాతలు అమరనాథచౌదరి, దీప్తి దంపతులను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు.

నగరిలో మండలస్థాయి క్రీడాపోటీలు

నగరి, న్యూస్‌టుడే: నగరి మండలస్థాయి 'జన్మభూమి-మాఊరు' క్రీడాపోటీలను పీసీఎన్ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. శనివారం కబడ్డీ పోటీలను బాలుర, బాలికల విభాగాల్లో నిర్వహించారు. పోటీలను మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. విజేతలుగా నిలిచిన వారిని జిల్లాస్థాయి పోటీలకు చిత్తూరుకు పంపించనున్నట్లు ఎంపీడీఓ సుశీలాదేవి తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీదేవి, ప్రధానోపాధ్యాయురాలు సునీత, పీఈటీలు ముత్యాలయ్యశెట్టి, మణి, కేశవులు, రాజేశ్వరి, స్వప్న, చంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారులకు న్యాయం.. ప్రభుత్వ ధ్యేయం

వెంకటాపురం(శ్రీరంగరాజపురం), న్యూస్‌టుడే: అర్జీదారులకు న్యాయం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని నియోజకవర్గ ప్రత్యేకాధికారి పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకుడు డాక్టర్ వెంకట్రావు అన్నారు. శనివారం మండల పరిధి ఉడమలకుర్తి, చిల్లమాకుపల్లి, వెంకటాపురం, పిళ్లారికుప్పం పంచాయతీల్లో సర్పంచ్‌లు శ్యామల, నరసింహారెడ్డి, సుభాషిణి, పద్మావతి అధ్యక్షతన జన్మభూమి మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. చిల్లమాకులపల్లి రోడ్డను బాగుచేయాలని గ్రామస్థులు విన్నవించారు. ఉడమలకుర్తి పంచాయతీలోని మూడు అంగన్వాడీకేంద్రాలకు మూడు టీవీలు ఉచితంగా అందిస్తామని గ్రామసభలో తెదేపా నాయకుడు సురేష్‌రాజు ప్రకటించారు. పీవీపురం గ్రామానికి చెందిన దివంగత కేశవరాజు భార్య వళ్లెమ్మ మూడు సంవత్సరాలుగా ఇల్లు మంజూరు చేయాలని అధికారులకు వినతులు ఇచ్చినా ఫలితంలేదని గ్రామసభలో అధికారుల ముందు బోరుమన్నారు. ఇల్లు మంజూరు చేయాలని విన్నవించారు. శనివారం పింఛన్ల కోసం 48, రుణాలకు 2, రేషన్‌కార్డులకు 30, ఇంటిపట్టాలకు 12, గృహాలకు సంబంధించి 68 అర్జీలు వచ్చాయని ఎంపీడీవో ఉమావాణి తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దారు వెంకటలక్ష్మమ్మ, ఆయుర్వేద వైద్యురాలు మాధవీలత, ఎస్‌ఆర్‌పురం వైద్యాధికారి హరిత, జడ్పీటీసీ సభ్యుడు విజయకుమార్, తెదేపా నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, జయశంకర్‌నాయుడు, కేఎం రవి, నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఉడమలకుర్తి గ్రామసభలో ఇల్లుమంజూరు చేయాలని విన్నవిస్తున్న మహిళ



చిల్లమాకులపల్లిలో పశువులకు నట్టలనివారణ మందు పిచికారి చేస్తున్న ప్రత్యేకాధికారి వెంకట్రావు



అమరకంద్రిగ వద్ద పొద్దుతిరుగుడు పంటను పరిశీలిస్తున్న దృశ్యం

యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు

రాస్ కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ దివ్య

నందిమంగళం(పుత్తూరు),న్యూస్‌టుడే: పొద్దుతిరుగుడు పంటలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధ్యమని రాస్ కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ దివ్య పేర్కొన్నారు. పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని నందిమంగళం, అమరంకంద్రిగ, మరాఠీగేటు ప్రాంతాల్లోని రైతులకు రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా పొద్దుతిరుగుడు విత్తనాలు అందించారు. ఈ సందర్భంగా శనివారం పొద్దుతిరుగుడు పంటలో సామూహిక ప్రథమశ్రేణి ప్రదర్శన క్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నూనె గింజల సాగు ద్వారా రైతులు ఆదాయం ఆర్జించవచ్చన్నారు. ప్రతి రైతు కూడా తమకున్న పొలంలో వివిధ రకాల పంటలు వేసుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు.

భక్తిశ్రద్ధలతో తైలాభిషేకం

మహదేవమంగళం (గంగాధర నెల్లూరు), న్యూస్‌టుడే: మండలంలోని మహదేవమంగళంలో వెలసిన శనేశ్వరస్వామి ఆలయంలో శనివారం తైలాభిషేక మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు చేసి మంచినూనె దీపాలతో ఆలయప్రదక్షణ చేశారు. అగ్నిహోమంలో పలురకాల పూజాద్రవ్యాలను స్వామివారికి సమర్పిస్తూ, రాహుకాలంలో తైలాభిషేకసేవలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు, ఉభయదారులు కలసి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

వేపంజేరిలో ఈనాడు

ఉదయం:
5.00: తిరుప్పావైపాశురం
5.30: పుష్కరిణి తీర్థసేవ
5.45: నైవేద్యం
6.00: తోమాలసేవ
6.30: ఆరాధన
7.00: సర్వదర్శనం
8.00: అభిషేకం
8.30: ఆంజనేయస్వామికి ప్రత్యేకాభిషేకం
11.00: నైవేద్యం
11.10: ప్రత్యేకకల్యాణోత్సవం
11.30: సర్వదర్శనం

సాయంత్రం:
5.00: నైవేద్యం

రాత్రి:
సైన్య ఆరాధన
8.30: ఊంజల్‌సేవ
9.00: పవళింపుసేవ

- న్యూస్‌టుడే, గంగాధరనెల్లూరు.

(Dwaraka) https://t.me/telugudailynews

గంగాధర నెల్లూరు

నేడు సాంకేతికతపై ముగ్గుల పోటీ

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: గంగాధర నెల్లూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు, డ్వాక్రా మహిళలకు ఆదివారం సాంకేతికతపై ముగ్గుల పోటీ నిర్వహించనున్నట్లు సీడీపీవో పద్మసునంద తెలిపారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉదయం 7నుంచి మధ్యాహ్నం 12గంటలకు నిర్వహించనున్న ఈ పోటీల్లో ప్రాజెక్టు పరిధిలోని పెనుమూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు పాల్గొనవచ్చని వివరించారు.

రాయితీతో స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టాలు

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిన్న, సన్నకారు రైతులకు రాయితీతో స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టాలు ఇవ్వనున్నట్లు మండల వ్యవసాయాధికారి బిందుప్రియ, ఉద్యానశాఖ ఎంపీఈవో హసీనా తెలిపారు. రాయితీపోగా రూ. 870కి స్ప్రేయర్, రూ. 1,250కి టార్పాలిన్ పట్టా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రైతులు వారి పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, జాతీయబ్యాంకులో వ్యక్తిగత ఖాతా పుస్తకం తీసుకొని ఆత్మ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

పల్లెకు పండుగ కళొచ్చింది!

నేడు కోణంగిపల్లెలో పశువుల పరస

కోణంగిపల్లె(వెదురుకుప్పం), న్యూస్‌టుడే: ధనుర్మాసం ప్రారంభం నుంచే గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి శోభ కన్పిస్తోంది. నెల రోజుల పాటు పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఆదివారం మండల పరిధి పచ్చికాపల్లం పంచాయతీ కోణంగిపల్లెలో పశువుల పరస నిర్వహించడానికి గ్రామస్థులు ఏర్పాట్లు పూర్తిచేశారు. సాధారణంగా సంక్రాంతి పండుగలో మూడో రోజు నుంచి పశువుల పండుగను నిర్వహించడం ఆనవాయితీ. మండల ప్రజలు ఉత్సాహంగా ముందస్తుగానే పరుసల ఏర్పాటు చేస్తున్నారు. కోణంగిపల్లెను గ్రామ యువత రంగుకాగితాలతో, మామిడి ఆకుల తోరణాలతో ముస్తాబు చేసింది. గ్రామ పెద్దల సూచనల మేరకు పశువులు పరుగెత్తడానికి, పశువులను నిలువరించేందుకు ప్రయత్నించే యువత, సాహసికులు కిందపడినా దెబ్బలు తగలకుండా ఉండేందుకు సిమెంటు రోడ్లపై మట్టిని వేసి చదును చేశారు. యువత మాట్లాడుతూ పల్లె సంప్రదాయాలను గౌరవించి జరుపుకునే పండుగకు వచ్చే అతిథులకు గ్రామంలో తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



పశువుల పరుసకు ముస్తాబైన కోణంగిపల్లె

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కలవకుంట(పెనుమూరు), న్యూస్‌టుడే: అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించనున్నట్లు ఎంపీపీ హరిబాబునాయుడు, జడ్పీటీసీ రుద్రయ్యానాయుడు అన్నారు. శనివారం మండలంలోని కలవకుంట గ్రామంలో సర్పంచి అమీన్ అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభలో వారు మాట్లాడారు. సర్పంచి అమీన్ మాట్లాడుతూ పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పూనేపల్లెలో పేదముస్లింలు ఉన్నారని, వారిలో చాలా మందికి ఇళ్లస్థళాలు లేవని తెలిపారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సకాలంలో బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం కట్టివ్వాలని సూచించారు. గుత్తావాండ్లఊరు గ్రామసభలో ఓ వ్యక్తి గ్రామంలో వీధి దీపాలను సక్రమంగా ఏర్పాటు చేయడంలేదని నిలదీశారు. అలాగే గుత్తావాండ్లఊరు, చిన్నమరెడ్డికండిగ గ్రామాల్లో సర్పంచులు మునిరత్నంనాయుడు, శంకర్‌రెడ్డి అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. కార్యక్రమంలో మార్కెట్టు కమిటీ పర్సన్ ఇన్‌ఛార్జి మోహన్‌నాయుడు, మండల ప్రత్యేకాధికారి సరస్వతి, ఎంపీడీవో పార్వతమ్మ, తహసీల్దారు రవి, ఏఈలు జయచంద్రబాబు, బాబురెడ్డి, ఏవో కిరణ్మయి, ఎంపీటీసీలు రెడ్డెప్ప, సలాం, జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, జిల్లా యువత కార్యదర్శి కార్తీక్, నాయకులు రామచంద్రనాయుడు, ఎన్ఎస్‌నాయుడు, శివాజి, హేమాద్రి, గంగాధరం, ప్రసాదురెడ్డి, రమేష్ పాల్గొన్నారు.



కలవకుంట గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ హరిబాబునాయుడు, పక్కన జడ్పీటీసీ రుద్రయ్యానాయుడు



ప్రజాసంకల్ప యాత్రపై ప్రచారం

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: వైకాపా అధినేత జగన్ ఈనెల 9న నియోజకవర్గ పరిధిలో చేపట్టనున్న ప్రజాసంకల్ప యాత్రను విజయవంతం చేయాలని ఎంపీపీ ప్రగతి, జడ్పీటీసీ సభ్యులు గుణశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు సురేంద్రరెడ్డి ప్రజలను కోరారు. శనివారం వారు ఇక్కడ మాట్లాడుతూ ఈనెల 9న జగన్ పాదయాత్ర ద్వారా పెనుమూరు మండల పరిధిలోకి ప్రవేశించి, సాయంత్రం పెనుమూరు బస్టాపులో బహిరంగసభ నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి వస్తున్న జగన్‌కు ఘనస్వాగతం పలికి, సాయంత్రం పెనుమూరులో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు వైకాపా కార్యకర్తలకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జనార్దన్‌రాజు

సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

ఆలత్తూరు(కార్వేటినగరం), న్యూస్‌టుడే: ప్రజాసమస్యల పరిష్కరించడమే జన్మభూమి లక్ష్యమని ఎంపీపీ జనార్దన్‌రాజు అన్నారు. మండలంలోని ఆలత్తూరు, ముక్కరవానిపల్లి గ్రామాల్లో జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో వున్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. వృద్ధులకు, వితంతువులకు రూ. 1000, వికలాంగులకు రూ. 1500 పింఛన్లు, రైతులకు రుణ ఉపశమనం, ఎన్టీఆర్ పక్కాగృహాలు, ఎన్టీఆర్ వైద్య సేవ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత తెదేపాకే దక్కుతుందన్నారు. డీఎల్‌డీఏ ఛైర్మన్ తిరుమలనాథ్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడపడపడానికి ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. తహసీల్దారు షేక్‌జరీనా, ఎంపీడీవో వెంకటరత్నమ్మ, సర్పంచి సరిత, ఎంపీటీసీ సభ్యుడు మణి, తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గురువర్మ, ఏపీఎం గిరిజ, వైద్యాధికారి చక్రపాణి, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి హేమంత్‌రెడ్డి, అంగన్వాడీ కార్యకర్త బాలసరస్వతి పాల్గొన్నారు.

గ్రామీణ సమస్యల పరిష్కారానికే జన్మభూమి

కడపగుంట (గంగాధరనెల్లూరు), న్యూస్‌టుడే: గ్రామీణ సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించేందుకు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ గీర్వాణి అన్నారు. శనివారం ఆమె మండలంలోని కడపగుంటలో సర్పంచి షణ్ముగం అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో పాల్గొన్నారు. గీర్వాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు.. తన పరిపాలనలో పారదర్శకత ఉండాలని ఏటా జన్మభూమి గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు తెలుసుకొని నిరుపేదలు లబ్ధిదారులుగా ఎంపిక కావాలని ఆకాంక్షించారు. సీసీ రోడ్లు కావాలని, దొమ్మరమిట్టకు మార్గం ఏర్పాటు చేయాలని, మురుగునీటి కాల్వల నిర్మాణం చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కడపగుంటలో రూ. 16లక్షల నిధులతో నిర్మించిన తాగునీటి శుద్ధి కేంద్రాన్ని, సిమెంట్‌మార్గాలను ఆమె ప్రారంభించారు. తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు చంద్రప్రకాష్, నియోజకవర్గ తెదేపా బాధ్యులు హరికృష్ణ, మండల తెదేపా అధ్యక్షులు దేవసుందరం, వేపంజేరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జీవా, తెదేపా నేతలు చిదంబరం, గోపాల్‌రెడ్డి, ప్రత్యేకాధికారి శ్రీకాంత్, ఎంపీడీవో షైలా, తహసీల్దారు సుశీల, వెలుగు ఏపీఎం ఫరీద్ మస్తాన్ పాల్గొన్నారు. ఎల్లాపల్లెలో సర్పంచి ఏసురత్నం అధ్యక్షతన, అంబోధరపల్లెలో ముత్తులక్ష్మి అధ్యక్షతన, ఆత్మకూరులో అమ్ము అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలను అధికారులు నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు తీసుకున్నారు.



కడపగుంటలో సీసీ మార్గాన్ని ప్రారంభిస్తున్న గీర్వాణి

తొలిసారి ఒకే వేదికపై చంద్రబాబు, లోకేష్

కుప్పం, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 9, 10 తేదీలలో కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు ఆయన వ్యక్తిగత కార్యదర్శి పి.మనోహర్ చెప్పారు. కుప్పంలోని బీసీఎన్ కల్యాణ మండపంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెట్టమెదటిసారి తండ్రీ తనయులు చంద్రబాబు, లోకేష్‌లు కుప్పంలో ఒకే వేదికపై పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కుప్పం నియోజకవర్గంలో రూ. 5 కోట్లతో పర్యాటక రంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేశారని చెప్పారు. ననియాలలో 'ఎకో టూరిజం' ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. జింకలు, నెమళ్ల పార్కుల ఏర్పాటుతో పాటు కంగుంది దుర్గం, గుడివంక, మల్లప్ప కొండ, బేటరాయస్వామి కొండ ప్రాంతాలకు ప్యాకేజీ టూరు కింద బస్సును నడపడం, కుప్పం నుంచి హార్సిలీ హిల్స్‌కు బస్సు నడిపేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. ఇప్పటికే ననియాల ఏనుగుల సంరక్షణ కేంద్రాన్ని నాలుగు వేల మందికి పైగా పర్యాటకులు సందర్శించినట్లు వివరించారు. ముఖ్యమంత్రి పర్యటనకు 89 గ్రామపంచాయతీలకు బస్సులను పంపుతామని చెప్పారు. మహిళలు పెద్దఎత్తున తరలి వస్తారని, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు. ముఖ్యమంత్రి అక్కడ మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు గడుపుతారని చెప్పారు. రాత్రికి కుప్పంలోని విశ్రాంతి భవనంలో బస చేస్తారన్నారు. 10న ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారన్నారు. పీఈఎస్ కళాశాల ఆవరణలో జడ్పీ మాజీ ఛైర్మన్‌తోపాటు పార్టీలో చేరేవారికి కండువా కప్పి ఆహ్వానిస్తారని వివరించారు.

అందరి అభివృద్ధే సీఎం ధ్యేయం: శ్రీనివాసులు

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అందరి అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నారని ఎమ్మెల్సీ శ్రీనివాసులు చెప్పారు. కుప్పం నియోజకవర్గంలో ప్రజలను వ్యక్తిగతంగా అభివృద్ధి చేసేందుకు గతంలో ఎన్నడూ లేనివిధంగా రుణాలు మంజూరు చేశారని వివరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన అర్హులు పది వేల మందికి రుణాలు పంపిణీ చేశారన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని సీఎం లక్ష్య సాధనకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రెస్కో ఛైర్మన్ పీఎస్ మునిరత్నం మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలే కాకుండా ప్రజలందరూ కూడా ఆర్థికంగా ఎదగాలని ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టారని చెప్పారు. కులాలవారీగా రాయితీ రుణాలు బ్యాంకుల ద్వారా పొందేందుకు వీలుగా సంబంధిత కార్పొరేషన్లకు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్, బీసీ నాగరాజు, సాంబశివం, చౌడప్ప, మునిరాజు, రాజ్‌కుమార్, చిన్ని, పీసీ రవికుమార్, ఏవీ రవి, తదితరులు పాల్గొన్నారు.



ఈనాడు దినపత్రిక కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8008535328 80082 34889
ఈనాడు 8008224529 8008535330
1800-425-8888
(Dwaraka) https://t.me/telugudailynews

కుప్పం



బోరుబావి ప్రారంభోత్సవంలో సర్పంచి రామచంద్రన్, రెస్కో డైరెక్టర్ ప్రకాష్ నాయుడు తదితరులు

ఎస్టీ కాలనీకి తీరిన దాహార్తి

మల్లానూరు (కుప్పం గ్రామీణ), న్యూస్‌టుడే: మండల పరిధి మల్లానూరు పంచాయతీ మొట్టకదిరిగానూరు ఎస్టీ కాలనీకి దాహార్తి తీరింది. కాలనీలో ఉన్న ఏకైక మంచినీటి పథకం బోరుబావి మరమ్మతులకు గురికావడంతో ప్రజలు తాగునీటి కష్టాలను ఎదుర్కొనేవారు. దీనిపై స్పందించిన స్థానిక సర్పంచి రామచంద్రన్ ఎం.కె.నూరు ఎస్టీ కాలనీలో ఉన్న మంచినీటి పథకం బోరుబావికి కొత్తగా మోటారు ఏర్పాటు చేసి కాలనీకి తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. దీంతో కాలనీవాసులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రెస్కో డైరెక్టర్ ప్రకాష్‌నాయుడు, తెదేపా నాయకులు రాజానాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'జన్మభూమి'కి మంత్రి అమరనాథరెడ్డి

కొలమాసనపల్లె (పలమనేరు గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని కొలమాసనపల్లె పంచాయతీలో ఆదివారం జరగనున్న 'జన్మభూమి' కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథ రెడ్డి పాల్గొంటారని శనివారం ఎంపీడీవో హుర్మత్ తెలిపారు. అధికారులందరూ నిర్దేశించిన సమయానికి సభ నిర్వహణ స్థలానికి చేరుకోవాలని, అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె కోరారు.

కుప్పంలో తొలిసారి ఒకే వేదికపై చంద్రబాబు, లోకేష్

✷ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి ✷ సీఎం వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ పిలుపు

కుప్పం, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 9, 10 తేదీలలో కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు ఆయన వ్యక్తిగత కార్యదర్శి పి.మనోహర్ చెప్పారు. కుప్పంలోని బీసీఎన్ కల్యాణ మండపంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొట్టమొదటిసారి తండ్రీ తనయులు చంద్రబాబు, లోకేష్‌లు కుప్పంలో ఒకే వేదికపై పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కుప్పం నియోజకవర్గంలో రూ.5 కోట్లతో పర్యాటక రంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేశారని చెప్పారు. ననియాలలో 'ఎకో టూరిజం' ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. జింకలు, నెమళ్ల పార్కుల ఏర్పాటుతో పాటు కంగుంది దుర్గం, గుడివంక, మల్లప్ప కొండ, బేటరాయస్వామి కొండ ప్రాంతాలకు ప్యాకేజీ టూరు కింద బస్సును నడపడం, కుప్పం నుంచి హార్సిలీ హిల్స్‌కు బస్సు నడిపేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. ఇప్పటికే ననియాల ఏనుగుల సంరక్షణ కేంద్రాన్ని నాలుగు వేల మందికి పైగా పర్యాటకులు సందర్శించినట్లు వివరించారు. ముఖ్యమంత్రి పర్యటనకు 89 గ్రామపంచాయతీలకు బస్సులను పంపుతామని చెప్పారు. మహిళలు పెద్ద ఎత్తున తరలి వస్తారని, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు. ముఖ్యమంత్రి అక్కడ



మాట్లాడుతున్న ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, ఎమ్మెల్సీ శ్రీనివాసులు, రెస్కో ఛైర్మన్ మునిరత్నం తదితరులు

మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు గడుపుతారని చెప్పారు. రాత్రికి కుప్పంలోని విశ్రాంతి భవనంలో బస చేస్తారన్నారు. 10న ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారన్నారు. పీఈఎస్ కళాశాల ఆవరణలో జడ్పీ మాజీ ఛైర్మన్‌తోపాటు పార్టీలో చేరేవారికి కండువా కప్పి ఆహ్వానిస్తారని వివరించారు.

అందరి అభివృద్ధే సీఎం ధ్యేయం: శ్రీనివాసులు

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అందరి అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నారని ఎమ్మెల్సీ శ్రీనివాసులు చెప్పారు. కుప్పం నియోజకవర్గంలో ప్రజలను వ్యక్తిగతంగా అభివృద్ధి చేసేందుకు గతంలో ఎన్నడూ లేనివిధంగా రుణాలు మంజూరు



సమావేశంలో పాల్గొన్న కుప్పం, గుడుపల్లె మండలాల నాయకులు

చేశారని వివరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన అర్హులు పది వేల మందికి రుణాలు పంపిణీ చేశారన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని సీఎం లక్ష్యసాధనకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రెస్కో ఛైర్మన్ పీఎస్ మునిరత్నం మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలే కాకుండా ప్రజలందరూ కూడా ఆర్థికంగా ఎదగాలని ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టారని చెప్పారు. కులాలవారీగా రాయితీ రుణాలు బ్యాంకుల ద్వారా పొందేందుకు వీలుగా సంబంధిత కార్పొరేషన్లకు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్, బీసీ నాగరాజు, సాంబశివం, చౌడప్ప, మునిరాజు, రాజ్‌కుమార్, చిన్ని, పీసీ రవికుమార్, ఏవీ రవి, తదితరులు పాల్గొన్నారు.



నూతన పంచాయతీ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, నాయకులు

తెదేపా పాలనలో స్థానిక సంస్థలు బలోపేతం

అనికెర (శాంతిపురం), న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వ పాలనలోనే స్థానిక సంస్థలు బలోపేతమయ్యాయని ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, సీడీసీఎంఎస్ ఛైర్మన్ నడింపల్లె శ్యామరాజు పేర్కొన్నారు. శనివారం మండల పరిధి అనికెర క్రాసు (చంద్రగిరి)లో నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. రూ. 15 లక్షలతో అన్ని హంగులతో నిర్మించిన భవనం పంచాయతీ, వెలుగు కార్యాలయాల నిర్వహణ, సమావేశాలకు చక్కటి వేదికగా మారునుందని నేతలు తెలిపారు. పంచాయతీ పరిధిలో గడచిన మూడేళ్లలో దాదాపు రూ.2 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు సర్పంచి గౌరమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులతోపాటు స్థానిక నాయకులు అజ్జిబీరప్ప, రమేష్, మునిరత్నం, రామకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచార రథం, కరపత్రాలతో నాయకులు

'రాజ్యాంగ రక్షణ సభ'ను విజయవంతం చేయాలి

శాంతిపురం, న్యూస్‌టుడే: భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) అయిదో వార్షికోత్సవాల్లో భాగంగా ఈనెల 26న మదనపల్లెలో జరిగే రాజ్యాంగ రక్షణ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాస్ నాయకులు కోరారు. శనివారం మండల పరిధి గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో వారు మాట్లాడుతూ.. రాజ్యాంగ పరిరక్షణ కోసం బడుగు, బలహీన వర్గాలు కృషి చేయాల్సిందిగా కోరారు. మదనపల్లె మిషన్ కాంపౌండ్‌లో జరిగే బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాస్ జిల్లా, స్థానిక నేతలు సతీష్, బాలు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఏనుగుల దాడులు

☛ అయిదెకరాల పంట నష్టం ☛ ఆదుకోవాలని రైతుల వినతి

చిన్నగొల్లపల్లె (గుడుపల్లె), న్యూస్‌టుడే: గుడుపల్లె మండలంలో పంట పొలాలపై ఏనుగుల దాడులు కొనసాగుతున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి దాటాక మల్లప్ప కొండ వద్ద చిన్నగొల్లపల్లె పంచాయతీ కోడిగానిపల్లె, సంగనపల్లె పంచాయతీ బూర్గులపల్లె గ్రామాల పంట పొలాలపై దాడులు చేశాయి. రాష్ట్ర సరిహద్దులోని కర్ణాటక అటవీ ప్రాంతంలో రెండు నెలలుగా మకాం వేసిన ఏనుగుల గుంపు తరచూ దాడులు చేస్తూ పంటలను నాశనం చేస్తున్నాయి. అరటి, క్యాబేజీ, వరి, రాగి. బీన్స్, టమోటా పంటలను ధ్వంసం చేయడంతో పాటు రైతులు ఒబ్బిడి చేసేందుకు సిద్ధం చేసిన రాగి కుప్పలపై పడి తిన్నకాడికి తిని చిందర వందర చేశాయి. ఈ దాడుల్లో శ్రీనివాసులు, మునెప్ప, వెంకటేశు, మల్లప్ప, లక్ష్మీదేవి, వసంతమ్మ, వెంకటలక్ష్మి, శివశంకరప్ప అనే రైతులు నష్టపోయారని గ్రామ రెవెన్యూ అధికారి వెంకట్రావు తెలిపారు. ప్రభుత్వం పరిహారం అందజేసి ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.



కోడిగానిపల్లెలో తిన్నకాడికి తిని ఏనుగులు చిందర వందర చేసిన రాగి కుప్ప



బూర్గులపల్లె సమీపంలో క్యాబేజీ పంటలో ఏనుగుల పాదముద్రలు



జ్యోతి వెలిగించి సమ్మేళనాన్ని ప్రారంభిస్తున్న వైస్ ఛైర్మన్ డా.సునీల్‌రాజ్, ప్రిన్సిపల్ సుధాకర్‌బాబు, తదితరులు


జన్మభూమిని మరువద్దు

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కేఈసీ వైస్ ఛైర్మన్ డా.సునీల్‌రాజ్

కుప్పం, న్యూస్‌టుడే: ఏ స్థాయికి ఎదిగినా, ఊరిని వదిలి ఎంత దూరం వెళ్లినా జన్మభూమిని మరువకూడదని కేఈసీ వైస్ ఛైర్మన్ డా.సునీల్‌రాజ్ ఉద్బోధించారు. కళాశాలలో శనివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేఈసీలో ఉత్తమమైన, నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం వల్ల పూర్వ విద్యార్థులు సాఫ్ట్‌వేర్ రంగంలోను, భారతీయ త్రివిధ దళాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని చెప్పారు. చాలా మంది విద్యార్థులు విదేశాల్లో కూడా స్థిరపడ్డారని, ఎక్కడికి వెళ్లినా.. ఎంత దూరంలో ఉన్నా తరచూ జన్మభూమిని సందర్శించడం ఉత్తమ లక్షణమన్నారు. వివిధ కంపెనీల్లో తాము పొందిన శిక్షణ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు పొందాలంటే తీసుకోవలసిన జాగ్రత్తలను కేఈసీ విద్యార్థులకు పూర్వ విద్యార్థులు తెలియజేశారు. తాము విద్యనభ్యసించిన రోజుల్లో తమకు అధ్యాపకులు ఇచ్చిన సలహాలు, సూచనలు మరచిపోలేదన్నారు. కేఈసీ దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్ది వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తోందన్నారు. పూర్వ విద్యార్థులను ఒకచోట కలిపి తమ ఆనందాన్ని పంచుకునేందుకు తోడ్పడిన కళాశాల యాజమాన్యానికి, బోధనా సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.సుధాకర్‌బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బాలాజీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'మత్స్యకారులను భయపెట్టడం దారుణం'

కుప్పం, న్యూస్‌టుడే: పాలకులకు విమర్శలను స్వీకరించే గుణం పరిపాలన పక్వత సాధనకు చక్కటి మార్గమని కుప్పం నియోజకవర్గ వైకాపా బాధ్యుడు చంద్రమౌళి పేర్కొన్నారు. చేసిన వాగ్దానాన్ని నెరవేర్చాలని శుక్రవారం కోరిన మత్స్యకారులపై రెచ్చిపోయి మాట్లాడిన ముఖ్యమంత్రి మాటలు సమంజసంగా లేవని విమర్శించారు. నచ్చిన వారికి కోటాను కోట్ల ప్రజాధనాన్ని దోచిపెడుతూ తలుపులు బార్లా తెరిచారన్నారు. పోలవరం, అమరావతిలాంటి వాటిని నజరానాలుగా అప్పగించారన్నారు. నచ్చనివారిని ఈ విధంగా భయపెట్టడం, చీవాట్లు పెట్టడం దారుణమన్నారు. పార్టీ కార్యకర్తలను తోలు తీస్తానంటూ అనవచ్చేమో కానీ, పౌరులను, ప్రజలను, ఓటర్లను భయపెట్టడం, తిట్టడం మంచిది కాదన్నారు. ఈ విషయంపై అగ్నికుల క్షత్రియుల్లో నిప్పు రాజుకుంటోందని రాబోయే రోజుల్లో చాలా పెద్ద ఉద్యమం కాబోతోందని హెచ్చరించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ వర్గానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నీ వినతి పత్రాన్ని తీసుకోను అని చెప్పడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరికీ అలాంటి హక్కులేదని చెప్పారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంపై భయంకరమైన అపవాదులు ఉన్నాయని, పవిత్ర దేవాలయాలైన శ్రీకాళహస్తి, విజయవాడ కనకదుర్గ దేవాలయాల్లో తాంత్రిక పూజలపై విచారణకు కమిటీలను వేశారన్నారు. ఇవి వాస్తవమని తేలితే ప్రభుత్వానికి కొనసాగే నైతిక హక్కు లేదన్నారు. రాష్ట్రంలో అవినీతి భారీగా పెరిగిపోయిందని, ఏసీబీ దాడుల్లో రూ. వేలాది కోట్లు బయటపడుతున్నాయని, వీటిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసిపోయి ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అవినీతిని రూపుమాపి విలువలను పునరుద్ధరించేందుకు కృషి చేయాలని కోరారు. భావితరాలకు మంచి వారసత్వంగా నిజాయితీ, నమ్మకం, చట్టంపై విలువలు పెంచేలా మంచి పాలన అందించేందుకు కృషి చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.



వైకాపా కుప్పం బాధ్యుడు చంద్రమౌళి

(Dwaraka) https://t.me/telugudailynews

మదనపల్లె

పట్టణంలో ఫ్లెక్సీల తొలగింపు

మదనపల్లె (పట్టణం), న్యూస్‌టుడే : పట్టణంలో ఎక్కడపడితే అక్కడ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను శనివారం పురపాలకసంఘం సిబ్బంది తొలగించారు. పట్టణ బ్యాంకు కూడలి, మల్లికార్జున కూడలి, బెంగళూరు బస్టాండు, అనిబిసెంట్ కూడలి, ప్రభుత్వ ఆసుపత్రి, ఎన్టీఆర్ కూడలి, అంబేద్కర్‌కూడలి తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించారు. పట్టణంలో ఏర్పాటు చేసినఫ్లెక్సీల్లో 200లకు పైగా తొలగించారు. దీనిపై టీపీవోను వివరణ కోరగా ..ఛైర్మన్, కమిషనర్ ఆదేశాల మేరకు తొలగిస్తున్నట్లు తెలిపారు.

మహిళపై దాడి

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : ఓ వ్యక్తి మహిళపై దాడి చేసి గాయపర్చిన సంఘటన మదనపల్లె గ్రామీణ మండలంలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం మేరకు.. సెంపపాడు గ్రామానికి చెందిన పార్వతమ్మ (55)కు చెందిన పశువులు పక్కనే ఉన్న సాంబశివ పొలంలోకి పోయాయి. ఆగ్రహించిన సాంబశివ పార్వతమ్మతో గొడవపెట్టుకుని కొట్టాడు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడి ఆమెను కుటుంబ సభ్యులు మదనపల్లె ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రభాకర్

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : ప్రేమ పేరుతో.. రెండు వారాల క్రితం ఓ మైనర్ బాలిక (17)ను తీసుకెళ్లిపోయిన యువకుడు పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించాడు. పోలీసుల కథనం మేరకు.. మదనపల్లె గ్రామీణ మండలం చిలకావారిపల్లెకు చెందిన ప్రభాకర్ (24) ఆటో డ్రైవర్‌గా పనిచేస్తాడు. ఇతను ఇదే గ్రామానికి చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న బాలికను ప్రేమించి ఎవరికి తెలియకుండా రెండు వారాల క్రితం తీసుకెళ్లి పోయాడు. దీంతో బాలిక కుటుంబ సభ్యులు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు బాలిక అదృశ్యం కేసు నమోదు చేశారు. ప్రేమికులిద్దరు చౌడేపల్లె మండలం సమీపంలోని మామిడితోపులో ఉన్నట్లు శుక్రవారం రాత్రి సమాచారం రావడంతో ప్రభాకర్ సోదరుడు భానుప్రకాష్ వెళ్లి మదనపల్లెకు తీసుకొచ్చాడు. ప్రేమికులిద్దరిని స్టేషన్‌కు తరలిస్తుండగా.. భయంతో ప్రభాకర్ చిత్తూరు బస్టాండు సమీపంలోని మున్సిపల్ కాంప్లెక్స్ వద్దకు వెళ్లి పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించాడు. దీంతో అతని సోదరుడు ప్రభాకర్‌ను ఆసుపత్రికి తరలించారు. ప్రభాకర్ ఆత్మహత్యకు యత్నించిన విషయం తెలుసుకున్న ప్రభాకర్ కుటుంబ సభ్యులు, బాలిక కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. బాలికను ఇంటికి తీసుకెళ్లారు. రూరల్ పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

ఘనంగా త్యాగరాజ ఆరాధనోత్సవం



త్యాగరాజస్వామికి పూజలు చేసిన దృశ్యం

మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే : స్థానిక కృష్ణానగర్‌లోని శ్వేతార్క గణపతి ఆలయంలో వినాయక నాయీ బ్రాహ్మణ సేవ సంఘం ఆధ్వర్యంలో శనివారం త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్యాగరాజుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖ విద్వాంసులు సోంపాళ్యం సుబ్బరాం బ్రదర్స్ ఆధ్వర్యంలో కచేరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మూర్తికి సంఘ సభ్యులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వినాయక నాయీ బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షుడు బి.రామకృష్ణ, ఉపాధ్యక్షుడు బి.రమణ, కార్యదర్శి వేంపల్లె శంకర్, సభ్యులు చలపతి, బాలసుబ్రహ్మణ్యం, పాండు, ఎస్.శంకర్, ఈశ్వర్, సుధాకర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



ఆసుపత్రిలో రోగులకు పెట్టే భోజనాన్ని తనిఖీ చేస్తున్న ఛైర్మన్ విజయ్‌కుమార్

రోగులకు నాణ్యమైన భోజనం

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ప్రాంతీయ వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పోతుల విజయ్‌కుమార్ అన్నారు. శనివారం మధ్యాహ్నం ఆసుపత్రిలో రోగులకు పెట్టె భోజనాన్ని ఆయన తనిఖీ చేశారు. ప్రస్తుతానికి ఆసుపత్రిలో రోగులకు మంచి భోజనం పెడుతున్నారని, అలాగే కొనసాగించాలన్నారు. కోడిగుడ్డు, అరటిపండ్లు తప్పకుండా ఇవ్వాలని సూచించారు. ఛైర్మన్‌తో పాటు కమిటీ సభ్యురాలు ఉషారాణి తదితరులు ఉన్నారు.



చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న రాష్ట్ర జన్మభూమి పరిశీలకులు రాజబాపయ్య, తదితరులు..



రామసముద్రం: అరికెల గ్రామసభలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న నియోజకవర్గ ప్రత్యేక అధికారి..



మదనపల్లె గ్రామీణం: రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న నియోజకవర్గ సీనియర్ నాయకులు

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

జన్మభూమి కార్యక్రమాన్ని తనిఖీ చేసిన జన్మభూమి పరిశీలకులు

అంకిశెట్టిపల్లె (మదనపల్లె గ్రామీణ), న్యూస్‌టుడే : ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించుకుని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు ప్రజలను కోరారు. గ్రామీణ మండలం అంకిశెట్టిపల్లె గ్రామంలో సర్పంచి శరత్‌రెడ్డి ఆధ్యక్షతన జరుగుతున్న జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని రాష్ట్ర జన్మభూమి పరిశీలకులు (ఏపీ ఎలక్ట్రికల్ సేఫ్టీ డైరెక్టర్) రాజబాపయ్య శనివారం తనిఖీ చేశారు. సభ ముగింపు సందర్భంగా పక్కాగృహాలు మంజూరు కాలేదని గ్రామస్థులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. కార్యక్రమ ప్రారంభంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై మండల స్థాయి అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకునేలా అధికారులు జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల ముందుకు వచ్చారని కాపు సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శివరాం, తెదేపా మండల అధ్యక్షులు దొరస్వామినాయుడు పేర్కొన్నారు. అనంతరం సభ ముగింపు సందర్భంలో ఎన్టీఆర్ గృహాల మంజూరు విషయంలో అన్యాయం జరిగిందని, అర్హులైన వారికి పూర్తిస్థాయిలో ఇళ్లు కల్పించలేదని, ఎస్సీ ఎస్టీ ఉపప్రణాళిక నిధులు మంజూరు చేయలేదని ప్రభుత్వంపై సర్పంచి విమర్శలు చేశారు. అందరికీ న్యాయం జరిగేవిధంగా చూస్తామని అధికారులు చెప్పడంతో సమస్య సద్దుమణిగింది. గ్రామసభ జరిగింది. గ్రామసభలో అరికెల పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మండల ప్రత్యేక అధికారి, వెంకటరమణ, అధికారులకు ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామసభలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ప్రభుత్వం ఇస్తున్న సంక్రాంతి కానుక, రేషన్‌కార్డులు, విద్యార్థులకు ఉపకార వేతనాలు మండల తెదేపా నాయకులు కృష్ణమరాజు, రామమూర్తిరాజు, సీఆర్.నారాయణరెడ్డి, చలపతినాయుడు, రెడ్డెప్పరెడ్డి, ఇందిరమ్మ చేతుల మీదగా పంపిణీ చేయించారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

అరికెల(రామసముద్రం): సమస్యల పరిష్కారమే జన్మభూమి-మాఊరు కార్యక్రమ లక్ష్యమని మదనపల్లె, పీలేరు నియోజకవర్గాల జన్మభూమి కార్యక్రమ ప్రత్యేక అధికారి రాజబాపయ్య అన్నారు. మండలంలోని అరికెల గ్రామపంచాయతీలో శనివారం ఎంపీడీవో వెంకటసిద్దయ్య అధ్యక్షతన జన్మభూమి మాఊరు

సంక్షేమ పథకాలపై అవగాహన అవసరం

వలసపల్లె (మదనపల్లె గ్రామీణ): ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే జన్మభూమి కార్యక్రమాలు చేపట్టినట్లు నియోజకవర్గ సమన్వయకర్త రాందాస్‌చౌదరి అన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామీణ మండలం వలసపల్లె పంచాయతీ సర్పంచి తిరుమలప్ప అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి లబ్ధి చేకూర్చే దశగా కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. తెదేపా రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి బొమ్మనచెరువు శ్రీరాములు, ఎంపీటీసీ సభ్యుడు రవికాంత్, మండల తెదేపా అధ్యక్షుడు దొరస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు..!

మదనపల్లె (పట్టణం): పేదల సంక్షేమమే ధ్యేయంగా తెదేపా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్సీ, జన్మభూమి కార్యక్రమం నియోజకవర్గ పరిశీలకులు రాజనరసింహులు



20 వార్డులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాజనరసింహులు

పేర్కొన్నారు. మదనపల్లె పురపాలక సంఘంలో శనివారం జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఉదయం 19వ వార్డులో కౌన్సిలర్ తులసి అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన పేదలందరికి రేషన్‌కార్డులు, ఇళ్లు, పింఛన్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. పురపాలక సంఘం ఛైర్మన్ మాట్లాడుతూ.. 19వ వార్డులో 90 రేషన్‌కార్డులు మంజూరు చేశామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, పురపాలక సంఘం వైస్ ఛైర్మన్ భవానీప్రసాద్ మాట్లాడారు. 20వ వార్డులో కూడా పాల్గొని ఎమ్మెల్సీ మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులు పాల్గొన్నారు. సాయంత్రం సైదాపేటలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది.

సంప్రదాయాలు మరవకూడదు

బసినికొండ (మదనపల్లె గ్రామీణ), న్యూస్‌టుడే : సంప్రదాయాలను, సంస్కృతిని ఎప్పుడూ మరవకూడదని ప్రత్యేకాధికారిణి లీలామాధవి అన్నారు. గ్రామీణ మండలం బసినికొండ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో సర్పంచి లక్ష్మమ్మ ఆధ్వర్యంలో రంగవల్లి పోటీలు నిర్వహించారు. తెదేపా రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి బొమ్మనచెరువు శ్రీరాములు, నియోజకవర్గ సమన్వయకర్త రాందాస్‌చౌదరి మాట్లాడుతూ.. మారుతున్న కాలంలో సంప్రదాయాలను మరిచిపోకూడదనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇలాంటి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, తెదేపా యువజన నాయకులు శివరాం, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు గంగరప్ప గౌతం, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలో గెలుపొందిన గ్రామీణులకు బహుమతులు పంపిణీ చేస్తున్న లీలామాధవి, తదితరులు

మాలేనత్తంలో తెదేపా, వైకాపా నాయకుల వాగ్వాదం

మాలేనత్తం(రామసముద్రం),న్యూస్‌టుడే: మాలేనత్తం గ్రామ పంచాయతీలో శనివారం మధ్యాహ్నం సర్పంచి ఉషారాణి అధ్యక్షతన జన్మభూమి మాఊరు గ్రామసభ జరిగింది. సభ ప్రారంభంలో ముఖ్యమంత్రి సందేశం, జన్మభూమి ప్రతిజ్ఞ అనంతరం గ్రామసభకు అతిథిగా వచ్చిన రాష్ట్ర తెదేపా మీడియా కార్యదర్శి బొమ్మనచెరువు శ్రీరాములు ప్రసంగం ప్రారంభమైంది. తెదేపా ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు, అభివృద్ధి, పార్టీ చరిత్రపై మాట్లాడుతున్న సమయంలో వైకాపా నాయకులు ప్రసంగానికి అడ్డుతగిలారు. సభలో రాజకీయాలు మాట్లాడవద్దని సూచించడంతో వివాదం రాజుకుంది. తెదేపా, వైకాపా నాయకుల మధ్య మాటల యుద్ధం సాగింది. సభలో ఒక్కసారిగా గందరగోళ పరిస్థితి ఏర్పడింది. సభలోనే ఉన్న పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఇరుపార్టీ నాయకులను పక్కకు తోశారు. వివాదం వద్దని సూచించారు. సంయమనం పాటించాలని ఇరుపార్టీ నాయకులకు అధికారులు నచ్చజెప్పారు.

12న సంక్రాంతి ముగ్గుల పోటీలు

మదనపల్లె (పట్టణం), న్యూస్‌టుడే : సంక్రాంతిని పురస్కరించుకొని.. రెడ్డిసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 12న మదనపల్లెలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. శనివారం రెడ్డిసంక్షేమ సంఘం ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న వసతిగృహంలోవారు విలేకర్లతో మాట్లాడారు. కార్యదర్శి కంభం నాగభూషణరెడ్డి మాట్లాడుతూ.. మదనపల్లె పట్టణ, పరిసరప్రాంతాల్లో ఉన్న అన్ని సామాజిక వర్గాలకు చెందిన మహిళలు పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. ఆసక్తి ఉన్న మహిళలు ఈ నెల 11వ తేదీ సాయంత్రం 4 గంటల లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. విలేకర్ల సమావేశంలో రెడ్డిసంక్షేమసంఘం ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, కోశాధికారి అంకిరెడ్డి, సిద్ధారెడ్డి, జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

బిందుసేద్యంతో విద్యుత్తు, నీటి ఆదా

రామసముద్రం, న్యూస్‌టుడే: బిందు సేద్యంతో విద్యుత్తు, సాగునీటి ఆదా అవుతుందని సీఈ రాజబాపయ్య అన్నారు. మండలంలోని అరికెల గ్రామంలో శనివారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభకు ఆయన హాజరయ్యారు. గ్రామసభలో ప్రదర్శనకు ఉంచిన బిందు సేద్యం పరికరాలను పరిశీలించారు.

(Dwaraka) https://t.me/telugudailynews




మదనపల్లె

మంచిమాట



⏭ ప్రతి వ్యక్తి పురోగతికి, ప్రతి దేశాభివృద్ధికి మూడు విషయాలు అవసరం. 1. నిస్వార్థపరత్వానికి ఉన్న అఖండ శక్తిలో దృఢవిశ్వాసం, 2. అసూయ, అనుమానాలు లేకపోవడం, 3. పవిత్రంగా ఉండేందుకు ప్రయత్నిస్తూ, పరహితానికై పాటుపడే వారందరికీ తోడ్పడడం.



పాఠశాల అభివృద్ధికి వితరణ

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే : గ్రామీణ మండలం అంకిశెట్టిపల్లె ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధికి గ్రామంలోని పలువురు దాతలు ముందుకు వచ్చి నిధులు ఇచ్చారు. ఎన్ఆర్ఐ గోపినాథ్ పాఠశాలలోని విద్యార్థుల బల్లల కోసం రూ.25 వేలు ఇచ్చారు. ఎన్ఆర్ఐ భరత్‌రెడ్డి రూ.10 వేల నిధులతో పాఠశాలకు పెయింటింగ్ చేయించారు. గ్రామానికి చెందిన తెదేపా మండల కార్యదర్శి దుర్గాప్రసాద్ రూ.10 వేలు పాఠశాల అభివృద్ధికి చెక్కురూపంలో అందించారు. చెక్కును రాష్ట్ర జన్మభూమి పరిశీలకులు రాజబాపయ్య చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణకు ఇచ్చారు.

'డార్క్' సమస్య పరిష్కారానికి రిలే దీక్షలు

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే : విద్యుత్తుకు సంబంధించి డార్క్ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి రిలేనిరాహార దీక్ష చేపట్టనున్నట్లు మన మదనపల్లె - మన బాధ్యత వ్యవస్థాపకులు రాజేష్ పేర్కొన్నారు. శనివారం ఆయనతోపాటు వివిధ సంఘాలతో సంయుక్తంగా విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండలంలో డార్క్ ప్రాంతాలుగా కొన్ని పంచాయతీలను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ప్రస్తుతం కురిసిన వర్షాల కారణంగా చెరువుల్లో, కుంటల్లోకి నీరు వచ్చిందన్నారు. డార్క్ ప్రాంతంగా ఉండటంతో వ్యవసాయానికి కావాల్సిన విద్యుత్ సౌకర్యం కల్పించడం లేదని, దీంతో రైతులు పంటలు వేసుకోవాలంటే సమస్యగా మారిందన్నారు. ఈ నెల 8న స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట 'డార్క్ ఏరియా హటావ్...కిసాన్ బచావ్' నినాదంతో రిలే నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజేష్ తదితరులు





పురపాలక టౌన్‌హాల్ సీజ్

మదనపల్లె (పట్టణం), న్యూస్‌టుడే : వేలం పాటలో గుత్తేదారు పాడుకున్న సమయం ముగియడంతో పురపాలక సంఘం అధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. దీంతో స్థానికంగా స్వల్ప ఉద్రిక్తత నెలకుంది. స్థానిక చిత్తూరు బస్టాండు సమీపంలో ఉన్న టౌన్‌హాల్‌ను పట్టణానికి చెందిన ఒక వ్యక్తి వేలం పాటలో పాడుకున్నారు. వేలంలో దక్కించుకున్న ఆ వ్యక్తి సమయం ముగిసినా టౌన్‌హాలును ఖాళీ చేయలేదన్న కారణంతో పురపాలక సంఘం అధికారులు శనివారం వెళ్లి గేటుకు తాళం వేసి సీజ్ చేశారు. దీంతో గుత్తేదారు, పురపాలక సంఘం అధికారుల మధ్య గొడవ జరిగింది. శనివారం టౌన్‌హాల్లో శుభకార్యం జరుగనుందని, పురపాలక సంఘం అధికారులు దౌర్జన్యంగా టౌన్‌హాల్‌ను సీజ్‌చేయడం అన్యాయమని గుత్తేదారు అన్నారు. దీనిపై ఇరు వర్గాల మధ్య గొడవ జరిగింది. కమిషనర్ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒకటోపట్టణ పోలీసుస్టేషన్ ఎస్సై అక్కడకు ఇరువర్గాలతో మాట్లాడి అక్కడినుంచి పంపేశారు. టౌన్‌హాల్‌కు సంబంధించి జనవరి నెలకు రూ.24,700లు అద్దె చెల్లించానని గుత్తేదారు తెలిపారు. జరిగిన సంఘటనపై తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కమిషనర్ భవానీప్రసాద్ ఆర్వో పల్లవిని ఆదేశించారు. టౌన్‌హాల్ సీజ్ చేసిన విషయాన్ని తెలుసుకుని మదనపల్లె ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి వెంటనే పురపాలక సంఘం కార్యాలయానికి వచ్చారు. అక్కడే ఉన్న ఛైర్మన్ కొడవలి శివప్రసాద్, కమిషనర్ భవానీప్రసాద్‌తో మాట్లాడారు. జరిగిన సంఘటనపై ఇరువర్గాలతో ఆయన మాట్లాడారు.



టౌన్‌హాల్‌కు తాళంవేసి సీజ్ చేసిన పురపాలక సంఘం అధికారులు





పింఛన్ల ద్వారా రూ.600 కోట్లు పంపిణీ

బండ్లపై(నిమ్మనపల్లె),న్యూస్‌టుడే: రాష్ట్రంలో నెలకు 50 లక్షల మంది లబ్ధిదారులకు పింఛన్ల ద్వారా రూ.600 కోట్లను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పంపిణీ చేస్తున్నారని ఎమ్మెల్సీ దొరబాబు అన్నారు. శనివారం మండలంలోని బండ్లపై పంచాయతీలో జన్మభూమి- మాఊరు గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన మాటకు ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారన్నారు. కొత్తగా 40లక్షల ఇళ్లను పేదలకు అందిస్తున్నట్లు వివరించారు. చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి పద్మావతమ్మ, మదనపల్లె మార్కెట్‌యార్డు ఛైర్మన్ రాటకొండ గుర్రప్పనాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు రాజన్న, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



బండ్లపై జన్మభూమి-మాఊరు గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దొరబాబు





JOBS

వందలూర్, చెన్నై వద్ద ఫ్యాక్టరీలో ఫ్యామిలీగల వాచ్‌మెన్ కావలెను. అర్హత: 8 నుండి 10, నివాస వసతి ఉచితం. సంప్రదించండి: 9884045079.

శ్రీవెంకటశివ ఫుట్‌వేర్ షాపునందు పనిచేయుటకు సేల్స్‌గర్ల్స్ కావలెను. అర్హత: ఇంగ్లీష్ చదవడం, వ్రాయడం. తీర్థకట్టవీధి, తిరుపతి. ✆ 98480 37385, 86889 92019.

శ్రీసాయిరూప ఫైనాన్షియర్స్‌నందు పనిచేయుటకు అనుభవం కలిగిన టూవీలర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (Male/ Female) కావలెను. Salary is based on experience. రేణిగుంట రోడ్డు, Opp. మానస హోటల్, తిరుపతి. ✆ 90005 05065, 98664 91239.

గాయత్రి హాస్పిటల్‌నందు పనిచేయుటకు Male Receptionist, ANM, GNM Sisters కావలెను. Qua: Degree. ✆ 0877- 2228082.

పనివారు కావలెను. హైదరాబాద్‌లో ఉండి ఇంటి, వంట పని వృద్ధుల సేవ పిల్లల పోషణకు స్త్రీలు కావలెను. ✆ 8019222989/ 040-48555762/ 763

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ.✆ 7032025222

నర్సులు కావలెను. హైద్రాబాదుకు దగ్గర్లోని అందమైన వృద్ధాశ్రమానికి ANM (8వేలు), GNM (10 వేలు), BSC (13 వేలు) కావలెను. వసతి, భోజనం ఉచితం రిటైర్డ్ నర్సులు కూడా సంప్ర: ✆ 9010922214.

తిరుపతి కె.టి.రోడ్డునందు ప్రముఖ A/c Showroom నందు పనిచేయుటకు A/c మెకానిక్ & హెల్పర్స్ కావలెను. భోజనం & వసతి కలదు. ✆ 77999 90861/ 69, 97011 66606.

తిరుపతిలో ప్రముఖ జ్యువెలరీ షాపులో పనిచేయుటకు B.Sc. (Chemical) BIS హాల్‌మార్క్ చేయుటకు అనుభవం గలవారు కావలెను. ✆ 99899 45655, 99497 45675.

తిరుపతి మెడికల్‌షాపులో పనిచేయుటకు అనుభవం కలిగిన అబ్బాయి కావలెను. అనుభవంకు తగ్గ జీతం ఇవ్వబడును. వెంటనే సంప్రదించండి. ✆ 99081 62031.

Wanted T.S.I for Nandana Foods (Spices) minimum Experience required in This field. ✆ 94926 62624, nandanafoodsmanagement @gmail.com

జిల్లాఅంతటా చిత్తూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట, కడప, ప్రొద్దుటూరు, రాజంపేట నందు రూమ్, మంచి ఆదాయంకు సంప్రదించగలరు. తిరుపతినందు జాబ్- భో॥, రూం, జీ॥, కమీషన్ కలదు. ✆ 91218 26715.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరుపతి పరిసరాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ M/F, హౌస్ కీపింగ్, లేడీ నర్సు కావలెను. సంప్రదించండి. ✆ 91005 18607, 97012 67206.

ANM, TRAINED నర్సులు కావలెను. మంచి జీతము, వసతి కలదు. సంప్ర॥ పూజ హాస్పిటల్, డి.ఆర్.మహల్ రోడ్, తిరుపతి. ✆ 0877- 2222077, 89857 50868.

హిందూస్థాన్ కంపెనీనందు హోమ్ టు హోమ్ మార్కెటింగ్ చేయుటకు లేడీ ప్రమోటర్స్ కావలెను. సంప్రదించండి ✆ 90321 42262, 83285 79610.

సమతా హిందీ ప్రచారవిభాగ్‌కు జిల్లాలోని అన్ని ప్రాంతాలలో DHOగా చేయుటకు ఇంటర్ ఆపైన అభ్యర్థులు 73826 44910కు SMS/ samatahindi.web-plus.net ఆన్‌లైన్‌లో అప్లై చేయగలరు. జీ: 9 వేలు+.

Hyd కోఠిలో లేడీస్ హాస్టల్‌కై లేడీవార్డెన్, లేడీకుక్, వాచ్‌మెన్ ఫ్యామిలి కావాలి. ఏజ్: 35సం॥లోపు. భోజనం + వసతి సౌకర్యం. ఆసక్తిగలవారు మాత్రమే సంప్ర: ✆ 7893218380

చిత్తూరుజిల్లానందు మండలాల వారీగా ఆధార్ & పాన్‌కార్డ్ వర్కు చేయుటకు ప్రతి మండలానికి 4 ఫీల్డ్ స్టాఫ్ యువతీ/ యువకులు కావలెను. ✆ 98496 71299.

చిత్తూరుటౌన్‌లో Call Centerలో పనిచేయుటకు అమ్మాయిలు కావలెను. Q: Inter. Salary: 7,000/-. 20 కి.మీ.లోని వారికి మాత్రమే. ✆ 85208 91943.

తిరుపతిలోని ప్రముఖ వ్యాపార సంస్థయందు ఉద్యోగములు కలవు. 1) ఎలక్ట్రీషియన్ (ఎలక్ట్రికల్‌లో డిప్లొమా/ ఐటిఐ). 2) వర్క్ సూపర్‌వైజర్స్ 10th/ Inter. 3) ఆఫీస్ బాయ్స్ 10th Pass/ Fail. ఆసక్తికలవారు మీ పూర్తి బయోడేటాను ఫోన్ నెంబరు తప్పనిసరిగా వ్రాసి పోస్టు బాక్స్ నెం.126, ఎస్.వి.యూనివర్సిటీ పోస్ట్ ఆఫీస్, తిరుపతి అడ్రస్‌కు పంపగలరు.

RAKSHANN BUILDERS India (P) Ltd. తిరుపతి అన్నమయ్య సర్కిల్, IDBI Bank U/S నందు పనిచేయుటకు మేనేజర్స్ & స్టాఫ్ కావలెను. ✆ 96524 23275, 99595 01910.

తిరుపతిలో రిటైర్డ్ ఆఫీసర్ వద్ద పర్సనల్ కేర్‌టేకర్‌గా ఇంటివద్దనే ఉండి పనిచేయుటకు చదువుకున్న స్త్రీ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 98490 46681, 99490 46681.

SLN DEVELOPERS తిరుపతిలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. జీతం: 7K to 30K. సంప్ర॥ 91338 16661, 97008 52145.

NEED LADY ASSISTANT. American Dental, Near Reliance Mart, TPT. 9.30 AM - 1.30 PM. 4.30- 8.00 PM. Sal: 5,000/-. ✆ 77023 55717.

తిరుపతిలో ప్రముఖ E.M. స్కూల్‌నందు ఇంగ్లీష్, మ్యాథ్స్ చెప్పుటకు H.M./ Teacher (Fluency English must) కావలెను. ✆ 99027 07687, 98490 46681.

తిరుపతిలో ప్రముఖ మొబైల్ ఫోన్ డిస్ట్రిబ్యూటర్ ఆఫీస్‌నందు పనిచేయుటకు Male Executives కావలెను. Starting Salary 9,000 (+). Cell: 90300 90380.

తిరుపతిలో ప్రముఖ హాస్పిటల్‌నందు పనిచేయుటకు PRO కావలెను. గుడ్ కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ నాలెడ్జ్. సంప్ర॥ ✆ 91608 81608.

తిరుపతిలో Acting లేదా Permanent డ్రైవరుకు Light/ Badge/ Transport లైసెన్స్ కలిగినవారు కావలెను. ✆ 81436 28118.

MARKETING / SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకోండి. Ph: 9701763388

TOURS & TRAVELS

చార్‌ధామ్ యాత్ర (1) 5.5.18 (2) 18.5.18 కేదార్‌నాథ్, బద్రీనాథ్, గంగోత్రి, యమునోత్రి, ఢిల్లీ సిటీ టూరు - 16 రో॥ 1 కి 18,995. అమర్‌నాథ్ యాత్ర 3.7.18 17 రో॥ 1కి 20,495. ✆ 98111 96863/ 64

1/2 & 20/2 గంగా సాగర్ + కామాఖ్యా 6/2 & 6/3 కాశి 2/3 & 30/3 రామేశ్వరం 19/2 & 10/4 పంచ ద్వారా॥ 20/2 & 6/3 దివ్యదేశ॥ 5/2 & 13/3 కేరళ+శబరి 26/4 & 10/5 చార్‌ధాం. 19/2 రాజస్థాన్. సాయిచరణ్. ✆ 93983 36779.

గోవా, కర్ణాటక 20 క్షేత్రాలు జనవరి 19న, శిరిడి+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రముల యాత్ర జనవరి 29న, శివరాత్రికి రామేశ్వరం 30 క్షే॥ ఫిబ్రవరి 7న. ✆ 98662 46466.

రూ.60 లక్షలు స్వాహా

మదనపల్లె (పట్టణం),న్యూస్‌టుడే : ప్రభుత్వ సహకారంతో నడుస్తున్న స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు డబ్బు పొదుపు చేసుకున్నారు. కొన్ని సంవత్సరాలు ఆర్థిక లావాదేవీలు సజావుగా సాగాయి. అయితే స్థానిక ఆర్పీ వందల మంది మహిళలను మోసం చేసి లక్షల రూపాయలు స్వాహా చేయడంతో పాటు ఊరు విడిచి పరారైన సంఘటన మదనపల్లెలో చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న బాధిత మహిళలు శనివారం ఆర్పీ ఇంటి వద్దకు వచ్చి లబోదిబోమంటున్నారు. సంవత్సరాల తరబడి కష్టపడి పొదుపు చేసుకున్న డబ్బు, బ్యాంకు రుణం కింద మంజూరు చేసిన డబ్బు పోగొట్టుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లెలో ఆర్పీగా పనిచేస్తున్న మహిళ ఆధ్వర్యంలో 30 స్వయం సహాయ సంఘాలకు సంబంధించి పొదుపు చేయడం, రుణాలు ఇప్పించడం, బ్యాంకు ఇచ్చిన రుణాలను వసూలు చేసి తిరిగి బ్యాంకులో చెల్లించడం తదితర కార్యకలాపాలు జరుగుతున్నాయి. 30 గ్రూపులకు చెందిన మహిళలు ఈమెపై నమ్మకం ఉంచి డబ్బులు ప్రతినెల ఇచ్చేవారు. సభ్యులకు సంబంధించిన పాసుపుస్తకాలు కూడా ఆర్పీ వద్దనే ఉన్నాయి. దీంతో సభ్యులకు లెక్కలు తెలిసేవి కావు. గత వారం రోజులుగా ఆర్పీ కనిపించకపోవడంతో మహిళలు పలుచోట్ల విచారణ చేశారు. ఆచూకీ లభించకపోవడంతో శనివారం వందలమంది మహిళలు నీరుగట్టువారిపల్లెలోని ఆర్పీ ఇంటివద్దకు వచ్చి నిరసన తెలిపారు. ఆర్పీ వద్ద తమ పాసుపుస్తకాలు ఉన్నాయని, సుమారు రూ.60 లక్షల వరకు డబ్బులు స్వాహా చేసినట్లు ప్రాథమిక అంచనా వేశారు. పురపాలక సంఘం అధికారులు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులు దీనిపై విచారణ చేయించి న్యాయం చేయాలని వారు కోరారు. నీరుగట్టువారిపల్లె లో ఆర్పీ ఒకరు ఎస్‌హెచ్‌జీ గ్రూపు సభ్యుల డబ్బులు స్వాహా చేసి పరారైనట్లు తన దృష్టికి వచ్చిందని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పీఆర్పీ అబ్బాస్‌అలీ విలేకర్లకు తెలిపారు. ఈ సంఘటనపై శాఖాపరమైన విచారణ చేయడానికి ఉన్నతాధికారుల నుంచి అనుమతి తీసుకోనున్నట్లు చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని వివరించారు.

దేశం గర్వించే ఇంజినీర్లుగా ఎదగాలి



క్రీడల్లో రాణించిన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులను అభినందిస్తున్న భారత ఉప రాష్ట్రపతి కుమార్తె దీపావెంకట్

మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే : ప్రతి విద్యార్థి దేశం గర్వించే ఇంజినీర్లుగా ఎదగాలని ఉప రాష్ట్రపతి కుమార్తె దీపా వెంకట్ అన్నారు. శనివారం స్థానిక ఆదర్శ గురుకుల పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఇటీవల ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2017 పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఆమె మాట్లాడుతూ.. ఎంతో ఉన్నత లక్ష్యంతో ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యను అందిస్తోందని, ప్రతి విద్యార్థి పాలిటెక్నిక్ పూర్తి చేసి దేశం గర్వించే స్థాయికి ఎదగాలని కోరారు. వివిధ క్రీడల్లో రాణించిన విద్యార్థులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఈఎంసీ ఆంజనేయులు, అధ్యాపకులు బీఎస్ బాలస్వరూప్, వి.జనార్దన్‌రెడ్డి, కిరణ్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

COLOUR CLASSIFIEDS

BUSINESS SERVICES

WANTED DEALERS&AGENTS

B-Marts, Schools, Collegess 160 పైగా Softwares గల కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ఆసక్తి గలవారు సంప్ర: 9494093932, 9121091270.

BUSINESS OFFER

గొప్ప బిజినెస్ ఆఫర్: చాయ్ బాబు చాయ్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ & టీస్టాల్స్ కొరకు సంప్ర॥ ✆ 93935 25252, 99855 55532, 70137 14142, 90141 42345.

FOR SALE

రెస్టారెంట్‌కు సంబంధించి అన్నిరకాల ఫర్నిచర్స్, కిచెన్‌వేర్స్, టేబుల్స్, ఛైర్స్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి ✆ 99660 68915.

BUILDING & CONSTRUCTION

WATER PROOFING

WATER PROOFING స్లాబ్ లీకేజ్, బాత్‌రూమ్ లీకేజ్, గోడల లీకేజ్, క్రాక్‌లు వచ్చిన గోడల నుంచి నీరు కారిన, స్లాబ్ పగుళ్లు వచ్చిన జర్మని కెమికల్స్‌తో Perfect గా చేయబడును. ✆ 90008 49068, 94940 70510.

REAL ESTATE

FLAT FOR SALE

2BHK Flats 1730 Sft East/ West Facing Ready to Occupy Wood Side Apartments Near Mesanical Grounds chittoor ✆ 9160703046/ 8056392215

తిరుపతి, మంగళం రోడ్డు, M.V.V. శ్రీపాద రెసిడెన్సీలో ఫ్లాట్ నెం. 207, పక్కా వాస్తు కల్గిన 837 చ.అ. కార్‌పార్కింగ్, ఇంటీరియర్‌తో కలిపి అమ్మబడును. ✆ 98480 86008.

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

రూ.15 లక్షలకే 1BHK, 18 లక్షలకే 2BHK ఫ్లాట్స్ రాజధాని అమరావతిలో 50 వేలు చెల్లించి ఫ్లాట్ బుక్ చేసుకోండి. ఈ ఆఫర్ జనవరి 15 వరకే. ✆ 89787 77223, 89788 80223.

LAND FOR SALE

తిరుపతి బస్టాండ్‌కు 9 కిలోమీటర్ల దూరంలో రామచంద్రాపురం మండలం, నెన్నూరు గ్రామం వద్ద 2.52 ఎకరముల వ్యవసాయభూమి అమ్మబడును. ✆ 77319 91312.

TOLET

2/ 3 BHK Decent House with Lift & All Modern Facilities, Near Sri Hospital, Subbareddy Nagar, Akkarampalli, TPT. (Veg. Only) ✆ 94413 22161.

HEALTH CARE PAGE 13

JOBS

ప్రముఖ DTH (డిష్) కంపెనీ కొరకు టెక్నీషియన్స్ కావలెను. Fresh/ Exp. Hydలో పని చేయుటకు, ఫ్రీ వసతి సదుపాయం. జీతం: 7K-15K ✆ 9640877778

కో-ఆపరేటివ్ సొసైటీ నందు ఉద్యోగ అవకాశాలు కలవు. అ: 10-మాస్టర్ డిగ్రీ. Techno Finit Solutions, లక్ష్మీపురం, గుంటూరు. ✆ 90303 15618, 90303 15620.

తిరుపతిలో ప్రముఖ Software కంపెనీలో పనిచేయుటకు Qua: Degree చేసిన M & F కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన వారు కావలెను. ✆ 97011 03850.

Wanted Sales Executives for Aayu Copper Bottles. Exp in Home Appliances. CV to krishna_machiraju@yahoo.co.in ✆ 8096688198

తిరుపతిలో పనిచేయుటకు డాక్టర్ గారికి డ్రైవర్ కావలెను. Unmarried. Salary: 11,000/-. ✆ 83746 06869.

చిత్తూరు, ఇరువారం చెక్‌పోస్ట్‌వద్ద గల Hitech Motors ఐషర్ షోరూమ్‌నందు పనిచేయుటకు టెక్నికల్ సూపర్‌వైజర్-1, ఆఫీస్ అటెండర్-2 కావలెను. ✆ 98662 27989.



విద్యార్థులు సైన్స్‌లో రాణించాలి

మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే : విద్యార్థులు సైన్స్‌లో రాణించి మంచి శాస్త్రవేత్తలుగా పేరు తెచ్చుకోవాలని భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు కుమార్తె దీపావెంకట్ అన్నారు. శనివారం రాత్రి ఆమె మదనపల్లెలోని భాజాపా జాతీయ నాయకులు నరసింహారెడ్డి నివాసానికి వచ్చారు. ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు నెల్లూరులో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రదర్శనలో ప్రతిభ చూపిన విజయభారతి పాఠశాల 8వ తరగతి విద్యార్థిని సౌమ్యశ్రీని, పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.సేతు, సైన్స్ ఉపాధ్యాయురాలు నీలిమను ఆమె అభినందించారు.

కేసీఆర్ దళిత వ్యతిరేకి

మదనపల్లె (పట్టణం), న్యూస్‌టుడే : ప్రజాస్వామ్య పద్ధతిలో హక్కుల కోసం పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులను తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జైళ్లలో పెట్టించారని, దళిత వ్యతిరేకికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆ సంఘం నవ్యాంధ్రప్రదేశ్ అధికారప్రతినిధి నరేంద్రబాబుమాదిగ పేర్కొన్నారు. గత 17 రోజులుగా హైదరాబాద్‌లో జైల్లో ఉన్న నరేంద్రబాబుమాదిగ బెయిల్‌పై శనివారం మదనపల్లెకు వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు వాసు, మనోహర, ప్రసాద్, ఆనంద్, రాజ, బాలు, బి.శ్రీరాములు, వెంకటస్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

నిమ్మనపల్లె,న్యూస్‌టుడే: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందించడానికి సిద్ధంగా ఉన్నారని మదనపల్లె మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని కొండయ్యగారిపల్లెలో జన్మభూమి-మాఊరు గ్రామసభ జరిగింది. వారు మాట్లాడుతూ.. అర్హులందరికీ పింఛన్లు, బియ్యం కార్డులు, ఇళ్లు మంజూరు అవుతాయన్నారు.

ఖోఖో విజేతలకు అభినందన

అరికెల(రామసముద్రం),న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయిలో డీఎన్ కండ్రిగలో నవంబరులో జరిగిన ఖోఖో పోటీల్లో అరికెల ఉన్నత పాఠశాల విద్యార్థినులు హిమబిందు, సంధ్య తృతీయస్థానాన్ని పొందారు. జిల్లా జట్టునుంచి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందున శనివారం ఉన్నత పాఠశాలలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి రాజాబాపయ్య, ఎంపీడీవో వెంకటసిద్ధయ్య, పాఠశాల హెచ్‌ఎం. పాపయ్య విద్యార్థినిలకు ప్రశంసాపత్రాలను అందించారు.

స్టేట్‌బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంకు చీఫ్ మేనేజర్ శ్రీరామమూర్తి కోరారు. ఎస్బీఐ 60వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక సీటీఎం రోడ్డులోని బ్రాంచ్‌లో చీఫ్ మేనేజర్ ఆధ్వర్యంలో బ్యాంకులో పనిచేస్తూ విశ్రాంతి పొందిన ఉద్యోగులకు సన్మానం నిర్వహించారు. బ్యాంకు డిప్యూటీ మేనేజర్ రమేష్‌బాబు, ఎస్బీఐ బ్యాంకు ఉద్యోగుల సంక్షేమ సంఘం చిత్తూరు డివిజన్ కార్యదర్శి విరుపాక్షిరాజు, పింఛన్ల అసోసియేషన్ కార్యదర్శి మంగపతి, సహాయ అధికారి బాలాజిబాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగు పాఠశాల కార్యదర్శికి సన్మానం

మదనపల్లె (పట్టణం), న్యూస్‌టుడే : దివ్యాంగులకు విశిష్టసేవలందించినందుకుగాను మదనపల్లెలోని వెలుగు పాఠశాల కార్యదర్శి ఉదయ్‌మోహన్‌రెడ్డికి సన్మానం జరిగింది. సావిత్రిబాయి జయంతి సందర్భంగా తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో భారతీయ దళితసాహిత్య అకాడమి, సమతా భారత్ ఆర్ట్స్ కల్చరల్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఉదయ్‌మోహన్‌రెడ్డిని సన్మానించారు.

పార్టీలకు, కుల,మతాలకు అతీతంగా సహాయనిధి

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే : కులమతాలకు, పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీఎం సహాయనిధిని మంజూరు చేస్తున్నారని తెదేపా రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి బొమ్మనచెరువు శ్రీరాములు అన్నారు. శనివారం స్థానిక చిత్తూరు బస్టాండ్‌లో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రూ.17 లక్షల విలువచేసే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాందాస్‌చౌదరి, తెదేపా యువజన నాయకులు శివరాం, కొత్తపల్లె సర్పంచి శ్రీనివాస్, మాలేపాడు ఉపసర్పంచి కొలార్‌నారాయణప్ప, నాయకులు గంగరపు గౌతం, బాబురెడ్డి, సయ్యద్‌సాబ్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

మంచిమాట

ప్రతి వ్యక్తి పురోగతికి, ప్రతి దేశాభివృద్ధికి మూడు విషయాలు అవసరం. 1. నిస్వార్థపరత్వానికి ఉన్న అఖండ శక్తిలో దృఢవిశ్వాసం, 2. అసూయ, అనుమానాలు లేకపోవడం, 3. పవిత్రంగా ఉండేందుకు ప్రయత్నిస్తూ, పరహితానికై పాటుపడే వారందరికీ తోడ్పడడం. **- స్వామి వివేకానంద**



నగరి

నేడు ముగ్గుల పోటీ

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు ప్రధాన పాఠశాలలో ఈనెల 7వ తేది ఆదివారం ఉదయం 7 గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని పుత్తూరు సీడీపీవో పద్మజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాలలోపు వారు అర్హులన్నారు.

నేడు 5కే రన్

నగరి, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షన్ 2018 కార్యక్రమంలో భాగంగా..నగరి పట్టణంలో ఆదివారం ఉదయం 6.30 గంటల నుంచి 7.30 గంటల వరకు 5కే రన్ నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు తెలిపారు. నగరి టవర్‌క్లాక్ నుంచి సత్రవాడ వరకు జరిగే పరుగులో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

గేటుపుత్తూరు(పుత్తూరు), న్యూస్‌టుడే: పుత్తూరు మున్సిపాలిటీలో 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో భాగంగా ఆదివారం 5కే రన్ నిర్వహించనున్నారు. ఉదయం 6.30 గంటలకు స్థానిక కార్వేటినగరం రోడ్డు కూడలి నుంచి ఎస్వీపీసెట్ వరకు జరపనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు తెలిపారు.

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు మండలం పరమేశ్వర మంగళంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుంచి జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా 5కే రన్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నిర్మలాదేవి తెలిపారు. ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం 7 గంటలకు ప్రారంభమవుతుందన్నారు.



పుత్తూరు మున్సిపాలిటీలోని అమరకంద్రిగ వద్ద పొద్దుతిరుగుడు పంటను పరిశీలిస్తున్న దృశ్యం

యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు

రాస్ కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ దివ్య

నందిమంగళం(పుత్తూరు),న్యూస్‌టుడే: పొద్దుతిరుగుడు పంటలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధ్యమని రాస్ కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ దివ్య పేర్కొన్నారు. పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని నందిమంగళం, అమరంకంద్రిగ, మరాఠీగేటు ప్రాంతాల్లోని రైతులకు రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా పొద్దుతిరుగుడు విత్తనాలు అందించారు. ఈ సందర్భంగా శనివారం పొద్దుతిరుగుడు పంటలో సామూహిక ప్రథమశ్రేణి ప్రదర్శన క్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నూనె గింజల సాగు ద్వారా రైతులు ఆదాయం ఆర్జించవచ్చన్నారు. ప్రతి రైతు కూడా తమకున్న పొలంలో వివిధ రకాల పంటలు వేసుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు.

నగరిలో మండలస్థాయి క్రీడాపోటీలు

నగరి, న్యూస్‌టుడే: నగరి మండలస్థాయి 'జన్మభూమి-మా ఊరు' క్రీడాపోటీలను పీసీఎన్ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. శనివారం కబడ్డీ పోటీలను బాలుర, బాలికల విభాగాల్లో నిర్వహించారు. పోటీలను మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. విజేతలుగా నిలిచిన వారిని జిల్లాస్థాయి పోటీలకు చిత్తూరుకు పంపించనున్నట్లు ఎంపీడీఓ సుశీలాదేవి తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీదేవి, ప్రధానోపాధ్యాయురాలు సునీత, పీఈటీలు ముత్యాలయ్యశెట్టి, మణి, కేశవులు, రాజేశ్వరి, స్వప్న, చంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ఉత్సాహంగా కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్న బాలికలు



ఏకాంబరకుప్పం జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు



అత్తూరులో అర్హులైన లబ్ధిదారులకు రుణ అర్హత పత్రాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ వసంతమ్మ, మండల స్థాయి అధికారులు



పుత్తూరు మండలం తడుకు పంచాయతీలో నిర్వహించిన జన్మభూమి-మావూరు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ మాధవయ్య

పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు

ఏకాంబరకుప్పం(నగరి), న్యూస్‌టుడే: నేతన్నలకు తెదేపా ప్రభుత్వం అండగా నిలుస్తుందని, చేనేత, మరమగ్గ కార్మికులకు ప్రత్యేక పింఛను అందించి ఆదుకుంటున్నారని ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు పేర్కొన్నారు. నగరి పట్టణంలోని 12, 13 వార్డులకు సంబంధించి ఏకాంబరకుప్పంలో శనివారం జన్మభూమి మా ఊరు సభలు నిర్వహించారు. సభలో ఆయన మాట్లాడుతూ.. నేత కార్మిక వర్గాలకు మున్సిపాలిటీలో పన్ను రాయితీకి ప్రభుత్వం సిపారసు చేసిందని, స్వయం ఉపాధి పథకం ద్వారా నేతకార్మికు కుటుంబాలకు మరమగ్గాలు, ఇతర ఉపకరణములు రుణంగా అందించి చేయూతనిస్తున్నారని వివరించారు. సభలో అంగన్‌వాడి కేంద్రం చిన్నారులకు ఏకరూప దుస్తులు వితరణగా అందించారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి పాకా రాజ, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, కౌన్సిలర్ పద్మజ్యోతి, జన్మభూమి కమిటీ సభ్యులు గుణశేఖర్, బీడీ భాస్కర్, జి.లత, నాయకులు మైఖల్, పొన్నుస్వామి, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.





సంక్రాంతి చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ.. కళియంబాకంలో జన్మభూమి గ్రామసభలో ప్రతిజ్ఞ చేసి ప్రారంభిస్తున్న ఎంపీపీ రాజేశ్వరీ, మండల స్థాయి అధికారులు

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

వడమాలపేట, న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని పండుగలా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమనాయుడు అన్నారు. శనివారం మండలంలోని అప్పలాయిగుంట, తిరుమండ్యం పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబం సంతోషంగా పండుగ జరుపుకోవాలని సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్నామన్నారు. అప్పలాయిగుంట ఎస్సీకాలనీ శ్మశానానికి దారి సౌకర్యం కల్పించాలని, అంగన్‌వాడీ సెంటర్‌లో సిబ్బంది కొరత ఉందని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో సర్పంచి తిలక్, నోడల్ అధికారి ఈశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీలక్ష్మి, తహసీల్దార్ గుర్రప్ప, నాయకులు సుబ్రమణ్యం రాజు, ధనంజేయులునాయుడు, కరుణాకర్‌చౌదరి, మునికృష్ణ, సుబ్రమణ్యంరెడ్డి, వెంకటయ్య, నాగభూషణంరాజు, మునిశేఖర్ పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం లభిస్తుంది

కళియంబాకం(నింద్ర),న్యూస్‌టుడే: గ్రామాల్లో నిర్వహించే జన్మభూమి గ్రామసభల్లో ప్రజలు ఇచ్చే ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చూపడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఎంపీపీ రాజేశ్వరమ్మ తెలిపారు. విజయపురం మండల పరిధిలోని కళియంబాకంలో శనివారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన మండల ప్రత్యేకాధికారి దామోదరంనాయుడు మాట్లాడుతూ..ప్రతి పంచాయతీలోనూ మరుగుదొడ్ల నిర్మాణ పనులు వంద శాతం పూర్తి చేయడానికి ప్రజలు సహకరించాలని కోరారు. బిల్లుల చెల్లింపులో ఆలస్యం ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. అంతకు ముందు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వివిధ రకాల వేషాలు ధరించి చేసి సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం బూచివానత్తం పంచాయతీలో గ్రామ సభను జరిపారు. చంద్రన్న కానుక, రైతులకు రుణమాఫీ పత్రాలను ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ మండల అధ్యక్షుడు నారపరాజు, ఎంపీడీవో బాలగణేష్, తహసీల్దారు వెంకటరమణ, మండల తెదేపా అధ్యక్షుడు దశరథ రాజు, ఎంపీటీసీ సభ్యురాలు కాంతమ్మ, సర్పంచి రేవతి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

అత్తూరు(నింద్ర),న్యూస్‌టుడే: తెదేపా అధికారంలోకి వచ్చాకే పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఎంపీపీ వసంతమ్మ అన్నారు. ఆమె అధ్యక్షతన శనివారం అత్తూరులో జన్మభూమి గ్రామసభ జరిగింది. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి రమేష్‌రాజు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను గ్రామాల్లోనే గుర్తించి పరిష్కరించడానికే ప్రభుత్వం గ్రామసభలను ఏర్పాటు చేసిందన్నారు. అన్ని శాఖలకు చెందిన అధికారులు తమ శాఖల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. కేఆర్‌పాళెం పంచాయతీల్లో గ్రామ సభను నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి కానుక, బ్యాంకు రుణాలకు అర్హులైన లబ్ధిదారులకు రుణఅర్హత పత్రాలు, రుణమాఫీ పత్రాలను ఎంపీపీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. పంచాయతీ పరిధిలోని గర్భవతులకు అంగన్‌వాడీ కార్యకర్తలు సామూహిక సీమంతాలు నిర్వహించారు.

ప్రజల సమస్యలు తెలుసుకోవడానికే జన్మభూమి

నందిమంగళం(పుత్తూరు),న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించడానికే జన్మభూమి-మావూరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమనాయుడు పేర్కొన్నారు. పుత్తూరు మున్సిపాలిటీ 12వ వార్డులో శనివారం జరిగిన జన్మభూమి-మావూరు గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నట్లు చెప్పారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. 11వ వార్డులో కౌన్సిలర్ పార్వతమ్మ, 13వ వార్డులో పుష్పలత అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ యుగంధర్, వైస్ ఛైర్మన్ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, డీఈ ఎండీ రఫీ, షీటీం ఏఎస్ఐ గిరిజ, మాజీ ఎంపీపీ జ్యోతి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు జయప్రకాష్, ఆరేటమ్మ ఆలయ ఛైర్మన్ పాండుయాదవ్, కౌన్సిలర్ ఆనంద్, తెదేపా నాయకులు మాధవనాయుడు, ప్రసాద్‌నాయుడు, మనోహర్‌నాయుడు, హరి, స్వయం సహాయక సంఘ మహిళలు పాల్గొన్నారు.

తడుకులో...

తడుకు(పుత్తూరు),న్యూస్‌టుడే: పుత్తూరు మండలం తడుకులో శనివారం సర్పంచి సుశీలమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మావూరు గ్రామసభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సంక్రాంతి వైభవంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గంజి మాధవయ్య, ఎంపీటీసీ సభ్యురాలు ఆదిలక్ష్మీ, మండల తెదేపా అధ్యక్షుడు కరుణ, తెదేపా నాయకులు అమరనాథ్, పురందరీకయ్య, శంకర్, రవి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

'చెత్తకు చరమగీతం పలుకుతాం'

నగరి, న్యూస్‌టుడే: నగరి పట్టణంలో చెత్తకు చరమగీతం పలుకుతామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ శాంతి అన్నారు. పట్టణంలోని వీధుల్లో చెత్తను తొలగించే పనులను శనివారం ఆమె స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..దేశవ్యాప్తంగా జరుగుతున్న చెత్తపై సమరం పోటీలో నగరి పట్టణం కూడా స్థానం సాధించాలని ఆమె కోరారు. మున్సిపల్ కార్మికులతో పాటు ప్రజలు కూడా సహకరించి చెత్త లేని నగరి పట్టణంగా తీర్చిదిద్దాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వార్డుల్లోని మహిళలు ఆమెకు సమస్యలు విన్నవించారు. చెత్తను సేకరించే ట్రాక్టర్ సక్రమంగా రావడంలేదని, తడిచెత్త, పొడి చెత్త సేకరణకు మున్సిపాలిటి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం దోమల బెడద తీవ్రంగా ఉందని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.



చెత్తకుప్పల సేకరణ పనులు పర్యవేక్షిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ శాంతి

నగరి

శాస్త్రీయ పద్ధతులతో అధిక దిగుబడులు.

వడమాలపేట, న్యూస్‌టుడే: రైతులు శాస్త్రీయ పద్ధతులు అవలంబిస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ రాజశేఖర్‌నాయుడు అన్నారు. శనివారం మండలంలోని లక్ష్మమ్మకండ్రిగలో కృషి విజ్ఞాన కేంద్రం వారు పొద్దుతిరుగుడు పంటపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అధికారుల సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. సేంద్రియ ఎరువుల వాడకం బాగా పెంచాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారిణి శోభారాణి, శాస్త్రవేత్తలు బాలహుస్సేన్ రెడ్డి, కిషన్‌తేజ తదితరులు పాల్గొన్నారు.






సదస్సుకు హాజరైన మహిళలు.. పుత్తూరు మున్సిపాలిటీ చిన్నరాజుకుప్పం ఎస్టీకాలనీలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి రామ్మోహన్

చట్టాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలి

పుత్తూరు జూనియర్ సివిల్ జడ్జి రామ్మోహన్

చిన్నరాజుకుప్పం(పుత్తూరు), న్యూస్‌టుడే: చట్టాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలని పుత్తూరు జూనియర్ సివిల్ జడ్జి రామ్మోహన్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నరాజుకుప్పం ఎస్టీ కాలనీలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. పిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వం ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆ అవకాశాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హక్కుల కోసం పోరాడాలంటే అవగాహన కూడా ఉండాలన్నారు. కోర్టులు ఉచిత న్యాయ సహాయం కూడా అందిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో కౌన్సిలర్ ఆనంద్, న్యాయవాదులు పురుషోత్తం, సంజీవి, మురగారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.



నగరి దళితవాడలో చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్

పేదల కోసమే సంక్రాంతి కానుకలు

కాకవేడు(నగరి), న్యూస్‌టుడే: పేదలు పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఆశయంతో తెదేపా ప్రభుత్వం చంద్రన్న సంక్రాంతి కానుకలను అందిస్తుందని తెదేపా పట్టణ అధ్యక్షుడు బీడీ భాస్కర్ పేర్కొన్నారు. కాకవేడు ఎస్టీకాలనీ, నగరి దళితవాడలో శనివారం రేషన్‌కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..పేదవర్గాలకు ప్రభుత్వం సొంత ఇల్లు, వ్యక్తిగత మరుగుదొడ్డి, పింఛన్లు, చంద్రన్న బీమా వంటి పథకాలను అందిస్తుందన్నారు. . కార్యక్రమంలో తెదేపా కార్యదర్శి గుణశేఖర్, కౌన్సిలర్ లత, నాయకులు భాస్కర నాయుడు, మురళీ, వెంకటేశ్వర్లు, దనపాల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు సాంకేతికతపై ముగ్గుల పోటీ

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: గంగాధర నెల్లూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు, డ్వాక్రా మహిళలకు ఆదివారం సాంకేతికతపై ముగ్గుల పోటీ నిర్వహించనున్నట్లు సీడీపీవో పద్మసునంద తెలిపారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉదయం 7నుంచి మధ్యాహ్నం 12గంటలకు నిర్వహించనున్న ఈ పోటీల్లో ప్రాజెక్టు పరిధిలోని పెనుమూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు పాల్గొనవచ్చని వివరించారు.

తెదేపా నాయకుడు మృతి

తడుకుపేట(నగరి), న్యూస్‌టుడే: నగరి గ్రామీణ మండలం ఎస్.వి.పురంనకు చెందిన తెదేపా సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచి రామచంద్రనాయుడు శుక్రవారం సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందారు. ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమనాయుడు శనివారం ఎస్.వి.పురం వెళ్లి రామచంద్రనాయుడు మృతదేహానికి పుష్పమాల వేసి నివాళులు అర్పించారు. సంతాపం తెలిపిన వారిలో తెదేపా మండల అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, కార్యదర్శి దామోదరనాయుడు, కో-ఆప్షన్ సభ్యుడు బాలాజీ, వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ బాలసురేష్, నారాయణస్వామినాయుడు, పట్టణ తెదేపా అధ్యక్షుడు బీడీ భాస్కర్, కార్యదర్శి గుణశేఖర్, తెదేపా నాయకులు ఉన్నారు.



ఎస్.వి.పురంలో తెదేపా సీనియర్ నాయకుడు రామచంద్రనాయుడు మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు

భక్తిశ్రద్ధలతో తైలాభిషేకం

మహదేవమంగళం (గంగాధర నెల్లూరు), న్యూస్‌టుడే: మండలంలోని మహదేవమంగళంలో వెలసిన శనేశ్వరస్వామి ఆలయంలో శనివారం తైలాభిషేక మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు చేసి మంచినూనె దీపాలతో ఆలయప్రదక్షిణ చేశారు. అగ్నిహోమంలో పలురకాల పూజాద్రవ్యాలను స్వామివారికి సమర్పిస్తూ, రాహుకాలంలో తైలాభిషేకసేవలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు, ఉభయదారులు కలసి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

రాయితీతో స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టాలు

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిన్న, సన్నకారు రైతులకు రాయితీతో స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టాలు ఇవ్వనున్నట్లు మండల వ్యవసాయాధికారి బిందుప్రియ, ఉద్యానశాఖ ఎంపీఈవో హసీనా తెలిపారు. రాయితీపోగా రూ.870కి స్ప్రేయర్, రూ.1,250కి టార్పాలిన్ పట్టా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రైతులు వారి పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, జాతీయబ్యాంకులో వ్యక్తిగత ఖాతా పుస్తకం తీసుకొని ఆత్మ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.



ఏపీటీఎఫ్ యూనియన్ క్యాలెండరును ప్రారంభిస్తున్న ఎంఈఓ నారాయణ, యూనియన్ నాయకులు

ఏపీటీఎఫ్ క్యాలెండరు ఆవిష్కరణ

నింద్ర, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ ఏపీటీఎఫ్ క్యాలెండరును నింద్ర మండల పరిధిలోని ఆ యూనియన్ నాయకులు శనివారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఎంఈవో నారాయణ సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ..ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో యూనియన్ ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల నాయకులు భూషణం, సుబ్రమణ్యంరెడ్డి, బాలకృష్ణ, రుద్రమూర్తి, వాసు దీనారెడ్డి, పలువురు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడిగా దీనకుమార్


దీనకుమార్..


జ్ఞానప్రసాద్

వడమాలపేట, న్యూస్‌టుడే: మండల ఏపీటీఎఫ్ అధ్యక్షుడిగా దీనకుమార్, ప్రధాన కార్యదర్శిగా జ్ఞానప్రసాద్‌లను శనివారం వడమాలపేటలో ఏకగ్రీంగా ఎంపిక చేసినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా లక్ష్మీకాంతం, ఉపాధ్యక్షుడిగా నాగరాజు, కార్యదర్శులుగా శ్రీనివాసులు, కేశవరెడ్డి, వెంకటరమణ, మహిళా కార్యదర్శిగా కిరణ్మయి ఎంపికైనట్లు తెలిపారు. దీనకుమార్ మాట్లాడుతూ..సంఘం ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

గ్రామీణ బస్సులు నడపండి

ముడిపల్లి(నగరి), న్యూస్‌టుడే: నగరి గ్రామీణ మండలం ముడిపల్లి, మేళపట్టు గ్రామాల్లో శనివారం జన్మభూమి మాఊరు గ్రామసభలు నిర్వహించారు. తమ గ్రామాలకు ఆర్టీసీ బస్సు వసతి లేదని, గతంలో నడిచిన బస్సుని అర్ధంతరంగా నిలిపివేశారని సభలో ప్రజలు ఆరోపించారు. బస్సు వసతి లేని కారణంగా విద్యార్థులు కళాశాలలకు, ఉన్నత పాఠశాలలకు వెళ్లడం ఇబ్బందిగా మారిందని ప్రజలు అధికారులను నిలదీశారు. ముడిపల్లి, మేళపట్టు, ఏడుగట్లు, రామాపురం, వెంగన్నకండిగ వరకు బస్సు నడపాలని ప్రజలు డిమాండ్ చేశారు. గ్రామసభలో పంచాయితీలో చెత్తను సేకరించే కార్మికులను సత్కరించారు. జడ్పీటీసీ సభ్యుడు వెంకటరత్నం మాట్లాడుతూ..గ్రామాన్ని శుభ్రంగా ఉంచే కార్మికుల సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మీర, సర్పంచులు ఆనందమ్మ, మధుసూదన్, అధికారులు ఎంపీడీఓ సుశీలాదేవి, తహసీల్దార్ వెంకటరమణ, నాయకులు ప్రజలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, PUTTUR

O.S.No.272/2017

Bet: 1) P.Amala, 2) P.Eakshitha, 3) P.Jinendra Ganesh, 4) P.Chenchamma, 5) P.Venkatesulu **..Plaintiffs**

And: The Tahsildar, Nindra, Nindra Mandal, Chittoor Dist. **..Defendant**

GENERAL NOTICE

పై దావా O.S. 272/2017 లోని వాదులు 1) పి.అమల, 2) పి.ఈక్షిత, 3) పి.జినేంద్రగణేశ్, 4) పి.చెంచమ్మ, 5) పి.వెంకటేశులు. 1వ వాది భర్త 2 & 3 వాదుల తండ్రి 4 & 5 వాదుల కుమారుడైన పి.బాలాజి 07.06.2017వ తేది మరణించినాడు. అతనికి వారసులు పై తెలిపిన వాదులు నెం.1 నుండి 5 వరకు గల వారు మాత్రమే ఉన్నారు. వారు మాత్రమే వారసులని పై తెలిపిన కోర్టులో మనువు దాఖలు చేసి ఉన్నారు. పై తెలిపిన వ్యక్తులుకాక ఇంకెవరైనా వారసులు ఉన్న ఎడల లేక ఇంకెవరికైనా ఎలాంటి ఆక్షేపణలు ఉన్న ఎడల వారు 25.01.2018 ఉదయం 10.30 గంటలకు పై కనిన కోర్టులో నేరుగా గాని లేక న్యాయవాది ద్వారాగాని వారి వారి ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనిఎడల పై కోర్టువారు వాదులకు అనుకూలముగా పై కేసును తీర్మానించబడును.

ఇట్లు- **MODI SANJEEV,** M.A., LL.B.
T.BHASKAR, B.Sc., LL.B.
Advocates, Puttur.



పుత్తూరు

శాంతి: ఎంసీఏ
శ్రీనివాస: ఒక్కక్షణం
విష్ణుమహల్: హలో

నగరి

శ్రీనివాస: . ఒక్కక్షణం
ఎన్.ఎం.సి: హలో
రాజేశ్వరి: వేలకారన్(త)

నింద్ర

ఎస్వీటాకీస్: వేలకారన్(త)

పల్లెకు పండుగ కళొచ్చింది!

నేడు కోణంగిపల్లెలో పశువుల పరస

కోణంగిపల్లె(వెదురుకుప్పం), న్యూస్‌టుడే: ధనుర్మాసం ప్రారంభం నుంచే గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి శోభ కన్పిస్తోంది. నెల రోజుల పాటు పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఆదివారం మండల పరిధి పచ్చికాపల్లం పంచాయతీ కోణంగిపల్లెలో పశువుల పరస నిర్వహించడానికి గ్రామస్థులు ఏర్పాట్లు పూర్తిచేశారు. సాధారణంగా సంక్రాంతి పండుగలో మూడో రోజు నుంచి పశువుల పండుగను నిర్వహించడం ఆనవాయితీ. మండల ప్రజలు ఉత్సాహంగా ముందస్తుగానే పరుసల ఏర్పాటు చేస్తున్నారు. కోణంగిపల్లెను గ్రామ యువత రంగుకాగితాలతో, మామిడి ఆకుల తోరణాలతో ముస్తాబు చేసింది. గ్రామ పెద్దల సూచనల మేరకు పశువులు పరుగెత్తడానికి, పశువులను నిలువరించేందుకు ప్రయత్నించే యువత, సాహసికులు కిందపడినా దెబ్బలు తగలకుండా ఉండేందుకు సిమెంటు రోడ్లపై మట్టిని వేసి చదును చేశారు. యువత మాట్లాడుతూ పల్లె సంప్రదాయాలను గౌరవించి జరుపుకునే పండుగకు వచ్చే అతిథులకు గ్రామంలో తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఘనంగా మేయర్ జన్మదిన వేడుకలు

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: నగర మేయర్ కఠారి హేమలత జన్మదిన వేడుకల్ని స్థానిక నగర పాలక కార్యాలయంలో శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కేకు కోసి ఉద్యోగులకు పంపిణీ చేశారు. నగరపాలక కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం మేయర్‌కు మొక్కను బహుమతిగా అందించారు. ఉప మేయర్ సుబ్రహ్మణ్యం, కార్పొరేటర్లు కంద, కిరణ్‌కుమార్, టీపీవో నాగేంద్ర, తెదేపా నాయకులు ప్రవీణ్, యువరాజులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

8008535328 80082 34889 8008224529 8008535330 1800-425-8888 ఉచితంగా

(Dwaraka) https://t.me/telugudailynews

పలమనేరు

13న సంక్రాంతి ముగ్గులపోటీ

పలమనేరు, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 13న ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు తులసినాథంనాయుడు తెలిపారు. పట్టణంలోని బాలికోన్నత పాఠశాల ఆవరణలో పోటీలను నిర్వహిస్తున్నామని శనివారం ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి 12 గంటల వరకు జరిగే పోటీలో పది మంది విజేతలను ఎంపిక చేసి బహుమతులు ఇవ్వనున్నామని ఆయన పేర్కొన్నారు.



ప్రజా సంకల్పయాత్రలో పాల్గొన్న రెహాన షబ్బీర్‌ఖాన్

జగన్ పాదయాత్రకు మైనారిటీల సంఘీభావం

పలమనేరు, న్యూస్‌టుడే: జగన్ ప్రజా సంకల్పయాత్రకు స్థానిక ముస్లిం మైనారిటీ నాయకులు సంఘీభావం తెలిపారు. శనివారం ఇక్కడి నుంచి నాయకులు వెళ్లి కల్లూరులో జరుగుతున్న పాదయాత్రలో పాల్గొన్నారు. జగన్‌తో కలిసి వారు కూడా పాదయాత్రలో నడిచారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు రెహాన షబ్బీర్‌ఖాన్ జగన్‌తో పాదయాత్రలో నడిచారు. అక్కడే జరిగిన జిల్లాస్థాయి వైకాపా ముస్లిం మైనారిటీ నాయకుల సమావేశంలో పలమనేరుకు చెందిన జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి సుహేబ్, రఫీ, మన్సూర్, చాను పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఏనుగుల దాడులు

చిన్నగొల్లపల్లె (గుడుపల్లె), న్యూస్‌టుడే: గుడుపల్లె మండలంలో పంట పొలాలపై ఏనుగుల దాడులు కొనసాగుతున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి దాటాక మల్లప్ప కొండ వద్ద చిన్న గొల్లపల్లె పంచాయతీ కోడిగానిపల్లె, సంగనపల్లె పంచాయతీ బూర్గులపల్లె గ్రామాల పంట పొలాలపై దాడులు చేశాయి. రాష్ట్ర సరిహద్దులోని కర్ణాటక అటవీ ప్రాంతంలో రెండు నెలలుగా మకాం వేసిన ఏనుగుల గుంపు తరచూ దాడులు చేస్తూ పంటలను నాశనం చేస్తున్నాయి. అరటి, క్యాబేజీ, వరి, రాగి. బీన్స్, టమోటా పంటలను ధ్వంసం చేయడంతో పాటు రైతులు ఒబ్బిడి చేసేందుకు సిద్ధం చేసిన రాగి కుప్పలపై పడి తిన్నకాడికి తిని చిందర వందర చేశాయి. ఈ దాడుల్లో శ్రీనివాసులు, మునెప్ప, వెంకటేశు, మల్లప్ప, లక్ష్మీదేవి, వసంతమ్మ, వెంకటలక్ష్మి, శివశంకరప్ప అనే రైతులు నష్టపోయారని గ్రామ రెవెన్యూ అధికారి వెంకట్రావు తెలిపారు. ప్రభుత్వం పరిహారం అందజేసి ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.



సమావేశాన్ని పర్యవేక్షిస్తున్న ఏఎంవో మోహన్

గుణాత్మక విద్యను అందించాలి

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించే లక్ష్యంతో ఉపాధ్యాయులు కృషి చేయాలని సర్వశిక్షా అభియాన్ విద్యా పర్యవేక్షక అధికారి (ఏఎంవో) మోహన్ కోరారు. బైరెడ్డిపల్లె బాలుర జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన పాఠశాల సముదాయ సమావేశాన్ని ఆయన పర్యవేక్షించారు. పాఠశాల సముదాయ సమావేశాల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు విద్యార్థులకు సులభ సరళిలో విద్యా బోధన, గుణాత్మక, విలువలతో కూడిన విద్యను బోధించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాలకు ఉపాధ్యాయులు తప్పక హాజరు కావాలన్నారు. ఉపాధ్యాయులు గైర్హాజరైతే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఏంఎంవో లోకనాథం, ఏఎస్ఏఎంవో మహమ్మద్‌ఖాన్, మాజీ జీసీడీవో విజయకుమారి పాల్గొన్నారు.

ఈసారైనా ఫలితాలు పెరిగేనా?

ఇంటర్ ప్రీ ఫైనల్ పరీక్షలు వాయిదా

పలమనేరు, న్యూస్‌టుడే

గత ఏడాది ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు తగ్గాయి. సైన్స్ లాబ్‌లలో పరికరాలు పెద్దగా లేకపోవడం, రివిజన్‌కు సమయం చాలకపోవడం వంటి కారణాలతో గత ఏడాది 76 శాతానికి ఉత్తీర్ణత శాతం పరిమితమైపోయింది. ఈ ఏడాది ఫలితాల శాతం పెరుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే గత ఏడాది పరిస్థితులే పునరావృతమవుతున్నాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సైన్స్ పరికరాల కొరత పట్టి పీడిస్తోంది. దానికి తోడు ఈ ఏడాది 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమం కారణంగా ఈనెల ఒకటి నుంచి జరగాల్సిన ప్రీ ఫైనల్స్ పరీక్షలు వాయిదా పడ్డాయి. ఈ పరీక్షలను ఈ నెలాఖరులో నిర్వహించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇక పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఇలాంటి పరిస్థితిలో ఫలితాలు పెరగటం ప్రశ్నార్థకంగా కనిపిస్తోంది.

సిద్ధమవుతున్న 8 వేల మంది ...

పలమనేరు నియోజకవర్గం పరిధిలో ప్రైవేటు, ప్రభుత్వ కళాశాలల్లో రెండు సంవత్సరాల విద్యార్థులను కలపగా మొత్తం ఎనిమిది వేల మంది విద్యార్థులు ఈ ఏడాది పబ్లిక్ పరీక్షలు రాయనున్నారు. పలమనేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మినహా మిగిలిన చోట్ల ప్రయోగశాలలు పెద్దగా లేవు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు బల్లలు ఏర్పాటు చేయాలని గతంలో ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. కొన్నిచోట్ల బల్లలు లేక నేల మీద పరీక్షలు రాశారు. ప్రీ ఫైనల్స్ రాసిన తర్వాత ఏటా పబ్లిక్ పరీక్షలకు కచ్చితంగా నెల రోజుల వ్యవధి ఉంటుంది. ఈ ఏడాది కేవలం 15 రోజులు మాత్రమే ఉంటుంది. విద్యార్థులు హడావిడిగా ప్రీఫైనల్స్ రాసి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవాల్సి ఉంది.

అన్ని వసతులు కలిగిన కళాశాల

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైన్స్ విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన ప్రయోగశాల అందుబాటులో ఉంది. ఇక్కడ 1,000 మంది విద్యార్థులు ఉండగా 200 మంది సైన్స్ విద్యార్థులు ఉన్నారు. ఇప్పటికే దాతలు కళాశాలకు రూ. కోటి విలువ చేసే భవన సముదాయాన్ని నిర్మించారు. 100 కంప్యూటర్లు అందించారు. రసాయన శాస్త్రానికి సంబంధించి 24 రకాల లవణాలు, ప్రయోగాలకు అవసరమైన రసాయనాలు అందుబాటులో ఉన్నాయి. జువాలజీ, బోటనీ, ఫిజిక్స్ కోసం అవసరమైన పరికరాలు ఉన్నాయి. రాబోయే పరీక్షల కోసం విద్యార్థులకు ప్రస్తుతం ప్రయోగశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.



పలమనేరులో సైన్స్ ప్రయోగాలు చేస్తున్న విద్యార్థులు

అందరికీ బల్లలు తప్పనిసరి

ప్రభుత్వ కళాశాలల్లో అవసరమైన ప్రయోగశాలలకు పరికరాలను కొనుక్కోమన్నాం. అక్కడక్కడ పరికరాలు తక్కువగా ఉన్న మాట వాస్తవమే. ఇందుకోసం కళాశాల నిధుల నుంచి ఖర్చు చేయమని ఆదేశాలు జారీ చేశాం. ఈ ఏడాది ఒక్క విద్యార్థి కూడా నేల మీద కూర్చొని పరీక్ష రాయకూడదు. అందరికి కచ్చితంగా బల్లలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశాం. గత ఏడాది కంటే ఎక్కువ ఉత్తీర్ణత శాతం సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం.

- కృష్ణయ్య, ఆర్ఐవో, తిరుపతి

'ఆనంద లహరి'లో ఆధునిక విద్యాబోధన

మండలంలో అభ్యసన కేంద్రాలు ప్రారంభం

గంగవరం, న్యూస్‌టుడే: పిల్లల్లో సాంకేతిక పరిజ్ఞానంపై ఉన్న మక్కువను గుర్తించిన ప్రభుత్వం ట్యాబ్స్ ద్వారా విద్యాబోధన చేసేందుకు శ్రీకారం చుట్టినట్లు ఎంఈవో శాంతకుమారి తెలిపారు. ఇందుకు ప్రతి మండలంలోనూ సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో మొదటి విడతలో రెండు పాఠశాలలను ఎంపిక చేసినట్లు చెప్పారు. మండల పరిధిలోని కె.బొమ్మనపల్లె, పొన్నమాకుపల్లె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో శనివారం 'ఆనంద లహరి' అభ్యసన కేంద్రాలను ఎంపీపీ కృష్ణమ్మ, ఎంఈవో శాంతకుమారిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాంతకుమారి మాట్లాడుతూ 1, 2 తరగతులకు చెందిన ప్రతి అయిదుగురు విద్యార్థులకు ఒక ట్యాబ్ ద్వారా విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. అంతర్జాలంలో అందుబాటులో ఉండే రైమ్స్, నీతి కథలు, ఇతరత్ర పిల్లలకు బోధిస్తున్నట్లు తెలిపారు. నేటి ఆధునిక యుగంలో చిన్నపిల్లలు చరవాణి, ట్యాబ్స్ వాడకంపై ఎంతో ఆసక్తి చూపుతున్నారని, వారికి ఆసక్తి ఉన్న వాటితోనే విద్యాబోధన చేయటం వల్ల మెరుగైన ఫలితాలు ఉండవచ్చునని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సుబ్రహ్మణ్యం, గీత, ప్రధానోపాధ్యాయులు తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



'ఆనంద లహరి' అభ్యసన కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కృష్ణమ్మ, ఎంఈవో శాంతకుమారి

కుప్పంలో తొలిసారి ఒకే వేదికపై చంద్రబాబు, లోకేష్

● ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి ● ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ పిలుపు

కుప్పం, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 9, 10 తేదీలలో కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు ఆయన వ్యక్తిగత కార్యదర్శి పి.మనోహర్ చెప్పారు. కుప్పంలోని బీసీఎన్ కల్యాణ మండపంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెట్టమెదటిసారి తండ్రీ తనయులు చంద్రబాబు, లోకేష్‌లు కుప్పంలో ఒకే వేదికపై పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కుప్పం నియోజకవర్గంలో రూ.5 కోట్లతో పర్యాటక రంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేశారని చెప్పారు. ననియాలలో 'ఎకో టూరిజం' ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. జింకలు, నెమళ్ల పార్కుల ఏర్పాటుతో పాటు కంగుంది దుర్గం, గుడివంక, మల్లప్ప కొండ, బేటరాయస్వామి కొండ ప్రాంతాలకు ప్యాకేజీ టూరు కింద బస్సును నడపడం, కుప్పం నుంచి హార్సిలీ హిల్స్‌కు బస్సు నడిపేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. ఇప్పటికే ననియాల ఏనుగుల సంరక్షణ కేంద్రాన్ని నాలుగు వేల మందికి పైగా పర్యాటకులు సందర్శించినట్లు వివరించారు. ముఖ్యమంత్రి పర్యటనకు 89 గ్రామపంచాయతీలకు బస్సులను పంపుతామని చెప్పారు. మహిళలు పెద్దఎత్తున తరలి వస్తారని, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు. ముఖ్యమంత్రి అక్కడ మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు గడుపుతారని చెప్పారు. రాత్రికి కుప్పంలోని విశ్రాంతి భవనంలో బస చేస్తారన్నారు. 10న ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారన్నారు. పీఈఎస్ కళాశాల ఆవరణలో జడ్పీ మాజీ ఛైర్మన్‌తో పాటు పార్టీలో చేరేవారికి కండువా కప్పి ఆహ్వానిస్తారని వివరించారు.

అందరి అభివృద్ధే సీఎం ధ్యేయం: శ్రీనివాసులు

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అందరి అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నారని ఎమ్మెల్సీ శ్రీనివాసులు చెప్పారు. కుప్పం నియోజకవర్గంలో ప్రజలను వ్యక్తిగతంగా అభివృద్ధి చేసేందుకు గతంలో ఎన్నడూ లేనివిధంగా రుణాలు మంజూరు చేశారని వివరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన అర్హులు పది వేల మందికి రుణాలు పంపిణీ చేశారన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని సీఎం లక్ష్య సాధనకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రెస్కో ఛైర్మన్ పీఎస్ మునిరత్నం మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలే కాకుండా ప్రజలందరూ కూడా ఆర్థికంగా ఎదగాలని ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టారని చెప్పారు. కులాల వారీగా రాయితీ రుణాలు బ్యాంకుల ద్వారా పొందేందుకు వీలుగా సంబంధిత కార్పొరేషన్లకు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్, బీసీ నాగరాజు, సాంబశివం, చౌడప్ప, మునిరాజు, రాజ్‌కుమార్, చిన్ని, పీసీ రవికుమార్, ఏవీ రవి, తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, ఎమ్మెల్సీ శ్రీనివాసులు, రెస్కో ఛైర్మన్ మునిరత్నం తదితరులు

సమావేశంలో పాల్గొన్న కుప్పం, గుడుపల్లె మండలాల నాయకులు

(Dwaraka) https://t.me/telugudailynews

పలమనేరు

నేడు 'జన్మభూమి'కి మంత్రి అమరనాథరెడ్డి

కొలమాసనపల్లె (పలమనేరు గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని కొలమాసన పల్లె పంచాయతీలో ఆదివారం జరగనున్న 'జన్మభూమి' కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథ రెడ్డి పాల్గొంటారని శనివారం ఎంపీడీవో హుర్మత్ తెలిపారు. అధికారులందరూ నిర్దేశించిన సమయానికి సభ నిర్వహణ స్థలానికి చేరుకోవాలని, అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె కోరారు.



పెంగరగుంటలో పంచాయతీ కార్యదర్శికి అర్జీలు ఇస్తున్న ప్రజలు



సమావేశంలో గ్రామ సమస్యలను ప్రస్తావిస్తున్న పెంగరగుంట సర్పంచి కుప్పయ్య



చౌడిరెడ్డిపల్లెలో సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ కృష్ణమ్మ

(Dwaraka) https://t.me/telugudailynews



పలమనేరులో చంద్రన్న బీమా పత్రం పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు



ముత్తుకూరులో వినతులను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి కేశవరామిరెడ్డి



వి.కోట మండలంలో మాట్లాడుతున్న ఎంపీపీ సులోచన



ఆలపల్లెలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యురాలు రాధమ్మ

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు

జన్మభూమిలో ప్రత్యేక ఆకర్షణగా పిల్లల ఆటపాటలు

పెంగరగుంట (పలమనేరు గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని పెంగరగుంట పంచాయతీలో శనివారం జరిగిన జన్మభూమి కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. ఎన్నిసార్లు అర్జీలు ఇస్తున్నా రేషన్‌కార్డులు మంజూరు కావటం లేదని, పింఛను పొందేందుకు అర్హత ఉన్నప్పటికీ రావట్లేదని, గృహాల మంజూరు చేయడం లేదని... ఇలా పలు సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. పంచాయతీలోని అన్ని గ్రామాల ప్రజలు పెద్దఎత్తున సభకు హాజరయ్యారు. సభ ప్రారంభమైనప్పటి నుంచి అధికారులు షరా మామూలుగా తమ తమ శాఖల నివేదికలు చదువుతూ మధ్యాహ్నం వరకు గడిపేశారు. సర్పంచి కుప్పయ్య మాట్లాడుతూ పలు గ్రామాలలో అంగన్‌వాడీ భవనాలు లేవని, తాగునీటి కొరత ఉందని, పంచాయతీ కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో తరగతి గదుల కొరత వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు చొరవ చూపి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. అర్జీలను ఇవ్వమనగానే పెద్ద ఎత్తున జనం పంచాయతీ కార్యదర్శి వద్ద బారులు తీరారు. చివరగా రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేసి సభను ముగించారు. భోజన విరామానంతరం మండల ప్రత్యేకాధికారి నాగేశ్వరరావు సాధికారమిత్రలుగా ఎంపికైన మహిళలకు వారి విధులు, బాధ్యతల గురించి వివరించారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

పలమనేరు, న్యూస్‌టుడే: 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇస్తామని స్థానిక మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు పేర్కొన్నారు. పట్టణంలోని 21వ వార్డులో శనివారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పుడు తమ దృష్టికి వచ్చే సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకుని అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించడానికి నిధులను కేటాయిస్తామన్నారు. వార్డులో చంద్రన్నబీమా పత్రాలను 10 మందికి, రేషన్‌కార్డులు 14 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కిరణ్, బలరాంకుట్టి, తెదేపా నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

గంగవరం, న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించాలనే సంకల్పంతో అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో విద్యారమ కోరారు. 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని దండపల్లె, చౌడిరెడ్డిపల్లె పంచాయతీ కేంద్రాల్లో గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడచిన నాలుగు విడతల జన్మభూమిలలో పొందని సంక్షేమ ఫలాలను అయిదో విడతలో తప్పకుండా అందించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల అమలులో మాత్రం ముఖ్యమంత్రి రాజీ పడటం లేదన్నారు. ఎవరైనా అర్హులు ఇంకా పింఛను, రేషన్ సరుకులు, ఇతరత్ర వాటి కోసం దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి న్యాయం చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఎంపీపీ కృష్ణమ్మ మాట్లాడుతూ సంక్రాంతి కానుకలను ప్రతి ఒక్కరూ తీసుకుని, పండుగను సంతోషంగా చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, రుణ ఉపశమనపత్రాలు, సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు జయచంద్ర, జడ్పీటీసీ సభ్యులు సోమశేఖరన్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

జన్మభూమి కార్యక్రమం పిల్లల ఆటపాటలతో పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. జన్మభూమిలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రధానపాత్ర పోషించటం గమనార్హం. గ్రామాల్లో వినూత్నరీతిలో వారు చేస్తున్న వివిధ సాంస్కృతిక, జానపద నృత్య ప్రదర్శనలు, ముగ్గుల పోటీలు, అవగాహన ర్యాలీల కారణంగా ప్రతి గ్రామంలోనూ ముందస్తు సంక్రాంతి వేడుకలు కనిపిస్తున్నాయి. మండల పరిధిలోని కురప్పల్లె పాఠశాలకు చెందిన విద్యార్థులు జన్మభూమి ఆకారంలో పడుక్కొని వినూత్న ప్రదర్శన ఇచ్చారు. కీలపట్లలో చిన్నారులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

'చంద్రన్న బీమా పేద ప్రజలకు వరం'

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'చంద్రన్న బీమా' పథకం పేద ప్రజలకు వరంలా మారిందని జడ్పీటీసీ సభ్యురాలు రాధమ్మ పేర్కొన్నారు. మండలంలోని ఆలపల్లె, కంభంపల్లె పంచాయతీల్లో శనివారం జరిగిన 'జన్మభూమి- మాఊరు' గ్రామసభల్లో ఆమె పాల్గొన్నారు. బీమా పొందిన వ్యక్తులు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షల వరకు చెల్లిస్తున్నట్లు తెలియజేశారు. 50ఏళ్లలోపు వ్యక్తులు సాధారణ మరణం పొందినా రూ.2 లక్షల పరిహారం లభిస్తుందని చెప్పారు. అసంఘటిత కార్మికులు, గ్రామీణ ప్రాంత కూలీలు ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామసభలలో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజగోపాలరావు, ఇన్‌ఛార్జి తహసీల్దారు కుమారస్వామి, వివిధ శాఖల అధికారులు, స్థానిక సర్పంచులు సుబ్రహ్మణ్యంరెడ్డి, నాగరాజు, తెదేపా మండల అధ్యక్షుడు కిషోర్‌గౌడు, నాయకులు సుబ్రహ్మణ్యం, జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధికి పెద్దపీట

వి.కోట, న్యూస్‌టుడే: గ్రామీణాభివృద్ధికి తెదేపా తొలి ప్రాధాన్యత ఇచ్చి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎంపీపీ సులోచన పేర్కొన్నారు. మండల పరిధిలోని ముదరందొడ్డి, యాలకల్లు పంచాయతీ కేంద్రాల్లో శనివారం 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో బడి బయట ఉన్న విద్యార్థులను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పడానికి కృషి చేస్తామన్నారు. ప్రతి పంచాయతీ కేంద్రంలోను చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచంతోపాటు, పంచాయతీలకు అదనపు ఆదాయాన్ని సమకూర్చవచ్చన్నారు. పంట సంజీవని కుంటల ఆవశ్యకత గురించి రైతులకు తెలియజేసి ప్రతి రైతు పొలంలో నిర్మించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో ప్రసూతి మరణాల నివారణకు అందరు ముందుకు రావాలన్నారు. అనంతరం ముదరందొడ్డి గ్రామంలో దళితులకు శ్మశానవాటిక సమస్య, ఎస్సీ కాలనీలో మౌలిక వసతులపై ప్రజలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ముదరందొడ్డిలో 413, యాలకల్లులో 231 వినతులు అందాయని ఎంపీడీవో బాలాజీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రామచంద్రనాయుడు, జడ్పీటీసీ సభ్యురాలు నాగవేణి, జన్మభూమి కమిటీ సభ్యులు రంగనాథ్, సోము, గంట్లప్ప, సర్పంచులు బాబురావు, రామలింగమ్మ, ఎంపీటీసీలు సుబ్రహ్మణ్యం శెట్టి, సుజాత, చిన్నక్క, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రత్యేకాధికారి అసహనం

అవగాహన కల్పించాలని అధికారులకు సూచన

ముత్తుకూరు (పెద్దపంజాణి), న్యూస్‌టుడే: మరుగుదొడ్ల నిర్మాణాలపై పలమనేరు నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేకాధికారి కేశవరామిరెడ్డి అసహనం వ్యక్తం చేశారు. మండలంలోని ముత్తుకూరు, లింగాపురం గ్రామ పంచాయతీల్లో శనివారం 'జన్మభూమి- మాఊరు' గ్రామ సభలు నిర్వహించారు. ముత్తుకూరులో గ్రామసభను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్మాణంలో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించారు. ప్రజలను చైతన్యవంతులను చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపడంలేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబానికి వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలని, ప్రజలను చైతన్యవంతం చేసి వంద శాతం నిర్మాణాలు పూర్తి చేయించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని సూచించారు. గ్రామసభల్లో మండల ప్రత్యేకాధికారి మల్లికార్జునరెడ్డి, ఎంపీపీ మురళీకృష్ణ, జడ్పీటీసీ సభ్యురాలు సులోచన, ఎంపీడీవో వెంకటరత్నం, తహసీల్దారు సురేంద్ర, ఎంఈవో హేమలత, వ్యవసాయాధికారి పరమేశ్వరి, ట్రాన్స్‌కో ఏఈ ఉమాపతి, మండల తెదేపా అధ్యక్షుడు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి మురహరిరెడ్డి, జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి భానుప్రతాప్‌రెడ్డి, సర్పంచులు ఇందిరమ్మ, పార్వతమ్మ, ఎంపీటీసీ సభ్యుడు వెంకటప్ప, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

తప్పిన భారీ ప్రమాదం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణానికి 5 కి.మీ. దూరంలోని ఆర్టీవో చెక్‌పోస్టు వద్ద ట్రాక్టర్లను తరలిస్తున్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. వెనుక ఉన్న లారీ అదుపు తప్పడంతో ఈ ప్రమాదం జరిగింది. పక్కనే ఉన్న నివాసాల మీదకు దూసుకెళ్లాల్సిన లారీ... ముందున లారీ అడ్డుగా ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పింది. దీనితో ఆ ప్రాంతవాసులు ఊపిరి పీల్చుకున్నారు. శనివారం ఉదయం నాలుగో నంబరు జాతీయ రహదారి మీద పలమనేరు-కుప్పం క్రాస్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రెండు వాహనాలు ఢీకొన్న దృశ్యం



పలమనేరు

మంజునాథ:	2 కంట్రీస్
రంగమహల్:	హలో
పద్మశ్రీ:	ఎంసీఏ
వి.వి.మహల్:	ఒక్క క్షణం



TET - I & TET - II
అవనిగడ్డ ప్యాకల్టీలచే SGT, All SA, PANDITS లకుFRESH బ్యాచ్ (D&E)
ఉదయము, సాయత్రము క్లాస్‌లు జరుపబడును
అవనిగడ్డ విక్టరీ DSC అకాడమి
జౌళివీధి, ఇండియన్ బ్యాంక్ దగ్గర, పలమనేరు
7207777828, 9502489993

8008535328 80082 34889 8008224529 8008535330 1800-425-8888 ఉచితంగా

పీలేరు

5కే రన్ నిర్వహించండి

కలకడ, న్యూస్‌టుడే : మండలంలోని ఆయా ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల పరిధిలో ఆదివారం ఉదయం 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎంపీడీవో ధనలక్ష్మి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఆయా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 5కే రన్ నిర్వహించిన అనంతరం పాఠశాలల్లో విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించాలన్నారు. సమావేశంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు దూదేకుల ముస్లిం సంఘం ఆత్మీయసదస్సు

కలికిరి, న్యూస్‌టుడే : స్థానిక భారత కల్యాణ మండపంలో పీలేరు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డికి సంఘీభావంగా ఆదివారం దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సమావేశంలో దూదేకుల ముస్లింలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రవేశపరీక్షకు సర్వం సిద్ధం

కలికిరి, న్యూస్‌టుడే : చిత్తూరు జిల్లా కలికిరి సైనిక పాఠశాలలో 2017-18 విద్యాసంవత్సరానికి 6,9 తరగతుల్లో ప్రవేశం పొందడానికి ఆదివారం నిర్వహించే రాత పరీక్షలకు ఏర్పాట్లు పూర్తిచేశామని సైనిక పాఠశాల ప్రధాన అధ్యాపకులు కెప్టెన్ సైమన్‌జేవియర్ శనివారం తెలిపారు. 6వ తరగతిలో 70, 9వ తరగతిలో 3 సీట్లకుగాను మొత్తం 3061 మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. వీరిలో ఆరోతరగతికి సంబంధించి 2574 మంది, తొమ్మిదో తరగతికి సంబంధించి 466 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 7 కేంద్రాలుగా అఖిల భారత సైనిక పాఠశాలల ప్రవేశపరీక్షలు జరుగుతాయని తెలిపారు. కలికిరి సైనిక పాఠశాల కేంద్రంగా 499, నెల్లూరు కేంద్రంగా 136, తిరుపతి కేంద్రంగా 718, ఒంగోలు కేంద్రంగా 288, కర్నూలు కేంద్రంగా 710, కడప కేంద్రంగా 454, అనంతపురం కేంద్రంగా 256 మంది అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి ఉందని పేర్కొన్నారు. ఆయా పరీక్షకేంద్రాల పరిధిలోని డీఈవోల, రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో నియమించిన ఉపాధ్యాయులు ఇన్విజిలేటర్లుగా వ్యవహరిస్తారు.

నిధులు దండి.. పనులే మొండి

- నిర్మాణాలకు ముందుకు రాని గుత్తేదారులు
- మురుగుతున్న రూ.1.70 కోట్ల నిధులు
- దుస్థితిలో పీలేరు డిగ్రీ కళాశాల



పైకప్పు లేని ఓపెన్ ఆడిటోరియం

పీలేరు ఆర్ఎస్ మెయిన్, న్యూస్‌టుడే : ప్రభుత్వ విద్యాసంస్థల్లో వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నా వాటిని సకాలంలో వినియోగించడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నందున లక్ష్యం నెరవేరడం లేదు. కేటాయించిన నిధులు గిట్టుబాటు కావన్న ఉద్దేశంతో పనులు చేసేందుకు గుత్తేదారులు ముందుకు రావడం లేదు. దీంతో ఏడాది నుంచి పీలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు మంజూరైన రూ.1.70 కోట్ల నిధులు మురుగుతున్నాయి.

❖ పీలేరు డిగ్రీ కళాశాలకు రాష్ట్రీయ ఉచ్చితార్ శిక్ష అభియాన్ (రూసా)లో రూ.రెండు కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఇందులో రూ.60 లక్షలకు సంబంధించిన సామగ్రిని ప్రభుత్వమే సరఫరా చేసి వాటిని డిగ్రీ కళాశాలలో నెలకొల్పారు. ఇందులో ఫైబర్‌గ్రిడ్‌కు రూ.2,89,825, వీడియోలకు రూ.4.80 లక్షలు, బయోమెట్రిక్ యంత్రాలకు రూ.1,59,929, సోలార్‌కు రూ.9,95,000, డిజిటల్ తరగతుల ఏర్పాటుకు రూ.37,65,699 ఖర్చుచేశారు. ఈ సామగ్రిని అధ్యాపకులు, విద్యార్థులు ఉపయోగిస్తున్నారు. మిగిలిన నిధులు రూ.1.40 లక్షలకు సంబంధించిన పనులు మాత్రం జాప్యం అవుతున్నాయి. ఇందులో రూ.70 లక్షలు కొత్త నిర్మాణాలు ఫిజికల్ ఎడ్యుకేషన్ బ్లాక్, రెండు అదనపు తరగతి గదులు, కొత్త మరుగుదొడ్లు, వాహనాల పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాల్సి ఉంది. అలాగే మరో రూ.70 లక్షలు మరమ్మతులకు వినియోగించాల్సి ఉంది. ఇందులో కూడా కళాశాలలో ఉన్న ఓపెన్ ఆడిటోరియానికి రూఫింగ్, ఫలహారశాలకు పైకప్పు, ప్రస్తుతం ఉన్న కళాశాల భవనాల్లో దిగువభాగంలో ఉన్న తరగతి గదుల్లో చిన్నచిన్న మరమ్మతులు చేయాలి. కళాశాలలో ఉన్న ఓపెన్ ఆడిటోరియంలో ప్రస్తుతం కార్యక్రమాలు నిర్వహించాలంటే అద్దెకు షామియానాలు తీసుకువచ్చి నీడ ఏర్పాటు చేస్తున్నారు. అదే ఆడిటోరియంలో రూఫింగ్ వేయిస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం కుదురుతుంది. అలాగే విద్యుత్ పనులు, సెమినార్ హాలు, బాలికలు వేచి ఉండు గది, సైన్సు ప్రయోగశాల, సైకిల్‌స్టాండ్‌లో పూర్తి స్థాయి మరమ్మతులు చేయాల్సి ఉంది. పంచాయతీరాజ్‌శాఖ నిధుల్లో ముఖ్యమంత్రిగా నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ఉన్నపుడు కళాశాల ప్రాంగణంలో వసతిగృహం నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరయ్యాయి. కానీ నిర్మాణం స్తంభాల వరకు వేసి వదిలేశారు. దీనిగురించి ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. వసతిగృహం నిర్మాణం పూర్తి కానందున విద్యార్థినులు ప్రస్తుతం కిలోమీటరు దూరంలోని ఉన్నత పాఠశాల బాలికల వసతిగృహంలో ఉంటూ కళాశాలకు వస్తున్నారు. మధ్యాహ్నం సమయాల్లో విద్యార్థినులు కళాశాల నుంచి వసతిగృహానికి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటోంది. ప్రభుత్వం నిధులు మంజూరుచేసినా వాటిని సకాలంలో వినియోగించి పనులు చేయడంలో జాప్యం అవుతుండటంతో విద్యార్థులు నిరాశ చెందుతున్నారు. అధికారులు చర్యలు తీసుకుని నిధులను సత్వరమే వినియోగించి మౌలిక వసతులు సమకూరేలా చూడాలని వారు కోరుతున్నారు.



పీలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల



పూర్తి కాని బాలికల వసతిగృహం



❖ కళాశాలలో మౌలిక వసతుల కల్పన కోసం మంజూరైన నిధుల్లో రూ.60 లక్షలు వ్యయం చేసి సామగ్రి సమకూర్చారు. విద్యార్థినుల వసతిగృహం పూర్తి చేసేందుకు అదనంగా మంజూరైన రూ.30 లక్షలతో త్వరలో పనులు ప్రారంభిస్తామని పంచాయతీరాజ్‌శాఖ ఇంజినీర్లు చెబుతున్నారు. ఎటొచ్చీ రూసా నిధులు రూ. లక్షలు ఖర్చుచేసి పనులు చేయడంలోనే జాప్యం జరుగుతోంది. నిధులు మురిగిపోక ముందే సద్వినియోగం చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను కోరాం. **- జి.రామకృష్ణ, ప్రిన్సిపల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పీలేరు**



జీవ ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

జీవ ఎరువులతో భూమికి ఆరోగ్యం

తలపుల (పీలేరు గ్రామీణ), న్యూస్‌టుడే : జీవ ఎరువుల వినియోగంతో అధిక దిగుబడితో పాటు భూమికి ఆరోగ్యకరమైన లక్షణాలు చేకూరుతాయని ఆత్మ ఏవో జ్యోత్స్న అన్నారు. శనివారం తలపుల గ్రామానికి చెందిన మస్తాన్ అనే రైతు పొలంలో జీవ ఎరువుల వినియోగాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అజోస్పైరిల్లమ్, ఫాస్ఫరస్ బ్యాక్టీరియల్ ఇనాక్యులెంట్ వినియోగంతో ఘన రూప జీవ ఎరువులను ఎలా తయారు చేసుకోవాలో రైతులకు వివరించారు. ఈ ఎరువులతో భూమిలో లభ్యం కాని భాస్వరాన్ని మొక్కలకు అందజేయవచ్చని వివరించారు. కార్యక్రమంలో ఏవో కరుణాకర్‌రెడ్డి, ఏఈవోలు పురుషోత్తం, నరేష్ పాల్గొన్నారు.

క్రమశిక్షణ ఉంటే భవిష్యత్తులో రాణిస్తారు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో క్రమశిక్షణ ఉంటే భవిష్యత్తులో బాగా రాణిస్తారని స్థానిక ప్రభుత్వ పీవీసీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మురళి అన్నారు. గతంలో ఇక్కడ విద్యార్థిగా చదువుకున్న అవినాష్ క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదువుకుని ఇటీవల అమెరికాలో ఉద్యోగం పొందాడు. ఆయన తొలి జీతంలో చదువుకున్న పాఠశాలకు కొంత మొత్తాన్ని అందించాలని తలచి తన తల్లి ఉపాధ్యాయిని సుధారాణి చేతులమీదుగా రూ.10వేలు శనివారం పాఠశాల హెచ్‌ఎం మురళికి అందించారు. ఈ నిధులను శుద్ధ జలాలకు వినియోగించాలని కోరారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలను.. జన్మనిచ్చిన తల్లిదండ్రులను గుర్తు పెట్టుకున్న వారు జీవితంలో అవినాష్ మాదిరిగా రాణిస్తారని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగ, విద్యార్థులు పాల్గొన్నారు.



హెచ్‌ఎం మురళికి రూ.10వేల ఆర్థికసహాయాన్ని అందిస్తున్న ఉపాధ్యాయురాలు సుధారాణి

బహిరంగ మలవిసర్జనను నిర్మూలిద్దాం

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : గ్రామాల్లో బహిరంగ మలవిసర్జనను పూర్తిస్థాయిలో నిర్మూలిద్దామని పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎస్సై వెంకటేష్ అన్నారు. శనివారం మండలంలోని జర్రావారిపల్లె పంచాయతీ వడ్డిపల్లెలో నిర్మాణదశలో ఉన్న మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జనను రూపుమాపాలని, ఇళ్ల వద్ద విరివిగా ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మరుగుదొడ్లను నిర్మించుకోవాలని గ్రామస్థులకు సూచించారు. పంచాయతీలో 436 ఇళ్లు ఉన్నాయని, ఇందులో 226 మంది మరుగుదొడ్లు లేవని గుర్తించామన్నారు. 122 మంది మరుగుదొడ్లు వివిధ దశల్లో నిర్మించుకుంటున్నారన్నారు. 78 మంది పూర్తిస్థాయిలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసుకుని వినియోగంలోకి తెచ్చుకున్నారన్నారు. పంచాయతీలో 30 మరుగుదొడ్ల నిర్మాణపనులు ప్రారంభం కావాల్సి ఉందని, త్వరలోనే వాటిని ప్రారంభించేందుకు తాము చర్యలు చేపట్టామన్నారు. మరుగుదొడ్ల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, త్వరితగతిన నిర్మించుకునేందుకు వారికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ఎస్సై వెంకటేష్

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

పొట్టేకులవారిపల్లె (కలికిరి గ్రామీణ), న్యూస్‌టుడే : ఇళ్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దూరమవుతాయని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుధాకర్ తెలిపారు. శనివారం స్థానిక పొట్టేకులవారిపల్లెలో తాగునీటి పథకం, రామాలయం, అంగన్‌వాడీ కార్యాలయ పరిసరాల్లో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత ప్రాంతాల్లో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను, చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత వల్ల కలిగే ప్రయోజనాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రెడ్డెప్ప, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.



తాగునీటి ట్యాంకు వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



అంగన్‌వాడీ కార్యకర్తలకు పంకాలు, ట్యూబ్‌లైట్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

పంకాల పంపిణీ

కలకడ, న్యూస్‌టుడే : మండలంలోని ఎనుగొండపాళెం పంచాయతీ పరిధిలోని ఉన్న 5 అంగన్‌వాడీ కేంద్రాలకు సర్పంచి నాగమల్లమ్మ ఉచితంగా పంకాలు, ట్యూబ్‌లైట్లు ఇచ్చారు. ఆయా కేంద్రాల కార్యకర్తలకు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ తిరుపతినాయుడు, ఎంపీపీ శ్యామల, ప్రత్యేకాధికారి గోపిచంద్ చేతులమీదుగా కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి అంగన్‌వాడీల అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు.

వెంకట్రమణ మృతికి నివాళి

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : పట్టణానికి చెందిన శ్రీ కృష్ణదేవరాయ బలిజ సంఘంలో నాయకుడు వెంకట్రమణ (93) మృతికి పలువురు ప్రజాప్రతినిధులు నివాళులు అర్పించారు. వయోభారంతో ఆయన అనారోగ్యానికి గురై శనివారం మృతి చెందారు. గతంలో సంఘం నాయకుడిగా కాపుల హక్కులపై దశాబ్దాల పాటు పోరాటం చేశారు. ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి మృతుడి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ మాజీ ఛైర్మన్ కంభం నిరంజన్‌రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ కోసూరి చంద్రమౌళి, వైకాపా జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు శ్రీధర్ రాయల్, సర్పంచి రాజేంద్రచారి, నాయకులు పీవీ నారాయణ పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

పీలేరు

అలరించిన సంగీత కచేరి

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : పీలేరు నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం రాత్రి పీలేరులో నిర్వహించిన త్యాగరాజస్వామి పదో సంగీత మహోత్సవ కార్యక్రమం అలరించింది. ఉదయం త్యాగరాజస్వామి చిత్రపటాన్ని పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం రాత్రి పీలేరుకు చెందిర కంచి కామకోటి పీఠం ఆస్థాన్ విద్వాన్ ఆంధ్ర రత్న అవార్డు గ్రహీత యర్రయ్య ఆధ్వర్యంలో శాక్సాఫోన్ కచేరి నిర్వహించారు. అవార్డు గ్రహీత తిరుపతికి చెందిన ఊట్లవారిపల్లె మునిరత్నం ఆధ్వర్యంలో నిర్వహించిన డోలు వాయిద్యం అలరించింది.



అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు : నల్లారి



ఖండ్రిక జన్మభూమిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



తలపులలో లబ్ధిదారులకు చంద్రన్నబీమా మంజూరు పత్రాన్ని అందజేస్తున్న బాబురెడ్డి తదితరులు

కలకడ, న్యూస్‌టుడే : రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తామని తెదేపా నియోజక వర్గ ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఎనుగొండపాళెం పంచాయతీ దిగువపాళెంలో సర్పంచి నాగమల్లమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నియోజక వర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కాగృహాలు మంజూరు చేయిస్తానని అన్నారు. అధికారులతో పాటు ప్రజాప్రతినిధులూ గ్రామసభకు వస్తున్నారని, సమస్యలను అధికారుల దృష్టికి తెస్తే పరిష్కారమవుతాయని అన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఓట్లు వేయించుకుని వెళ్లారని అన్నారు. వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో అన్నీ అబద్ధాలే చెబుతున్నారని ప్రజలు గమనించాలన్నారు. భూముల వివరాలు ఆన్‌లైన్ చేయడంలో రెవెన్యూ అధికారులు అలసత్వం వహిస్తున్నారని, గ్రామానికి పశువువైద్యం కోసం ఏర్పాటుచేసిన గోపాలమిత్ర అందుబాటులో లేరని.. సక్రమంగా వైద్యసేవలు అందించడం లేదని ప్రజలు వాపోయారు. నియోజక వర్గ ప్రత్యేకాధికారి గోపిచంద్ స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం తెదేపా నాయకులు తిరుపతినాయుడు, శ్యామల, రవిప్రకాశ్, వెంకట్రమణనాయుడు, అధికారులు మాట్లాడారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు చంద్రన్న సంక్రాంతి కానుకలు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు పంపిణీ చేశారు. నియోజక వర్గ ప్రత్యేకాధికారి గోపిచంద్, మాజీ ఎమ్మెల్యే శ్రీనాథరెడ్డి, నాయకులు ప్రభాకర్‌నాయుడు, వెంకట్రమణనాయుడు, కాంతారావు, కృపాకర్‌రెడ్డి, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

తలపుల (పీలేరు గ్రామీణ) : మండలంలోని తలపులలో జరిగిన గ్రామసభకు తరలివచ్చిన జనం వారి సమస్యలను అర్జీల రూపంలో పాలకులు, అధికారులకు ఇచ్చి పరిష్కారం చేయాలని మొరపెట్టుకున్నారు. అధికారులు రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు, డ్వాక్రా సంఘాల రుణాలకు రాయితీ వడ్డీ, చంద్రన్నబీమా మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాబురెడ్డి, కేశవర్దన్, రజియా, రెడ్డిబాషా, విజయకుమారి, అబ్బవరం అమరనాథరెడ్డి, మస్తాన్, నాగిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



కలకడ గ్రామసభలో మాట్లాడుతున్న నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి



గ్యారంపల్లె గ్రామసభలో చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న చింతగింజల శ్రీరామ్

పల్లవోలు (కలికిరి గ్రామీణ) : పల్లవోలు పంచాయతీ కార్యాలయంలో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో ఇందిర, తహసీల్దారు నటరాజ్ ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని, అర్హులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగభూషణంరెడ్డి, సర్పంచి షాబుద్దీన్, మండల కన్వీనరు నిజాముద్దీన్, జన్మభూమి కమిటీ సభ్యులు ఇస్మాయిల్, అధికారులు పాల్గొన్నారు.

సంగసముద్రం, ఖండ్రిక (గుర్రంకొండ) : మండలంలోని సంగసముద్రం సర్పంచి లక్ష్మిదేవి, ఖండ్రిక సర్పంచి జరినాబేగం అధ్యక్షతన ఆయా పంచాయతీలలో జన్మభూమి మాఊరు గ్రామసభలు జరిగాయి. ఈ సభల్లో ఇన్‌ఛార్జి ఎంపీడీఓ దివాకర్‌రెడ్డి పాల్గొన్నారు. అభివృద్ధి గురించి నివేదిక చదివి వినిపంచారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శివప్రసాద్, తహసీల్దారు రవిచంద్రన్, ఇతర అధికారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

గ్యారంపల్లె (కంభంవారిపల్లె) : మండలంలోని సొరకాయలపేట, గ్యారంపల్లె గ్రామాల్లో జన్మభూమి మాఊరు గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా గ్యారంపల్లెలో తెదేపా జిల్లా ప్రచార కార్యదర్శి చింతగింజల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంత్రి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు శ్రీనివాసులు, నరసింహారెడ్డి, వెంకట్రమణారెడ్డి, మండల ప్రత్యేకాధికారి రామ్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో రామచంద్ర, తహసీల్దార్ రాము, ఎస్ఐ శివకుమార్, వ్యవసాయాధికారిణి శ్రావణి, వైద్యాధికారిణి మానస, పశువైద్యాధికారి శ్రీధర్, వెలుగు ఏపీయం అనూరాధ పాల్గొన్నారు.

రాజశ్రీ పీలేరు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు

E.A.No.112/17 - OEP: 20/2011 - O.S.No.173/1981

డిక్రీ హోల్డర్స్- వాదులు: జి. కేశవరెడ్డి (Died) & Others

జడ్జిమెంట్ డెట్టార్స్- ప్రతివాదులు: సయ్యద్ గఫూర్ సాహెబ్ (Died) & Others

నోటీస్ to 23వ రెస్పాండెంట్

To: శ్రీమతి షేక్ రఫీనా, W/o. ఎస్. అలీమ్, అరుణమ్మకాలని, తుమ్మలగుంట, Bypass Road, Near Check Post, తిరుపతి.

పై దావానందు పై కోర్టు ఎదుట నీవు హాజరు అవుటకు **19.01.2018** తేదీకి వాయిదా ఉన్నది. పై తేదీన ఉదయం 10.00 గంటలకు మీరు హాజరుకానిచో మీ పరోక్షములో దావా తీర్మానించబడును.


"By order of the Court"

B.CHANDRASEKHAR REDDY, B.Com., LL.B.

Advocate for D.Hr., Piler.

రైల్వే ఉద్యోగులకు వైద్యసేవలు

పీలేరు ఆర్ఎస్ మెయిన్, న్యూస్‌టుడే : పీలేరు రైల్వేస్టేషన్‌లో శనివారం ఉదయం నుంచి సాయంత్రం ఐదుగంటల వరకు రైల్వే ఉద్యోగులకు రైల్వేకు చెందిన సహాయ ప్రధాన వైద్యాధికారి రమాదేవి దేశాయి ఆధ్వర్యంలో ఉచిత వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా రమాదేవి దేశాయి మాట్లాడుతూ ఏటా రైల్వే ఉద్యోగులకు రైల్వేస్టేషన్‌లో వైద్యశిబిరాలు నిర్వహించి వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు అందచేస్తామని చెప్పారు. శిబిరంలో ఎవరికైనా తీవ్రమైన వ్యాధి ఉన్నట్లు గుర్తిస్తే మెరుగైన వైద్యం కోసం గుంతకల్లు, సికింద్రాబాదులోని రైల్వే ఆసుపత్రులకు సిఫారసు చేస్తామని అక్కడ కూడా వ్యాధి నయం కానిపక్షంలో ఉన్నతాధికారుల అనుమతిలో అపోలో, యశోద ఆసుపత్రులకు కూడా పంపుతామని వివరించారు. శిబిరంలో సీటీఎం నుంచి పులిచెర్ల వరకు రైల్వేస్టేషన్లలో పనిచేస్తున్న ఉద్యోగులు వైద్యసేవలు పొందారు. వైద్యపరీక్షల్లో చీఫ్ మ్యాట్రన్ లత, సహాయ రైల్వే మేనేజర్లు ప్రతాప్, కరుణాకర్, యర్రయ్య, ఆంజి, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



పీలేరు

షుకూర్:	ఎంసీఏ
అజంతా:	ఒక్క క్షణం
ఎస్వీమహల్:	హలో
ఎస్వీడీలక్స్:	మెంటల్ మదిలో

కలికిరి

విష్ణు:	టూ కంట్రీస్
ప్రసాద్:	ఎంసీఏ

మదనపల్లె

ఎఎస్ఆర్:	మరణశాసనం
సిద్ధార్థ:	హలో
శ్రీకృష్ణా:	2 కంట్రీస్
సాయిచిత్ర:	ఒక్క క్షణం
సునీల్:	జుమాంజి
మినీసిద్ధార్థ:	అమెజాన్
ఎంఎస్ఆర్:	సారథి
రవి:	ఎంసీఏ

నిందితుల అరెస్టు - ద్విచక్రవాహనం స్వాధీనం

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : ఇద్దరు నిందితుల అరెస్టుతోపాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్న సంఘటన కలకడ మండలంలోని నడిమిచెర్ల కొత్తపల్లెలో శనివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. నడిమిచెర్లకు చెందిన కిరణ్‌కుమార్ (22), నాగేంద్ర (22) కలిసి ద్విచక్రవాహనంలో శనివారం అక్రమంగా 20 మద్యం సీసాలను తరలిస్తుండగా గ్రామ శివార్ల ప్రాంతంలో స్థానిక ఎక్సైజ్ సీఐ ధీరజ్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి పట్టుకున్నారు. మద్యాన్ని, ద్వి చక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు. అలాగే వీరికి సహకరించిన ఇదే ప్రాంతానికి చెందిన కరుణాకర్‌బాబు (45)పై కూడా కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై విజయకుమార్, ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

కలికిరి గ్రామీణ, న్యూస్‌టుడే : కలికిరి పట్టణంలో జూదం ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై పురుషోత్తమరెడ్డి తెలిపారు. శనివారం కొత్తపేటవీధిలో జూదం ఆడుతున్న జూదరులపై సిబ్బందితో కలిసి దాడిచేసి అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. వారినుంచి రూ. 19,280 స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.

పుష్పపల్లకిపై ఊరేగింపు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : పట్టణంలోని కోనేటివీధిలో వెలసిన శ్రీశబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం పెద్దపూజ కార్యక్రమాన్ని అయ్యప్పమాల దీక్షాపరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి అయ్యప్పస్వామికి విశేష పూజలు, పడిపూజ, హోమాలు జరిగాయి. తదుపరి పుష్పపల్లకిపై అయ్యప్పస్వామిని అధిష్ఠింప జేసి వాల్మీకిక్షేత్రంలోని నాలుగు మాడ వీధుల్లో ఊరేగించారు.



ఊరేగుతున్న అయ్యప్పస్వామి

ఈ సందర్భంగా వందలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈనాడు దినపత్రిక కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8008535328 80082 34889

ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచినవారు 8008224529 8008535330

1800-425-8888 ఈనాడు టోల్ ఫ్రీ కు ఉచితంగా ఫోన్ చేయండి

ప్రతిరోజు ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

(Dwaraka) https://t.me/telugudailynews

పుంగనూరు



కరాటేలో ప్రతిభ చూపిన విద్యార్థులతో కరాటే మాస్టర్లు

పుంగనూరు విద్యార్థుల ప్రతిభ

పుంగనూరు, న్యూస్‌టుడే : పట్టణంలోని మోరల్ విజన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ముంబైలో నిర్వహించిన 29వ జాతీయస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చాటారని కరాటే మాస్టరు సదాశివ తెలిపారు. గత నెల 30, 31 తేదీల్లో అఖిల భారత కరాటేసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఈ పాఠశాలకు చెందిన హనీఫ్ కటా విభాగంలో ప్రథమ, కుమితేలో తృతీయ, తేజేష్ కుమార్ కటా విభాగంలో ద్వితీయ, తరుణ్‌కుమార్ కటా విభాగంలో తృతీయస్థానం సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరాటే సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.రామచంద్ర, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారని పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బెంగళూరు రోటరీక్లబ్ సభ్యులు వెంకటనారాయణ

సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తాం

సోమల, న్యూస్‌టుడే : సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేసేందుకు కృషి చేస్తామని బెంగళూరు లయన్స్‌క్లబ్ సభ్యులు వెంకటనారాయణ, డా.ప్రభాకర్‌రావ్, రాజారెడ్డి, సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొన్ని సంవత్సరాలుగా మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు. ఈ సమస్యను కళాశాల అధ్యాపకులు రోటరీక్లబ్‌వారి దృష్టికి తీసికెళ్లారు. స్పందించిన బెంగళూరుకు రోటరీ క్లబ్‌వారు ఉచితంగా రూ.4.5లక్షలతో మరుగుదొడ్లు నిర్మించారు. రోటరీక్లబ్ సభ్యులు మరుగుదొడ్లను శనివారం ప్రారంభించి కళాశాలకు అప్పగించారు. అనంతరం జరిగిన సమావేశంలో లయన్స్‌క్లబ్ సభ్యులు రాజేంద్రరాయ్, నవీన్, బాలచంద్రలు మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదవి కళాశాలకు మంచిపేరు తేవడంతోపాటు, కన్నవారి కలలు నిజం చేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ దుర్గారావ్, అధ్యాపకులు శ్రీనివాసులు, గౌతమ్, శ్రీనివాసులు, సత్యనారాయణ, గీతాంజలి, శివయ్య, పుష్పకుమార్, నాగరత్నమ్మ, సుధ, వెంకటచలమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రొంపిచెర్లలో నిరసన దీక్ష చేస్తున్న ఎంఆర్‌పీఎస్ కార్యకర్తలు

మంద క్రిష్ణమాదిగ అరెస్టు తగదు

రొంపిచెర్ల, న్యూస్‌టుడే : ఎస్సీ కేటగిరిలోని 54 ఉపకులాలకు సమన్య న్యాయం చేయాలని దీక్ష చేస్తున్న మంద క్రిష్ణమాదిగను తెలంగాణ ప్రభుత్వం అరెస్టు చేయడం తగదని మండల ఎంఆర్‌పీఎస్ నాయకుడు సుభాష్ అన్నారు. ఇందుకు నిరసనగా మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రస్తుతం శాంతియుతంగా దీక్ష చేస్తున్నామని ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు మారకుంటే తీవ్రస్థాయిలో మాదిగలు స్పందిస్తామని అన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు ఎంఆర్‌పీఎస్‌కు అన్యాయం చేస్తున్నాయని అన్నారు. మంద క్రిష్ణమాదిగను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో ఎస్.వి.రమణ, శ్రీరాములు, వై.రమణ, చంద్రయ్య, సిద్ధయ్య, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ముగ్గుల పోటీలు

చౌడేపల్లె, న్యూస్‌టుడే : స్థానిక మృత్యుంజయేశ్వరస్వామి ఆలయం వద్ద ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు సీడీపీవో సరస్వతి శనివారం తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాలలోపు వయసున్న మహిళలు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి కలవారు ఐసీడీఎస్ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

పొంచిఉన్న విద్యుత్ ముప్పు

‘ఈనాడు-వాట్సాప్’నకు సమస్యల వెల్లువ

స్తంభాన్ని తొలగించాలి



సమస్య : పట్టణ పరిధిలోని పుంగమ్మ చెరువు కట్టపై పురపాలక అధికారులు ఏర్పాటుచేసిన పార్కులో విద్యుత్తుస్తంభాన్ని మార్చుచేయాలి. హైవోల్టేజి విద్యుత్తు తీగలు గల ఈ స్తంభం కింది భాగంలోనే చింతచెట్టు ఉంది. ఈ చెట్టుకొమ్మలకు విద్యుత్తు తీగలు తాకుతున్నాయి. పెను ప్రమాదం సంభవించక ముందే స్తంభాన్ని మార్చాలి.

- రమణ, బ్రాహ్మణవీధి

సమాధానం : క్షేత్రపరిశీలన జరిపి ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలను చేపడతాం.

- శశిధర్, ఏఈ, ట్రాన్స్‌కో, పుంగనూరు

దుస్థితిలో వంటగది



సమస్య : పట్టణంలోని ఎస్ఎస్‌పేటలోని పురపాలక పాఠశాల విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన తయారీకి వంటగది లేదు. దీంతో నిర్వాహకులు పురపాలక పంపుహౌస్‌లో వంట తయారు చేస్తున్నారు. పంపుహౌస్ శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రమాదం పొంచి ఉంది.

- మస్తాన్, ఎన్ఎస్ పేట, పుంగనూరు

సమాధానం : వంటగది నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

- లోకేశ్వరవర్మ, పురపాలక కమిషనరు, పుంగనూరు.

పురపాలక, మండల పరిధిలో ప్రజలు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. వాటిని పరిష్కరించాలని కోరుతూ ‘ఈనాడు - వాట్సాప్’ ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించారు. దీంతో ప్రజలకు వసతులు సమకూరుతున్నాయి.

- పుంగనూరు, న్యూస్‌టుడే

మీరూ స్పందించండి

వాట్సాప్ నంబరు:

80085 74622

స్పందనకు వందనం

ప్రహరీ నిర్మాణం

పుంగనూరు పట్టణంలోని భగత్‌సింగ్ కాలనీలో అగ్నిమాపక కేంద్రానికి దశాబ్దాల తరబడి ప్రహరీ లేదు. దీంతో కార్యాలయ ఆవరణలోని మొక్కలన్నీ గొర్రెలు, మేకలకు మేతగా తయారయ్యాయి. పలువురు ఈ ఆవరణ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లేవారు. ఈ సమస్యపై పలుసార్లు ‘ఈనాడు’లో కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో అగ్నిమాపక శాఖ ఉన్నతాధికారులు స్పందించి ప్రహరీ నిర్మించారు.

నాడు



నేడు



హెచ్చరిక సంకేతం ఏర్పాటు

పట్టణంలోని మేలుపట్ల వద్ద తిరుపతి రోడ్డుపై ఉన్న మోరీ పిట్టగోడ కూలిపోయింది. ఎలాంటి సంకేతం పెట్టకపోవడంతో ప్రమాదకరంగా మారింది. దీనిపై ‘ఈనాడు’లో కథనం ప్రచురితమైంది. రహదారుల భవనాల శాఖ అధికారులు స్పందించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

నాడు



నేడు



శిక్షణ కార్యక్రమాల ద్వారా మెరుగైన విద్యాబోధన

ఈడిగపల్లె (పుంగనూరు గ్రామీణ), న్యూస్‌టుడే : విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించేందుకు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ అవసరమని సీఆర్పీ కార్యదర్శి రాజేశ్వరీదేవి అన్నారు. శనివారం ఈడిగపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో సామాన్యశాస్త్రంపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఆర్పీ కార్యదర్శి మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధన విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన సాగాలని, మాదిరి పాఠాలు బోధించారు. అలాగే వచ్చే విద్యాసంవత్సరానికి బోధన అభ్యసన సామగ్రిని తయారు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. సైన్సు విషయ నిపుణుడు పురుషోత్తమరాజు సైన్సు స్పెసిమెన్స్ గురించి వివరించారు. ఇందులో భాగంగా కీటకాహార మొక్కలు, అన్నివర్గాల జీవులపై సమీక్ష ఇచ్చారు. అలాగే వనమలదిన్నె జడ్పీ ఉన్నత పాఠశాలలో సీఆర్పీ కార్యదర్శి నాగరాజరెడ్డి ఆధ్వర్యంలో తెలుగు పాఠ్యాంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల తెలుగు, సైన్సు సబ్జెక్టుల ఉపాధ్యాయులు వెంకటేశ్వరరెడ్డి, వేణుగోపాల్, జ్యోతి, రఘురామిరెడ్డి, నాగభూషణం పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం

నెల్లిమంద (సోమల), న్యూస్‌టుడే : ప్రజాసమస్యల పరిష్కారమే జన్మభూమి కార్యక్రమం ధ్యేయమని గ్రామసభలలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తెలియజేేందుకు మీ ముందుకు వచ్చామని జన్మభూమి మండల ప్రత్యేక అధికారి నరసింహాచారి పేర్కొన్నారు. నెల్లిమందలో శనివారం సర్పంచి హరిప్రసాద్ అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభ జరిగింది. మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ శ్రీనివాసులు మాట్లాడారు. ఎంపీపీ కళావతమ్మ, జడ్పీటీసీ విమల, వైస్‌ఎంపీపీ ఉమాపతినాయుడు, జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షుడు యదుశేఖర్‌నాయుడు జన్మభూమి మండల కమిటీ సభ్యులు శ్రీనివాసులునాయుడు, వల్లీసాబ్, రమేష్‌నాయుడు తదితరులు ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల గురించి వివరించారు.

పాడి రైతులను ఆదుకుంటాం : జగన్

బోడ్రెడ్డిగారిపల్లె (కల్లూరు), న్యూస్‌టుడే : రాష్ట్రంలోని పాడి రైతులను ఆదుకుంటామని వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం ఉదయం ఆయన పాదయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించి మొదటగా పులిచెర్ల మండలంలోని శ్రీనివాసపురం చేరుకున్నారు. గ్రామానికి చెందిన పాడి రైతు వై.వి.వెంకటరమణారెడ్డి ఇంటి ప్రాంగణంలోని ఆవుపాలు పితికారు. తరువాత రైతుతో మాట్లాడుతూ లీటరు పాలకు ఎంత వస్తోందని, దాణా ఖర్చు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాడి రైతుకు లీటరు పాలకు రూ.4 రాయితీ కల్పించి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అక్కడ్నుంచి బయలుదేరి శ్రీనివాసపురం గ్రామంలో వైకాపా జెండాను ఎగురవేశారు. అక్కడ్నుంచి బయలుదేరగా ప్రత్యేకహోదా ఆంధ్రుల హక్కు అంటూ మోసగించిన చంద్రబాబును గద్దె దించాలని తిరుపతికి చెందిన రాష్ట్ర వైకాపా యువజన సంఘం అధ్యక్షుడు ఆధ్వర్యంలో జగన్మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. తరువాత ఆయన చల్లావారిపల్లెలో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. పాతపేట గ్రామస్తులు రహదారిపై పూలు చల్లి జగన్మోహన్‌రెడ్డికి సాదర స్వాగతం పలికారు. అనంతరం కల్లూరులో మైనారిటీల ఆత్మీయసదస్సును ముగించుకున్నారు. కల్లూరు విరూపాక్షమ్మ ఆలయం, ఇందిరానగర్ కాలనీ వద్ద వైకాపా జెండాలను ఎగురవేసి పాకాల మండలం పుదిపట్లబైలుకు చేరుకున్నారు.



శ్రీనివాసపురం గ్రామానికి చెందిన పాడి రైతు వై.వి. వెంకటరమణారెడ్డితో మాట్లాడుతున్న జగన్మోహన్‌రెడ్డి



జగన్మోహన్‌రెడ్డికి వైకాపా జెండాలతో స్వాగతం పలుకుతున్న ప్రజలు

(Dwaraka) https://t.me/telugudailynews

విద్యార్థులు ఆరోగ్య సూత్రాలను పాటించాలి

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే : విద్యార్థులందరూ ఆరోగ్య సూత్రాలను పాటించి జీవితకాలాన్ని పెంచుకోవాలని ఏజీఎం శ్రీనివాసులు అన్నారు. శనివారం స్థానిక విజయవాడ వారి శ్రీ చైతన్య పాఠశాలలో 'ఆరోగ్యమే మహాభాగ్యం' అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చేతులు శుభ్రంగా కడుగుకొని భోజనం తినాలన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండగలరన్నారు. అనంతరం సైకిల్‌ర్యాలీని ప్రారంభించారు.

పుంగనూరు





సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి వెంకట్రమణరాజు



చంటిబిడ్డలకు అన్నప్రాసన చేస్తున్న వెంకట్రమణరాజు, ఎన్.శ్రీనాథరెడ్డి



దేవళంపేటలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా తెదేపా నాయకులు రామనాధంనాయుడు


సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

పుంగనూరు, న్యూస్‌టుడే : ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి మాఊరు గ్రామసభ ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా ఉందని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి వెంకట్రమణరాజు అన్నారు. శనివారం మండలంలోని చదళ్ల గ్రామసభలో ఆయన మాట్లాడుతూ గత జన్మభూమిలో వచ్చిన అర్జీల్లో వందశాతం పరిష్కారమవడంతోనే జన్మభూమి మాఊరు గ్రామసభలకు ప్రజాదరణ లభిస్తున్నదన్నారు. ప్రతి అర్జీదారుని నుంచి అర్జీలు స్వీకరించి నిర్ణీత కాలవ్యవధిలో వాటిని పరిష్కరించడాన్ని అధికారులు బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా పింఛన్లు, రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ గృహ నిర్మాణం ఇతర ప్రజా సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందివ్వడం ప్రభుత్వ ఉద్దేశమన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకల సరకులు అందించారు. సమావేశంలో సర్పంచి చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ రత్నమ్మ, వెంకటరెడ్డి, తహసీల్దారు మాధవరాజు, ఎంపీడీవో లక్ష్మీపతినాయుడు, డీఈఈ అబ్దుల్‌ఖాదర్, సీఐ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.



దిగువపల్లె గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ

● ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాసంక్షేమం కోసం ప్రాధాన్యత ఇస్తున్నారని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి వెంకట్రమణరాజు, సమన్వయకర్త ఎన్.శ్రీనాథరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 11వార్డు జన్మభూమి మాఊరు వార్డుసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత జన్మభూమిలో వచ్చిన వినతుల్లో ఎక్కువ భాగం పరిష్కారం కావడంతోనే ఈ జన్మభూమికి ప్రజలు హాజరువుతున్నారన్నారు. అలాగే 9, 10 వార్డుల్లో అధికారుల ఆధ్వర్యంలో జన్మభూమి వార్డు సభలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో కమిషనరు లోకేశ్వరవర్మ, రామకృష్ణంరాజు, అరుణ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు దివ్యలక్ష్మి, మంజుల, శ్రీకాంత్, జన్మభూమి కమిటీ సభ్యులు ఖలీల్, ప్రకాష్, కేశవమూర్తి తదితరులు



పుంగనూరు

గోకుల్:	హలో
ఎఎస్ఆర్:	మరణశాసనం
తాజ్‌మహల్:	ఎంసీఏ
వెంకటేశ్వర:	2 కంట్రీస్

మదనపల్లె

ఎఎస్ఆర్:	మరణశాసనం
సిద్ధార్థ:	హలో
శ్రీకృష్ణా:	2 కంట్రీస్
సాయిచిత్ర:	ఒక్క క్షణం
సునీల్:	జుమాంజి
మినీసిద్దార్థ :	అమెజాన్
ఎంఎస్ఆర్:	సారధి
రవి:	ఎంసీఏ



అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రతిజ్ఞచేస్తున్న వెంకట్రమణారాజు, శ్రీనాథరెడ్డి

పాల్గొన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం, చంటిబిడ్డలకు అన్నప్రాసన చేపట్టారు.

దేవళంపేట (కల్లూరు) : మహిళలకు వెలుగుసంఘాలను ఏర్పాటు చేసి వారి ఆర్థికాభివృద్ధికి కృషిచేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని జిల్లా తెదేపా నాయకులు, రామనాధంనాయుడు, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ధనుంజయనాయుడు, పాకాల వ్యవసాయ మార్కెట్టు కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు పేర్కొన్నారు. శనివారం మండలంలోని దేవళంపేట, కమ్మపల్లె, రెడ్డివారిపల్లె గ్రామ పంచాయతీల్లో జన్మభూమి - మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోసమే జన్మభూమి - మాఊరు కార్యక్రమాలు జరుగుతున్నాయని, హంద్రీ - నీవా జలాలతో రాయలసీమను సస్యశ్యామలం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కృష్ణమూర్తినాయుడు, ముల్లంగి వెంకటరమణ, ఆనందనాయుడు, శ్రీనివాసులురెడ్డి, గోవిందయ్య, అబ్దుల్ నజీర్, రమేష్, నారాయణస్వామినాయుడు, మురళీనాయుడు, కరీమ్‌సాహెబ్, రామకృష్ణమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల : ప్రజాసమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు బోడిపాటివారిపల్లె సర్పంచి రవికుమార్‌నాయుడు అన్నారు. శనివారం జరిగిన బోడిపాటివారిపల్లె గ్రామసభలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలకు తాగునీటి సౌకర్యం, చదువుకునే పిల్లలకోసం అంగన్‌వాడీ పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. గ్రామంలో 80శాతం సిమెంటురోడ్లు పూర్తి చేసినట్లు వివరించారు. ముఖ్య అతిథిగా హాజరయిన చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయగల సమర్థ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఖ్యాతి గడించారని అన్నారు. కార్యక్రమంలో డీపీవో ప్రభాకరరావు, ప్రత్యేకాధికారి రవీంద్రబాబు, తహసీల్దారు వెంకటకృష్ణుడు, ఎంపీడీవో ఉమాలక్ష్మి, ఏవో సూర్యప్రకాష్‌రెడ్డి, ఎంఈవో చంద్రమోహన్‌రెడ్డి, డా.రాజా, సునీత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

దిగువపల్లె (చౌడేపల్లె) : సంక్షేమ పథకాల సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఎమ్మెల్సీ రాజనరసింహులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని దిగువపల్లె పంచాయతీ భవనం వద్ద జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామసభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత తారతమ్యం లేకుండా పండుగలను సంతోషంగా చేసుకోవడానికి చంద్రన్నకానుకలను అందిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రామకృష్ణారెడ్డి, యువనాయకుడు ప్రదీప్‌రాజు, సర్పంచి వెంకటరెడ్డి, ఎంపీడీవో శంకరయ్య, తహసీల్దారు భాగ్యలత, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

● ప్రజాసంక్షేమం తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని ఆ పార్టీ పుంగనూరు నియోజకవర్గ బాధ్యులు వెంకట్రమణరాజు పేర్కొన్నారు. మండలంలోని కాగతి, దిగువపల్లె పంచాయతీల్లో శనివారం జన్మభూమి మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. దిగువపల్లె గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా కాగతి ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో సర్పంచి సుమిత్ర అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆయన ప్రజాప్రతినిధులు, అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారునికే పథకాలు అమలయ్యేందుకు బయోమెట్రిక్ విధానం అమలుచేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని వివరించారు. అనంతరం కొత్తగా మంజూరు చేసిన రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలను పంపిణీచేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనాథరెడ్డి, తహసీల్దారు భాగ్యలత గర్భిణులకు సీమంతాలు చేశారు.

యర్రాతివారిపల్లె (సదుం) : జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో ప్రజలనుంచి వచ్చిన వినతులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో దేవేంద్రబాబు పేర్కొన్నారు. శనివారం మండలంలోని యర్రాతివారిపల్లె పంచాయతీలో జన్మభూమి గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వివిధ శాఖల్లో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలను అధికారులు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందుతాయన్నారు. అనంతరం కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, చంద్రన్న భీమా పత్రాలను, సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందించారు. ప్రజల నుంచి 45 వినతులు అందినట్లు ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ హనుమాన్‌నాయక్, డీఈ ఓబన్న, ఏవో మాధవి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



గ్రామసభలో చంద్రన్నభీమా పత్రాలను అందిస్తున్న అధికారులు

మీ బాధ్యతా రాహిత్యానికి చంద్రబాబు కారణమా?

కల్లూరు, న్యూస్‌టుడే : కుప్పం ఆర్టీసీ డిపో పరిధిలో సంవత్సరం కిందట రోడ్డుప్రమాదం జరిగి ఒకరు మృతి చెందిన సంఘటనకు కారకులైన కల్లూరుకు చెందిన ఆర్టీసీబస్సు కండక్టరు షబ్బీర్ ఉద్యోగం కోల్పోయారని, అతను బాధ్యతా రాహిత్యంతో ఉద్యోగం పోగొట్టుకుని శనివారం కల్లూరులో జరిగిన మైనారిటీ ఆత్మీయసదస్సులో చంద్రబాబును విమర్శించడం మంచిది కాదని జిల్లా తెదేపా నాయకులు రామనాధంనాయుడు, జిల్లా కార్యదర్శి ధనుంజయనాయుడు, జిల్లా తెలుగు యువత కార్యవర్గ కమిటీ సభ్యుడు అబ్దుల్ నజీర్, మండల జన్మభూమి కమిటీ సభ్యుడు ముల్లంగి వెంకటరమణ మండిపడ్డారు. శనివారం వారు మాట్లాడుతూ ఆర్టీసీలో కండక్టరు ఉద్యోగం నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకున్న తిరుపతి ఆర్టీసీ రీజనల్ మేనేజరు కారణమని చెప్పాలి కాని కావాలనే అక్కసుతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మీద అభాండాలు వేయడం సమంజసం కాదని ఈ సందర్భంగా గుర్తుచేశారు.



డీఎస్పీ వాసుదేవన్‌ను సన్మానిస్తున్న మున్సిపల్ కమిషనర్ లోకేశ్వరవర్మ

పది జీపీఏ సాధిస్తే విమాన ప్రయాణం

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎంతోమంది ఉన్నత స్థాయిలో స్థిరపడి నేడు తాము చదివిన పాఠశాలను గుర్తుకు తెచ్చుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మున్సిపల్ కమిషనర్ లోకేశ్వరవర్మ తెలిపారు. శనివారం స్థానిక కొత్తయిండ్లు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి అయిన డీఎస్పీ వాసుదేవన్, ఆయన తల్లిదండ్రులు కృష్ణప్ప, ధర్మవేణి, విశ్రాంత ఉపాధ్యాయుడు మల్లికార్జునలను సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో చదువుతో పాటు బతకడం కూడా నేర్పుతుందని, అలాగే మానవతా విలువలు, స్నేహబంధం, మంచి అలవాట్లు నిలయమన్నారు. 1975లో ఇదే మున్సిపల్ పాఠశాలలో చదివి వాసుదేవన్ నేడు డీఎస్పీగా రావడం విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమని, విద్యార్థులు బాగా చదువుకుంటే అందరూ ఉన్నతస్థాయికి ఎదుగుతారన్నారు. విద్యార్థుల కోరికమేరకు పదో తరగతి పరీక్షల్లో 10జీపీఏ సాధించే విద్యార్థులను మున్సిపల్ వైస్‌ఛైర్మన్ అమరేంద్ర, మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో తిరుపతి నుంచి హైదరాబాద్‌కు విమానంలో తీసికెళ్లి తిరిగి తిరుపతికి విమానంలో తీసుకువస్తామని, విహారయాత్రకు అయ్యే పూర్తిఖర్చులు తామే భరిస్తామని తెలిపారు. అలాగే మంచి మార్కులు తెచ్చుకునే విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2,116లతో పాటు ఇంటర్మీడియట్ చదివే వారికి ఉచితంగా పుస్తకాలు ఇవ్వడానికి పాఠశాలకు రూ.1లక్ష ఇవ్వనున్నట్లు పూర్వవిద్యార్థి చెన్నైలో స్థిరపడిన రాశి తెలిపారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్రమణ్యం, ఉపాధ్యాయులందరి తరపున రూ.10వేలు ఇస్తామన్నారు. డీఎస్పీ వాసుదేవన్ మాట్లాడుతూ.. పాఠశాలలో మౌలికవసతుల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో 1982-83 ఇంటర్ పూర్వ విద్యార్థులు అమరనాథ్, దేవరాజ్, శివశంకర్, సునీల్‌కుమార్, రవిచంద్రన్, నూరుల్లాఖాన్, ఫణిభాస్కర్, చక్రపాణి, మురళీ, ఉజ్జయిని మూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

8008535328
80082 34889
8008224529
8008535330
1800-425-8888

(Dwaraka) https://t.me/telugudailynews

మంచిమాట



మీలో దాగి ఉన్న శక్తిలో మీకు తెలిసింది చాలా తక్కువ. అవధుల్లేని సముద్రంలా వ్యాపించిన అనంతమైన శక్తి, దివ్యత్వాలు, మీకు ఆధారంగా ఉన్నాయి.

– స్వామి వివేకానంద

పూతలపట్టు

గజరాజుల దాడి

టేకుమంద (బంగారుపాళ్యం), న్యూస్‌టుడే: మండలంలోని టేకమందలో గజరాజులు శుక్రవారం రాత్రి వరి పంటపై దాడులు చేశాయి. టమోట పంటను నాశనం చేశాయని రైతు షణ్ముగం వాపోయారు. తమిళనాడు అటవీ ప్రాంతానికి చెందిన ఏనుగులు పంటలపై దాడులు చేస్తున్నాయని చెప్పారు. తనకు నష్టపరిహారం అందించాలని అధికారులను కోరారు.

'ఆనందలహరి'ని సద్వినియోగం చేసుకోవాలి

పూతలపట్టు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను సాంకేతిక రంగంలో అభివృద్ధి చేయడంలో భాగంగా ప్రభుత్వం ఆనందలహరి అభ్యసన పాఠశాల పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా పూతలపట్టు మండలంలో ఎం.బండపల్లె, పోలవరం పాఠశాలలు ఎంపికయ్యాయి. శనివారం పోలవరం ప్రాథమిక పాఠశాలలో ఎంపీపీ వీణ, జడ్పీటీసీ సభ్యురాలు వనజ ఆనందలహరి అభ్యసన పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఇకపై విద్యార్థులు ట్యాబ్‌ల ద్వారా విద్యను అభ్యసించాల్సి ఉందన్నారు. ఈ విధానం ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానం వేగవంతంగా పెంపొందుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదేవి, ఎంఈవో కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఢీ కొని వ్యక్తికి గాయాలు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: బెంగళూరు, చెన్నై జాతీయరహదారిలోని కేజీ సత్రం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు తగిలాయి. చిత్తూరు అంబేద్కర్‌నగర్‌కు చెందిన జీవనేశ్వరన్(55) ద్విచక్రవాహనంపై బంగారుపాళ్యం నుంచి చిత్తూరు వైపు వెళుతుండగా బెంగళూరు నుంచి నెల్లూరుకు వెళుతున్న నెల్లూరుకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీ కొంది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనదారునికి తీవ్రగాయాలు తగిలాయి. క్షతగాత్రుడికి చిత్తూరు ఆస్పత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించారు. ఆ తర్వాత వేలూరు సీఎంసీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఎస్సై నెట్టి కంఠయ్య కేసుదర్యాప్తు చేస్తున్నారు.

అమ్మా.. పింఛను ఇప్పించండి!

యాదమరి, న్యూస్‌టుడే: అమ్మా.. ఊతం లేనిదే కాలు కదపలేను. పింఛను కోసం ఇప్పటికే పలుసార్లు వినతిపత్రాలు ఇచ్చా. అయినా మంజూరు కాలేదు. నా పరిస్థితి ప్రత్యక్షంగా చూపిద్దామనే కష్టపడి జన్మభూమి గ్రామసభకు వచ్చా. ఇప్పటికైనా కరుణించండి. నాకు పింఛను మంజూరు చేయండని సామిరెడ్డిపల్లె దళితవాడకు చెందిన మునస్వామి నియోజకవర్గ ఇన్‌ఛార్జి లలితకుమారికి విన్నవించారు. మునస్వామి పరిస్థితికి చలించిన లలితకుమారి 'మీకు పింఛను వచ్చేలా చూస్తానని' ఆయనకు హామీ ఇచ్చారు.



పింఛను ఇప్పించాలని లలితకుమారిని కోరుతున్న మునస్వామి

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

న్యూస్‌టుడే, యాదమరి: జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా విద్యావికాసం అంశంపై నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు దాత నాగరాజు, హెచ్‌ఎం సురేంద్రబాబు బహుమతులు ప్రదానం చేశారు. శనివారం మండలంలోని దళవాయిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన మాజీ సైనికుడు నాగరాజు తన సొంతనిధులతో విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కనకాచారి, ఆనంద్, సునందనరెడ్డి, హిమబిందు, పరంజ్యోతి, రెహాన తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న దాత నాగరాజు, హెచ్‌ఎం సురేంద్రబాబు తదితరులు

నివేదన.. ఆవేదన



శిథిలావస్థలో మురుగునీటి కాలువ

పరుగు ఎరుగని మురుగు!

పోలవరం గ్రామంలోని మురుగునీటి కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయి. చెత్తా చెదారం పేరుకుపోయి మురుగు స్తంభించిపోయింది. ముక్కుపుటాలు అదిరేలా దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు విజృంభిస్తున్నాయి. నెలల తరబడి మురుగునీటి కాలువలను పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే మురుగునీటి కాలువల మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, పూతలపట్టు

విద్యుత్తు పొదుపు వెలిగి పోతోంది!

ఒక వైపు విద్యుత్తు పొదుపుకోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతోంది. విద్యుత్తు పొదుపుగా వాడిన వారికి బహుమతులు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. కానీ గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం దుర్వినియోగం అవుతూనే ఉంది. పోటూరు గ్రామంలో పట్టపగలు 12 గంటలకు విద్యుత్తు దీపాలు వెలుగుతున్నాయి. -న్యూస్‌టుడే, పూతలపట్టు



పట్టపగలు సైతం వెలుగుతున్న వీధి దీపాలు



అధ్వానంగా ఉన్న రహదారి

పాదం కింద రాయి!

మండలంలోని తిప్పనపల్లె రహదారి ప్రజలకు గుబులు పుట్టిస్తోంది. రహదారిలో కంకరరాళ్లు తేలి ప్రమాదకరంగా మారింది. నడక సైతం నరకప్రాయంగా తయారైంది. వాహన చోదకుల సంగతి సరేసరి! చీకటి పడితే కష్టాలు రెట్టింపవుతున్నాయి. సంవత్సరాల తరబడి రహదారి అధ్వానంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. -న్యూస్‌టుడే, పూతలపట్టు

చదరంగంతో మేధస్సు వృద్ధి

చిత్తూరు (క్రీడలు), న్యూస్‌టుడే : చదరంగంలో సాధన చేయడం వల్ల మేధస్సు వృద్ధి చెందుతుందని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి, విశ్రాంత తహసీల్దారు శివకుమార్ అన్నారు. చిత్తూరు చెస్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎన్జీవో భవనంలో నిర్వహించిన చిత్తూరు నగర స్థాయి చదరంగం పోటీలను ఆయన పరిశీలించారు. చదరంగంలో సాధన చేయడం వల్ల పిల్లల్లో ఏకాగ్రత స్థాయి పెరుగుతుందని, తద్వారా కార్యసాధనకు అవసరమైన లక్షణాలు వారిలో వృద్ధి చెందుతాయన్నారు. ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కృష్ణమనాయుడు మాట్లాడుతూ చదరంగం ఆటకు మన దేశంలో విశేష ఆదరణ ఉందన్నారు. పిల్లలు చదరంగంలో నైపుణ్యం పెంచుకునేందుకు నిరంతర సాధన చేయాలన్నారు. పిల్లల్లో నైపుణ్యం పెంపొందించేందుకు చదరంగం పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. తదుపరి పోటీలను ఆదివారం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో శ్రీ దుర్గాంబ దేవస్థానం ఛైర్మన్ విశ్వనాథ్, నిర్వాహకులు ప్రసాద్, ఎన్జీవో సంఘం నాయకులు రామవులు, విజయకుమార్ పాల్గొన్నారు.



చదరంగం పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

భక్తిశ్రద్ధలతో తైలాభిషేకం

మహదేవమంగళం (గంగాధర నెల్లూరు), న్యూస్‌టుడే: మండలంలోని మహదేవమంగళంలో వెలసిన శనేశ్వరస్వామి ఆలయంలో శనివారం తైలాభిషేక మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు చేసి మంచినూనె దీపాలతో ఆలయప్రదక్షణ చేశారు. అగ్నిహోమంలో పలురకాల పూజాద్రవ్యాలను స్వామివారికి సమర్పిస్తూ, రాహుకాలంలో తైలాభిషేకసేవలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు, ఉభయదారులు కలిసి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

జన్మభూమి-మాఊరు గ్రామ సభలో వాగ్వాదం

కె.పట్నం (తవణంపల్లె), న్యూస్‌టుడే : కె.పట్నం పంచాయతీలో శనివారం అధికారులు నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో వాగ్వాదం చోటు చేసుకుంది. రాష్ట్ర పౌరసరఫరాలశాఖ డైరెక్టర్ సప్తగిరి ప్రసాద్ మాట్లాడుతుండగా వైకాపాకు చెందిన స్థానిక సర్పంచి కళావతి భర్త దుర్యాసులురెడ్డి ప్రసంగాన్ని అడ్డుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించడానికే ఇక్కడికి వచ్చిందని సప్తగిరి ప్రసాద్ బదులిచ్చారు. ఇక్కడ సభ జరగడానికి వీల్లేదని సర్పంచి కళావతి, ఆమె భర్త దుర్యాసులు నాయుడు అన్నారు. తెదేపా నియోజకవర్గ బాధ్యురాలు లలితకుమారి మాట్లాడుతూ సభ వద్దనడానికి మీరెవరు..? ఇది ప్రభుత్వ కార్యక్రమం.. ప్రజలందరికీ సంబంధించిన కార్యక్రమం.. సభ నిర్వహించే వెళతామన్నారు. గొడవ చేస్తున్న వ్యక్తులను పోలీసులు పక్కకు లాక్కెళ్లారు. అనంతరం జడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వరచౌదరి, ఎమ్మెల్సీ పోతుల సునీత, అధికారులు అందరూ కలుగచేసుకోవడంతో సభ సజావుగా సాగింది.

పోలీసులకు ఫిర్యాదు



పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న రాష్ట్ర పౌరసరఫరాలశాఖ డైరెక్టర్ సప్తగిరిప్రసాద్, తెదేపా నాయకులు

పోలీసులకు ఫిర్యాదు

కె.పట్నం గ్రామంలో శనివారం జరిగిన జన్మభూమి గ్రామసభలో తన ప్రసంగాన్ని అడ్డుకున్న వారిపై రాష్ట్ర పౌరసరఫరాలశాఖ డైరెక్టర్ సప్తగిరిప్రసాద్ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు. గ్రామ సభలో ప్రసంగాన్ని అడ్డుకోవడమే కాకుండా సభ అనంతరం మిత్రుడైన గోపి ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా పలువురు తన కారును అడ్డుకున్నారని, తనను దుర్భాషలాడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై నరసింహులు వివరించారు.

ఇద్దరికి తీవ్రగాయాలు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: చిత్తూరు- పలమనేరు 69వ జాతీయ రహదారిలోని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి ముందు శనివారం రాత్రి ఎనిమిది గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... బంగారుపాళ్యంలోని శాంతినగర్‌కు చెందిన జయప్రకాష్(20) తగ్గువారిపల్లెకు చెందిన రాజేష్(19) ఇద్దరు ద్విచక్రవాహనాలపై చిత్తూరు, పలమనేరు వైపులకు వెళుతూ ఎదురెదురుగా ఢీ కొన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు తగిలాయి. అపస్మారకస్థితిలో రోడ్డుపై పడిపోయారు. క్షతగాత్రులను స్థానికులు హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన జయప్రకాష్(20)కు ప్రథమ చికిత్స స్థానిక ప్రభుత్వ వైద్యవిధానపరిషత్ ఆస్పత్రిలో నిర్వహించి ఆ తర్వాత వేలూరు సీఎంసీకి ఆస్పత్రికి తరలించారు. రాజేష్(19) బంగారుపాళ్యంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎస్సై నెట్టి కంఠయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నల్లగాంపల్లెలో ముగ్గుల పోటీ

నల్లగాంపల్లె (బంగారుపాళ్యం), న్యూస్‌టుడే: మండలంలోని నల్లగాంపల్లెలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శనివారం మహిళలకు ముగ్గులు, మ్యూజికల్ ఛైర్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పంచాయతీ పరిధిలోని కేసీకండిగ, పీడీవీ కండిగ, నల్లగాంపల్లె, మల్లేశ్వరం, మడుపోలూరుకు చెందిన మహిళలు పాల్గొన్నారు. ఉత్తమ ముగ్గు వేసిన భారతి, మ్యూజికల్ ఛైర్‌లో కాంచన విజేతలుగా నిలిచారు. వీరికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ నోడల్ అధికారి, సీడీపీవో నిర్మల, సర్పంచి హేమలత, ఎంపీటీసీ సభ్యురాలు సుజాత, మాజీ సర్పంచి సురేంద్ర నాయుడు, జన్మభూమి కమిటీ సభ్యులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు యాదమరిలో 5కే రన్

న్యూస్‌టుడే, యాదరి: యాదమరిలో ఆదివారం ఉదయం 6.30 గంటలకు 5కే రన్ నిర్వహించనున్నట్లు తహసీల్దారు రెడ్డప్ప తెలిపారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న ఈ పరుగుపందెంలో యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. 5కే రన్ శనివారం ఉదయం యాదమరి శ్రీవరదరాజస్వామి ఆలయం నుంచి పెల్లయ్యగారిపల్లె రహదారిలో జరుగుతుందన్నారు. విజయం సాధించిన వారికి 11న బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తహసీల్దారు చెప్పారు.

(Dwaraka) https://t.me/telugudailynews

అర్ధగిరిలో ఈనాడు: తవణంపల్లి;ఉదయం:5.00-5.30 - సుప్రభాత సేవ, అలంకారం;5.30-7.00 - దర్శనం;7.00-7.30 - నైవేద్యం;7.30-9.00 - దర్శనం;9.00-10.00 - అభిషేకం;10.00-11.30 - దర్శనం;11.30-12.00 - ఆకుపూజ;**మధ్యాహ్నం:**12.00-12.30 - వడమాలసేవ, నైవేద్యం;12.30-1.15 - దర్శనం;1.15-1.45 - విరామం;1.45-3.30 - దర్శనం;3.30-4.00 - సహస్ర నామార్చన;**సాయంత్రం:**4.00-5.00 - దర్శనం;5.00-5.30 - ఆకుపూజ;5.30-7.00 - దర్శనం;**రాత్రి:**7.00-7.30 - నైవేద్యం;7.30-9.00 - దర్శనం. **-న్యూస్‌టుడే, తవణంపల్లె**

పూతలపట్టు



రైతన్న అభివృద్ధే చంద్రన్న ధ్యేయం



పూతలపట్టు:సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గం బాధ్యురాలు లలితకుమారి

పూతలపట్టు, న్యూస్‌టుడే: రైతన్న అభివృద్ధే చంద్రన్న లక్ష్యం. అన్నదాతలను అన్ని విధాలుగా ఆదుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాయితీ పథకాలు ప్రవేశపెడుతున్నారు. నేడు వేలాది మంది రైతులు రాయితీ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారని పూతలపట్టు నియోజకవర్గం తెదేపా బాధ్యురాలు లలితకుమారి అన్నారు. శనివారం పూతలపట్టు మండలంలో పోలవరం, పంటపల్లె గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు జరిగింది. పోలవరంలో జరిగిన కార్యక్రమానికి ఆమెతో పాటు ఎమ్మెల్సీ పోతుల సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా లలితకుమారి మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలకు ముందు గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు సంబరాలు జరుగుతున్నాయన్నారు. అనంతరం ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పని సరిగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వీణ, జడ్పీటీసీ సభ్యురాలు వనజ, ఎంపీడీవో శ్రీదేవి, తహసీల్దారు కులశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పోలవరం గ్రామంలో శనివారం జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఉన్నత పాఠశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలను ఆకట్టుకున్నారు. భక్తి గీతాలకు వినూత్న రీతిలో నృత్యాలు చేశారు. పలు సినీ గీతాలు పాడారు. ఎంపీపీ వీణ, జడ్పీటీసీ సభ్యురాలు వనజ విద్యార్థులను అభినందించారు.

బంగారుపాళ్యంలో...

టేకుమంద(బంగారుపాళ్యం),న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజాసమస్యలను పరిష్కరించడానికి జన్మభూమి-మా ఊరు కార్యక్రమం చేపట్టారని ఎంపీపీ సుచిత్ర అన్నారు. మండలంలోని కొదలమడుగు, కీరమంద, టేకుమంద, మొగిలి గ్రామాల్లో శనివారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆమె మాట్లాడారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి తెదేపా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. జడ్పీటీసీ సభ్యురాలు కళావతి మాట్లాడుతూ రాష్ట్ర విభజనతో ఆర్థిక లోటు ఉన్నా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత తెదేపా ప్రభుత్వానిదే అన్నారు. ప్రభుత్వం అర్హులైన అందరికి రేషన్‌కార్డులు, పింఛన్లు, ఎన్టీఆర్ పక్కాగృహాలను మంజూరు చేసిందని వివరించారు. తర్వాత చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులు, విద్యార్థులకు ఉపకారవేతనాలు అందించారు. ఈ కార్యకక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి ఉషాఫణికరణ్, మండల ప్రత్యేక అధికారి నవీన్‌కుమార్, ఎంపీడీవో దయానంద్, తహసీల్దారు మురళి తదితరులు పాల్గొన్నారు.



టేకుమందలో లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సుచిత్ర

తవణంపల్లెలో...

కె.పట్నం (తవణంపల్లె), న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నా అభివృద్ధి పనులు ఆగలేదని జన్మభూమి-మా ఊరు నియోజకవర్గ పరిశీలకులు, ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. మండల పరిధిలోని తెల్లగుండ్లపల్లె, మైనగుండ్లపల్లె, కె.పట్నం పంచాయతీల్లో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. కె.పట్నం పంచాయతీలోని జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడారు. అనంతరం తెదేపా నియోజకవర్గ బాధ్యురాలు లలితకుమారి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేశారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాలశాఖ డైరెక్టర్ సప్తగిరి ప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వరచౌదరి, ఎంపీపీ సరళకుమారి, వైస్ ఎంపీపీ భాస్కర్‌నాయుడు, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



కె.పట్నం సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోతుల సునీత

ఐరాలలో...

ఐరాల, న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ద్వారా... పేదప్రజల కలలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సాకారం చేస్తున్నట్లు మండల జడ్పీటీసీ సభ్యురాలు ముల్లగూరి లత వెల్లడించారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని కోళ్లపల్లె, పి.ఎర్రెపల్లె, ఎగువ సవటపల్లె పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహించారు. ఏపీ ఫైబర్ గ్రిడ్ పథకం ద్వారా చౌకగా ఇళ్లకు అంతర్జాలం, టీవీ ఛానళ్లు, ఫోన్ ఇస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మురళీధరమూర్తి, ఎంపీపీ శాంతమ్మ, తెదేపా మండల అధ్యక్షుడు వడ్లపాటి గిరిధర్‌బాబు, వైఎస్ ఎంపీపీ ధనుంజయనాయుడు, శేషాద్రినాయుడు, హరిబాబునాయుడు, తహసీల్దార్ ప్రసాద్‌బాబు, ఎంపీడీవో సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



యాదమరి: లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ పోతుల సునీత, నియోజకవర్గ ఇంఛార్జి లలితకుమారి


184గొల్లపల్లె (యాదమరి), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్సీ పోతుల సునీత చెప్పారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని 14 కండిగ ముస్లింవాడ గ్రామంలో జరిగిన గ్రామసభకు హాజరయ్యారు. గతంలో ఎన్నడూ.. ఏ ప్రభుత్వమూ చేయలేని విధంగా తెదేపా ప్రభుత్వం మైనారిటీల కోసం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి లలితకుమారి మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన అనంతరం ఆర్థిక ఇబ్బందులు తలెత్తినా.. ఎక్కడా ఇబ్బంది లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. శనివారం మండలంలో 184గొల్పల్లె, 12కమ్మపల్లెలోనూ గ్రామసభలు జరిగాయి. జడ్పీ సీఈవో తుకారాం, ప్రత్యేక అధికారి శ్రీనివాస్, స్థానిక సర్పంచులు కస్తూరి, రాజేశ్వరి, చిన్నబ్బ, వైస్‌ఎంపీపీ శంకరనాయుడు, ఎంపీడీవో పారిజాతం, తహసీల్దారు రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.



ఎగువసవటపల్లెలో రైతుకు రుణమాఫీ పత్రాన్ని అందిస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు లత

విద్యార్థులకు రంగవల్లుల పోటీలు

కె.పట్నం (తవణంపల్లె), న్యూస్‌టుడే: మండల పరిధిలోని కె.పట్నం సమీపంలో ఉన్న అర్చన డీఎడ్ కళాశాలలో విప్రో, సంతూర్ వారి ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అర్చన కళాశాల విద్యార్థులు, పరిసర గ్రామస్థుల మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల ఏవో రెడ్డెప్పరెడ్డి, సర్పంచి కళావతి తదితరులు పాల్గొన్నారు.



చిత్తూరు

రాఘవా: ఒక్క క్షణం
విజయలక్ష్మి: అమెజాన్ ఆడ్వెంచర్ (ఇ)
గురునాథ: హలో
ఎం.ఎస్.ఆర్: ఎంసీఏ
చాణక్య: మాతంగి
దేవి: ది ఇన్‌క్రెడిబుల్ ఫోర్ (ఇ)
ఆనందా: వెలైకారన్ (త)
వెంకటేశ్వర: సక్కాపోడు పోడు రాజా(త)

కాణిపాకం

వినాయక: జైలవకుశ

బంగారుపాళ్యం

వినాయక మహల్: హలో.



అంగన్‌వాడీ కేంద్రానికి టీవీని వితరణగా అందిస్తున్న సర్పంచి తులసీరామకృష్ణారెడ్డి

అంగన్‌వాడీ కేంద్రానికి టీవీ వితరణ

మొగిలివెంకటగిరి(బంగారుపాళ్యం), న్యూస్‌టుడే: మండలంలోని మొగిలిగ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి గ్రామసర్పంచి తులసీరామకృష్ణారెడ్డి సుమారు రూ.25 వేల విలువైన ఎల్‌ఈడీ టీవీని శనివారం వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి కవితప్రియ, పంచాయతీ జన్మభూమి నోడల్ అధికారిణి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మండికృష్ణాపురానికి బస్సు సౌకర్యం కల్పించాలి

మండికృష్ణాపురం(గుడిపాల), న్యూస్‌టుడే: మండలంలోని మండికృష్ణాపురం నుంచి చిత్తూరు పట్టణానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని శనివారం ఆ గ్రామంలో జరిగిన గ్రామసభలో స్థానిక బొమ్మసముద్రం జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రత్యేక అధికారి సాయినాథ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఉదయం మండికృష్ణాపురం నుంచి 8.30కు సాయంత్రం 4.45 గంటలకు చిత్తూరు నుంచి ఆ గ్రామానికి వచ్చే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రంలో కోరారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సత్యప్రభ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అనంతరం చిత్తూరు-వేలూరు జాతీయ రహదారిలో గ్రామాలను ఓడీఎఫ్‌గా చేసేందుకు మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శరశ్చంద్రప్రసాద్, జన్మభూమి కోఆర్డినేటర్ అనిల్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రెడ్డెప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

చిత్తూరు (సంతపేట), న్యూస్‌టుడే : లయన్స్ క్లబ్ ఆఫ్ చిత్తూరు గోల్డ్- శారదా దంత వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరానికి స్పందన లభించింది. స్థానిక లక్ష్మీనగర్‌కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం జరిగిన శిబిరంలో విద్యార్థులకు దంత పరీక్షల్ని నిర్వహించారు. అనంతరం వారికి టూత్ పేస్టులు, ఔషధాల్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చిత్తూరు గోల్డ్ అధ్యక్షుడు చిట్టిబాబు, మధుబాబు, సుదర్శన్, డాక్టర్ సునీల్, డాక్టర్ హరిత, డాక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దంత పరీక్షల్ని నిర్వహిస్తున్న దృశ్యం



కాణిపాకం;ఉదయం: 4.00-4.15 - సుప్రభాతసేవ;4.15-4.30 - గోపూజ;4.30-5.00 - బిందుతీర్థ అభిషేకం;5.00-5.30 - నిజరూప దర్శనం;5.30-6.00 - పంచామృతాభిషేకం;6.00-7.00 - సర్వదర్శనం;7.00-7.30 - నిజరూప దర్శనం;7.30-8.00 - క్షీరాభిషేకం;8.00-8.30 - సర్వదర్శనం;8.30-9.00 - నిజరూప దర్శనం;9.00-10.00 - పంచామృతాభిషేకం;10.00-10.30 - సర్వదర్శనం;10.30-11.00 - నిజరూప దర్శనం;11.00-12.00 - అభిషేకం; **మధ్యాహ్నం:** 12.00-4.30 - సర్వదర్శనం; **సాయంత్రం:** 4.30-5.00 - నిజరూప దర్శనం;5.00-5.15 - ప్రమాణాలు;5.15-5.45 - ఆలయ శుద్ధి;5.45-6.15 - క్షీరాభిషేకం;6.15-6.30 - మహాహారతి; **రాత్రి:** 6.30-9.30 - సర్వదర్శనం; 9.30-10.00 - ఏకాంత సేవ; అన్వేటి మండపంలో ఉదయం 7.00- సాయంత్రం 6.00 వరకు అష్టోత్తర శతనామార్చన; 9.30-10.30 - గణపతి హోమం; 11.00-12.00 - గణపతి హోమం; 11.30-12.30 - కల్యాణోత్సవం; రాత్రి 7.00-7.30 - ఊంజల్‌సేవ.

-న్యూస్‌టుడే, కాణిపాకం

ఈనాడు దినపత్రిక కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8008535328 80082 34889
8008224529 8008535330
1800-425-8888 ఉచితంగా

(Dwaraka) https://t.me/telugudailynews

సత్యవేడు



ట్రస్టు ప్రతినిధి రామూర్తి దాసాజీని సన్మానిస్తున్న గ్రామపెద్దలు

కల్కిట్రస్టు చొరవతో
తీరిన తాగునీటి సమస్య

మత్తేరిమిట్ట (వరదయ్యపాళెం) న్యూస్‌టుడే: మండలంలోని మత్తేరిమిట్ట పంచాయతీ తొండూరు సొసైటీ ఎస్సీకాలనీలో అమ్మాభగవాన్ సేవాట్రస్టు చొరవతో గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో తాగునీటిని నిల్వ చేసుకునేందుకు 5వేల లీటర్ల సింటెక్స్ ట్యాంకు, మోటారును ఏర్పాటు చేసి గ్రామీణులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించారు. తొండూరు సొసైటీలో బోరు, మోటారు ఉన్నా, ట్యాంకు లేకపోవడంతో విద్యుత్‌కోతల సమయంలో తాగునీటికి స్థానికులు ఇబ్బందులు పడేవారు. ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో గ్రామస్థులు ఈ సమస్యను అమ్మాభగవాన్ సేవాట్రస్టు నిర్వాహకులు లోకేష్‌దాసాజీకి విన్నవించారు. ఆయన స్పందించి, రూ.40వేలు వ్యయంతో తాగునీటి ట్యాంకును, ఏర్పాటు చేశారు. శనివారం ట్రస్టు ప్రతినిధి రామ్మూర్తి దాసాజీ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయన్ను సన్మానించారు.

పరిహారం నిగ్గుతేల్చాకే, అపోలోకు కేటాయించండి



ఉపపాలనాధికారి నిశాంత్‌కుమార్‌కు పరిహారంపై విన్నవిస్తున్న సీపీఎం డివిజన్ కార్యదర్శి దాసరి జనార్దన్

చిన్నపాండూరు (వరదయ్యపాళెం) న్యూస్‌టుడే: పేద గిరిజన, దళితుల భూములను సేకరించి, భూపరిహారం ఇవ్వకుండానే ప్రభుత్వం అపోలో పరిశ్రమకు భూములు ఎలా కేటాయిస్తుందని సీపీఎం డివిజన్‌కార్యదర్శి దాసరి జనార్దన్ ప్రశ్నించారు. మండలంలోని చిన్నపాండూరు పంచాయతీ వీకేఆర్‌పై కాలనీలో సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలనకు వచ్చిన ఉపపాలనాధికారి నిశాంత్‌కుమార్‌కు దాసరి జనార్దన్ ఆధ్వర్యంలో కాలనీకి చెందిన గిరిజనులు తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా దాసరి జనార్దన్ మాట్లాడుతూ పరిహారం ఇవ్వకుండా భూమిపూజ చేపట్టడం అన్యాయమన్నారు. భూపంపిణీ కింద ప్రభుత్వం ఇచ్చిన నేలను నమ్ముకుని జీవిస్తున్న గిరిజనుల పోలాలను సెజ్‌కు కేటాయించినా, పరిహారం ఇస్తారనే ఆశతో వారు అంగీకరించారని తెలిపారు. అంగీకారపత్రాలు పొందిన తర్వాత పరిహారం ఇవ్వకపోవడం మోసపూరిత చర్యని ధ్వజమెత్తారు. భూసేకరణలో గిరిజన భూములను సేకరించి, కొందరికి మాత్రమే పరిహారం ఇచ్చి, మరికొందరికి వివాదాల పేరుతో మొండి చెయ్యి చూపి, గిరిజనుల పొట్ట కొట్టడం మంచిది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులకు ఇచ్చిన భూముల్లో అక్రమంగా స్థానికేతరులకు పట్టాలు ఇచ్చి, వాటిపేరుతో అర్హులైన గిరిజనులకు పరిహారం మంజూరు చేయకుండా పరిశ్రమ నిర్మాణం చేపడితే అడ్డుకుంటామని హెచ్చరించారు. గిరిజనులకు న్యాయం చేయని పక్షంలో సీఎం పర్యటనను అడ్డుకోవడానికి సైతం సిద్ధమని వెల్లడించారు. దీనిపై పరిశీలించి న్యాయం చేస్తామని ఉపపాలనాధికారి హామీ ఇచ్చారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రముఖ వైద్యులు రామచంద్రన్

ఉపాధ్యాయుడు కావాలనుకుని
వైద్యుడినయ్యా

నాగలాపురం, న్యూస్‌టుడే: చిన్నప్పటి నుంచి ఉపాధ్యాయుడిని కావాలన్న లక్ష్యం కలిగిన తాను వైద్యుడిగా సేవలను అందిస్తున్నట్లు ప్రముఖ వైద్యులు రామచంద్రన్ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మార్సీ ఆవరణలో నిర్వహించిన సీఆర్సీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గురువుల సూచనలే తన భవిష్యత్తును సుందరంగా మార్చాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్దేశిత కర్మాగారాలైన తరగతి గదుల్లో ఉపాధ్యాయుల కృషి ఫలితమే మేధావుల జీవితాలన్నారు. వైద్యవృత్తిలో ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించే అవకాశముంటే.. ఉపాధ్యాయ వృత్తిలో సమాజ ఆరోగ్యాన్ని కాపాడవచ్చని చెప్పారు. దేవుని కన్నా ముందుస్థానంలో ఉండే ఉపాధ్యాయవృత్తికి పాదాభివందనాలు చేయదగిందని వెల్లడించారు. తన చిన్ననాటి నుంచి విద్యాబోధన చేసిన గురువుల పేర్లను ఆయన వరుసక్రమంలో తెలిపి వారి కృషి ఫలితమే తన జీవితమని ప్రకటించారు. అనంతరం ఆయన్ను ఎంఈవో బాబయ్య, ఉపాధ్యాయులు సత్కరించి కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జానకిరాంరెడ్డి, విజయ, శివయ్య, విషయజ్ఞానులు గురుదేవ్, ప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే ప్రభుత్వానికి ఆశీర్వాదం

రజానగరం(పిచ్చాటూరు), న్యూస్‌టుడే: ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలే ప్రభుత్వానికి కొండంత ఆశీర్వాదమని.. అర్హులందరికీ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని.. సమస్యలను అర్జీల రూపంలో అందిస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని అరణియార్ ఆయకట్టు ఛైర్మన్ సతీష్‌నాయుడు అన్నారు. శనివారం మండలంలోని వెంగళత్తూరు, రజానగరం గ్రామాల్లో 'జన్మభూమి-మాఊరు' గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంగళత్తూరులో జరిగిన కార్యక్రమంలో తహసీల్దారు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల విద్యాభివృద్ధి తోడ్పాటు అందించాలన్నారు. చదువుకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తోందని సూచించారు. ముఖ్యంగా అమ్మాయిలకు చదువు ముఖ్యమని, విద్యతోనే గ్రామీణా అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. విదేశాల్లో ఉచితంగా చదువుకునే అవకాశం కూడా ప్రభుత్వం అందిస్తోందని.. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించి ఉన్నతాధికారులుగా చూడాలని చెప్పారు. ప్రతిఒక్కరూ సాధికార మిత్రల సహాయాన్ని తీసుకుని సమస్యలకు పరిష్కారం పొందాలన్నారు. అర్హులందరికీ పింఛన్లు, ఇంటిపట్టాలు, రేషన్‌కార్డులు అందిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం గ్రామాన్ని దత్తత తీసుకున్న విశ్రాంత అధికారి విశ్వనాథంను అధికారులు ఘనంగా సత్కరించారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు, సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. వైద్యశిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు మధుబాల, జడ్పీటీసీ సభ్యురాలు సుమాంజలి, ప్రత్యేకాధికారి ధనంజయులు, ఎంపీడీవో ఉషాసుందరి, ఏవో కోదండయ్య, ఏపీఎం రమాదేవి, ఎంపీటీసీ సభ్యురాలు సరళ, సర్పంచులు బాబు, లత, పలువురు నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందిస్తున్న అధికారులు, నాయకులు

తహసీల్దార్.. ఉపాధ్యాయుడయితే

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ వృత్తిపై తనకున్న మక్కువను చాటుకుందామని.. పదోతరగతి విద్యార్థులకు పలు సూచనలు చేయాలని భావించిన తహసీల్దారు కిరణ్‌కుమార్ అధ్యాపకుడిగా పరకాయ ప్రవేశం చేశారు. శనివారం మధ్యాహ్నం వెంగళత్తూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల్లో తరగతి గదికి చేరుకున్నారు. సుమారు గంట పాటు పదోతరగతి విద్యార్థులకు ఉపాధ్యాయుడిగా పాఠాలు బోధించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి పలు సూచనలు, సలహాలు అందించారు. బట్టీల చదువులకు దూరంగా ఉండాలని.. ప్రయోగాత్మక విద్యతో ముందుకెళితే పాఠ్యాంశాలు జీవితాంతం గుర్తుండి పోతాయని తెలిపారు. అంబేడ్కర్ జీవిత చరిత్రను వివరించారు. తరగతి గదిలో నేర్చుకున్న పాఠాలను సుమారు 70 శాతం తిరిగి అప్పగిజెప్పేలా విద్యార్థులు తయారు కావాలని సూచించారు. గురువులను గౌరవిస్తూ విద్యనభ్యసించి విలువలు కలిగిన అధికారులుగా మళ్లీ విద్యార్థులకు పాఠశాలకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తులసీరాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న తహసీల్దారు కిరణ్‌కుమార్

యూకోబ్యాంకు వ్యవస్థాపక దినోత్సవం

నాగలాపురం, న్యూస్‌టుడే: యూకోబ్యాంకు 75వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం నాగలాపురం శాఖ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. బ్యాంకులో నిర్వహించిన సమావేశంలో మేనేజరు ఆర్.ఎలక్కియ మాట్లాడుతూ.. బ్యాంకు సిబ్బంది బదిలీపై వెళ్తున్నా.. సంస్థ నిలవడానికి ఖాతాదారులే ఊపిరన్నారు. అనంతరం కేకును కోసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో సహాయ మేనేజరు యు.వి.ప్రకాష్, క్షేత్ర సహాయకులు శివకామి, జయశేఖర్‌రెడ్డి, న్యాయవాదులు బాలకృష్ణారెడ్డి, నెల్లూరు సురేష్‌బాబు పాల్గొన్నారు.



బ్యాంకు ఆవరణలో కేకు కోస్తున్న మేనేజరు ఎలక్కియ



పట్టుబడ్డ ఇసుకట్రాక్టర్ల రికార్డులను పరిశీలిస్తున్న ఎస్సై హరిప్రసాద్

వాహన యజమానిపై చర్యలు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: లైసెన్సు లేకుండా వాహనాలను నడిపితే, ఆ వాహన యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హరిప్రసాద్ హెచ్చరించారు. శనివారం వరదయ్యపాళెంలో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నుంచి తరలుతున్న ఎనిమిది ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని, అనుమతి పత్రాలను, వాహనచోదకుల లైసెన్సులను పరిశీలించారు. ఇసుక రవాణానకు అనుమతి ఉండటంతో, లైసెన్సులేకుండా నడుపుతున్న చోదకులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్సులేని వ్యక్తులకు వాహనాలను ఇస్తే, ప్రమాదాలు జరిగినప్పుడు యజమానులపై కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.



పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని కోరుతున్న దృశ్యం

సీపీఎస్ రద్దు చేయండి

కేవీబీపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేసి పాతపింఛను విధానాన్ని అమలు చేసి ఉద్యోగుల కుటుంబాల్లో ఆనందం విరిసేలా చొరవ తీసుకోవాలని ఎస్టీయూ మండల అధ్యక్షుడు నాగూర్ కోరారు. శనివారం మండలంలో నిర్వహించిన 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులను కలిసిన ఎస్టీయూ నేతలు, ఉపాధ్యాయుల సమస్యలతో వినతి పత్రాన్ని అందించారు. ఎస్టీయూ నేతలు మాట్లాడుతూ గడిచిన 13 సంవత్సరాల కాలంలో సుమారు 280 మంది ఉద్యోగ విరమణ పొందారని వీరందరికీ ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు. స్పందించిన జడ్పీటీసీ, వైస్ఎంపీపీలు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని ఉద్యోగుల సమస్యలను తీర్చేందుకు చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్టీయూ నేతలు మురళి, కోటేశ్వరారు, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు అభివృద్ధి పనులు

బుచ్చినాయుడుకండ్రిగ, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు ఎన్నడూ జరగనంత అభివృద్ధి తెదేపా ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్యే తలారి ఆదిత్య పేర్కొన్నారు. శనివారం మండలంలోని నీర్పాకోట పంచాయతీ పరిధిలోని మార్కెట్‌యార్డు ఆవరణలో రూ.1.05 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. రానున్న రోజులలో ఎక్కువ మంది రైతులకు లబ్ధిచేకూరేలా మార్కెట్ కమిటీల్లో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. తొట్టంబేడు మార్కెట్ కమిటీ అభివృద్ధికి ఛైర్మన్ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కన్నయ్యనాయుడు, ఏఎంసీ ఛైర్మన్ రామాంజులనాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు ఎం.సుధాకర్‌నాయుడు, కార్యదర్శి చంద్రశేఖర్‌వర్మ, తెదేపా నాయకులు సముద్రాల సుధాకర్‌నాయుడు, పురందర్‌నాయుడు, వీరరాఘవులు, భూపయ్య, మణి తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్‌యార్డులో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తలారి ఆదిత్య

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

సత్యవేడు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని వెంకట్రాజుల కండ్రిగలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అగ్నిమాపక అధికారి గురుస్వామినాయుడు మాట్లాడుతూ వంట గదుల్లో గ్యాస్ లీకేజి ఏర్పడినప్పుడు తీసుకోవాల్సి జాగ్రత్తలు, మంటలు చెలరేగినప్పుడు చేపట్టాల్సిన చర్యలను విద్యార్థులకు ప్రయోగాత్మకంగా వివరించారు. అగ్నిమాపక శాఖ లీడింగ్ ఫైర్‌మెన్ రామ్మూర్తిరెడ్డి, మాధవరాజు, బాలసుబ్రమణ్యం, కృష్ణయ్య, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సత్యవేడు



టవర్ నిర్మాణం చేపట్టండి


జడేరిలో అన్నప్రాసన చేస్తున్న నాయకులు, అధికారులు


బీఎన్‌కండ్రిగ: గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి ఆదిత్య, నాయకులు


వరదయ్యపాళెం: లబ్ధిదారులకు చంద్రన్నబీమా ఉపకారవేతనాలను అందిస్తున్న అధికారులు


లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న తెదేపా మండల అధ్యక్షుడు మునస్వామియాదవ్

సత్యవేడు, న్యూస్‌టుడే: రాష్ట్రం డిజిటల్ ఆంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేస్తున్నా గ్రామంలో నేటికీ చరవాణిలను వినియోగించలేక పోతున్నామని అలిమేలుమంగాపురం(రాజగుంట) వాసులు అధికారులకు విన్నవించారు. శనివారం మండల పరిధిలోని అలప్పగుంట, జడేరి, అలిమేలుమంగాపురం గ్రామాల్లో ప్రత్యేకాధికారి విజయభాస్కర్ ఆధ్వర్యంలో జన్మభూమి మా ఊరు గ్రామసభలను నిర్వహించారు.

☛ అలప్పగుంట నుంచి వేంబాకం మీదుగా నాగలాపురం వెళ్లే లింక్ రోడ్డు దారుణంగా ఉందని దానిని నిర్మించి ఇబ్బందులు తీర్చాలన్నారు.

☛ అలప్పగుంట, జడేరి గ్రామాల నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేదని విద్యార్థులకోసం ఉదయం వచ్చే బస్సు గ్రామానికి రాకుండానే తిరిగి వెళ్లిపోతున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

☛ అల్లప్పగుంట, జడేరి, గ్రామాల్లో శిథిలావస్థకు చేరిన అంగన్‌వాడీ భవనాన్ని పునర్నిర్మించాలని వారు విన్నవించారు.

☛ జడేరికి 104 సేవలు అందడం లేదని గ్రామంలో ఎక్కువగా చక్కెరవ్యాధి, బీపీతో బాధపడే వారు ఉన్నందున అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

☛ ఏఎంపురంలో సెల్‌టవర్ నిర్మాణం చేపట్టి, బయోమెట్రిక్, ఈ పోస్ ఇతర ప్రభుత్వ కార్యక్రమ లబ్ధిదారులకు సాంకేతిక సమస్యలను తీర్చాలని ప్రజలు కోరారు. స్పందించిన ఈఈ విజయకుమార్ ఫైబర్ గ్రిడ్ అన్ని గ్రామాలకు త్వరలోనే అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

☛ ప్రాథమికోన్నత, అంగన్‌వాడీ భవనాలకు ప్రహరి లేకపోవడం వల్ల ఇబ్బందులు ఉన్నట్లు సర్పంచి ప్రభాకర్‌రెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎంపీపీ పంచాయతీ నుంచి 50శాతం నిధులు వెచ్చిస్తే మండల గ్రాంటు నుంచి 50 శాతం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు..


నాగలాపురం: ఉపాధ్యాయుడు నాగరాజు కరగాట్ట నృత్యం

నాగలాపురం, న్యూస్‌టుడే: బైటకొడియంబేడులో విద్యుత్ సిబ్బంది కొరత గ్రామస్థులు, రైతులను వేధిస్తున్నాయని గత జన్మభూమి-మా ఊరు సభలో ఎమ్మెల్యే ఆదిత్య ఎదుట ఫిర్యాదు చేయగా.. ఆయన మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని ఇచ్చిన మాట నెరవేరలేదని బైటకొడియంబేడువాసులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని వెళ్లూరు, బైటకొడియంబేడులో శనివారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. దీపం కనెక్షన్లను అందించాల్సిందిగా వెళ్లూరువాసులు కోరారు. బైటకొడియంబేడులో ప్రదర్శించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపాధ్యాయుడు నాగరాజు చేసిన కరగాట్టం నృత్యం ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు సుజాత, ప్రత్యేకాధికారి భాస్కర్, ఎంపీడీవో ఖలీల్‌సాహెబ్, సర్పంచులు జ్యోతి, అంజలి, ఎంపీటీసీ సభ్యురాలు సుమతి, నేతలు గుణశేఖరరెడ్డి, రవీంద్రారెడ్డి, బాబురెడ్డి పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ (గాజులపెళ్లూరు), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలోనే రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే తలారి ఆదిత్య పేర్కొన్నారు. మండలంలోని గాజులపెళ్లూరు, నీర్పాకోట, కనమనంబేడు గ్రామాలలో శనివారం ఐదో విడత జన్మభూమి-మాఊరు గ్రామసభలను ఎంపీడీవో నరసింహమూర్తి నిర్వహించారు. ఎమ్మెల్యే తలారి ఆదిత్య పాల్గొన్న గాజులపెళ్లూరు సభకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం ప్రజల చెంతకే వచ్చి ప్రజలతో మమేకమయ్యే మంచి కార్యక్రమని తెలిపారు. సందేశాలకే పరిమితం కాకుండా ప్రజల కష్టాలు తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం రైతుసమస్యల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో చేపట్టిన అభివృద్ధి పనులలో జిల్లాలోనే సత్యవేడు నియోజకవర్గం ముందుందని వెల్లడించారు. ఎమ్మెల్యేల నుండి గ్రామస్థాయి కార్యకర్తల వరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో పనిచేయడం అదృష్టమన్నారు. అనంతరం పలు సమస్యలపై ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వయంగా స్వీకరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మేదర సంఘం ఛైర్మన్ సుందరయ్య, జిల్లా గ్రంథాలయసంస్థ ఛైర్మన్ కన్నయ్యనాయుడు, సహకార సంఘం అధ్యక్షుడు సుబ్రమణ్యంరెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ రామాంజులనాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు ఎం.సుధాకర్‌నాయుడు, సర్పంచులు రమణయ్య, సుమతి, పద్మావతి, నాయకులు సముద్రాల సుధాకర్‌నాయుడు, రమేష్‌యాదవ్, పురందర్‌నాయుడు, వీరరాఘవులు, డిప్యూటీ తహసీల్దారు విజయసింహారెడ్డి, ఎంఈవో రవీంద్రనాథ్, వ్యవసాయాధికారి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అంబూరు (వరదయ్యపాళెం) న్యూస్‌టుడే: ప్రజాసమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రజల కలలను సాకారం చేయాలన్నదే జన్మభూమి-మా ఊరు కార్యక్రమ ప్రధాన లక్ష్యమని ఎంపీపీ పన్నెం జీవమ్మ తెలిపారు. మండలంలోని అంబూరు, మావిళ్లపాడు, కళత్తూరులలో జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. తమకు దారి వసతిని కల్పించాలని కళత్తూరు ఎస్టీకాలనీవాసులు అధికారులకు విన్నవించారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు అభ్యర్థించారు. అంబూరులో తెలుగుగంగ కాలువ ద్వారా సాగునీటి వసతిని కల్పించాలని కోరారు. గ్రామసభలో పక్కాఇళ్లు, రేషన్‌కార్డులు, పింఛన్ల కోసం దరఖాస్తులను అధికారులకు అందించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీరామచంద్రమూర్తి, వ్యవసాయశాఖ ఏడీ మల్లికార్జున్, ఎంపీడీవో సుబ్రమణ్యం, వెలుగు ఏపీఎం జ్యోతి, తెదేపా మండలఅధ్యక్షుడు చలపతినాయుడు, జిల్లాతెలుగుయువత ప్రధానకార్యదర్శి పవన్, స్థానిక నాయకులు మునిభూషణమ్మ, మునిచంద్రారెడ్డి, మధునాయుడు, కుమారస్వామి, సర్పంచులు లతీఫ్, గోవిందయ్య పాల్గొన్నారు.

కేవీబీపురం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టుతున్న సంక్షేమ పథకాలు, వాటి అమలు చూసి ప్రతిపక్ష నేతలు ఓర్వలేక పోతున్నారని తెదేపా మండల అధ్యక్షుడు మునస్వామియాదవ్ ఎద్దేవా చేశారు. శనివారం కేవీబీపురం మండలంలోని పెరిందేశం, ఆదవరం, కళత్తూరు పంచాయతీల్లో 'జన్మభూమి-మాఊరు' గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళత్తూరు, ఆదవరంలో ప్రభుత్వం పూర్తిగా అనర్హులకు అండగా నిలుస్తోందని వ్యక్తిగత కక్ష్యసాధింపుతో సంక్షేమ పథకాలు అర్హులకు అందించడంలేదని స్థానిక వైకాపా నేతలు గ్రామసభను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. తెదేపా ప్రజాప్రతినిధులు, అధికారులు కలుగచేసుకుని ప్రభుత్వ పథకాలు పంచాయతీల్లో ఎక్కడ దుర్వినియోగమయ్యాయో చెప్పాలని కోరారు. సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని వైకాపా నేతలకు ధీటుగా సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా వైస్ఎంపీపీ కిరణ్‌యాదవ్ మాట్లాడుతూ 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టుతున్నారని స్పష్టం చేశారు. ఈ ఆదరణను చూడలేక వైకాపా నేతలు ప్రజల్లో తెదేపాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు వాణి, ఆర్‌డబ్ల్యుఎస్‌డీఈ సతీష్, ఎంపీడీవో సీతారామయ్య, తహసీల్దార్ ప్రకాష్‌బాబు, మండల అధికారులు తెదేపా నాయకులు గోపినాధరెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, బాలసుబ్రమణ్యంయాదవ్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


పిచ్చాటూరు: అనధికార వ్యక్తికి, ప్రజలకు వాగ్వాదం చూస్తుండిపోయిన అధికారగణం

వెంగళత్తూరు జన్మభూమిలో రగడ

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: జనవరి రెండో తేదీ నుంచి ప్రారంభమైన 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో సుమారు 21 శాఖల అధికారులు హాజరై ప్రభుత్వ పథకాలపై సమీక్షిస్తూ ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తూ పలు సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపుతూ ముందుకెళుతున్నారు. అయితే ఓ అనధికార వ్యక్తి కారణంగా గ్రామసభల్లో రగడ నెలకొంటోంది. కార్యక్రమంలో అన్నీ తానై అంటూ మైక్‌లో ఆవాస్తవాలను మాట్లాడటం.. ప్రజలను అవమానించడం, అధికారులకు ఇబ్బందిగా మారింది. గ్రామస్థులపై కించపరిచేలా మాట్లాడటంతో పోలీసులు ఓ వైపు అదుపు చేస్తున్నా.. సుమారు 30 నిమిషాలకు పైగా సమావేశంలో గందరగోళం నెలకొంది. ప్రత్యేకాధికారి ధనంజయులు, తహసీల్దారు కిరణ్‌కుమార్, ఎంపీడీవో ఉషాసుందరి ఏమీ చేయలేక చోద్యం చూస్తూ ఓ పక్కన కూర్చొండిపోయారు. అనంతరం తహసీల్దారు చొరవ తీసుకుని గ్రామస్థులకు సర్దిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది. ఇకనైనా సభావేదికపై అనధికారిక వ్యక్తుల కారణంగా కాలాన్ని వృథా చేయడం తగదని పలువురు సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఇటువంటి వారికి ప్రాధాన్యత ఇవ్వడంపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వండి

నారాయణవనం, న్యూస్‌టుడే: కశింమిట్టలో ఇళ్లు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని మండల తెదేపా అధ్యక్షుడు గిరిబాబు కోరారు. జన్మభూమి-మా ఊరులో భాగంగా శనివారం కశింమిట్ట, భీమునిచెరువులో గ్రామసభలు నిర్వహించారు. కశింమిట్ట రెవెన్యూలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతోందని ఆ భూమిలో ఇళ్లులేని పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరుతూ గ్రామస్థులు వినతిపత్రం అందించారు. భీమునిచెరువు గ్రామంలో అభివృద్ధిపై వివక్ష చూపుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు అందకుండా అధికార పార్టీ నాయకులు అడ్డుకోవడం దారుణమన్నారు. ఈ సందర్భంగా కశింమిట్టలో ఆనందలహరి అభ్యసన తరగతి గదిని అధికారులు ప్రారంభించారు.

కంకర లారీలు సీజ్

సత్యవేడు, న్యూస్‌టుడే: అధిక బరువు, అనుమతులు సరిగా లేకుండా తమిళనాడుకు చెందిన కంకర లారీలను పుత్తూరు వాహనాల తనిఖీ అధికారి దామోదరనాయుడు సీజ్ చేశారు. శనివారం సత్యవేడు ప్రాంతంలో తనిఖీలు నిర్వహించిన ఆయన నాలుగు కంకర లారీలను సీజ్ చేశారు. వాహనాలకు ఎటువంటి బిల్లులు లేకుండా అధిక బరువుతో వెళ్తున్నట్లు గుర్తించిన ఆయన వాటిని అదుపులోకి తీసుకుని ఆర్టీసీ డిపోకు తరలించారు. రూ.80 వేలు జరిమానా విధించినట్లు తెలిపారు.

విజయకుమారికి సావిత్రిబాయి పూలే అవార్డు

నాగలాపురం, న్యూస్‌టుడే: మహిళా విమోచన మండలి వ్యవస్థాపకురాలు మెర్సీ విజయకుమారికి సమతాభారత్ కళలు, సాంస్కృతిక అకాడమి నిర్వాకులు సావిత్రిబాయి పూలే అవార్డు అందించి సన్మానించారు. విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడంలో విశేష కృషి చేస్తున్న విజయకుమారి సేవలను వారు ప్రశంసించారు. అనంతరం తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అవార్డును రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ జూపూడి ప్రభాకరరావు అందించి అభినందించారు.



శ్రీకాళహస్తి

సాయిరామ్:	2 కంట్రీస్
బలరాం:	ఒక్క క్షణం
విజయలక్ష్మి:	గరుడ వేగ
శ్రీనివాస:	జ్యూమాంజి
రామచంద్ర:	హలో
ఆర్ఆర్:	ఎం.సి.ఎ.

వరదయ్యపాళెం

గౌరీశంకర్-	ఎంసీఏ

మద్యం మత్తులో వాహనాలు నడిపి శిక్షకు గురికావద్దు

సత్యవేడు, న్యూస్‌టుడే: మద్యం మత్తులో వాహనాలు నడిపి శిక్షకు గురికావద్దని సత్యవేడు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఆదినారాయణ సూచించారు. శనివారం కోర్టు ఆవరణలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి యువత వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారినపడుతున్నారని తెలిపారు. ప్రమాదాల నివారణకు ప్రభుత్వం శిక్షలను కఠినతరం చేసిందని చెప్పారు. గ్రామాల్లో పేదలకు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ భూములను ఎవరు కొనుగోలు చేసినా అవి వారికి వర్తించవన్నారు. భూ క్రయ విక్రయాలపై పూర్తి అవగాహన ఉండాలని లేకుంటే ఇబ్బందులు తప్పవని ఆయన వివరించారు. అనంతరం వివిధ సమస్యలపై 25 మంది న్యాయమూర్తిని కలిసి సమస్యలను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లోకేశులు, న్యాయవాదులు పార్థిబన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


న్యాయమూర్తికి సమస్యను విన్నవించుకుంటున్న మహిళ

8008535328
80082 34889
8008224529
8008535330
1800-425-8888
ఉచితంగా

వృద్ధుడు అదృశ్యం..

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని వెలంపాళెంలో నివాసముంటున్న శ్రీలక్ష్మి తండ్రి సుబ్రహ్మణియన్(70) శుక్రవారం నుంచి కన్పించకపోవడంతో ఆయన కుటుంబీకులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. విశ్రాంత ఆర్మీ ఉద్యోగి అయిన ఇంటి నుంచి వెళ్లిపోయారని, పట్టణంలోని పలు ప్రాంతాల్లో వెదికినా కన్పించలేదని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

శ్రీకాళహస్తి

కరపత్రాలు ఆవిష్కరణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర శ్రీకాళహస్తి పర్యటనకు సంబంధించిన కరపత్రాలను స్థానిక నేతలు సిద్ధం చేశారు. నవరత్నాల పథకానికి సంబంధించి కరపత్రాలను నియోజక వర్గ సమన్వయకర్త బియ్యపు మధుసూదన్‌రెడ్డి శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

'సర్వే'క్షణం... మార్కుల భయం


శ్రీకాళహస్తి పట్టణ విహంగ వీక్షణం

- ర్యాంకుల్లో పురోభివృద్ధికి కసరత్తు
- సర్వేకు సిద్ధమవుతున్న ప్రత్యేక బృందాలు

దేశ వ్యాప్తంగా.. ప్రభుత్వాలు.. ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న అంశం.. స్వచ్ఛభారత్. ప్రస్తుతం విస్తరిస్తున్న 75 శాతం మేర అనారోగ్య సమస్యలకు మూలం పరిసరాల పరిశుభ్రంగా లేకపోవడమే. ఈ పరిస్థితి నుంచి.. దేశాన్ని స్వచ్ఛత వైపు నడిపించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకెళ్తున్నాయి. ప్రస్తుతం ఆయా పురపాలక సంఘాలకు భారీగా నిధులు విడుదల చేస్తున్నాయి. వాటిని వ్యయం చేపట్టాక.. ఆయా ప్రాంతాల్లో వచ్చిన మార్పుల పర్యవేక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బృందాన్ని నియమించింది. స్వచ్ఛసర్వేక్షణ్ పేరిట.. ఈ బృందాలు ఆయా పురపాలక సంఘాల్లో పరిస్థితిని సందర్శించి ర్యాంకులు కేటాయించడం జరుగుతుంది. ప్రస్తుతం ఆ బృంద సందర్శన ఉండటంతో అధికారులు, ప్రజాప్రతినిధులకు సర్వే భయం పట్టుకుంది.

న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పురపాలక సంఘ పరిధిలో పుణ్యక్షేత్రం ఉండటంతో.. ఆధ్యాత్మిక గుర్తింపుతో పాటు.. నిధుల మంజూరులోనూ ప్రత్యేక గుర్తింపును చాటుకోవడం విశేషం. ఇక్కడి పట్టణ జనాభా 80,063 మంది. కేంద్రప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన అమృత్ పథకం అమలుకు అర్హత చాటుకోవాలంటే లక్ష మంది జనాభాకంటే ఎక్కువగా ఉంటేనే ఈ పథకం వర్తిస్తుంది. అయితే తక్కువ జనాభా ఉన్నా.. శ్రీకాళహస్తీశ్వరాలయం కొలువుదీరి ఉండటం, జనాభాతో పాటు నిత్యం.. ఇక్కడి ఆలయ సందర్శనకు కనీసం 30 వేల మందికి పైగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో.. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకంలో అవకాశం కల్పించింది. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఈ పట్టణాన్ని చెత్త రహితంగా తీర్చిదిద్దాలని సంకల్పించింది.


పురపాలక సంఘ కార్యాలయం

'స్వచ్ఛత' ర్యాంకులు..

పారిశుద్ధ్య నిర్వహణ.. చెత్తసేకరణ.. సేకరించిన చెత్త వినియోగం.. ఘన వ్యర్థాల నిర్వహణ.. పట్టణ పరిధిలో పారిశుద్ధ్య పరిస్థితి.. బహిరంగ మలవిసర్జన.. పాఠశాలల్లో మరుగుదొడ్ల వాడకం.. ఇలాంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నియమించిన స్వచ్ఛ సర్వేక్షణ్ బృందాలు పరిశీలన చేస్తుంటాయి. గత ఏడాది ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛసర్వేక్షణ్ బృందాలు పట్టణంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి. అప్పట్లో.. ప్రధానంగా మూడు అంశాలపై పరిశీలన చేశారు. అవేమంటే..

- సెల్ఫ్ అసెస్‌మెంట్: స్వచ్ఛత విషయంలో శ్రీకాళహస్తి పురపాలక సంఘం ఎంత మేరకు శ్రద్ధ వహిస్తోంది..

పురపాలక సంఘం	: శ్రీకాళహస్తి
వార్డుల సంఖ్య	: 35
పట్టణ జనాభా	: 80,063
ప్రత్యేకత	: పురపాలక సంఘ పరిధిలో ముక్కంటి ఆలయం ఉండటం
ప్రత్యేక గుర్తింపు	: అమృత్ పట్టణం
స్వచ్ఛసర్వేక్షణ్‌లో గత ఏడాది ర్యాంకు	: 214/500

వచ్చిన చెత్త నిల్వలు తొలగించడానికి ఎలాంటి చర్యలు చేపట్టారు.. బహిరంగ మలవిసర్జన చేస్తున్న ప్రాంతాలేమైనా ఉన్నాయా.. సేకరించిన చెత్త నిల్వలను తడి, పొడి చెత్తలుగా విభజించి ఘన వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపడుతున్నారా లేదా అన్న విషయాలపై.. ఇక్కడి అధికారులు ఎప్పటికప్పుడు నివేదికలు పంపాల్సి ఉంది. వీళ్లు పంపే నివేదికలను కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షణ్ కింద నియమితులైన కేంద్ర బృంద సభ్యులకు పంపి.. అధ్యయనం చేయిస్తుంది.

నాణ్యత.. నియంత్రణ తనిఖీలు...:

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో.. ఇక్కడి అధికారులు స్వచ్ఛతో సాధించిన ప్రగతికి సంబంధించి పంపిన నివేదికలను అధ్యయనం చేసిన సభ్యులు.. ముందస్తు సమాచారం లేకుండా.. ఆకస్మికంగా తనిఖీలు చేపడతారు. ఎక్కడకు వెళ్లాలి.. ఏం తనిఖీ చేయాలన్నది.. తనిఖీ సభ్యులకు ముందస్తుగా తెలియదు. ఆయా పురపాలక సంఘానికి చేరుకున్నాక.. ఆయా ప్రదేశాలను కేంద్ర కమిటీ సూచిస్తుంది. కమిటీ సూచనల మేరకు అక్కడి పరిస్థితులను అప్పటికప్పుడు కేంద్ర కమిటీకి ట్యాబ్‌ల ద్వారా తెలియజేయాలి. అధికారులు ఇచ్చిన నివేదికలకు, క్షేత్ర స్థాయిలో పరిస్థితికి ఏదైనా వ్యత్యాసం ఉంటే.. వాళ్లిచ్చే మార్కుల్లో 3/4 మార్కుల కోత కూడా ఉంటుంది. ఆ ప్రకారం.. తనిఖీలు విస్తృత స్థాయిలో నిర్వహించి ర్యాంకులు కేటాయించడం జరుగుతుంది.

- **సిటిజన్ ఫీడ్‌బ్యాక్..:** ఇది ఆఖరు ఘట్టం. ఇక్కడి పురపాలక సంఘ పరిధిలోని స్వచ్ఛభారత్ పనితీరు ఏ విధంగా ఉంది.. ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు ఎంత మేరకు సఫలీకృతం అవుతున్నాయన్నది ఆయా ప్రాంత ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం జరుగుతుంది. ఇలా మూడు అంశాలు పూర్తయ్యాక.. స్వచ్ఛతకు సంబంధించి ర్యాంకులు కేటాయిస్తారు.

పోటీ విస్తృతం..

స్వచ్ఛ సర్వేక్షణ్ బృందాల పరిశీలనలు జనవరి నాలుగో తేదీ నుంచి ప్రారంభమయ్యాయి. గత ఏడాది దేశ వ్యాప్తంగా అయిదు వేల పురపాలక సంఘాలు, కార్పొరేషన్లల్లో తనిఖీలు నిర్వహించాయి. శ్రీకాళహస్తి పురపాలక సంఘానికి 214వ స్థానంలో నిలిచింది. అయితే ఈ ఏడాది పోటీ మరింత విస్తృతం కానుంది. దేశ వ్యాప్తంగా 4041 నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు పోటీలో పాల్గొననున్నాయి. దీంతో పురపాలక సంఘాల మధ్య పోటీ తీవ్రత మరింత ఎక్కువ కావడంతో పాటు.. ఈ పరిశీలనల బృందం.. జనవరి నుంచి మూడు నెలల్లోపు సర్వేను పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాల్సి ఉంది. పైన పేర్కొన్న మూడు అంశాలను పరిగణలోనికి ప్రస్తుతం పోటీలో ఉన్న పురపాలక, నగర పాలక సంస్థలకు ర్యాంకులు కేటాయించనున్నారు.

సహకరిస్తే.. రెండంకెల్లో వృద్ధి..

స్వచ్ఛత సాధించాలంటే.. అధికారగణంతోపాటు ప్రజాప్రతినిధులు.. పట్టణ ప్రజలందరి సహకారం ఎంతో అవసరం. ప్రస్తుతం స్వచ్ఛసర్వేక్షణ్ సర్వేల దృష్ట్యా ఇప్పటికే హోటళ్లు, లాడ్జిలు, దుకాణదారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశాం. చెత్త తొలగింపు విషయంలో ఆలస్యం లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడిక్కడ చెత్తను నిర్దేశిత సమయంలోపు సేకరించి డంపింగ్‌యార్డుకు చేరవేస్తున్నాం. అక్కడ తడి, పొడి చెత్తలను వేరుచేయడంతో పాటు ఘన వ్యర్థాల నిర్వహణకు శ్రీకారం చుట్టదలిచాం. ప్రస్తుతం ఉన్న పారిశుద్ధ్య కార్మికులు, కొత్తగా వచ్చిన యంత్రాలతో స్వచ్ఛ శ్రీకాళహస్తి సాధనకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాం. ఈ దఫా పోటీ మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో రెండంకెల ర్యాంకు సాధించే దిశగా శ్రమిస్తున్నాం. **- రమేష్‌బాబు, కమిషనర్, పురపాలకసంఘం**

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి

మునగలపాళెం(ఏర్పేడు), న్యూస్‌టుడే: స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధిని సాధించవచ్చునని ఎంపీడీవో చిన్నరెడ్డప్ప అన్నారు. మండలంలోని మునగలపాళెంలో శనివారం సాక్షరభారత్ వృత్తిశిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా స్వయం ఉపాధిపై మొగ్గుచూపి కుటుంబ పోషణలో భాగస్వాములుగా కావాలని వివరించారు. ఇందులో భాగంగా సాక్షరభారత్ ఆధ్వర్యంలో కుట్టుయంత్రం, కంప్యూటర్ విద్యపై ఉచితంగా శిక్షణ కల్పిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సాక్షరభారత్ సహాయ డైరెక్టర్ ఎల్.వి రమణారెడ్డి, ఏపీవో బయన్న, మస్తాన్, రత్నమాల, హిమబిందు, కవితలు పాల్గొన్నారు.


నిరుద్యోగులకు వృత్తివిద్యాసామాగ్రిని అందజేస్తున్న ఎంపీడీవో చిన్నరెడ్డెప్ప, ప్రజాప్రతినిధులు

ఇళ్ల స్థలాల సాధనకు పాదయాత్ర

రేణిగుంట, న్యూస్‌టుడే: మండలంలోని పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీపై ఉన్న నిషేధాన్ని ఎత్తేయాలని కోరుతూ పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం పాంచాలినగర్‌లో పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్లస్థలాలపై ఉన్న నిషేధం ఎత్తివేసేందుకు ఐదవవిడత జన్మభూమిలోనైనా ప్రభుత్వం స్పందించాలని పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు.

సమస్యల పరిష్కార వేదికే జన్మభూమి

రేణిగుంట, న్యూస్‌టుడే: ప్రజల సమస్యల పరిష్కార వేదికలే జన్మభూమి గ్రామసభలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి అశోక్‌గజపతిరాజు అన్నారు. రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన ఆయన తిరుపతి నుంచి హైదరాబాద్, బెంగుళూరుకు ఇండిగో నూతన సర్వీసులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి మాఊరు కార్యక్రమంలో అధికారులు ప్రజల వద్దకు చేరుకుని సమస్యలను తెలుసుకోవడానికి అవకాశం ఏర్పండిందన్నారు. గొప్పలు చెప్పుకునే వేదిక కాదని తెలియక వైసీపీ నాయకులు ఏదేదో మాట్లాడుతున్నారని తెలిపారు. బీజేపీతో మాకు ఎలాంటి విభేదాలు లేవన్నారు. కొందరు బీజేపీతో కలసి పని చేయడాన్ని ఇష్టపడతారు మరికొందరు బయటకు వచ్చి పోటీ చేయడం ఇష్టపడతారని చెప్పారు. టిడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాలతో పార్టీ ముందుకెళ్తుందని అన్నారు. మలేషియా నుంచి ఎక్కువగా రాకపోకలు ఉన్నందున త్వరలో అన్ని సిద్ధం చేసి ఇంటర్‌నేషనల్ విమానాలు వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం రోడ్డు మార్గాన కుటుంబసభ్యులతో తిరుమలకు బయలుదేరి వెళ్లారు. ఆయనకు స్వాగతం పలికిన తిరుపతి ఉపపాలనాధికారి నిషాంత్‌కుమార్, విమానాశ్రయ డైరెక్టర్ పుల్లా, ఎఈఎస్‌వో దేవేంద్ర, ఈఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ మనీష్ ఉన్నారు.



కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజుకు స్వాగతం పలుకుతున్న తిరుపతి ఉపపాలనాధికారి నిషాంత్‌కుమార్

పాడి రైతులను ఆదుకోవడం లక్ష్యం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పాడి రైతులను ఆదుకోవడం తమ బాధ్యతని శ్రీకాళహస్తి సహకార పాల సొసైటీ సంస్థ అధ్యక్షుడు రావిళ్ల మునిరాజానాయుడు తెలిపారు. సంక్రాంతి కానుకగా తమ సంస్థకు పాలు సరఫరా చేసిన పాడిరైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. సొసైటీ కార్యాలయంలో శనివరం కార్యవర్గ సభ్యులతో ఆయన సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి డిసెంబరు 31వ తేదీ వరకు సంస్థకు పాలు సరఫరా చేసిన పాడి రైతులకు ఒక లీటరుకు రూ.1.50 చొప్పున 25,18,466 లీటర్లకు 37,77,699 రూపాయలు బోనస్ రూపంగా చెల్లించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సంస్థ చరిత్రలో పాల ఉత్పత్తిదారులకు ఇంత నగదు చెల్లింపు చేయడం ఇదే ప్రథమని తెలిపారు. దాణా ధరలు పెరగడం, పశువులకు గాలికుంట వ్యాధి సోకడంతో పాడిరైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. సమావేశంలో సభ్యులు జి.గురుస్వామి, సుబ్రహ్మణ్యం, మహాలక్ష్మి, శోభ, పార్థసారథిరెడ్డి, రవి, రామచంద్రనాయుడు, జానకమ్మ పాల్గొన్నారు.

దోష పూజలు చేయించుకున్న సినీగాయకుడు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సినీ గాయకుడు కృష్ణచైతన్య శనివారం ముక్కంటి ఆలయంలో రాహు, కేతు సర్పదోష నివారణ పూజలను చేయించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకున్నారు. దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు.



(Dwaraka) https://t.me/telugudailynews

శ్రీకాళహస్తి

విద్యార్థులకు రాతపుస్తకాలు పంపిణీ

బీవీపురం (శ్రీకాళహస్తి గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని బీవీపురం ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో శనివారం విద్యార్థులకు రాతపుస్తకాలను పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన పిళ్లారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు పిళ్లారి దుర్గాప్రసాద్ విద్యార్థులకు వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే ఓ లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించేదిశగా ఎదగాలని అభిలషించారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించినపుడే లక్ష్యాలను సాధించగలరని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పీవీ రమేష్, శ్రీనివాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



అడ్డుపడినా.. అభివృద్ధి ఆగదు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: అభివృద్ధిని అడ్డుకునేందుకు ఎవరెంతగా ప్రయత్నించినా.. తాము అభివృద్ధిని చేసి తీరుతామంటూ పురపాలక సంఘ ఇన్‌ఛార్జి ఛైర్మన్ పార్థసారథి స్పష్టం చేశారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని పురస్కరించుకుని పట్టణంలోని 17, 18, 20, 21 వార్డుల్లో శనివారం సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము 35 వార్డుల్లో గెలవకపోయినా.. అన్నీ వార్డుల అభివృద్ధి తమవేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సంయుక్త సహకారంతో శ్రీకాళహస్తి పట్టణాన్ని ప్రజలందరూ ఏవిధంగా చూడాలనుకుంటున్నారో.. ఆ విధంగా చేసి చూపించి తీరుతామని వెల్లడించారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని అడ్డంకులు సృష్టించి అడ్డుపడినా.. వాటిని అధిగమించి అభివృద్ధి పనులు చేపడతామన్నారు. పురపాలక సంఘ కమిషనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ.. పురపాలక సంఘ పరిధిలో స్వచ్ఛసర్వేక్షణ్‌కు సిద్ధమవుతున్నామని, అందరి సహకారం ఉంటే తప్పక మంచి ర్యాంకు సాధిస్తామన్నారు. పట్టణ ప్రజలకు అవసరమైన అన్నీ మౌలిక వసతులు కల్పనకు తాము సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. పురపాలక సంఘ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందుబాటులోనికి తీసుకువచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నేతలు గురవయ్యనాయుడు, శ్రీరామ్మూర్తి, డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, ఆయా వార్డు కౌన్సిలర్లు రంగయ్య, నివేదిత, విజయలక్ష్మి, నాగేశ్వరరావు, వార్డు కమిటీ అధ్యక్షుడు నంద, వర్మ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



17వ వార్డు జన్మభూమి కార్యక్రమంలో అభివృద్ధిపై.. తెదేపా, వైకాపాల వాగ్వాదం

● రాజకీయ కార్యక్రమంగా 'జన్మభూమి'..: జన్మభూమి కార్యక్రమాన్ని పార్టీలకు అతీతంగా ప్రజాసమస్యల పరిష్కార లక్ష్యంతో నిర్వహిస్తుంటే.. శనివారం రోజున 17వ వార్డులో.. వైకాపా నేతలు జైజగన్.. జైజై జగన్ అంటూ నినాదాలు చేయడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఆ వార్డు కౌన్సిలర్ రంగయ్య నేతృత్వంలో సమావేశం ప్రారంభమైంది. ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివృద్ధికి కేటాయించిన నిధులు ఒక్క వార్డుకే పరిమితం చేయడంపై ధ్వజమెత్తారు. విమర్శలపై ఇన్‌ఛార్జి ఛైర్మన్ పార్థసారథి వివరణ ఇచ్చారు. ఓ ప్రణాళిక బద్ధంగా పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామని, పలు వార్డుల్లో ఎస్సీ, ఎస్టీలు కలసి ఉన్నారని, తుఫాన్‌నగర్‌లో కేవలం ఎస్టీలు ఎక్కువగా ఉండటంతో అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. దీంతో వైకాపా, తెదేపా సభ్యులు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. జైజగన్ అంటూ నినాదాలు చేయడం.. అది చూసి తెదేపా నేతలు తామేమీ తక్కువ కాదంటూ.. జై చంద్రబాబు అంటూ ప్రతినినాదాలు చేయడంతో ఇది జన్మభూమి సమావేశమా.. పార్టీ కార్యక్రమాలా అన్నది తెలియక గందరగోళానికి గురయ్యారు.

పథకాలపై ప్రచారం అవసరం

ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందంటూ శాప్ మాజీ ఛైర్మన్ పి.ఆర్.మోహన్ ధ్వజమెత్తారు. పథకాలపై ప్రచారం కల్పించడంలో అధికారగణం విఫలమవుతోందని, పాలకులు చొరవ తీసుకోవాలని కోరారు.

31న ముక్కంటికి గ్రహణ కాల అభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: గ్రహణం సందర్భంగా అన్నీ ఆలయాలు మూత వేసినా.. శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయం మాత్రం తెరిచి ఉంచడం.. ఆ సమయంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత. ఈ నెల 31వ తేదీన చంద్రగ్రహణం కారణంగా ముక్కంటి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజాది కార్యక్రమాలతో పాటు గ్రహణ సమయ అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. అలాగే ఈ నెల 15, 16, 17 తేదీల్లో ఆలయంలో స్వామి, అమ్మవార్లకు నిర్వహించే అభిషేకసేవలన్నీ రద్దు చేసినట్లు తెలిపారు. ఏకాంతంగా జరుగుతాయని, భక్తులను అనుమతించబోమని వెల్లడించారు. 15న ప్రదోషమూర్తుల గిరిప్రదక్షిణ, 16న శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత సోమస్కంధమూర్తి గిరిప్రదక్షిణ మహోత్సవం, అదే రోజు రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీప్రసన్న వరదరాజస్వామి తెప్పోత్సవం, 17న తై అమావాస్య (తమిళ సంప్రదాయం) సందర్భంగా భరద్వాజేశ్వరాలయంలో శ్రీస్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకసేవలు, 24న రథసప్తమి సందర్భంగా సూర్యప్రభపై ఉత్సవమూర్తుల ఊరేగింపు మహోత్సవం ఉంటుందని చెప్పారు. 27న భీష్మ ఏకాదశి వేడుకలు, 31వ తేదీన శ్రీవ్యాసపూర్ణిమ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

పథకాలు సద్వినియోగం చేసుకోండి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: బ్రాహ్మణుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని, అందుబాటులో ఉన్న పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలంటూ జిల్లా సమన్వయకర్త హనుమంతరావు అన్నారు. పట్టణంలోని భానోదయా కలంకారీ శిక్షణ కేంద్రంలో బ్రాహ్మణ మహిళలతో ఆయన సమావేశమయ్యారు. ప్రభుత్వం అందుబాటులోనికి తీసుకువస్తున్న పథకాల గురించి అందరికీ వివరించారు. కార్యక్రమంలో కలంకారీ సంస్థ అధ్యక్షురాలు పద్మావతితో పాటు పలువురు బ్రాహ్మణ సంఘం మహిళలు పాల్గొన్నారు.

విజ్ఞానమేళాలో విద్యార్థుల ప్రతిభ

కరకంబాడి(రేణిగుంట), న్యూస్‌టుడే: మండలంలోని కరకంబాడి ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు తిరుమలేష్, తరుణ్‌లు ఇండోర్ ఎయిర్ పొల్యూషన్ ప్రాజెక్ట్‌తో ప్రతిభ కనబరిచారు. నెల్లూరులో 4, 5 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి విజ్ఞానమేళాలో విద్యార్థులు నిత్యజీవితంలో మనం వినియోగించే రకరకాల క్లీనింగ్ వస్తువులు ద్వారా ఆరోగ్యానికి కలిగే హానిని వివరించారు. విద్యార్థుల ప్రతిభ ఆధారంగా ఈ ప్రాజక్ట్ దక్షిణ భారత స్థాయి ప్రదర్శనకు ఎంపికయినట్లు ఉపాధ్యాయురాలు సుధారాణి తెలిపారు. ఈనెల 8 నుంచి 12 వరకు సికింద్రాబాద్‌లో జరిగే దక్షిణ భారత విజ్ఞానమేళాలో సదరు విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

దామినేడు గృహాలు సిద్ధం

రేణిగుంట, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమానికి హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి రేణిగుంట విమానాశ్రయానికి శనివారం విచ్చేశారు. నెల్లూరులోని జన్మభూమి కార్యక్రమానంతరం తిరుగు ప్రయాణంలో విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రిని జిల్లాపాలనాధికారి, మున్సిపల్ కమిషనరు హరికిరణ్‌లు కలిశారు. తిరుపతి దామినేడు వద్ద నిర్మిస్తున్న ఎన్టీఆర్ గృహాలు నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయనకు విన్నవించారు.



దామినేడు గృహాలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని ముఖ్యమంత్రికి వివరిస్తున్న ప్రద్యుమ్న

శునకం స్వైరవిహారం

వెదళ్లచెరువు (రేణిగుంట), న్యూస్‌టుడే: శునకం స్వైరవిహారం చేసి ముగ్గురిని గాయపరిచిన సంఘటన మండంలోని వెదళ్లచెరువులో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు గ్రామంలో శునకాలు పెరిగిపోయాయని తెలిపారు. ఈ ఘటనలో మోహన్ కుమార్తె భావన(4), సోమశేఖరాచ్చారి కుమారుడు బ్రహ్మయ్య(15), శేషాలరెడ్డి కుమారుడు కుసుల్‌కుమార్(5)ను శునకం దాడిలో గాయపడినట్లు తెలిపారు.



వెదళ్లచెరువులో శనుకం దాడిలో గాయపడ్డ చిన్నారి

విద్యార్థుల విహారయాత్రకు విరాళం

వేడాం (శ్రీకాళహస్తి గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని అల్లిమడుగు ప్రభుత్వ గిరిజన ప్రాథమికోన్నత పాఠశాల్లో విద్యార్థులను విహారయాత్రకు తీసుకెళ్లేందుకుగాను దాత విరాళం అందజేశారు. వేయిలింగాలకోన వద్దనున్న గోఆశ్రమ నిర్వాహకుడు స్వయంభులింగస్వామి పాఠశాల విద్యార్థులకు నిత్యం పాలు, పండ్లు అందిస్తుంటారు. విద్యార్థులను విహారయాత్రకు తీసుకెళ్లేందుకు పాఠశాల ఉపాధ్యాయులు సిద్ధమవుతున్నట్లు తెలియడంతో తనవంతుగా రూ.5600 విరాళాన్ని ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్యకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మనోహర్, భారతి, రమేష్, కల్పన పాల్గొన్నారు.

ఆకతాయిలతో మహిళలకు ఇక్కట్లు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: తెలుగుగంగ కాలనీలో ఆకతాయిల అల్లరి చేష్టలతో మహిళలకు ఇబ్బందులు పడతున్నారని శాప్ మాజీ ఛైర్మన్ పి.ఆర్.మోహన్ అన్నారు. పట్టణంలోని 18వ వార్డులో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన వార్డు పరిధిలోని పలు సమస్యలను శనివారం అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యల పరిష్కారానికి ఆ మార్గంలో సీసీ కెమెరాలు చేయడమే పరిష్కారమని తెలిపారు. పోలీసులు కొన్నాళ్ల పాటు ప్రత్యేక నిఘా పెట్టాలని కోరారు. మురుగునీటి కాల్వలు సరిగా లేవని, నీటి వసతి కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోందన్నారు. ఈ విషయమై కౌన్సిలర్ నివేదితతో కలసి పురపాలక సంఘ కమిషనర్ రమేష్‌బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు.

● పట్టణంలోని కైలాసగిరి కాలనీలో నిర్వహించిన గ్రామసభలో పలువురు స్థానికులు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రతిసారి అది చేస్తాం.. ఇది చేస్తాం అంటూ హామీలు ఇవ్వడమే తప్ప ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు చేపట్టలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తమకు స్పష్టమైన హామీ ఇచ్చే వరకు జన్మభూమి నిర్వహించనీయమని పట్టుపట్టారు. అధికారులు ఇచ్చిన హామీతో గ్రామసభ సజావుగా నిర్వహించారు.



సమస్యలపై వినతి పత్రం అందజేస్తున్న శాప్ మాజీ ఛైర్మన్ పి.ఆర్.మోహన్

సువర్ణముఖిలో చెక్‌డ్యాం నిర్మించాలి


చెల్లూరు(ఏర్పేడు), న్యూస్‌టుడే: సువర్ణముఖి నదిలో నీరు నిల్వ ఉండేలా చెక్‌డ్యాంను నిర్మించాలని మండలంలోని మునగలపాళెం ప్రజలు అధికారులకు విన్నవించుకున్నారు. శనివారం మండలంలోని ఎండీపుత్తూరు, మునగలపాళెం, చెల్లూరు, గుండ్లకండ్రిగ పంచాయతీలో జన్మభూమి- మా ఊరు గ్రామసభలను నిర్వహించారు. మునగలపాళెం ప్రజలు మాట్లాడుతూ రెండువేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో సువర్ణముఖినదిలో చెక్‌డ్యాం నిర్మాణానికి ప్రభుత్వం రూ. కోట్లు కేటాయించినప్పటికి నీటిపారుదలశాఖ అధికారులు రెండువేల ఎకరాలు ఆయకట్టకు బదులగా 200 ఎకరాలని తప్పుగా నివేదికలు పంపడం దారుణమన్నారు. ఈ ప్రాంతానికి సాగుజలాలు లేక ఇబ్బందులు ఎదుర్కొవడంతో పాటు ఇసుక రవాణ మితిమీరిందని వాపోయారు. పాఠశాల క్రీడామైదానం ఆక్రమణకు గురికావడంతో విద్యార్థులు క్రీడలకు దూరంగా ఉండాల్సి వస్తోందన్నారు. ఏర్పేడు ప్రమాద ఘటనలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించి ఏడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు జీతం అందించక పోవడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని వారు అధికారులకు విన్నవించుకున్నారు. ప్రమాదంలో అమరులైన వారికి సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సంతాపం తెలుపకపోవడం దారుణమంటూ స్థానికులు మండిపడ్డారు.



మునగలపాళెం జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ప్రతిజ్ఞచేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

తమ కుటుంబాన్ని ఆదుకోవాలి

ఏర్పేడు రోడ్డు ప్రమాదంలో ఓ కాలును పోగొట్టుకోవడంతో కుటుంబ పోషణభారంగా మారిందని బాధితుడు దాము ఎంపీడీవో చిన్నరెడ్డప్పకు విన్నవించుకున్నారు. తనకు పింఛన్ ఒక నెల అందజేసి అటు తర్వాత విస్మరించారని అధికారులు ఎదుట బోరున విలపించారు. పింఛన్ అందజేయడంతో పాటు జడ్పీ ఉన్నతపాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిర్వహణ బాధ్యత తమ భార్యకు అప్పగించడంతో జీవనోపాధి కలుగుతుందని ప్రాధేయపడ్డారు. దీనిపై ఎంపీడీవో స్పందించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఏవో సుహర్‌లత, తెదేపా నేతలు రాధాపతినాయుడు, బాలాజీనాయుడు, మండల అధ్యక్షుడు పొన్నారావు, గురవారెడ్డి, వేణుగోపాల్ పాల్గొన్నారు.



తిరుపతి

ప్రతాప్ - ఒక్కక్షణం
జయశ్యామ్- 2 కంట్రీస్
విఖ్యాత్-ఇన్సిడెన్స్ (తె)
బిగ్‌సినిమా- ప్రాజెక్టు జెడ్
వేల్‌రామ్స్- హలో
జగత్- ఎమ్‌సీఏ
శ్రీనివాస- గరుడ వేగ
కృష్ణతేజ- మరణ శాసనం
సంధ్య - సప్తగిరి ఎల్‌ఎల్‌బీ
సీవీఎస్- సప్తగిరి ఎల్‌ఎల్‌బీ
మినీప్రతాప్-ఇన్సిడెన్స్ (తె)
శ్రీనివాసతేజ- అమేజాన్ అడ్వెంచర్
పీజీఆర్- హలో
తేజ - సారథి
ఐ.ఎస్.మహల్- నెక్స్ట్ నువ్వే
పళని- వేళక్కారన్, సక్కాపోదు పోదు రాజా
సీఎస్ సినిమాస్-జ్యూమాంజి

శ్రీకాళహస్తి

సాయిరామ్: 2 కంట్రీస్
బలరాం: ఒక్క క్షణం
శ్రీనివాస: జ్యూమాంజి
రామచంద్ర: హలో
ఆర్ఆర్: ఎం.సి.ఏ

రేణిగుంట

పద్మ 2 కంట్రీస్

ఈనాడు దినపత్రిక కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8008535328 80082 34889
ఈనాడు 8008224529 8008535330
1800-425-8888 ఉచితంగా

(Dwaraka) https://t.me/telugudailynews

నేడు ఎమ్మెల్యే పర్యటన

ములకలచెరువు, న్యూస్‌టుడే : తంబళ్లపల్లె ఎమ్మెల్యే జి.శంకర్ అదివారం వేపూరికోటలో పర్యటిస్తారని ఎంపీపీ ఆశాబీ, ఎంపీడీవో రాజగోపాల్ తెలిపారు. ఎమ్మెల్యే అక్కడ జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ప్రభుత్వ పథకాల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేస్తారని తెలిపారు. కొత్తగా రేషన్‌కార్డులు, పింఛన్లు, ఎన్టీఆర్ గృహకల్ప పక్కాఇల్లు, ఇతర పథకాల మంజూరు కోసం దరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు.



ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

మహిళల్లో పోటీతత్వం ఉండాలి

తంబళ్లపల్లె, న్యూస్‌టుడే: కృషి, పట్టుదల, నైపుణ్యంతో ఎత్తుకు ఎదగాలని సీడీపీఓ సుజాత పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భంగా మహిళాశిశు సంక్షేమశాఖ నిర్వహిస్తున్న ముగ్గుల పోటీల్లో భాగంగా శనివారం ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి పొందిన మహిళను జిల్లా స్థాయి పోటీలకు పంపుతామని సీడీపీఓ పేర్కొన్నారు. సూపర్‌వైజర్ నాగిరెడ్డి జయమ్మ, కార్యాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసీఆర్ పతనం ప్రారంభం

ములకలచెరువు, న్యూస్‌టుడే : నాయకులపై అక్రమ కేసులు బనాయించినప్పుడే తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పతనం ప్రారంభమైందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి నరేంద్రబాబుమాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగతో పాటు అరెస్టు అయి చెంచల్‌గూడ జైల్లో ఉన్న నరేంద్ర శనివారం బెయిల్‌పై విడుదలయ్యారు. హైదరాబాదు నుంచి ములకలచెరువుకు రైల్లో వచ్చిన ఆయనకు రైల్వేస్టేషన్లో కార్యకర్తలు, నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ నాయకులను అరెస్టు చేయడం దారుణమన్నారు. ఇచ్చిన హామీని నెరవేర్చని కేసీఆర్‌కు మాదిగలే రాజకీయ సమాధి కడతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తిరుపాల్, ప్రతాప్‌కుమార్, విజయకుమార్, వెంకటప్ప, మల్లికార్జున, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

'అక్రమ కేసులతో ఉద్యమాన్ని అడ్డుకోలేరు'

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: అక్రమ కేసులను బనాయించి తమ ఉద్యమాన్ని అడ్డుకోలేరని ఎమ్మార్పీఎస్ రాష్ట్రఅధికార ప్రతినిధి నరేంద్రమాదిగ అన్నారు. హైదరాబాదులో గత నెల 17న మాదిగలు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సమయంలో పోలీసులు అరెస్టు చేసిన వారిలో బి.కొత్తకోటకు చెందిన నరేంద్రమాదిగ కూడా ఉన్నారు. పోలీసుల కస్టడీ నుంచి విడుదలై బి.కొత్తకోటకు చేరుకున్న నరేంద్రమాదిగకు శనివారం స్థానికంగా ఉన్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి మాట్లాడుతూ..తెలంగాణ సీఎం కేసీఆర్ తమను అక్రమంగా అరెస్టు చేయించారని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ కార్యదర్శి భవానీ వెంకటేష్, మండల నాయకులు చౌడప్ప, వెంకటప్ప, భాను, జేకే శ్రీనివాసులు, గంగరాజులు పాల్గొన్నారు.



బి.కొత్తకోటలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి నరేంద్రమాదిగ

తంబళ్లపల్లె

పదిమంది జూదరుల అరెస్ట్

ములకలచెరువు, న్యూస్‌టుడే : ములకలచెరువు పంచాయతీ రాగిమానుపల్లె ప్రాథమిక పాఠశాల సమీపంలోని చింతచెట్టు కింద శనివారం జూదం ఆడుతున్న పదిమందిని అరెస్టు చేసినట్లు ఎస్సై ఈశ్వరయ్య తెలిపారు. వారినుంచి రూ. 19,040లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. జూదాలు ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.



బి.కొత్తకోట: అమరనారాయణపురం గ్రామసభలో బహుమతులు ప్రదానం చేస్తున్న కన్నారావు



తంబళ్లపల్లె: కొటాల 'జన్మభూమి' గ్రామసభలో మాట్లాడుతున్న భాస్కర్‌నాయుడు



ములకలచెరువు: పెద్దపాళెంలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు వేగవంతం

తంబళ్లపల్లె నియోజకవర్గ పరిశీలకుడు కన్నబాబు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును వేగవంతం చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని జన్మభూమి కార్యక్రమం తంబళ్లపల్లె నియోజకవర్గ పరిశీలకుడు బి.కన్నారావు తెలిపారు. బి.కొత్తకోట మండలం అమరనారాయణపురం, బండారువారిపల్లెల్లో శనివారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరిగాయి. కార్యక్రమానికి హాజరైన నియోజకవర్గ పరిశీలకుడు మాట్లాడుతూ..గ్రామీణుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారి రమేష్‌రెడ్డి మాట్లాడుతూ..సమస్యల పరిష్కారానికి వేదికగా గ్రామసభలను వినియోగించుకోవాలని కోరారు. తహసీల్దారు బలరాముడు మాట్లాడుతూ.. మండలంలో కొత్తగా 175 రేషన్‌కార్డును పంపిణీ చేస్తున్నామని తెలిపారు. హార్సిలీహిల్స్ దిగువన నిర్మించబోతున్న ఉద్యానవన పరిశోధన కేంద్రానికి 89 ఎకరాల భూమిని సేకరించామని, ఈ భూములు కోల్పోయిన రైతులకు రూ.2.93 కోట్ల పరిహారాన్ని చెల్లించామని తెలిపారు. గ్రామసభల్లో 118 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దారు తెలిపారు. భూముల వివరాలను పాసు పుస్తకంలో నమోదు చేయించాలని పలువురు వినతిపత్రాలను అందజేశారు. అనంతరం పెద్దపల్లెకు చెందిన విద్యార్థుల కోలాటాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అధికారులు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మండల పరిషత్తు కార్యాలయం సూపరింటెండెంట్ థామస్‌రాజ్, తెదేపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఫర్వీన్‌తాజ్, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు నారాయణస్వామిరెడ్డి, కుమార్, సర్పంచి జయచంద్రారెడ్డి, నాగరాజు, గ్రామ కార్యదర్శులు కె.షర్ఫుద్దీన్,జీవీఎన్ స్వామి, మండల ఆర్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

'జన్మభూమి'తో గ్రామీణుల సంపూర్ణాభివృద్ధి

కొటాల ఏటిగడ్డ(తంబళ్లపల్లె): దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గ్రామీణుల శ్రేయస్సు, గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించారని, గ్రామస్థాయి నుంచి రాజకీయ చైతన్యం తెచ్చి.. మొదటి బడుగు, బలహీన, రైతు, మహిళాభివృద్ధి రాజకీయనేతగా గుర్తింపు పొందారని తెదేపా మండలాధ్యక్షుడు సిద్ధా భాస్కర్‌నాయుడు పేర్కొన్నారు. ఓట్ల కోసమో, రాజకీయాలు చేయడానికో ప్రజలను మభ్యపెట్టి మోసపూరిత పథకాలు చేపట్టడానికి 'జన్మభూమి' కార్యక్రమాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వహించలేదన్నారు. మారుమూల గ్రామీణులు, మారుమూల గ్రామాల అభివృద్ధికోసం, ప్రతి కుటుంబం నెలకు పదివేల ఆదాయ వనరులు కలిగే విధంగా చేయాలన్నదే సీఎం పట్టుదలగా పెట్టుకొన్నట్లు పేర్కొన్నారు. శనివారం కొటాలలో సర్పంచి సహదేవరెడ్డి, గోపిదిన్నెలో సర్పంచి సరస్వతి అధ్యక్షతన 'జన్మభూమి' గ్రామసభలు జరిగాయి. ప్రజలు పలు సమస్యలపై విరివిగా వినతిపత్రాలు అందజేశారు. గోపిదిన్నె గ్రామసభలో పింఛన్లు, పక్కాగృహాలు, రేషన్‌కార్డులు, రాయితీ రుణాల కోసం వినతిపత్రాలు అందజేశారు. ప్రత్యేక అధికారి పీఆర్ డీఈ. శ్రీనివాసులు, ఎంపీడీఓ రామకృష్ణ, తహసీల్దారు సురేష్‌బాబు, అన్నిశాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ధ్యేయం

పెద్దపాళెం(ములకలచెరువు): పేదల అభ్యున్నతే ధ్యేయంగా తెదేపా ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీపీ ఆశాబీ తెలిపారు. శనివారం పెద్దపాళెంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. జన్మభూమి అభివృద్ధి కోసం కృషి చేస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. రంగ వల్లుల పోటీలో శోభారాణికి మొదటిస్థానం, నాగరత్నమ్మకు ద్వితీయ స్థానం, తులసి, శకుంతలకు తృతీయస్థానం దక్కింది. వీరికి సర్పంచి ప్రమీల బహుమతులు అందజేశారు. అంగన్‌వాడీల ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు శంకర్ చంద్రబాబు ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అబ్దుల్‌సలాం, తహసీల్దారు అమరేంద్రబాబు, ఎంపీడీవో రాజగోపాల్, దేవాదాయశాఖ అధికారి జయభగవాన్, ఎంపీటీసీ సభ్యురాలు సునీత, సర్పంచి ప్రమీల, తెదేపా నాయకులు రామచంద్ర, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు: ఎంపీపీ

పిచ్చలవాండ్లపల్లె (కురబలకోట), న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని ఎంపీపీ భూమిరెడ్డి స్పష్టం చేశారు. శనివారం పిచ్చలవాండ్లపల్లెలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అభివృద్ధి తెదేపాకే సాధ్యమన్నారు. తెదేపా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతోందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పరిపాలన సాగిస్తున్నారన్నారు. పింఛను రూ.2 వందల నుంచి ఐదురెట్లు పెంచి రూ.వెయ్యి చేశారని పక్కాగృహాలకు రూ.75 వేల నుంచి రూ.1.50 లక్షలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. చంద్రన్నబాట ద్వారా గ్రామగ్రామానికి సీసీరోడ్డు వేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ, రుణమాఫీ, చంద్రన్న కానుకల పంపిణీ తదితర పథకాలను ప్రవేశపెట్టి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. స్థానిక సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. జన్మభూమిలో ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. చంద్రన్న కానుకలు, ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. జడ్పీటీసీ సభ్యురాలు ధనలక్ష్మి, వైస్ ఎంపీపీ రజియాసుల్తానా, ఎంపీడీవో కృష్ణమ్మ, తహసీల్దారు మంజులాదేవి, ఈవోపీఆర్డీ దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలు అందజేస్తున్న ఎంపీపీ భూమిరెడ్డి

దరఖాస్తు చేసుకోవాలి

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: స్థానిక ఆదర్శ ప్రభుత్వ విద్యాలయంలో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్షకు వచ్చే నెల 16లోగా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని విద్యాలయం ప్రిన్సిపల్ ఆసీఫ్‌అలీ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 2018-19 విద్యాసంవత్సరంలో ఆరో తరగతిలో చేరేందుకు ముందస్తుగా ప్రవేశ పరీక్షను విద్యార్థులు రాసి సీటును సంపాదించుకోవాల్సి ఉంటుందని గుర్తు చేశారు. నిర్ణీత వయస్సు కల్గి, ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులను ప్రవేశ పరీక్ష రాసేందుకు అర్హులుగా గుర్తిస్తామని వివరించారు. ఏపీఆన్‌లైన్ లేదా మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులను అందజేయాల్సి ఉంటుందని వివరించారు.

వర్గీకరణ సాధనకు కృషి

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: గతనెల 17న చంచల్‌గూడ జైలుకు వెళ్లిన రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి నరేంద్రబాబు మాదిగ శనివారం విడుదలై పీటీఎంకు వచ్చిన సందర్భంగా స్థానిక నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. వర్గీకరణ సాధించేందుకు వెనకడుగు వేయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకటప్ప, ఎమ్మార్పీఎస్ మండలశాఖ అధ్యక్షుడు రామప్ప, ఆంజినేయులు, రాయప్ప, నరసింహులు, మధు, సత్తి, గంగాద్రి రమణ పాల్గొన్నారు.

'మాకు అన్యాయం చేస్తున్నారు'

జగన్‌ను కలసిన పర్యాటక ఒప్పంద ఉద్యోగులు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: పర్యాటక శాఖలో ఏళ్ల తరబడి ఉద్యోగాలు చేస్తున్న తమకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని ఆశాఖ ఒప్పంద,అవుట్‌సోర్సింగ్ ఉద్యోగ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో పాదయాత్ర చేస్తున్న ప్రతిపక్షనేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని సదుంలో శనివారం కలసిన ఒప్పంద ఉద్యోగులు తమ సమస్యలను విన్నవించారు. రాష్ట్ర పర్యాటకశాఖలో ఒప్పంద, అవుట్‌సోర్సింగ్, దినసరి వేతనాల ప్రాతిపదికన తాము పనిచేస్తున్నామని, ఏళ్ల తరబడి విధులను నిర్వర్తిస్తున్నా సర్వీసును క్రమబద్ధీకరించడం లేదని సంఘం నాయకులు పేర్కొన్నారు. వేతనాలను చెల్లించడంలో అన్యాయం జరుగుతోందని గుర్తు చేశారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒప్పంద ఉద్యోగుల సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తానని ప్రతిపక్షనేత హామీ ఇచ్చారు. జగన్‌ను కలసిన వారిలో పర్యాటక ఒప్పంద ఉద్యోగుల సంఘం నాయకులు హరినాథరెడ్డి, త్రిలోక్, పీటీ ప్రసాద్‌తో పాటు పలువురు ఉన్నారు.



సదుంలో ప్రతిపక్షనేత వైఎస్ జగన్మోన్‌రెడ్డితో మాట్లాడుతున్న పర్యాటకశాఖ ఒప్పంద ఉద్యోగులు

తంబళ్లపల్లె

మహిళపై దాడి

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : ఓ వ్యక్తి మహిళపై దాడి చేసి గాయపర్చిన సంఘటన మదనపల్లె గ్రామీణ మండలంలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం మేరకు.. పెంచుపాడు గ్రామానికి చెందిన పార్వతమ్మ (55)కు చెందిన పశువులు పక్కనే ఉన్న సాంబశివ పొలంలోకి పోయాయి. ఆగ్రహించిన సాంబశివ పార్వతమ్మతో గొడవపెట్టుకుని కొట్టాడు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడి ఆమెను కుటుంబ సభ్యులు మదనపల్లె ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు.



80 శాతం జనాభాకు ప్రభుత్వ పథకాలు

250 జనాభా ఉన్న ప్రతిపల్లెకు తారురోడ్డు

టి.సదుం (పెద్దతిప్పసముద్రం), న్యూస్‌టుడే: తంబళ్లపల్లె నియోజకవర్గంలోని 80 శాతం జనాభాకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రతి ఒక్కరూ అభివృద్ధి పనులను ఆస్వాదిస్తున్నారని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. పీటీఎం మండలం టి.సదుం గ్రామంలో శనివారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై పంచాయతీరాజ్ శాఖ డీఈ శ్రీనివాసులు మాట్లాడుతూ..మండలంలో 172 కిలోమీటర్ల 67 రహదారులు ఉండగా అందులో 48.5 కి.మీ.లు తారురోడ్డు, 16.5 కి.మీ.లు మెటల్‌రోడ్డు, 106.8 కి.మీ.లు మట్టిరోడ్లు ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే శంకర్‌యాదవ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని 1200 గ్రామాలకు రహదారి సౌకర్యాలకు రూ.250 కోట్లు మంజూరు చేయించానన్నారు. మండలంలో టి.సదుం క్రాస్ నుంచి తుమ్మరకుంట మిట్ట వరకు రూ.10 కోట్లతో రెండు వరుసల రహదారి వేయించగా, అక్కడి నుంచి చెన్నరాయనిపల్లె క్రాస్ వరకు రూ.12 కోట్లతో రెండు వరుసల రహదారి మంజూరయిందన్నారు. మండలంలో 379 అభివృద్ధి నిర్మాణాలు మంజూరుకాగా రూ.10.45 కోట్లతో 110 పనుల నిర్మాణాలు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఈ ఏడాదిలో 250 మంది జనాభా ఉన్న ప్రతిపల్లెకూ తారురోడ్డు వేయించేందుకు ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. ప్రతిపక్ష నాయకులు వాస్తవాలను చూడాలని, విమర్శలు చేయడం తగదన్నారు. ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ చేశారు. మాజీ ఎంపీ సాయిప్రతాప్ మాట్లాడుతూ..స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనకు ప్రతిఒక్కరూ కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచి లక్ష్మిహరి, ఎంపీటీసీ సభ్యుడు బయ్యారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు ఈశ్వరప్ప, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణారెడ్డి, ప్రత్యేక ఆహ్వానితుడు సిద్దార్థ, నోడల్ అధికారుల బృందం పాల్గొన్నారు.



టి.సదుం గ్రామసభలో మౌలిక సదుపాయాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే శంకర్



టి.సదుంలో గర్భిణులకు చీరసారెలు అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్

గర్భిణులకు సీమంతాలు.. చిన్నారులకు అన్నప్రాసన

టి.సదుం (పెద్దతిప్పసముద్రం), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి.. ఆర్థిక పురోగతి సాధించేందుకు అంగన్‌వాడీ కేంద్రాలు తొలిమెట్టని తంబళ్లపల్లె ఎమ్మెల్యే శంకర్ అన్నారు. శనివారం టి.సదుంలో గ్రామసభ అనంతరం సీడీపీవో సుజాత ఆధ్వర్యంలో గర్భవతులకు సీమంతాలు నిర్వహించారు. చిన్నారులకు ఎమ్మెల్యేతో అన్నప్రాసన చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశప్రగతికి చిహ్నాలైన చిన్నారులకు పౌష్టికాహారం అందించి బలవంతులను చేయాలని తల్లులకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. కార్యకర్తలు చిత్తశుద్ధితో సేవ చేయాలని సూచించారు. మాజీ ఎంపీ సాయిప్రతాప్, సిద్ధార్థ, శ్రీనాథరెడ్డి, సీఐ రుషికేశవ, పర్యవేక్షకులు గౌరీదేవి, కవిత, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం పంపిణీ

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: మండలంలోని బీరంగికి చెందిన నాలుగేళ్ల చిన్నారి వాజిబ్ వైద్యానికి పట్టణానికి చెందిన ఆటోడ్రైవర్లు ఆర్థిక సాయం చేశారు. ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో చిన్నారి గాయపడగా.. బెంగళూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బి.కొత్తకోట మండల కోఆప్షన్ సభ్యుడు బావాజాన్ రూ.5,000 వ్యక్తిగతంగా సాయం చేశారు. ఆటో యూనియన్ తరపున రూ.15,000 నగదును అందించారు. శనివారం స్థానికంగా జరిగిన కార్యక్రమంలో చిన్నారి తండ్రి బాషాకు నగదును అందించినట్లు ఆటోకార్మికుల సంఘం నాయకులు తెలిపారు.



సీసీరోడ్డు పనులు చేస్తున్న దృశ్యం

సీసీరోడ్డు పనులు ప్రారంభం

మట్లివారిపల్లె (కురబలకోట), న్యూస్‌టుడే: మట్లివారిపల్లె పంచాయతీకి జడ్పీ, పంచాయతీ, ఎస్సీ గ్రాంట్ పథకాల కింద మంజూరైన రూ.12.10 లక్షలతో సీసీరోడ్డు పనులను శనివారం ప్రారంభించారు. సర్పంచి ఆర్.సరస్వతి శనివారం వనంరెడ్డిగారిపల్లెలో సీసీరోడ్డుకు భూమిపూజ చేసి పనులను ప్రారంభం చేశారు. కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, నిర్మలమ్మ, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న కానుకలు పంపిణీ

కలిచెర్ల(పెద్దమండ్యం), న్యూస్‌టుడే: మండలంలోని అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు చేరాలనే ఉద్దేశంతో జన్మభూమి కార్యక్రమం ఏర్పాటు చేశారని తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్ తెలిపారు. పార్టీలను పక్కన పెట్టి అభివృద్ధికి పాటు పడాలని ప్రతిపక్షాలకు సూచించారు. కలిచెర్లలో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజల సమస్యలను తీర్చడానికి ప్రజల వద్దకు పాలన అన్న నినాదంతో జన్మభూమి కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. జన్మభూమి కార్యక్రమంలో వచ్చిన వినతులను అధికారులు పరిష్కరిస్తారన్నారు. అనంతరం చంద్రన్న కానుకలను ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. శనివారం మధ్యాహ్నం ఎన్‌వోపల్లె పంచాయతీలో సమావేశం నిర్వహించారు. తెదేపా మహిళా అధ్యక్షురాలు గరిమున్నీసా ఆధ్వర్యంలో సమావేశం, చంద్రన్న కానుకలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచులు శివయ్య, నజీర్ ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీధర్, తహసీల్దారు మహేశ్వరీబాయి, నాయకులు నాగరాజ, మనోహర్, కృష్ణవేణమ్మ స్థానిక రక్షణనిలయాధికారి శంకరమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



కలిచెర్ల సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్ ప్రసాద్

యువకుడి ఆత్మహత్యాయత్నం

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : ప్రేమ పేరుతో.. రెండు వారాల క్రితం ఓ మైనర్ బాలిక (17)ను తీసుకెళ్లిపోయిన యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. పోలీసుల కథనం మేరకు..మదనపల్లె గ్రామీణ మండలం చిలకావారిపల్లెకు చెందిన ప్రభాకర్ (24) ఆటో డ్రైవర్‌గా పనిచేస్తాడు. ఇతను ఇదే గ్రామానికి చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న బాలికను ప్రేమించి ఎవరికి తెలియకుండా రెండు వారాల క్రితం తీసుకెళ్లి పోయాడు. దీంతో బాలిక కుటుంబ సభ్యులు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు బాలిక అదృశ్యం కేసు నమోదు చేశారు. ప్రేమికులిద్దరు చౌడేపల్లె మండలం సమీపంలోని మామిడితోపులో ఉన్నట్లు శుక్రవారం రాత్రి సమాచారం రావడంతో ప్రభాకర్ సోదరుడు భానుప్రకాష్ వెళ్లి మదనపల్లెకు తీసుకొచ్చాడు. ప్రేమికులిద్దరిని స్టేషన్‌కు తరలిస్తుండగా.. భయంతో ప్రభాకర్ చిత్తూరు బస్టాండు సమీపంలోని మున్సిపల్ కాంప్లెక్స్ వద్దకు వెళ్లి పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించాడు. దీంతో అతని సోదరుడు ప్రభాకర్‌ను ఆసుపత్రికి తరలించారు. ప్రభాకర్ ఆత్మహత్యకు యత్నించిన విషయం తెలుసుకున్న ప్రభాకర్ కుటుంబ సభ్యులు, బాలిక కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. బాలికను ఇంటికి తీసుకెళ్లారు. రూరల్ పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రభాకర్

బిందుసేద్యంతో విద్యుత్తు, నీటి ఆదా

రామసముద్రం, న్యూస్‌టుడే: బిందుసేద్యంతో విద్యుత్తు, సాగునీటి ఆదా అవుతుందని సీఈ రాజాబాపయ్య అన్నారు. మండలంలోని అరికెల గ్రామంలో శనివారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభకు ఆయన హాజరయ్యారు. గ్రామసభలో ప్రదర్శనకు ఉంచిన బిందుసేద్యం పరికరాలను పరిశీలించారు.

పింఛన్ల ద్వారా రూ.600 కోట్లు పంపిణీ

బండ్లపై(నిమ్మనపల్లె),న్యూస్‌టుడే: రాష్ట్రంలో నెలకు 50 లక్షల మంది లబ్ధిదారులకు పింఛన్ల ద్వారా రూ.600 కోట్లను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పంపిణీ చేస్తున్నారని ఎమ్మెల్సీ దొరబాబు అన్నారు. శనివారం మండలంలోని బండ్లపై పంచాయతీలో జన్మభూమి- మాఊరు గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన మాటకు ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారన్నారు. కొత్తగా 40లక్షల ఇళ్లను పేదలకు అందిస్తున్నట్లు వివరించారు. చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి పద్మావతమ్మ, మదనపల్లె మార్కెట్‌యార్డు ఛైర్మన్ రాటకొండ గుర్రప్పనాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు రాజన్న, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



మదనపల్లె

ఎస్ఆర్: మరణశాసనం
సిద్దార్థ: హలో
శ్రీకృష్ణా: 2 కంట్రీస్
సాయిచిత్ర: ఒక్క క్షణం
సునీల్: జుమాంజి
మినీసిద్దార్థ : అమెజాన్
ఎంఎస్ఆర్: సారధి
రవి: ఎంసీఏ

తంబళ్లపల్లె

విజయ: హలో..

బి.కొత్తకోట

వెంకటేశ్వర: సారధి
ద్వారకనాథ: ఎం.సీ.ఏ

ములకలచెరువు

మాలిక్: ఉన్నది ఒక్కటే జిందగి

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం బి.కొత్తకోట పంచాయతీలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగాయి. స్థానిక బెంగళూరు రోడ్డు, మెయిన్‌రోడ్డు, పీటీఎం రోడ్డుల్లో ఉన్న చెత్తా,చెదారాన్ని కార్మికులు తొలగించారు. స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు శ్రమదానంతో చెత్తను తొలగించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అనంతరం టెన్నీకాయిట్, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. పట్టణానికి చెందిన పాఠశాల విద్యార్థులతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ రెడ్డిశేఖర్, గ్రామ కార్యదర్శి పవన్‌కుమార్‌తోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బి.కొత్తకోటలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న పంచాయతీ కార్మికులు



బి.కొత్తకోట జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఆటల్లో నిమగ్నమైన విద్యార్థులు

ఈనాడు దినపత్రిక కావాలనుకునేవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8008535328 80082 34889
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచినవారు 8008224529 8008535330
1800-425-8888
ఉచితంగా ఫోన్ చేయండి
సాయంత్రం 5.30 గం. వరకు

(Dwaraka) https://t.me/telugudailynews

తిరుపతి

మానవాళికి భగవద్గీత మార్గదర్శకం

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: సమస్త మానవాళికి భగవద్గీత మార్గదర్శకమని గీతాపరివార్ వ్యవస్థాపకులు స్వామి శ్రీజ్ఞానానంద మహరాజ్ అన్నారు. శనివారం తిరుచానూరులోని ఓ ప్రైవేటు కల్యాణమండపంలో సత్సంగం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవద్గీతపై దేశ వ్యాప్తంగా ప్రచారం చేస్తూ తిరుపతికి చేరుకున్నట్లు తెలిపారు. భగవద్గీత పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదివి పునీతులు కావాలన్నారు. ప్రపంచానికి ఈ పుస్తకంలోని అంశాలను తెలియజేసేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధులు సుందరమూర్తి, తిరుపతి రామకృష్ణ మఠం అధ్యక్షుడు అనుపమానంద, ఇస్కాన్ ఆలయ ప్రతినిధి శ్రీలీలా పారాయణదాసు, ఇతర రాష్ట్రాలకు చెందిన రామదాసుస్వామి, శ్రీరాం సజీవనేత్రసాధీ తదితరులు పాల్గొన్నారు.

1998 క్వాలిఫైడ్ డీఎస్సీ అభ్యర్థుల సమావేశం

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: 1998 క్వాలిఫైడ్ డీఎస్సీ అభ్యర్థుల అత్యవసర సమావేశం ఆదివారం చిత్తూరు నగరంలోని ఎన్జీవో హోమ్‌లో ఉదయం 10గంటలకు నిర్వహించనున్నట్లు చంద్రశేఖర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల మంత్రి గంటా శ్రీనివాసరావు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్సీ కమిటీ ఏర్పాటుపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు తదుపరి కార్యాచరణపై చర్చిస్తామని తెలిపారు.

వాగ్గేయకార చక్రవర్తికి సంకీర్తనల స్వరమాల

ఘనంగా శ్రీత్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: వాగ్గేయకార చక్రవర్తిగా ప్రసిద్ధిగాంచిన సద్గురు శ్రీత్యాగరాజస్వామికి తితిదే సంకీర్తనల స్వరమాల వేసి నివాళులు అర్పించింది. ఆయన 171వ పుష్యబహుళ పంచమి ఆరాధనోత్సవాన్ని శనివారం ఉదయం 8గంటల నుంచి రాత్రి 9.30వరకు తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించింది. శ్రీవేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల, శ్రీవేంకటేశ్వర నాదస్వర పాఠశాల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవంలో సంగీత విద్వాంసులు, జాతీయ, అంతర్జాతీయ కళాకారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రుని ఉత్సవర్ల సమక్షంలో పంచరత్న కృతులు, ఉత్సవ సంప్రదాయ, దివ్యనామ సంకీర్తనలను 108 మంది కళాకారులు బృందగానం చేసి ఆహూతులను సంగీత సాగరంలో ముంచెత్తారు. ముందుగా ఉదయం 8గంటలకు ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ప్రాంగణంలో శ్రీత్యాగరాజస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నాదస్వర పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులతో మంగళవాయిద్య నీరాజనం సమర్పించారు. అనంతరం సంగీత కళాశాల నుంచి ఉదయం 8.30 గంటలకు రెండున్నర అడుగుల ఎత్తుగల సద్గురు త్యాగరాజస్వామి వారి నూతన పంచలోహ విగ్రహంతో నగర సంకీర్తనగా మేళతాళాలతో ఊరేగింపుగా మహతి సభామందిరానికి తీసుకువచ్చారు. అక్కడ ఆస్థానం, వేద పారాయణం చేపట్టారు. అనంతరం ఉదయం 10 గంటల నుంచి 11.15వరకు శ్రీవేంకటేశ్వర నాదస్వర పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులచే నాదస్వర కచేరి నిర్వహించారు.. సాయంత్రం 5.30 గంటల నుంచి .6.30 వరకు వీణ, వేణువు, మృదంగం తదితర వాయిద్యాలతో నాదనీరాజనం నిర్వహించారు.



పంచరత్న కీర్తనలు ఆలపిస్తున్న దృశ్యం



విద్యార్థుల గాత్ర కచేరి



కళాకారుల వీణా కచేరి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ముఖ్య అతిథులు



బంగారు తిరుచ్చిలో ఊరేగుతున్న శ్రీకోదండ రామస్వామి

రాముల వారి దర్శనం.. భక్తుల పరవశం

తిరుపతి(వాణిజ్యం), న్యూస్‌టుడే: తిరుపతి శ్రీకోదండ రామస్వామి ఆలయంలో శనివారం తితిదే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించింది. ఉదయం ధనుర్మాస దర్శనం అనంతరం, శ్రీ సీతా లక్ష్మణ రాములవారి మూలవిగ్రహాలకు ఆలయ ప్రధాన అర్చకులు ఆనందకుమార్ దీక్షితులు ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవర్లను బంగారు తిరుచ్చిలో ఉంచి నాలుగు మాడవీధుల్లో ఊరేగింపు జరిపారు. అనంతరం ఆలయంలో ఊంజల్‌సేవ నిర్వహించారు.



సంతకాల సేకరణ పత్రాలను ప్రదర్శిస్తున్న ఎస్‌ఆర్‌ఎఫ్ నాయకులు

ప్రత్యేక కమిషన్‌ను నియమించాలి

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: భారత దేశంలో ఉన్నత విద్యను పునర్నిర్మాణం చేస్తూ ప్రతి పరిశోధక విద్యార్థికి కామన్ రీసెర్చ్ ఫెలోషిప్ నెలకు రూ.20 వేలు ఇచ్చేవిధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని స్టూడెంట్స్ అండ్ రీసెర్చ్ స్కాలర్స్ ఫెడరేషన్(ఎస్‌ఆర్‌ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మస్తాన్ వలి డిమాండ్ చేశారు. ఎస్వీయూలో ఎస్‌ఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణకు సంబంధించిన పత్రాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలోని పెద్దలకు, యూజీసీ ఉన్నతాధికారులకు శనివారం పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడీఎఫ్ స్లాట్ల సంఖ్యను పెంచడంతో పాటుగా, అన్ని రాష్ట్రాలకు సమానంగా కేటాయించాలన్నారు. తక్షణం ప్రత్యేక కమిషన్‌ను నియమించకపోతే ఉన్నత విద్యకు, పరిశోధన రంగానికి తీరని నష్టం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రామచంద్రయ్య, చిరంజీవి, పవన్‌కుమార్, రమేష్, బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వామ్యం పూర్వజన్మ సుకృతం

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం పూర్వజన్మసుకృతమని వర్సిటీ రెక్టార్ ఆచార్య భాస్కర్ పేర్కొన్నారు. రెక్టార్‌గా ఆయన రెండేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం పాత్రికేయులతో మాట్లాడుతూ 2016 జనవరి ఆరో తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో వర్సిటీ వీసీ దామోదరం తనకు ఎస్వీయూ రెక్టార్‌గా అవకాశం కల్పించినట్లు వివరించారు. రెండేళ్లుగా వీసీ సహాయ, సహకారాలతో వర్సిటీకి ఉత్తమ సేవలు అందించే అవకాశం దక్కిందన్నారు. వర్సిటీకి అరుదైన నాక్ ఏ గుర్తింపు రావడం, జాతీయ సైన్స్ కాంగ్రెస్, జాతీయ వీసీల సదస్సు, భారత ఆర్థిక సంఘం వంటి సదస్సులను విజయవంతంగా నిర్వహించడంలో తాను వర్సిటీ వీసీతో కలిసి ముఖ్య భూమిక పోషించినట్లు తెలిపారు. వర్సిటీ బోధన, పరిశోధన, విస్తరణ రంగాల్లో విశేష ప్రతిభను కనబరిచిందని, ఇందుకు నిదర్శనంగా గత రెండు సంవత్సరాల్లో అనేక అవార్డులు, ప్రశంసలు విశ్వవిద్యాలయానికి దక్కినట్లు పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రెక్టార్ ఆచార్య భాస్కర్



దామినేడు గృహ సముదాయాన్ని పరిశీలిస్తున్న జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న

సంక్రాంతి కానుకగా పక్కా గృహాలు

తిరుపతి(నగరపాలిక) న్యూస్‌టుడే: సంక్రాంతి కానుకగా తిరుపతి ప్రజలకు పక్కా గృహాలను సమస్త సౌకర్యాలతో నిర్మించి ఇవ్వాలని జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న ఆదేశించారు. తిరుపతి ప్రజల కోసం దామినేడు వద్ద నిర్మాణం పూర్తి చేస్తున్న గృహ నిర్మాణ సముదాయాన్ని ఆయన నగరపాలిక కమిషనర్ హరికిరణ్‌తో కలిసి శనివారం పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇళ్లను ఇప్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు, అందుకు తగ్గ రీతిలో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణ నాణ్యతను పరిశీలించి, రహదారులకు సంబంధించిన సూచనలు చేశారు. రామానుజపల్లె కూడలి నుంచి ఉప్పరపల్లె వద్ద జరుగుతున్న సుందరీకరణ పనులను ఆయన పరిశీలించి ఇంజినీర్లకు పలు సూచనలు చేశారు. తిరుపతికి వచ్చే ప్రముఖులు, యాత్రికులు ఇదే మార్గంలో ఎక్కువగా నగరంలోకి ప్రవేశిస్తున్నందున సుందరీకరణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.

నేడు పనిచేయనున్న రుసుముల వసూలు కేంద్రాలు

తిరుపతి(కొర్లగుంట), న్యూస్‌టుడే: హౌసింగ్ లబ్ధిదారుల సౌకర్యార్థం తిరుపతి నగరపాలిక కార్యాలయంలో ఆదివారం లబ్ధిదారుల వాటా వసూలు కేంద్రాలు పని చేస్తాయని నగరపాలిక ఉప కమిషనర్ బి.బాలాస్వామి తెలిపారు. ఈనెల 8న లబ్ధిదారులు వాటా చెల్లింపునకు ఆఖరు తేదీగా నిర్ణయించిన నేపథ్యంలో చివరి రోజైన సోమవారం రద్దీ అనూహ్యంగా పెరిగే అవకాశం ఉన్నందున ఆదివారం కూడా కేంద్రం పని చేసేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. గృహ నిర్మాణ పథకంలో ఎంపికైన లబ్ధిదారులు వారి వాటాగా రూ.40 వేలు ఈనెల 8లోపు చెల్లించాలని, 10న లాటరీ ద్వారా ఇళ్లను కేటాయించనున్నట్లు వివరించారు.

బాధితులకు న్యాయం చేయండి

మంగళం(తిరుపతి), న్యూస్‌టుడే: శెట్టిపల్లె రైతుల నుంచి కొనుగోలు చేసిన భూముల్లో ఇళ్లస్థలాలను కొన్న బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం న్యాయం చేయాలని ఇళ్లస్థలాల పరిరక్షణ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. తిరుపతి అర్బన్ మండలం శెట్టిపల్లె పంచాయతీ మంగళంలో శనివారం ఇళ్లస్థలాల పరిరక్షణ కమిటీ నాయకులు కరపత్రాలను విడుదల చేశారు. శెట్టిపల్లె రైతులకు, అలానే ఇంటి స్థలాలను కొనుగోలు చేసిన పేద, మధ్యతరగతి ప్రజలకు న్యాయం చేస్తామని, తిరిగి వారి స్థలాలు వారికే దక్కేలా చర్యలు చేపడుతామని రాష్ట్రముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలతోపాటు, మంత్రులు, ప్రజాప్రతినిధులు వివిధ సందర్భాల్లో ఇచ్చిన హామీలకు సంబంధించి పత్రికల్లో వచ్చిన కథనాలనే కరపత్రాలుగా ముద్రించి ప్రదర్శించారు. కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ నాయకులు గుణశేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, బత్తలగోపి, ఎన్.డి.శ్రీనివాసులు, జి.కృష్ణ, కుప్పయ్య, నాదముని, సురేష్, హరి తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న పరిరక్షణ కమిటీ నాయకులు

తెదేపా పాలనకు స్వస్తి పలకండి



కార్యక్రమంలో పాల్గొన్న జక్కంపూడి రాజా, అభినయ్‌రెడ్డి

జీవకోన(తిరుపతి), న్యూస్‌టుడే: రాష్ట్రంలో తెదేపా పాలనకు స్వస్తి పలికి, వైయస్సార్ పాలనకు శ్రీకారం చుట్టాలని వైకాపా యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా కోరారు. తిరుపతి 49వ వార్డు పరిధిలో నిర్వహించిన గడప గడపకు వైకాపా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తెదేపా పాలనలో ఏవర్గం ప్రజలు కానీ, నిరుద్యోగులు కానీ బాగుపడలేదన్నారు. ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలోకి తొక్కి సీఎం పాలన చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తిరుపతి నియోజకవర్గంలో వైకాపా జెండా ఎగురవేయాలని.. ఇందుకు ప్రజలు మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర నాయకుడు భూమన అభినయ్‌రెడ్డి, నాయకులు కేతం జయచంద్రారెడ్డి, రాజేంద్ర, బాలిశెట్టి కిషోర్, బండ్ల లక్ష్మీపతి, అశోక్‌రాజు, యువరాజ్, జానికీరామ్ రెడ్డి, తులసి, శ్రీనివాసులురెడ్డి, తాళ్లూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




సీవీఎస్-సప్తగిరి ఎల్ఎల్‌బీ
మినీప్రతాప్-ఇన్సిడెన్స్ (తె)
శ్రీనివాసతేజ- అమేజాన్ అడ్వెంచర్
పీజీఆర్- హలో
తేజ - సారథి
ఐ.ఎస్.మహల్- నెక్ట్స్ నువ్వే
పళని- వేళక్కారన్, సక్కా పోదు పోదు రాజా
సీఎస్ సినిమాస్(దేవేంద్ర)- జ్యూమాంజి
ప్రతాప్ - ఒక్కక్షణం
జయశ్యామ్- 2 కంట్రీస్
విఖ్యాత్ - ఇన్సిడెన్స్ (తె)
బిగ్‌సినిమా- ప్రాజెక్టు జెడ్
వేల్‌రామ్స్- హలో
జగత్- ఎమ్‌సీఏ
శ్రీనివాస - గరుడ వేగ
కృష్ణతేజ-మరణ శాసనం
సంధ్య - ఎమ్‌సీఏ

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

హుండీ ఆదాయం రూ.2.08 కోట్లు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారికి రూ.2.08 కోట్ల హుండీ ఆదాయం శనివారం వచ్చింది. స్వామివారికి భక్తులు శుక్రవారం సమర్పించిన కానుకలను తితిదే లెక్కించింది. యాత్రికుల రద్దీ తక్కువగా ఉండడంతో శ్రీవారి హుండీ ఆదాయం మొత్తం కూడా ఆమేరకు తగ్గింది.



తితిదే టోల్ ఫ్రీ నెంబరు:

ఫిర్యాదులు, సూచనలు చేయడానికి, ఇతర సమాచారం కోసం సుంకంలేని దూరవాణి సంఖ్య **1800-425-4141** ద్వారా తెలియచేయవచ్చు.

శ్రీవారి సేవలో నేడు

తెల్లవారుజామున: 3.00-3.30: తిరుప్పావై పఠనం, 4.00-5.00: సర్వదర్శనం, 4.00-4.30: తోమాలసేవ(ఏకాంతం), 4.30-4.35: కొలువు, పంచాంగ శ్రవణం, 4.30-5.00: మొదటి అర్చన, సహస్రనామార్చన(ఏకాంతం), ఉదయం: 5.30: మొదటి గంట, సాత్తుమొర, 5.45-7.00: వీఐపీ దర్శనం, 7.00- రాత్రి 7.30: సర్వదర్శనం, 09.00- సాయంత్రం 4.00: ప్రత్యేక ప్రవేశ దర్శనం, 10.00- 10.10: శుద్ధి, రెండో అర్చన(ఏకాంతం), మధ్యాహ్నం 12.00-1.00: కల్యాణోత్సవం, 1.00-1.30: డోలోత్సవం, 1.30-2.00: వైభవోత్సవ మండపంలో ఆర్జిత బ్రహ్మోత్సవం, 2.00-2.30: వైభవోత్సవ మండపంలో వసంతోత్సవం, సాయంత్రం 5.00-6.00: సహస్ర దీపాలంకరణ సేవ, 6.00: ఉత్సవమూర్తుల ఊరేగింపు, రాత్రి 7.00- 7.30: శుద్ధి, రాత్రి కైంకర్యాలు(ఏకాంతం), 7.30-7.45: నైవేద్యం గంట, 7.45:1.00: సర్వదర్శనం, 1.00: ఏకాంత సేవ ఏర్పాట్లు, 1.30: ఏకాంతసేవ.


తిరుమల సమాచారం

తిరుమల శ్రీవారి కల్యాణోత్సవం టిక్కెట్లను తితిదే ఆదివారం జారీ చేయనుంది. సోమవారం స్వామివారికి జరిగే సేవకు సంబంధించి 80 టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. భక్తులు తిరుమల కేంద్రీయ విచారణ కార్యాలయ(సీఆర్వో) ఆవరణం ఆర్జితం కౌంటరులో ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల్లోపు పేర్లను నమోదు చేసుకోవాలి. అందుబాటులో ఉన్న టిక్కెట్లను బట్టి భక్తులను ఎలక్ట్రానిక్ లాటరీ విధానం కింద తితిదే ఎంపిక చేస్తుంది. కల్యాణోత్సవం టిక్కెట్టు ధర రూ.1,000. ఎంపికైన భక్తులు రాత్రి 8 గంటల్లోపు టిక్కెట్లు కొనుగోలు చేయాలి. నూతన దంపతులకు 20 కల్యాణోత్సవం టిక్కెట్లను తితిదే కేటాయిస్తుంది. వారం లోపు వివాహమైన దంపతులు పెళ్లి పత్రిక ఆధారంగా స్వయంగా హాజరై టిక్కెట్టు పొందాల్సి ఉంటుంది. వయోవృద్ధులు, ప్రత్యేక ప్రతిభావంతులను ఉదయం 10, మధ్యాహ్నం 3 గంటలకు శ్రీవారి దర్శనానికి అనుమతించనున్నారు.

తిరుమలలో నేడు

తిరుమలేశుని ఆలయంలో తెల్లవారు జామున మూడు గంటల నుంచి శ్రీవారికి తిరుప్పావై నివేదిన జరుగుతుంది. ఉదయం ఐదున్నర గంటలకు వీఐపీ దర్శనం మొదలవుతుంది. కేంద్రీయ విచారణ కార్యాలయ ప్రాంగణంలోని ఆర్జితం కౌంటరు ద్వారా ఉదయం 11 గంటల నుంచి ఆర్జిత సేవ టిక్కెట్లను తితిదే విక్రయిస్తుంది. పొర్లుదండాల టోకెన్లను మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఉచితంగా జారీ చేస్తుంది. నాదనీరాజనం వేదికపై సాయంత్రం ఆరు గంటల నుంచి కూచిపూడి నృత్య రూపకాన్ని హైదరాబాదుకు చెందిన వేదాంతం వెంకటాచలపతి బృందం ప్రదర్శించనుంది.

ఆలయ దర్శిని



ముక్కంటి సమాచారం

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం ఉదయం 5.00 గంటల మంగళవాయిద్యాలు, గోమాతపూజ పూర్తయ్యాక 6.00 గంటలకు సర్వదర్శనానికి అనుమతించనున్నారు. ద్వితీయ కాల అభిషేకానంతరం నిత్యోత్సవం, నిత్యకల్యాణం, చండీ, రుద్రహోమాలు నిర్వహించనున్నారు. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 6 గంటల వరకు రాహు, కేతు సర్పదోష నివారణ పూజలు నిర్వహించనున్నారు. ఉదయం 6.00, 7.00, 9.30, సాయంత్రం 4.30 గంటలకు స్వామి, అమ్మవార్లకు ఆర్జిత అభిషేకసేవలు జరగనున్నాయి. ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీసూర్యనారాయణమూర్తికి విశేష పూజలు, ప్రత్యేక అభిషేకసేవలు ఘనంగా నిర్వహించనున్నారు. ఆలయ బసవసతి, ఆర్జిత సేవా టిక్కెట్ల విషయమై 08578-222240, 08578-221336 నంబర్లకు డయల్‌చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

ఆర్జిత సేవలు.. వాటి ధరలు

సుప్రభాతసేవ రూ.50, గోమాత పూజ రూ.50, అర్చన రూ.25, సహస్రనామార్చన రూ.200, త్రిశతి అర్చన రూ.125, శ్రీజ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామికి నిర్వహించే రోజువారి ఆర్జిత అభిషేకసేవల్లో భాగంగా సాయంత్రం 4.30 గంటలకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం రూ.1500, సాధారణ రుద్రాభిషేకం రూ.1000(క్షీరాభిషేకం, పచ్చకర్పూరం, పంచామృత అభిషేకాలు), నిత్యదిట్ట అభిషేకం రూ.100, శనేశ్వర అభిషేకం రూ.150, అఖండ దీపారాధన రూ.200, ప్రత్యేక ప్రవేశం రూ.50, వీఐపీ బ్రేక్ దర్శనం రూ.200, నిత్యోత్సవం రూ.58, నిత్య కల్యాణోత్సవం రూ.501, రుద్రహోమం రూ.1116, చండీ హోమం రూ.1116, అష్టోత్తర శత స్వర్ణ కమలార్చన (శుక్రవారం మాత్రమే)రూ.1000, ప్రత్యేక ఆశీర్వచనం రూ.500, సాధారణ సర్పదోష పూజలురూ.300, ప్రత్యేక సర్పదోష నివారణ రూ.750, ఆశీర్వచన, సర్పదోష నివారణ రూ.1500 (అద్దాల మండపానికి పక్కన), ప్రత్యేక ఆశీర్వచన సర్పదోష నివారణ పూజలు రూ.2500 (చెంగల్వరాయ స్వామి ఆలయం ఎదురుగా), రూ.5 వేలు వీవీఐపీ పూజ (ఆలయంలోని సహస్రలింగేశ్వరస్వామి వద్ద), ఏకాంతసేవ రూ.200 వాహనపూజలు (పెద్దవి) రూ.25,(చిన్నవి) రూ.20.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

కాణిపాకం ఆలయదర్శిని



కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో ఆదివారం వేకువజామున 4.00 గంటలకు సుప్రభాతసేవ, గోపూజ; 4.30 బిందుతీర్థ అభిషేకం. 5.30 గంటలకు ప్రథమకాల పంచామృతాభిషేకం. అనంతరం సర్వదర్శనానికి అనుమతించనున్నారు. ఉదయం 7.30, సాయంత్రం 5.45 గంటలకు క్షీరాభిషేకం. 9.00, 11.00 గంటలకు ద్వితీయ, తృతీయకాల పంచామృతాభిషేకం. ప్రత్యేక మండపంలో 11.30 నిత్యకల్యాణం. 10.00, 12.00 గంటలకు గణపతి హోమం నిర్వహించనున్నారు. ఉదయం 7.00, 8.30, 10.30, సాయంత్రం 4.30 గంటలకు స్వామివారి నిజరూప దర్శనం. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు సర్వదర్శనం. ఆలయం వద్ద బస వసతి కోసం 08573-281560, 08573-281222 ఆర్జిత సేవా టిక్కెట్లు, ఇతర పూజల విషయమై 08573-281540, కార్యాలయ సమాచారం కోసం 08573-281747 నెంబర్లకు డయల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

- న్యూస్‌టుడే, కాణిపాకం

కోనేటిరాయ... భక్తకోటి ఆనందమయ

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి దర్శనం కనువిందుగా సాగుతోంది. యాత్రికుల రద్దీ శనివారం సాధారణంగా ఉంది. ధర్మదర్శనానికి 5 నుంచి 6 గంటలు, దివ్యదర్శనం, ప్రత్యేక ప్రవేశ దర్శనం మరింత శీఘ్రంగా.. రెండు గంటల్లో పూర్తి అయ్యింది. శుక్రవారంతో పోల్చుకుంటే యాత్రికుల రద్దీ కొంత తగ్గినా.. ధర్మదర్శనం క్యూలైన్లు మాత్రం పెరిగాయి. ఉదయం నుంచి శ్రీవారి ధర్మదర్శనానికి 22 కంపార్ట్‌మెంట్లలో యాత్రికులు వేచి ఉన్నారు. సాయంత్రం 6 గంటల్లోపు 51 వేల మంది దర్శించుకున్నారు. అర్ధరాత్రికి 70 వేల మంది వరకు దర్శించుకునే అవకాశం ఉంది. ముందస్తుగా ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు పొందిన భక్తులను ఉదయం తొమ్మిది గంటల నుంచి ఆలయానికి అనుమతించారు. శ్రీవారి దర్శన వేళలను తితిదే సమాచార కేంద్రం ద్వారా ప్రకటన చేయించింది. రాత్రి 9 గంటల సమయానికి వివిధ అద్దె విలువ గల గదులు 250 వరకు ఖాళీగా ఉన్నట్లు తెలిపింది. వీఐపీ దర్శనం టిక్కెట్లను ఆదివారం ఉదయానికి ఎక్కువ సంఖ్యలో జారీ చేశారు. తితిదే నుంచి సౌకర్యాలు పొందడానికి భక్తులు వేచి ఉండాల్సి వస్తోంది.



శ్రీవారి సహస్రదీపాలంకరణ సేవలో పాల్గొన్న భక్తులు

పరిస్థితి చూస్తే ఆదివారం రద్దీ ఓ మోస్తరుగా ఉండనుంది. ధర్మదర్శనానికి 6 నుంచి 7 గంటల సమయం తీసుకునే అవకాశాలున్నాయి.

- తిరుమలకు కాలినడకన సాధారణ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. యాత్రికుల సంచులను తితిదే తిరుపతి నుంచి తిరుమలకు ఉచితంగా తరలించి అందచేసింది. దివ్యదర్శనం టోకెన్లను 20 వేల వరకు జారీ అయ్యాయి.
- శనివారం ఉదయం వీఐపీ ప్రారంభ దర్శనానికి పరిమిత సంఖ్యలో టిక్కెట్లను కేటాయించి గంటన్నర వ్యవధిలో దర్శనాన్ని పూర్తి చేశారు. వీఐపీ దర్శన సమయంలో కులశేఖరపడి వరకు అనుమతించగా ధర్మదర్శన సమయంలో మహాలఘు దర్శనం ప్రవేశపెట్టారు. వైకుంఠం-1, 2, ఆలయం వెలుపల అదనపు లడ్డూ ప్రసాద టోకెన్లను 3 లక్షల లడ్డూల వరకు జారీ చేశారు.
- ఆదివారం ఉదయం ప్రత్యేక ప్రవేశ దర్శనానికి తొమ్మిది గంటల నుంచి అనుమతించనున్నారు. ఉదయం పూట మాత్రమే వీఐపీ దర్శనం అమలు చేయనున్నారు.

59 వేల మందికి దర్శనం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారిని శుక్రవారం తెల్లవారు జామున మూడు గంటల నుంచి అర్ధరాత్రి వరకు 59,521 మంది భక్తులు దర్శించుకున్నట్లు తితిదే తెలిపింది. శనివారం తెల్లవారుజామున మూడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు 51,251 మంది భక్తులు దర్శించుకున్నారు. తలనీలాలను శుక్రవారం 22,713 మంది సమర్పించుకున్నారు. స్వామి సన్నిధిలో మహాలఘు దర్శనం అమలు చేశారు.



ఎస్పీ సింగ్ దంపతులు, లాల్‌సింగ్, స్వామిశ్రీ జ్ఞానానంద్‌జీ

శ్రీనివాసుడి సేవలో ప్రముఖులు


తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని పలువురు ప్రముఖులు శనివారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో స్వామివారి సేవలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్, జమ్మూ, కాశ్మీర్ రాష్ట్ర అటవీశాఖ మంత్రి లాల్‌సింగ్, ప్రవచనకర్త స్వామిశ్రీ జ్ఞానానంద్‌జీ, నిఘా విభాగం ఐజీ శ్రీనివాస్, రాష్ట్ర క్రీడలశాఖ ముఖ్య కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం దంపతులు పాల్గొన్నారు. ప్రముఖులకు తితిదే అధికారులు స్వాగతం పలికి స్వామి దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందచేసి సత్కరించారు.



ఐజీ శ్రీనివాస్, ఎల్వీ సుబ్రహ్మణ్యం దంపతులు

అలరించిన గాత్రకచేరి

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో ఓ కళాబృందం గాత్రకచేరి ద్వారా శ్రీవారికి నీరాజనాలర్పించింది. నాదనీరాజనం వేదికపై చెన్నైకి చెందిన మద్రాసు విశ్వవిద్యాలయం కళాకారులు బృందం శనివారం సాయంత్రం త్యాగరాజస్వామి పంచరత్న కీర్తనల పేరిట గంటన్నర పాటు పలు సంకీర్తనలు ఆలపించారు. వయోలిన్, మృదంగంపై వాయిద్య సహకారాన్ని కళాకారులు అందించారు. భక్తులను అలరించిన వీరిని తితిదే సత్కరించి శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందచేసింది. స్వామివారి దర్శనభాగ్యాన్ని కల్పించింది. కార్యక్రమాన్ని శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్ నిర్వహించింది.



నాదనీరాజనం వేదికపై గాత్రకచేరి కార్యక్రమం నిర్వహిస్తున్న కళాకారులు